సమావేశము - III
వాల్యూము - III
నెం. 2

వెల : రూ. 20-00
26 మార్చి , 2015
గురువారం,
(శక సం. 1937,
చైత్రం - 5)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

*పేజి నెం.*

1. సభా కార్యక్రమము ... 01

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 02

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధం - 1) ... 12

4. ప్రకటనలు : ... 16

   1. జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి

   2. నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు నిబంధన 74, 344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి

5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు ... 16

6. ప్రభుత్వ బిల్లు : ... 17

   2015, తెలంగాణ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

7. సభా కార్యక్రమము : ... 17

   వాయిదా తీర్మానం అనుమతి గురించి

8. ప్రభుత్వ తీర్మానాలు : ... 17

   1. పంటల బీమా పథకం గురించి

   2. పంటల బీమా పథకం-రైతులను యూనిట్ ప్రాతిపదికగా తీసుకోవడం గురించి

   (ఆమోదించబడినది)

9. ప్రభుత్వ బిల్లులు : ... 20

   1. 2015, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.1) బిల్లు

   2. 2015, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు (ప్రతిపాదించబడినవి)

*(తరువాయి మూడవ కవరులో*

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ  ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్.  రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి  ఎ. చంద్రభాగ<br>శ్రీమతి  వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*పేజి నెం.*


**10.** సభా కార్యక్రమము ... **20**

**11.** ప్రభుత్వ బిల్లులు : ... **21**

**1. 2015,** తెలంగాణ ద్రవ్య వినియోగ **(**నెం.**1)** బిల్లు **(2015/**ఎల్.ఎ.బిల్లు నెం.**6)**

మరియు

**2. 2015,** తెలంగాణ ద్రవ్య వినియోగ **(**నెం.**2)** బిల్లులపై – చర్చ **(2015/**ఎల్.ఎ.బిల్లు నెం.**7)**

**(**ఆమోదించబడినవి**)**

**12.** ప్రభుత్వ తీర్మానం : ... **77**

రైస్ మిల్లు లెవీని **25** శాతం కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం గురించి

**13.** ప్రకటనలు : ... **78**

**1. 2015-2016** సం.ని సంబంధించి ప్రభుత్వ లెక్కల సమితికి ఎన్నికైన సభ్యులు

**2. 2015-2016** సం.ని సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థల సమితికి ఎన్నికైన సభ్యులు

**3. 2015-2016** సం.ని సంబంధించి అంచనాల సమితికి ఎన్నికైన సభ్యులు

**4. 2014-2016** సం. లకు జోనల్/డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీకి ఎన్నికైన సభ్యులు

**14.** మొదటి శాసనసభ మూడవ సమావేశపు గణాంక వివరముల పట్టిక ... **79**


* * *

“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly  and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## [మూడవ సమావేశము - పదునాల్గవ రోజు]

## గురువారము, మార్చి 26, 2015

[సభ ఉ.గం. 9.30 లకు ప్రారంభమైనది]

[గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు]

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్.

### సభా కార్యక్రమము

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు రివైజ్డ్ ఎస్టిమేట్స్ సభ ముందు పెడతానని క్రిందిటి సారి మాట్లాడినప్పుడు చెప్పారు. బడ్జెట్ ఎస్టిమేట్స్‌కి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి ఏ మాత్రం తేడా కనపడడం లేదు అన్నీ యధావిధిగా ఉన్నాయని అడిగిన సందర్భంలో.. మనం ఇప్పటి వరకు అనుకున్నటువంటి అంచనాలకు తగ్గట్టుగా ఎంత వ్యయం జరిగిందనే సమాచారాన్ని సమావేశాలు ముగిసే లోపల సభ ముందు పెడతామని ఆర్థిక మంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ, ప్రస్తుతం ఆ రివైజ్డ్ ఎస్టిమేట్స్ మాత్రం సభ ముందు కనబడటం లేదు. ఆర్థిక మంత్రి గారు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను ఎందుకు సభ ముందు పెట్టలేకపోయారో తెలియజేయాలి. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను సభ ముందు పెట్టడం అనేది సంప్రదాయం మరియు ఆనవాయితీ కూడా. మనం ఇంత పెద్దగా బడ్జెట్ సమావేశాలు నిర్వహించుకుంటున్న సందర్భంలో ఈ సమయం వరకే ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత పెట్టింది, ఎంత కేటాయించింది, ఎంత ఖర్చు పెట్టింది అనే వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఆర్థిక మంత్రి గారు దీని మీద క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఇది దాచేస్తే దాగేది కాదు. ఈ సభ తప్పకుండా ప్రజలకు సంబంధించింది. ఈ సభ ప్రజల తరపున జరుగుతోంది. జమ, ఖర్చు, ఆదాయం అన్ని విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. సమాచారం దాయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు, సాంకేతికంగా లోపం ఉన్నందున, ప్రభుత్వానికి పూర్తి సమాచారం రానందున , అరకొరగా ఉండకూడదని సభ ముందు పెట్టలేదు. 2016 సంవత్సరానికల్లా యాక్చ్యువల్స్‌ని మొదలుకుని రివైజ్డ్ ఎస్టిమేట్స్‌తో సహా మరల కొత్త బడ్జెట్‌లో సమాచారాన్నంతా పెడతామని గతంలోనే గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. ఏదేమైనప్పటికి నేను ఇప్పుడు మాట్లాడే సమాధానంలో ఈ 2014-15 సంవత్సరానికి మార్చి 20వ తేదీ వరకు మొత్తం ఎంత ఖర్చు అయింది, ఎంత ఆదాయం వచ్చింది అనే వివరాలను రూపాయితో సహా ఒక పది రోజుల్లోగా తప్పకుండా పూస గుచ్చినట్లు చెప్తాను. ప్రభుత్వం ఈ లెక్కలన్ని చెప్పడానికి సిద్ధంగా ఉంది. దయచేసి ప్రభుత్వంపై భరోసా ఉంచండి. ప్రభుత్వం మసి పూసి మారేడు కాయ చేస్తుందనే పద్ధతిలో పదే పదే మాట్లాడే ప్రయత్నం చేయకండి. ప్రభుత్వం తప్పకుండా ప్రతి అంశాన్ని పారదర్శకంగా మీ అందరి సమక్షంలో ఉంచాలని, చెప్పాలని, ప్రజల్లోకి తీసుకుపోవాలనే ఆలోచనతో ఉంది.

(అంతరాయం)

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఏ బడ్జెట్ రూపకల్పన చేయాలన్నా కనీసం 10 సంవత్సరాల ఆదాయ వ్యయాల వివరాలు ఉండాల్సిన అవసరం ఉంటుందని అప్పుడు మాత్రమే బడ్జెట్ రూపకల్పన సవ్యంగా ఉంటుందని దాదాపు గంట సేపు ప్రాధేయ పడ్డాను. తెలంగాణ రాష్ట్రం జూన్ 2వ తేదీన ఏర్పడినందున మా దగ్గర ఖచ్చితమైన లెక్కలు ఉండే ఆస్కారం లేదు. అన్ని కూడా ఊహాత్మకంగానే లెక్కించుకోవడం జరిగింది. అధ్యకా, వారు అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడాల్సి ఉంది. వారు ఆ సమయంలో ఎంత సేపు మాట్లాడతారో మాట్లాడమనండి. మీరు ఎన్ని గంటలన్నా మాట్లాడండి. సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే అంటున్నారు. ఇంత చెప్పిన తరువాత కూడా పదే పదే ఈ విధంగా మాట్లాడడం ఏమీ బాగాలేదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయము

MR. SPEAKER : Now Question Hour. Q.No.111 (937) :- సర్వశ్రీ అరూరి రమేష్(వర్ధన్న పేట), డాక్టర్ తాటికొండ రాజయ్య (స్టేషన్ ఘనపురం), మలిపెద్ది సుధీర్ రెడ్డి ( మేడ్చల్), ఎస్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్( ఉప్పల్) :- గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) వరంగల్ జిల్లా, స్టేషన్ ఘన్‌పూర్ మండలం, చిల్పూరు గ్రామంలోని శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయం వేలాదిమంది యాత్రికుల సందర్శనతో సుప్రసిద్ధమైన విషయం వాస్తవమేనా;

(ఆ) దేవాలయ ఆస్తుల వివరాలేమిటి; ఈ విషయంలో తీసుకున్న చర్యలతోపాటు ఆయ ఆస్తులకు సంబంధించిన ఆక్రమణల వివరాలేమిటి;

(ఇ) మరింత మంది యాత్రికులను ఆకర్షించడానికి సదరు అభివృద్ధి పరిచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

దేవాదయ శాఖ మంత్రి ( శ్రీ. ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):- ( అ) అవునండి.

( ఆ) ప్రస్తావనలోని దేవాలయానికి 225 ఎకరాల 06 గుంటల విస్తీర్ణం గల భూములు ఉన్నాయి. సదరు భూములలో ఎటువంటి ఆక్రమణలు లేవు.

( ఇ) అవునండీ.

(అంతరాయం)

శ్రీఅరూరి రమేష్: అధ్యక్షా, శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయము అతి పురాతనమైనటువంటిది. వరంగల్ జిల్లా ప్రజలే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ఆ దేవుణ్ని దర్శించుకోడానికి, మొక్కులు తీర్చుకోడానికి ప్రత్యేకంగా బళ్లు కట్టుకుని వివిధ ప్రాంతాల నుండి ఆ ఆలయానికి వస్తారు. ఈ రాష్ట్రంలోని భక్తులే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర మరియు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఆలయానికి వస్తుంటారు. ఇప్పటి వరకు దేవాలయ వార్షిక ఆదాయానికి సంబంధించిన విషయాలు అక్కడి కమిటీకి గాని, ప్రజలకు గాని తెలియవు. కనీస సౌకర్యాలు కూడా లేకుండా భక్తులు ఇబ్బంది పడుతున్నది వాస్తవమా కాదా అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఈ దేవాలయంలో ఎంత మంది ఉద్యోగులు ఉన్నారు, ఏ మేరకు పని చేస్తున్నారు, దేవాలయాభివృద్ధికి ఇంత వరకు ఏ పనులు చేపట్టారు, ఈ దేవాలయ కార్యక్రమాల పబ్లిసిటి కొరకు ఏ మేరకు ప్రచారం జరిపారు.

9.40 ఉ. 2012లో సి.జి.ఎఫ్ నిధుల నుండి భక్తుల సౌకర్యం కొరకు పనులు మొదలు పెట్టారని విన్నాము. ఆ పనులు ఎంత వరకు జరిగాయి? ఏ మేరకు ఖర్చులు అయ్యాయి? అక్కడ అభివృద్ధి పనులు ఇప్పటి వరకు కనపడడంలేదు. ఆ పనులు చేయకుండానే నిధులు దుర్వినియోగం అయ్యాయి అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆ ఆలయానికి 250 ఎకరాల భూమి ఉందని చెప్పారు. ఇప్పటి వరకు అక్కడ ఉద్యోగస్తులు ఉన్నారు. ల్యాండ్ కల్టివేషన్‌లో లేదు కాబట్టి సంబంధిత మంత్రిగారు దీని మీద సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ : అధ్యక్షా, ఈ దేవాలయం చాలా పురాతనమైన, ప్రసిద్ధి గడించిన వెంకటేశ్వర స్వామి దేవాలయం. పైగా భవిష్యత్తేతర పురాణంలో ఈ దేవాలయాన్ని స్వయంభూః గా పేర్కొనబడమే కాకుండా ఈ దేవాలయాన్ని దర్శించుకున్నా, అక్కడ పూజలు చేసుకున్నా, రాత్రి బస చేసినా ఎంతో పుణ్యం దక్కుతుందని ప్రత్యేకంగా ఆ పురాణంలో పేర్కొనబడింది. అటువంటి పురాతన దేవాలయానికి సంబంధించి అభివృద్ధి విషయంలో గతంలో సరైన చర్యలు తీసుకున్నట్టుగా లేదు. టి.టి.డి. వారు ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచనతో చేసింది. మనం సమైఖ్యాంధ్రప్రదేశ్‌లో ఉన్న సందర్భంలో అప్పటి ప్రభుత్వం సి.జి.ఎఫ్ గ్రాంట్‌లు ప్రత్యేకంగా కేటాయించింది. కేటాయించిన ఆ నిధులు ఇంత వరకు వెచ్చించబడలేదు. ఈ ప్రశ్న వేయడంలో మా ఉద్దేశం ఏమంటే, కనీసం ఈ ప్రశ్న వేసిన తరువాత అయినా దేవాదాయ శాఖకు సంబంధించిన సిబ్బంది దీని మీద స్పందించి అక్కడ వున్నటువంటి వాస్తవమైన విషయాలు, అక్కడ వున్నటువంటి స్థితిగతులను సభ దృష్టికి తీసుకువస్తారనే అభిప్రాయంతో ఈ ప్రశ్న వేశాము. అయితే ఈ ప్రశ్నకు సమాధానంగా 225 ఎకరాల భూమి ఉందని మాత్రమే పేర్కొనడం జరిగింది. ఆ భూమి ద్వారా ఈ ఆలయానికి వస్తున్న ఆదాయం ఎంత? సాగులో ఉన్న భూమి ఎంత? అడవికి సంబంధించిన భూమి ఎంత? లేదా ఆ భూమి అన్యాక్రాంతమయితే మరల మన చేతిలోకి తీసుకోడానికి తీసుకున్న చర్యలేమిటి అని ప్రశ్నిస్తే, కేవలం ఎన్‌క్రోచ్‌మెంట్ జరగలేదని చెప్పారు. ఈ 225 ఎకరాల భూమి యొక్క వార్షిక ఆదాయం పరిగణనలోకి తీసుకుంటే,

దేవాలయంలో ధూప, దీప, నైవేద్యాలకు అవకాశం ఉండే పరిస్థితి ఉంది. భక్తులు వచ్చి సమర్పిస్తున్న నిధుల ద్వారానే ఈ దేవాదాయ శాఖ మొత్తం పని చేస్తుంది. ఈ ప్రశ్న ద్వారా గౌరవ మంత్రి గారికి రెండు మూడు విషయాలు చెప్పదలచుకున్నాను. దేవాదాయ శాఖ అనేది ప్రత్యేకమైన శాఖ, రాష్ట్ర బడ్జెట్తో సంబంధం లేని శాఖ, భక్తుల యొక్క మనోభావాలతో తమ యొక్క మొక్కులు చెల్లించడం కొరకు హుండీలో వేసే నిధుల ఆధారంగా అటు అర్చకులకు, సిబ్బంధికి కూడా జీతాలు ఇస్తున్నారు. కైంకర్యాలు చేస్తున్నారు మరియు అన్ని రకాల రక్షణల కొరకు ఆ హుండీ నిధులనే వెచ్చిస్తున్నారు. ఈ శాఖ లౌకిక ప్రభుత్వంలో ఉన్న ధార్మిక శాఖ. ధార్మిక శాఖ ద్వారా ధర్మ ప్రచారం కొరకు కావాల్సినటువంటి విస్తృత స్థాయి ప్రచారం జరగడం లేదు అనేది వాస్తవమైనటువంటి విషయం. పురాణాలు చదివిన వాళ్లు ఈ దేవాలయాన్ని దర్శించుకోకుండా ఉండలేరు, ఆ దేవాలయాన్ని దర్శించుకుంటే మోక్షం వస్తుందని భావిస్తారు. కానీ, విస్తృత స్థాయిలో ఆ దేవాలయానికి సంబంధించిన ప్రచారాన్ని తెలంగాణ ఏర్పడిన తరువాత ఈ కొత్త రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రి గారు లౌకిక మంత్రిగా భావించకుండా, ధార్మిక మంత్రిగా గుర్తించి విస్తృతంగా ధర్మ ప్రచారానికి శ్రీకారం చుట్టాలని నేను కోరుతున్నాను. దీనితోబాటు అక్కడి అర్చకుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. దేవస్థానానికి సంబంధించి కమిటీ కూడా వేయలేదు. అర్చకులకు హుండీలో వచ్చిన నిధుల ద్వారానే జీతాలు ఇస్తున్నాము. పైగా ధూప, దీప, నైవేద్యాల క్రింద కట్ట మైసమ్మ, ఎల్లమ్మ, మల్లమ్మ, పోచమ్మ, ఊర పోచమ్మ, నల్ల పోచమ్మ అనేక గ్రామ దేవతల దేవాలయాలు కూడా మన తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి. ఆ దేవాలయాలు దీపాలకు కూడా నోచుకోవడం లేదు. కరువు, క్షామం దూరంగా పోవాలంటే, వర్షాలు రావాలంటే దేవాలయాల్లో నిత్య పూజలు జరగాల్సిన అవసరం ఉంది. కానీ, మనం ఇచ్చే రూ.1500 కేటాయింపు దేవాలయ ధూప, దీపాలకు సరిపోవడం లేదని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ ఆ కేటాయింపును పెంచాలని కోరుకుంటున్నాను. అర్చకులకు జీతభత్యాలను పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. బ్రహ్మోత్సవాలు, లేదా జాతరలు జరిగే సమయంలో సెక్యూరిటీని పెట్టుకుందామని, పోలీసు సెక్యూరిటీని అడిగితే వారు సర్వీసు ట్యాక్సు అడుగుతున్నారు. ఈ విధంగా సర్వీసు ట్యాక్సులను విధించకుండా రక్షణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ, రక్షణకు కావాల్సిన డబ్బును కూడా హుండీల ద్వారా ఖర్చు పెట్టించాలని ప్రయత్నించడం ఎంత మేరకు సమంజసం అని నేను అడుగుతున్నాను. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఖర్చుపెట్టేట్టు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. అంతే కాకుండా ఈ దేవాలయ ప్రతిష్టతను దృష్టిలో పెట్టుకుని అధనంగా నిధులు కేటాయించి 225 ఎకరాలను పూర్తిగా సాగులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తే దేవాలయ ఆదాయం కూడా పెరుగుతుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకవైపు అర్చకేతర సిబ్బందికి కూడా ఇతర ఉద్యోగులకు ఇచ్చే విధంగా జీతాలు ఇస్తున్నాము. ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగా జీతాలు ఇస్తున్నారో అదే విధంగా అర్చకులకు కూడా జీతాలు ఇవ్వాలని కోరుతున్నాను. తద్వారా పురాతన దేవాలయాలను కాపాడడం ద్వారా తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా పోడానికి అవకాశం ఉంటుంది. ఆ దేవాలయాల్లో యజ్ఞాలు, యాగాలు, వేద పఠనాలు, గోశాలలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. తిరుపతి ఎంత పవిత్రమైనటువంటి దేవాలయమో ఈ దేవాలయం కూడా అదే స్థాయిలోని దేవాలయమని భవిష్యోత్తర పురాణంలో వ్రాసినటువంటి విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తూ, దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆరూరి రమేష్ గారు, ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ గారు దేవాలయాల గురించి వాస్తవమైనటువంటి విషయాలు చెప్పడం జరిగింది. శ్రీ ఉగ్గవేను వెంకటేశ్వర స్వామి దేవాలయము చిలుకూరు గుట్ట వరంగల్ జిల్లా దేవాదాయ చట్టము 6-I (2) గా రిజిష్టరు కాబడి, ఉప కమీషనర్, వరంగల్ పరిశీలనలో కలదు. ఈ దేవస్థానము నేషనల్ హైవేకు 100 కిలో మీటర్లు, రైల్వే స్టేషన్కు 15 కిలో మీటర్ల దూరంలో కలదు. వెంకటేశ్వర స్వామి దేవస్థానము సుమారుగా 100 ఫీట్ల కొండపైన వెలసినది. ఈ కొండను పాదాలగుండు అనే పేరుతో పిలుస్తారు. శ్రీ స్వామి వారు మరియు అమ్మవార్ల విగ్రహాలు చాలా పురాతనమైనటువంటివి. దానికి తార్కాణము సదరు విగ్రహాలు పురావస్తు శాఖ వారి రిజిష్టరులో కూడా నమోదు కాబడినవి. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయము 60 సంవత్సరాలకు పూర్వము శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయరు స్వామి వారిచే ధ్వజ స్థంభము పునః ప్రతిష్ఠించబడినది. దేవస్థానములో నిత్య పూజలు, ఉత్సవములు, బ్రహ్మోత్సవములు, పంచరత్న ఆగమ సాంప్రదాయముగా జరుగుతున్నవి. ప్రతి శనివారము మరియు ఆదివారము వేలకొద్ది భక్తులు శ్రీవారిని దర్శించుకుని అభీష్టసిద్ధిని పొందుతున్నారు. అదే విధంగా శ్రీవారికి

సర్వే నెం.229 లో 217 ఎకరాల 10 కుంటలు మరియు సర్వే నెం.239అఆ, అఉ నందు 3 ఎకరాల 30 కుంటల భూమి కలదు. అంతే కాకుండా సర్వే నెం.261, 283,301 మరియు 327 నందు గల 4 ఎకరాల 2 కుంటల దేవాలయ భూమిలో ప్రతి ఆదివారము సంత జరుపబడుతుంది.

9.50 ఉ. సర్వే నెంబర్లు 261, 283, 301 మరియు 320 యందు గల 4 ఎకరాల రెండు గుంటల భూమిలో సంత జరుపబడుతున్నది. సంత నిర్వహణ ద్వారా దేవాలయానికి ఆదాయం వస్తున్నటువంటి విషయం గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. పై భూములన్నీ స్వామి వారి పేరుపై పట్టా చేయడం జరిగింది. ఈ భూములలో ఎటువంటి ఆక్రమణలు లేవు. ఈ సర్వే నెం.లలో 225 ఎకరాల 6 కుంటల భూమి, కేవలం ఒక ఎకరం ఒకటి, మరో 9 గుంటల మాగాణి భూమి ఉన్నది. పై దేవస్థానానికి సంబంధించి 2012-13లో అసెసబుల్ ఆదాయం రూ. 34,50,000. 2013-14లో 33,42,000 ఆదాయం, 2014-15లో రూ.46,12,000 ఆదాయం దేవాలయానికి వచ్చింది.

అలాగే భక్తుల వసతి కొరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. వీటిలో భాగంగా ప్రాకార మండపం, యాగశాల, పాకశాలల కోసం రూ.32.56లక్షలతో నిర్మాణం జరుపబడుతున్నది. రోడ్డు మరియు పార్కింగ్ స్థలం కోసం తగు చర్యలు చేపట్టడమైనది. ఈ కార్యక్రమాలన్నీ అతి త్వరలో పూర్తయ్యే అవకాశం ఉన్నది. అలాగే దేవాలయంలో మిగులు బడ్జెట్ 21లక్షల రూపాయలు నిల్వ ఉన్నటువంటి సమాచారం ఉన్నది. సి.జి.ఎఫ్ క్రింద ఈ పనులను చేపట్టడం జరిగింది. దేవస్థాన కమిటీ ప్రస్తుతానికి ఖాళీగా ఉంది. దీని గురించి కొద్దిరోజులలో నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. అర్చకులు 3, జూనియర్ అసిస్టెంట్స్ 2, ఎలక్ట్రీషియన్ 1, అటెండర్ 2, నైట్ వాచ్‌మెన్ 1, మొత్తం 9 మంది అక్కడ పని చేస్తున్నారు. వీరి జీత భత్యాల కోసం ప్రతినెలా రూ.1,30,000 చెల్లించడం జరుగుతోందని తెలియచేస్తున్నాను. దేవాలయంలో రూ.21లక్షలు మిగులు బడ్జెట్ ఉంది కనుక, అక్కడ ఉన్నటువంటి ప్రజలు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ, కొత్త ప్రపోజల్స్ ఏమైనా పంపినచో ఆ డబ్బుతో సి.జి.ఎఫ్ ద్వారా కొత్త పనులు తీసుకోవడానికి తప్పకుండా పరిశీలిస్తాము. దేవాలయ ప్రతిష్టను అన్ని రకాలుగా కాపాడుతామని, అలాగే స్టాఫ్ లేని కారణంగా పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని నేను చెప్పడం జరుగుతోంది. అలాగే ధూపదీప నైవేధ్యం క్రింద తక్కువ ఆదాయం ఉన్న ఆలయాలకు ప్రతినెలా రూ.2,500 ఇవ్వడం జరుగుతోంది. ఈ డబ్బులను రూ. 6,000లకు పెంచాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. భవిష్యత్తులో దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తప్పకుండా ప్రయత్నిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ ఆరూరి రమేష్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం రూ.12-34 లక్షల పైచిలుకు ఆదాయం వస్తుందని, కనుక అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నేను వర్ధన్నపేట జిల్లా వాసిగా ఈ దేవాలయం గురించి ప్రస్తావించదలచుకున్నాను. ఈ దేవాలయం రైల్వేస్టేషన్‌కు 15 కిలోమీటర్ల దూరంలో ఉందని, అలాగే ఎన్.హెచ్.7కి 8 కిలో మీటర్ల దూరంలో ఉందన్నారు. కనీస ప్రచార సౌకర్యాలు, బ్యానర్స్ కూడా నోచుకోని పరిస్థితి అక్కడ ఉంది. సమైక్యాంధ్ర రాష్ట్రంలో ఈ తెలంగాణ దేవాలయాలు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని మనము అనుకున్నాము. రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కూడా సంబంధిత అధికారులు ఈ దేవాలయాల అభివృద్ధిలో మరియు ప్రచారంలో చాలా వెనుకబడి ఉన్నారు. నా వర్ధన్నపేట నియోజక వర్గంలోని అయినూరు మల్లిఖార్జున స్వామి దేవాలయం గురించి జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలిపాను. ఆ దేవాలయంలో పనిచేసే ఒక వంటవాడికి సంబంధించిన ఫైలు సంబంధిత కమీషనరేట్‌కి వస్తే సంబంధిత మంత్రి గారికి రెప్రజెంట్ చేశాను. కనీసం ఉద్యోగస్థుల సౌకర్యాలు, అవసరాలు తీర్చలేని పరిస్థితిలో అక్కడి అధికారులు ఉన్నారు. దయచేసి సంబంధిత మంత్రి గారికి తెలియచేస్తున్నదేమంటే, ఇంత ఆదాయం ఉన్నప్పుడు సదరు దేవాలయానికి సరైన ప్రచారం కల్పించాల్సిందిగా కోరుతున్నాను. చిలుకూరు గుట్ట గ్రామంలో ఈ దేవాలయం రెండు అంచల విధానంలో ఉంటుంది. క్రింద గుడిలో నిత్యం పూజలు జరుగుతాయి. పైన గుట్టపై దేవుడు ఉంటాడు. కానీ మెట్ల పైకి వెళ్లే దారి సరిగా లేక నిత్య పూజలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. మంత్రి గారికి తమరి ద్వారా మనవి చేస్తున్నదేమంటే గుట్ట పైకి మెట్లు, నిత్య పూజా కార్యక్రమాల విషయాలను పరిగణనలోకి తీసుకుని దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఈ గుడికి చాలా మంది భక్తులు వస్తారు. గుడిలో కోతుల బెడద ఉన్నది. కనుక కోతుల బెడద నివారణకు ఆలయం తరఫున చర్యలు చేపట్టాలనీ అలాగే త్రాగు నీటి సమస్యను అధిగమించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే గుడి ప్రాంగణంలో సంత ఏదైతే జరుగుతుందో, సంతకు చాలా మంది వస్తారు. త్రాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు. 225 ఎకరాల

భూమి ఉందన్నారో, దానిలో కోటకు సంబంధించిన స్థలం ఎంత, కల్టివేషన్‌కి సంబంధించిన స్థలం ఎంతో వివరంగా చెప్పాలని కోరుతూ, అలాగే కల్టివేషన్ చేస్తున్న భూమి ద్వారా ఆదాయం వచ్చే విధంగా చూడాలని తమరి ద్వారా మంత్రి గారికి తెలియ చేస్తున్నాను. వెంకటేశ్వర స్వామి చిలుకూరు దేవాలయమే కాదు, వరంగల్ జిల్లాలో ఉన్న ఆలయాల ఈ.ఓ.లు, జెసి లు కలిసి దేవాలయాలను అభివృద్ధి చేసి సదరు దేవాలయాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలని సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ : అధ్యక్షా, సి.జి.ఎఫ్ ద్వారా స్యాంక్షన్ అయినటువంటి నిధుల ద్వారా ఏ ఏ పనులు జరుగుతున్నాయి. అవి ఏ ఏ స్థాయిలో ఉన్నాయి అన్నటువంటి అంశాన్ని నేను ఇప్పుడే ప్రస్తావించాను. మన ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తి కావస్తున్నది. ఈ 9 నెలల కాలంలో అధికారులు, ఆ నిధులను ఏ విషయాలలో ఖర్చు చేశారో, కనీస వసతుల గురించి ఎంత ఖర్చు చేశారో, పనుల ప్రోగ్రెస్‌కు సంబంధించి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. వీటితోపాటు 225 ఎకరాల భూమి ద్వారా సంవత్సరానికి రూ.38–46 లక్షల ఆదాయం వస్తుందని తెలిపారు. కానీ ఈ ఆదాయం భక్తులు హుండీలో వేసినందు వలనే వస్తున్నది. భూమి ద్వారా మనకు వస్తున్నటువంటి ఆదాయం ఎంత అనే విషయాన్ని తెలపాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఆ ఆదాయాన్ని పెంచడం కొరకు పూర్తిగా భూమిని సాగుబడిలోకి తీసుకురావాలని ఈ విషయంలో ఏం ప్రయత్నం చేస్తున్నారో స్పష్టత ఇవ్వాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. గౌరవ ముఖ్య మంత్రి గారు అర్చకుల నిధిని, ధూప, దీప నైవేద్యాల కొరకు వారి జీతాల కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. అలాగే అర్చకుల జీతాలు ప్రభుత్వం నుంచి ఇచ్చే అవకాశం కల్పిస్తామని అన్నారు. వీటిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. ఎండోమెంట్స్ పై ప్రత్యేక చర్చ జరగదు కనుక ఈ విషయాలన్నిటికి సమాధానాలు చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి : అధ్యక్షా, దేవస్థాన భూములు, కోటకు సంబంధించిన భూమి 2,105 ఎకరాలు ఉంది. దీని వలన మనకు ఆదాయం తక్కువగా ఉన్నది డ్రైల్యాండ్ ఎక్కువ, వెట్ ల్యాండ్ ఒక ఎకరం మాత్రం ఉంది. దేవస్థానానికి సంబంధించిన ఆదాయం 9 కుంటల డ్రై ల్యాండ్‌తో కలిపి చెప్పడం జరిగింది. కనుక డ్రై ల్యాండ్ ఆదాయం అంతే ఉంది. ఆలయంలో కోతుల బెడద ప్రస్తుతం అధికంగా ఉంది. కోతులను సంహరించే అధికారం ప్రభుత్వానికి లేదు, కనుక దాని విషయంలో భక్తులు ఎవరి జాగ్రత్తవారు పడాల్సిందే. సి.జి.ఎఫ్. వారికి పై విషయాలన్నిటిపై డీటైల్డ్‌గా లేఖ వ్రాసి ప్రత్యేకంగా ఆ విషయాలపై సమాచారం పంపడం జరుగుతుంది. సి.జి.ఎఫ్., అర్చకుల, ధూప, దీప నైవేద్యాల గురించి నిధులు పెంచే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలియచేస్తున్నాను.

## ఆహార భద్రత కార్డులు

ప్రశ్న నెం. 567.– సర్వశ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం), తాటిపర్తి జీవన్‌రెడ్డి (జగిత్యాల), నల్లమోతు భాస్కర్ రావు (మిర్యాలగూడ), చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి) : గౌరవనీయులైన ఆర్థిక, పౌర సరఫరాలు, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో ఇప్పటివరకు జారీచేసిన ఆహార భద్రతా కార్డుల జిల్లా–వారి వివరాలేమిటి;

(ఆ) వివిధ జిల్లాలలో అనేకమంది వలస కార్మికులు సదరు కార్డులను పొందలేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

(ఇ) అయితే, అర్హులైన కార్మికులకు సదరు కార్డులను జారీ చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఈ) సదరు కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు ఏమిటి?

ఆర్థిక, పౌర సరఫరాల శాఖా మంత్రి ( శ్రీ ఇ. రాజేందర్) :– (అ) ఆహార భద్రతా కార్డుల కోసం అందిన దరఖాస్తులను పరిశీలించడమవుతున్నది. పరిశీలన పూర్తయిన వెంటనే ఆహార భద్రత కార్డులను జారీ చేయడమవుతుంది.

( ఆ) లేదండీ. అయినప్పటికీ అట్టి కేసులను గుర్తించినట్లయితే, వాటిని పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులందరికీ ఆహార భద్రత కార్డులను జారీ చేయడమవుతుంది.

( ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

( ఈ) సదరు కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు (1) బియ్యం, (2) గోధుమలు, (3) గోధుమపిండి, (4) కందిపప్పు, (5) పంచదార, (6) చింతపండు, (7) కారం, (8) పసుపు (9) అయొడైజ్డు ఉప్పు, (10) కిరసనాయిలు.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్: అధ్యక్షా, ఫుడ్ సెక్యూరిటీ కార్డుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం గతంలో ఉన్న రేషన్ కార్డును రద్దు చేసి వాటి స్థానంలో ఆహార భద్రత కార్డును బిపిఎల్ లెవెల్‌లో ఉన్న వారికి ఇవ్వాలనే సదుద్దేశ్యముతో ఈ

కార్యక్రమం చేపట్టారని అందరికీ తెలిసిన విషయమే. జిల్లాల వారీగా ఇప్పటి వరకు ఎంతమందిని ఐడెంటిఫై చేసి కార్డులు ఇచ్చారు? జారీ చేసు? జిల్లా వారి వివరాలు ఏమిటంటే ఈ కార్యక్రమం ఇంకా పరిశీలనలో ఉందని మంత్రిగారు సమాధానంలో చెప్పారు.

ఆహార భద్రత కార్డులు 2015 నుండి ఇష్యూ చేస్తామని ఇంతకు ముందు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దాని తరువాత ఈ కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికి మూడు నెలలైంది. మార్చి నెలా అయిపోవచ్చింది. ఫుడ్ సెక్యూరిటీ కార్డులకు సంబంధించి ప్రభుత్వం వద్ద జిల్లాల వారీగా ఉన్న సమాచారం సభకు సమర్పించడానికి లేకపోవడమంటే చాలా విచారకరం . నాకున్న సమాచారం ప్రకారంగా సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆధారంగా చేసుకొని మరోసారి ఫుడ్ సెక్యూరిటీ కోసం మరల సర్వే చేయడం జరుగుతుంది. అందులో ఉదాహరణకు మా ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు ఆర్డినరీ ఫుడ్ సెక్యూరిటీకి సంబంధించి 679281 మందిని బెనిఫిషియర్స్‌ను ఐడెంటిఫై చేశారని, అంత్యోదయ ఫుడ్ సెక్యూరిటీ కార్డు క్రింద 44620 మందిని ఐడెంటిఫై చేశారని , వీరికి కార్డు ఇవ్వడానికి అధికారులకు ఉన్న ప్రధానమైన ప్రాబ్లమ్ ఏమిటంటే ఇంతవరకు డేటా మొత్తం కంప్యూటరీకరణ జరగలేదు. సమగ్ర కుటుంబ సర్వేతోపాటు కంపేర్ చేసి అనర్హులైన వారికి క్యాన్సిల్ చేసి అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం చూస్తుంది. అప్పటి వరకు బెనిఫిషరీ లకు నెలవారీ కూపన్లు ఇస్తుంది. ఇందులో కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. కొంతమందికి కూపన్లు వస్తున్నాయి, కొంతమంది కూపన్లు రావడం లేదు. పేదవారు చాలా ఇబ్బంది పడుతున్నారు.

మీరు ఏదైతే ఆశించి ఆహార భద్రత కార్డుల పథకాన్ని తీసుకున్నారో, దానిలో ఉన్న బోగస్ రేషన్ కార్డులు ఏరివేయాలలి. అంటే దానికి సంబంధించి ప్రధానంగా ఇప్పటి వరకు ఎన్ని బోగస్ రేషన్ కార్డులను రేషన్ డీలర్లు సరండర్ చేశారు. ఆ వివరాలు తెలపాలని కోరుతున్నాను. జిల్లాల వారీగా ఇప్పటి వరకు జరిగిన ప్రక్రియలో బెనిఫెషయర్స్‌ను ఐడెంటిఫై చేసే కార్యక్రమం పూర్తి అయిందా, లేదా? ఆహార భద్రతా కార్డులు ఎప్పుడు ఇస్తారు? దీనికి ఫార్మేట్ పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు.

వివిధ జిల్లాల్లో వలస కార్మికులకు సంబంధించి కార్డులు పొందలేక పోతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అంటే మంత్రిగారు సమాధానంలో అటువంటిది లేదన్నారు. ఇందులో వాస్తవం లేదు. ఎక్కువ మంది వలస కార్మికులు ఉన్న పాలమూరు జిల్లా మహబూబ్‌నగర్ , మెదక్ జిల్లాలో మొత్తం అందరూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్నారు. మరల ఆహార భద్రత సర్వేకు వచ్చినప్పుడు వాళ్లు లేరు. వారంతా పనుల కోసం బయటకు వెళుతుంటారు. అటువంటి వారికి రేషన్ కూపన్ డినై చేస్తున్నారు. ఈ వలస కార్మికులకు సంబంధించి మీరు మానవతా దృక్పథంతో ఆలోచించి వారికి రేషన్ కార్డులు, ఆహార భద్రత కార్డులు ఇచ్చే విషయం పరిశీలించవలసిన అవసరం ఉంది.

రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులు ఏమేమి సరఫరా అవుతున్నాయని ప్రశ్నించగా బియ్యం, గోదుమలు, పంచదార చింతపండు, కందిపప్పు, కారం, పసుపు, అయోడైజ్డ్ ఉప్పు, కిరోసిన్ సరఫరా అవుతున్నాయని సమాధానం చెప్పారు. కాని మాకున్న సమాచారం ప్రకారం కేవలం ఐదు సరకులు మాత్రమే సరఫరా అవుతున్నాయి. రేషన్‌బియ్యం, పప్పు, పామాయిల్, షుగర్ మరియు గోదుమ పిండి. వీటికి సంబంధించి మిగతా వాటికి డిమాండ్ లేదని చెప్పి సప్లై చేయడం లేదని అధికారులు చెబుతున్నారు. కాబట్టి ఈ విషయాన్ని క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. ఆహార భద్రతా కార్డులు ఏ నెలలో ఇష్యూ చేస్తారు? దానితోపాటు రేషన్ కార్డులు బోగస్ రేషన్ కార్డుల ఏరివేత సమయంలో జెన్యూన్ కార్డు హోల్డర్సు కార్డులు కోల్పోతున్నారు. బోగస్ రేషన్ కార్డులు ఉంచుకొని దాని ద్వారా రేషన్ తీసుకొని, ఆ రేషన్‌ను మరల బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. అదొక పెద్ద రాకెట్.. ఇందులో వివిధ స్థాయిల వారు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. ఇందులో అధికారుల చేతి వాటం కూడా ఉంటుంది. ఏరివేత కార్యక్రమంలో కూడా జెన్యూన్ కార్డు హోల్డర్సుకు అన్యాయం జరగకుండా, బోగస్ రేషన్ కార్డులను ఏరివేసే కార్యక్రమాన్ని సక్రమంగా జరపాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడినట్లు వాస్తవంగా ఈ రోజు ఆహార భద్రతా కార్డులకు సంబంధించి జిల్లాల వారీగా కార్డుల జారీ వివరాలు ఇవ్వాలని కోరితే ఇంత వరకు కార్డుల జారీ ప్రక్రియ చేపట్టబడలేదని ఉచ్చరించే విధంగా మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది. గతంలో ఈ పథకం అమలులో ఉన్నప్పుడు బిపిఎల్ క్రింద ఉన్న వైట్ రేషన్ కార్డులు ఎన్ని? దానితోపాటుగా ఆహార భద్రతకు సంబంధించి ప్రభుత్వానికి ఎన్ని అప్లికేషన్సు వచ్చాయి? కార్డులు జారీ చేయకున్నా, కూపన్ల ద్వారా నిత్యావసర సరకులు పంపిణీ జరుగుతున్నాయి. కూపన్లద్వారా నిత్యావసర సరుకులు ఎవరైతే కొంటారో జరుగుతుందో వారిని అర్హులుగా గుర్తించినట్లుగా భావించవలసి వస్తుంది. కాబట్టి, జిల్లాల

వారీగా మీరు అర్హులుగా గుర్తించిన ఆహార భద్రత అర్హత పొందే లబ్దిదారుల సంఖ్య తెలపండి. పది రకాలైన నిత్యావసర సరుకులు ఆహార భద్రతకార్డులపై పంపిణీ చేయడం జరుగుతుంది. వాస్తవం చెప్పాలంటే కేవలం బియ్యం, చక్కెర రెండు వస్తువులు మాత్రమే పంపిణీ చేయడం జరుగుతోంది. ఇందులో పేర్కొన్నట్లు కారం, పసుపు, ఉప్పు, చింతపండు, గోధుమలు మొదలైనవి ఏవీ కూడా పంపిణీ చేయడం లేదు. వాస్తవంగా కిరోసిన్ కూడా పంపిణీ చేయడం లేదు. మంత్రిగారు వారి సమాధానంలో పేర్కొన్నట్టు ప్రతి అర్హత గల కుటుంబానికి పది వస్తువులు పూర్తి స్థాయిలో పంపిణీ చేయడానికి ఏమి చర్యలు మీరు తీసుకోబోతున్నారు?

**10.10 ఉ.** ఇంతవరకూ అమలులో ఉన్న బీపీఎల్ కార్డులు, ఏవైతే వైట్ రేషన్ కార్డులుగా మనం పేర్కొనడం జరుగుతుందో అవి, ఈ నిత్యావసర వస్తువులు పొందడానికే పరిమితం కాకుండా, ప్రభుత్వ పరంగా తలపెట్టే సంక్షేమ కార్యక్రమాలకు కూడా జోడిస్తే బాగుంటుంది. మీరు జారీ చేసిన ఆహార భద్రతా కార్డులు కేవలం నిత్యావసర వస్తువులను పొందడానికి మాత్రమే పరిమితం చేస్తారా లేక అన్నింటికీ వర్తించే విధంగా చర్యలు చేపడతారా క్లారిటీ ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.



శ్రీ ఎన్. భాస్కర రావు : అధ్యక్షా, మంత్రి గారిని ఒక విషయం అడుగుతున్నాను. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బ్రహ్మాండంగా, చాలా పకడ్బందీగా ఉంది. మీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. కానీ నేను చెప్పేది ఏమిటంటే, పంపిణీ విధానంలో ఉదయం 8.00 గంటల నుంచి 11.00 గంటల వరకూ, సాయంత్రం 4.00 గంటల నుండి 7.00 గంటల వరకూ రేషన్ షాపులు తెరచి ఉండాలనే నిబంధనను మీరు కఠినంగా చేయాలి. లేకపోతే మళ్లీ యధావిధిగా డీలర్లందరూ సరుకులను పాత బజార్లకు తరలించే అవకాశం ఉంది. మీరు కఠినంగా దీనిని అమలు చేస్తే ప్రభుత్వానికి ఇంకా మంచి పేరు వస్తుంది. దీనిని గట్టిగా అమలు చేయాలని మనవి చేస్తూ, అలాగే ఇంకొక విషయం ఏమిటంటే, ఎఫ్.సి.ఐలో హమాలీ పనిచేసే వారికి బస్తాలు మోస్తేనే ఇంత డబ్బు అని ఇస్తారు. ఒకొక్క సారి 1000,2000,3000 బస్తాలు రావచ్చు. దానిని బట్టివారికి డబ్బు వస్తుంది. ఇప్పుడు 25% లేవీ కూడా తీసివేశారు కాబట్టి కార్మికులకు తప్పనిసరిగా మీరు రేషన్ కార్డులు వర్తించేలా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డి గారు, పువ్వాడ అజయ్ గారు, భాస్కర రావు గారు, ఖాద్రీ గారు కొన్ని సమస్యలను లేవనెత్తారు. గతంలో .........

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు, ఒక్క నిమిషం.

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ప్రశ్నకు సమాధానం చెబుతూ ఇంకా ప్రాసెస్ జరుగుతూ ఉంది, ఇంకా వెరిఫికేషన్ పూర్తి అవ్వలేదని అన్నారు. జిల్లా వారీగా ఏవైతే వివరాలు అడిగామో వాటిని మంత్రి గారు సభ ముందు ప్రవేశపెట్టలేదు. గవర్నమెంటుకు సంబంధించిన వెబ్‌సైట్‌లో ఇప్పటివరకు కార్డ్స్ అప్రూవ్డ్ బై ఎంఆర్ ఓ ..... 96 లక్షల 80 వేల 434 కార్డులు అని ఈరోజు ఉదయానికి గవర్నమెంట్ వైపు నుంచి ఫైనలైజ్ చేసి, అప్రూవ్ అయిన సంఖ్యను చూపించారు. ఆ జిల్లాల వారీ సంఖ్యను మంత్రి గారు సభ ముందు పెట్టడానికి అభ్యంతరం ఏమిటో కారణం తెలియదు. ప్రతి జిల్లాలో ఎన్ని అప్రూవ్ అయ్యాయి అనేది పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. అదిలాబాద్‌లో 7 లక్షల 66 వేల 262, మహబూబ్‌నగర్ 11 లక్షల 35 వేల 049 అని ఫిగర్స్ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. ఏ జిల్లాకు ఎన్ని కార్డులు శాంక్షన్ అయ్యాయి, ఏ జిల్లాకు ఎన్ని అప్రూవ్ అయ్యాయి అనేది ఉంటుంది. అత్యుత్తమమైన రాష్ట్రంలో ఉన్న ఈ శాసనసభలో ఆ లెక్కలను ప్రవేశపెట్టడానికి మంత్రి గారు ఎందుకు వెనుకాడుతున్నారో నాకు సందేహం కలుగుతుంది. వాస్తవానికి రాష్ట్రంలో ఉన్న పేదల నుంచి ఈ కార్డులు గుంజుకునే కుట్ర రాష్ట్ర

ప్రభుత్వం చేస్తుంది. దీనికి బీజాలు స్వయంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు. ఇటీవలే వారికి మ్యాన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వచ్చింది అధ్యక్షా. వారికి శుభాకంక్షలు కూడా తెలియజేస్తున్నాను. దీనికి బీజాలు మన గౌరవ ముఖ్యమంత్రి గారే ఇదే శాసనసభలో నాటారు అధ్యక్షా. గతంలో జూన్ 13న గవర్నరు గారి ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై మాట్లాడారు. ముఖ్యమంత్రి గారిని కోట్ చేస్తున్నాను. మరొక ఐటం ఉంది. ఇది ఇంకా చిత్ర విచిత్రంగా ఉంది. దీనిపై ఏమి చెయ్యాలో ఈ శాసనసభ నిర్ణయించాలి. ముందు తమరికి మనవి చేసినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ......

మిస్టర్ స్పీకర్ : మీరు పాయింట్‌కి రండి. మైకు ఇవ్వకపోతే ఇవ్వలేదు అంటారు, మైకు ఇస్తే .....

శ్రీ టి. హరీష్‌రావు : స్పీకర్ సార్, ఇది క్వశ్చన్ అవర్. ఇంకా 10 ప్రశ్నలు ఉన్నాయి. వాస్తవానికి అరగంట తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ ఉంటాయి. రెండవ సభ్యునికి అవకాశం ఇవ్వనే ఇవ్వము, ఒకవేళ ఇచ్చినా సూటిగా ఒక అర నిమిషంలో అడగాలి. ఇంకా 10 ప్రశ్నలు ఉన్నాయి. వారికి ఏమి కావాలో సూటిగా అడగమనండి, లేదంటే అప్రొప్రియేషన్ బిల్లు మీద వారి నాయకులు మాట్లాడతారు, అప్పుడు ఎంత సేపు అయినా మాట్లాడవచ్చు, అప్పుడు వివరంగా మాట్లాడవచ్చు. ఇది ప్రశ్నోత్తరాల సమయం.

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, ఒకటే నిమిషం సమయం ఇవ్వండి. నేను క్వశ్చనే అడుగుతున్నాను. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఇష్యూ చేయబడిన తెల్ల రేషన్ కార్డులు 91 లక్ష94 వేల 820 ఉన్నాయి. ఇది నా కవిత్వం కాదు అధ్యక్షా, లెక్కలు. అసలు కుటుంబాలే 84 లక్షలు ఉంటే, తెల్ల రేషన్ కార్డులు 91 లక్షలు ఎక్కడివని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే సభలో ప్రశ్నించి గత ప్రభుత్వాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేశారు. 84 లక్షల కుటుంబాలే ఉంటే, 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఎక్కడివని చెప్పి తెల్ల రేషన్ కార్డులకు సంబంధించి కోత పెట్టే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం 96 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. అధ్యక్షా, దీనికి సంబంధించి స్పెసిఫిక్ ప్రశ్న ఏమిటంటే, ఏఏవై కార్డులు గతంలో ఎన్ని ఉండేవి ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎన్ని ఏఏవై కార్డులు ఇస్తుంది?

**10.20 ఉ.** అర్హులందరికి కూడా A.A.Y కార్డులు ఇవ్వాలని గైడ్‌లైన్స్ ఉన్నాయి. కాని, ప్రభుత్వం ప్రతి మండలానికి టార్గెట్‌ను సెట్ చేసి ఇంత కన్నా ఒక్క A.A.Y కార్డు కూడా ఇవ్వకూడదని M.R.Oలు అందరికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నా సొంత మండలం పెద్దొండలో గతంలో 3,208 A.A.Y కార్డులు ఉండగా దానిలో76శాతం కార్డులను కొట్టేసి ఈ సంవత్సరం కేవలం 762 కార్డులు అనగా కేవలం 23శాతం కార్డులు మాత్రమే ఇచ్చారు. నా మండలంలోనే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మండలంలోనూ అర్హులకు . . . . (మైక్ కట్ చేయడం జరిగింది)

(అంతరాయం)

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత పేద వాళ్లకు సంబంధించిన ఆహార భద్రతా కార్డులతోబాటు కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఫరవాలేదు, ప్రతి ఒక్కరికి 6కేజీల చొప్పున బియ్యం ఇస్తామని తీసుకున్న ఒక మంచి నిర్ణయానికి CPI పార్టీ తరపున ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాము. అయితే పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా ఆహార భద్రతా కార్డులు ఇవ్వడానికి సర్వే చేసిన సందర్భంలో గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది వలసలు వెళ్తూ ఉంటారు. మరీ ముఖ్యంగా నల్గొండ జిల్లా, దేవరకొండ లాంటి మా ప్రాంతాల్లోని ప్రజలు హైదరాబాదు, గుంటూరు ప్రాంతాలకు వలస కూలీలుగా వెళ్లే సందర్భంలో సర్వే చేయడానికి వెళ్లేవాళ్లు ఇళ్లిళ్లు తిరిగి సర్వే చేసే సందర్భంలో డోర్ లాక్ అని వ్రాసేశారు. దీని వలన అక్కడి వారికి అన్యాయం జరుగుతోంది. వారికి కార్డులు రాకుండా పోయాయి. అలాంటి వారి కొరకు మరొక సారి సర్వే చేసి అలాంటి వారికి రేషన్ కార్డులు అందించాల్సిన అవసరం ఉంది. రేషన్ దుకాణాలకు సంబంధించి హైదరాబాద్ వంటి నగరాల్లో ఒక ప్రాంతంలో నివసించే కుటుంబానికి దగ్గరలోనే రేషన్ షాపు ఉన్నప్పటికీ కూడా, ఆ కుటుంబానికి ఆ షాపులో సరుకులు ఇవ్వకుండా ఎక్కడో 10కి.మీ.ల దూరంలో ఉన్న షాపులో సరుకులు ఇస్తారు. దీని వలన వారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి, వారికి దగ్గరలో ఉన్న షాపులో సరుకులు ఇస్తే బాగుంటుంది. అంత్యోదయ కార్డులకు సంబంధించి సభ్యులు వంశీ చంద్ గారు చెప్పినట్లుగా మా ప్రాంతంలో కూడా భారీగా కోతలు విధించారు. పేద వాళ్లు, అసలు భూమి లేని వాళ్లు, భర్త చనిపోయిన వాళ్లకు సంబంధించిన అంత్యోదయ కార్డులను పింఛన్లు వస్తున్నాయనీ, ఇతర కారణాల వల్ల కూడా భారీగా తగ్గించారు. ఈ కార్డులు పేద వాళ్లకు అత్యంత ఉపయోగకరమైనందున వీటిని గురించి ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉంది. పాత రేషన్ కార్డులు ఆంధ్రప్రదేశ్ పేరుతో ఉండడం వలన రేషన్ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీలో లబ్ది పొందే పేదవారు వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్తే ఆన్ లైన్‌లో పేరు కనపడడం లేదు. తెలంగాణ పేరుతో కార్డు లేదని, ఆంధ్రప్రదేశ్ పేరుతో కార్డు ఉండడం వలన మీకు ఈ కార్డు

ద్వారా ఆరోగ్య శ్రీ వర్తింపజేయడానికి వీల్లేదని పేషెంట్‌లు ఆసుపత్రికి వెళ్లినప్పుడు నిమ్స్ యాజమాన్యం చెప్పడం జరిగింది. ఒక పేద రోగి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం చేయించుకున్నప్పటికి అతనికి తెలంగాణ పేరుతో కార్డు లేనందున రూ.70వేల రూపాయలు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆరోగ్యశ్రీలో ఆపరేషన్ చేయించుకున్నప్పటికి ఆన్‌లైన్‌లో పేరు లేకపోవడం వలన పేదవాళ్లైనప్పటికి వారు డబ్బులు కట్టవలసి వస్తోంది. ఇప్పటికి కూడా ఆంధ్రప్రదేశ్ పేరుతో రేషన్ కార్డుల ముద్రించి ఉండటం వల్ల పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున, తెలంగాణ పేరుతో వెంటనే కార్డులు ముద్రణ చేయించి పేద వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. రేషన్ డీలర్ల కమిషన్, జీత భత్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారు అనేక రకాలుగా ఆందోళనలు చేస్తున్నారు. రేషన్ డీలర్లకు సంబంధించి అవకతవకలకు, అవినీతికి పాల్పడకుండా వారికి ఇచ్చే కమీషన్ పెంచడం ద్వారా వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంటుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఆహార భద్రతా కార్డుల ద్వారా బియ్యం కోటాను 4కేజీల నుండి 6కేజీలకు పెంచడం చాలా సంతోషకరం. కానీ, అనర్హుల పేరుతో అర్హులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. దానిని సరి చేయాలి. జనవరి నెలలో రాష్ట్రం అంతా బియ్యం పంపిణీ జరిగినప్పుడు భద్రాచలం టౌన్‌లో నా నియోజక వర్గంలో 3-4 సెంటర్లలో బియ్యం పంపిణీ జరిగినప్పుడు RDO గారు మరియు మిగిలిన అధికారులతోబాటు నేను కూడా వెళ్లాను. ఒక్కో చౌక ధరల దుకాణం వద్ద 10-15 మంది మాకు బియ్యం రావడంలేదు, మాకు రేషన్ ఇచ్చే అవకాశం లేదని అధికారులు అంటున్నారని ఆందోళన వెలిబుచ్చారు. గతంలో ఇచ్చిన రేషన్ కార్డుల స్థానంలో వారికి ఇవ్వాల్సిన అవసరం ఉంది. గద్దెమడుగు, జారు కాలనీ లాంటి మొదలైన ప్రదేశాలలో 30-40 సంవత్సరాల నుండి అక్కడే నివాసం ఉంటున్న గిరిజనులకు రేషన్ కార్డులు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ కార్డులు చెల్లవని అధికారులు చెప్తున్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమం చేపడుతున్న సమయంలో ఇటువంటి ఇబ్బందులు రాకుండా సరి చేయాలి. రేషన్ షాపులో 10 రకాల వస్తువులు ఇస్తున్నామని అంటున్నారు. కానీ, ఎక్కడ అది అమలు జరగడంలేదు. కొన్ని రకాల వస్తువులు మాత్రమే, పరిమితంగా ఇస్తున్నారు. అది కూడా మారు మూల ప్రాంతాల్లో చౌక డిపోల డీలర్స్ ఒక పద్ధతి ప్రకారం నెలకు 2,3, 4 లేదా 5 రోజులు నిత్యావసరాల వస్తువులు పేదలందరికి అందే విధంగా జిల్లా స్థాయిలో గాని, డివిజన్ స్థాయిలో గాని, రెవెన్యూ సిబ్బందిని నియమించి మానిటర్ చేయాలని, అనర్హులను తొలగించి అర్హులైనవారందరికి ఈ చౌక దుకాణాల ద్వారా సరుకులు అందే విధంగా ఆహార భద్రతా కార్డును పేదలందరికి అందించాల్సిన అవసరం ఉంది. CPM పార్టీ తరపున ఆహార భద్రతా కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని అభినందిస్తూ, అనర్హుల పేరుతో అర్హులైన వారిని తొలగించకూడదని మరియు అవకతవకల విషయంలో చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి : అధ్యక్షా, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి నెలకు 6కేజీల చొప్పున బియ్యం ఇచ్చే పథకాన్ని ప్రభుత్వం చేపట్టడం చాలా సంతోషకరం. కానీ, 20వ తేదీ తరువాత 30వ తేదీ మధ్యలో అర్థ రాత్రి పూట రేషన్ షాపుల నుండి సరుకు బయటకు వెళ్తుండడం మరియు మొదటి, రెండు వారాల్లో సప్లై లేకుండా, స్టాక్ లేకుండా ఖాళీగా ఉండే దుకాణాలు చాలా ఉన్నాయి. అంతే కాకుండా సిటీకి 6-7 కి.మీ.ల దూరంలో రేషన్ షాపులు ఉండి, వినియోగదారులు సరుకులు తీసుకోడానికి వీలు లేకుండా రేషన్ కార్డుల సిస్టమ్ ఉంది. మనం అందించే 10 రకాల సరుకులు నెలాఖరులో వస్తున్నాయి. ఆ విధంగా కాకుండా మొదటి వారంలోనే వినియోగదారులందరికి కూడా అందించే విధంగా ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఆహార భద్రతా కార్డులు అనవసరమైన, అన్యాక్రాంతమైన కార్డులను సరైన పద్ధతిలో పెట్టాలనే విషయంలో సభ్యులు చెప్పినదానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఒక కుటుంబంలో ముగ్గురు నుండి నలుగురు సభ్యులు ఉంటే వారు పెళ్లిళ్లు చేసుకుని వేరే కాపురాలు పెట్టుకుని విడిపోతున్నారు. ఆ విధంగా విడిపోయినప్పుడు జనాభా పెరుగుతుంది, రేషన్ కార్డుల సంఖ్య కూడా పెరుగుతుంది. అలాంటి వాళ్లకు రేషన్ కార్డులు ఇవ్వమని దాటేస్తున్నారు. కుటుంబంలో కలిసి ఉన్నప్పటి పేర్లను వాటి నుండి తొలగించి విడిపోయిన కుటుంబాలకు కొత్తగా కార్డులను జారీ చేయాలని తమరి ద్వారా మంత్రి గారికి కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు కొంత మంది ఆహార భద్రతా కార్డుల విషయంలో ఇది మంచి కార్యక్రమం అని ప్రభుత్వాన్ని అభినందించారు. ఇది చాలా సంతోషం. భారత దేశంలో అతి కొద్ది రాష్ట్రాలకు ఛత్తీస్‌ఘడ్ కి చావల్ బాబా అని పేరు వచ్చింది. తెలంగాణ వంటి కొత్త రాష్ట్రంలో పేద ప్రజానీకానికి కడుపు నిండా అన్నం పెట్టాలనే ఒక గొప్ప సంకల్పంతో అనేక రాష్ట్రాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ఏ విధంగా అమలవుతుందో అధ్యయనం చేసి తెలంగాణ

ప్రభుత్వం కూడా ఆ విధంగా గొప్పగా పెంచాలనే సంకల్పంతో ఆలోచించింది. గౌరవ ముఖ్యమంత్రిగారు అనుకున్నది వేరే కానీ అమలు చేస్తున్నది 6కిలోలు మాత్రమే. గతంలో ఒక వ్యక్తికి 4కిలోల బియ్యం మాత్రమే ఇచ్చే సాంప్రదాయం ఉండేది. అది కూడా ఉమ్మడి కుటుంబాలు ఉంటే 20కిలోల కంటే ఒక్క కిలో కూడా ఎక్కువ ఇచ్చే సాంప్రదాయం లేదు. మూడవ అంశం ఏమంటే వినియోగదారుకు 20కిలోలు ఇవ్వాల్సి ఉంటే తూకంలో 2-3కిలోలు తక్కువ చేసి ఇవ్వడం అనేది గత ప్రాక్టీస్. కానీ, గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు కడుపు నిండా అన్నం పెట్టాలనే సంకల్పంతో 6కిలోల బియ్యం ఇస్తున్న సంగతి మీకు తెలుసు. కొత్త రాష్ట్రం అనేక స్కీమ్స్, అనేక పని ఒత్తిడులు ఉన్నప్పటికీ, మా సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ మేమింత తొందరగా అమలు చేయలేము, చాలా కష్టమవుతుందని చెప్పినప్పటికీ, పారదర్శకత ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు జనవరి 1వ తేది నుండి కార్డులు లేకపోయినప్పటికి, కార్డుల ప్రింట్స్ లేకపోయినప్పటికి, ఏ చిట్టిలో వ్రాస్తారో వ్రాసి 6కిలోల చొప్పున బియ్యం ఇవ్వాల్సిందేనని ఆదేశించినప్పుడు, మా అధికారులంతా ఆదరబాదరగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**10.30 ఉ.** మనది కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి అనేక పని ఒత్తిడులు ఉన్నప్పటికీ, మా సివిల్ సప్లైస్ శాఖ సిబ్బంది ఈ స్కీము అమలులో పారదర్శకత ఉండాలంటే తొందరగా అమలు చేయలేమని చెప్పినప్పటికీ, కార్డులు రాకపోయినప్పటికీ జనవరి 1వ తారీఖు నుంచి ఒక మనిషికి ఆరు కిలోల చొప్పున బియ్యం సరఫరా చేయాలని ఆదేశించినప్పుడు నిజంగా మా అధికారులు ఆదరాబాదరగా ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 1,01,35,212 దరఖాస్తులు రాగా ఇప్పటికి 1,01,24,738 దరఖాస్తులు పరిశీలించడం జరిగింది. ఒక్క హైదరాబాదు నగరంలో మాత్రం ఇంకా దరఖాస్తుల పరిశీలన పూర్తి లేదు. ఇవి పూర్తి చేయాలంటే చాలా పెద్దఎత్తున సిబ్బంది కావాలి. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటు ఎంక్వైరీ చేయడానికి ప్రత్యేక అధికారులుండాలి. రెవెన్యూ శాఖ నుంచి కొంత మందిని సపోర్టు తీసుకొని చేయాల్సిన కార్యక్రమం కాబట్టి వాళ్ల కార్యక్రమానికి తోడుగా మా కార్యక్రమం కూడా చేయాలి కాబట్టి బియ్యం సరఫరా కొంత ఆలస్యమైన మాట వాస్తవం కానీ గత ప్రభుత్వంలో మాదిరిగా ఫలానా తారీఖు లోపల దరఖాస్తు చేసుకుంటేనే బియ్యం కోటా ఇస్తాము లేదంటే ఇవ్వము అనేటటువంటి కండీషన్ మేం పెట్టలేదు. జనవరి 1వ తారీఖు నుంచి మా ప్రభుత్వం మనిషికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నప్పటికీ ఈనాటికి కూడా అంటే మార్చి 26వ తారీఖు వరకు కూడా దరఖాస్తులు దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం ఇంకా జరుగుతున్నది. ఎందుకంటే ఇంకా ఎక్కడైనా అర్హులైన వారు ఉంటే దరఖాస్తు పెట్టుకోవచ్చుననే ఉద్దేశంతోనే బియ్యం దరఖాస్తుల స్వీకరణను క్లోజ్ చేయలేదు.

అంతే కాకుండా మా ప్రభుత్వమున్నది పేద ప్రజల కోసం తప్ప సంపన్నుల కోసం కాదని తప్పుకుండా ప్రభుత్వ ఫలాలు అందవలసింది నిజమైన పేదలకు అనే సంకల్పంతో దొంగ రేషన్ కార్డులను సరెండర్ చేయమని చెబితే సరెండర్ చేసిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో మిగిలిన కార్డుల సంఖ్య 80.1 లక్ష. ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఇచ్చిన కార్డుల సంఖ్య 89.21 లక్షలు. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సందర్భంగా జరిగిన సమావేశంలో 80.1 లక్షమందికి కార్డులు ఉంటే ఇప్పటివరకే ఇచ్చిన కార్డుల సంఖ్య 89.21 లక్షలు. గతంలో 13 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇస్తే మా ప్రభుత్వం ఇప్పటికే సంవత్సరానికి 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వడానికి సిద్ధపడింది. ఇదే బియ్యం కోసం గత ప్రభుత్వాలు ఖర్చు పెట్టింది కేవలం రూ.1000కోట్లు. రూ.2,681 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి దానికనుగుణంగా ప్రభుత్వం కేటాయింపులు చేయడానికి సిద్ధంగా ఉన్నది. అంత్యోదయ కార్డుల గురించి కూడా కొంత మంది సభ్యులు అడిగారు. కేంద్ర ప్రభుత్వం సంబంధిత కార్డులను ఇప్పటికే 5 లక్షల 50 వేల మందికి ఇవ్వడం జరిగింది. మిగిలిన కార్డులను కూడా అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. కేంద్ర ప్రభుత్వ ఆహార భద్రత చట్టాన్ని అమలులోకి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం విధానం ప్రకారంగా పట్టణ ప్రాంతంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారి సంఖ్యను కేవలం 41 శాతంగానే గుర్తించింది. పట్టణ ప్రాంతంలో 41 శాతం అయితే గ్రామీణ ప్రాంతంలో మాత్రం 61 శాతం మాత్రమే ఇవ్వాలని నిర్ణయించాం. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఒక్క మనిషికి అయిదు కిలోల బియ్యం చొప్పున, ఒకకేజీకి రూ.3 చొప్పున ఇవ్వడానికి నిర్ణయించినప్పటికీ ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతంలో, గ్రామీణ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రానికి 1 కోటి 91 లక్షల మందికి మాత్రమే ఆహార భద్రత కార్డులు ఇవ్వండి. అంతకంటే ఎక్కువ కార్డులనిస్తే అది రాష్ట్ర ప్రభుత్వం రిస్కు తప్ప కేంద్ర ప్రభుత్వం మాత్రం ఒక్క కేజీ బియ్యాన్ని కూడా ఎక్కువ ఇవ్వలేమని కుండలు బద్దలు కొట్టినట్లుగా చెప్పినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం అన్న మాటకు కట్టుబడి పేదలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ఒక రూపాయికి

కేజీ బియ్యం చొప్పున ఒక మనిషికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తుచేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం తొమ్మిది, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయకపోయినప్పటికీ దాదాపుగా 34 వేల ప్రభుత్వ పాఠశాలల్లో, 3,000 పైచిలుకు హాస్టళ్లలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉంటున్న లక్షలాది మంది విద్యార్థులకు బిపిటి సన్నబియ్యాన్ని ఇచ్చిన చరిత్రను కూడా గుర్తు చేస్తున్నాను. గతంలో అక్రమాలు జరిగిన మాట వాస్తవం. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క బస్తాలో అరకిలో బియ్యం తక్కువ వచ్చినా ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పాం. ఎక్కడ కూడా పారదర్శకత లేకుండా అక్రమాలకు పాల్పడితే అరెస్టులు చేస్తామని ఇప్పటికే వార్నింగులు ఇవ్వడం జరిగింది. ఇందులో రేషనలైజేషన్ ప్రక్రియను కూడా పెట్టుకున్నాం. కార్డుల రేషనలైజేషన్ గురించి కమిటీ వేసి కూలంకషంగా చర్చించి త్వరలోనే మీకు వివరాలు చెప్పబోతున్నామని తెలియజేస్తున్నాను. అట్లాగే రేషన్ డీలర్లకు ఒక కేజీ బియ్యానికి కేవలం 20 పైసలు మాత్రమే కమీషన్ ఇస్తామని చెప్పాం. రేషన్ డీలర్లకు నేను చెప్పిందేమిటంటే వారు గౌరవంగా బతకాలంటే వారికి ఏం కావాలో చెప్పాలని అడిగాను. ఎందుకంటే ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి పేదలకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నది కాబట్టి ఎక్కడ కూడా అవకతవకలకు తావివ్వకుండా ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా చూడాలని, త్వరలోనే రేషన్ డీలర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికిచ్చే కమీషన్‌ను కూడా పెంచే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

పట్టణ ప్రాంతంలో ఒక రేషన్ షాపుకి ఇంకొక రేషన్ షాపుకి రెండు, మూడు కిలోమీటర్ల దూరం ఉంటే రేషనలైజేషన్ ప్రక్రియలో వాటిని సరిచేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నది. అట్లాగే కొన్ని గ్రామ పంచాయతీలలో కూడా రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక రేషన్ షాపు ఉంటుంది. ఈ ప్రభుత్వం 500 జనాబ ఉన్న తండాలను కూడా గ్రామ పంచాయతీలుగా చేస్తున్నది కాబట్టి పాత నిబంధనలను ఎత్తివేస్తామని తెలియజేస్తున్నాను. అక్కడక్కడ రేషన్ షాపులు దగ్గర ఉన్నప్పటికీ కొన్నిసార్లు వాగులొచ్చి ఇబ్బందులు పడుతుంటారు, అడవి ప్రాంతాలలో కూడా కొంత ఇబ్బందికర పరిస్థితులున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ సరఫరా చేసే బియ్యం రేషన్ షాపులలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా, అర్హులందరికీ బియ్యం అందే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

**10.40 ఉ.** కొన్ని సరుకులు రావడం లేదని అంటున్నారు, అది తప్పు. డీలర్‌కి బియ్యం ఇవ్వలేక కాదు, ఏ సరుకులైతే ప్రజలు ఎక్కువగా తీసుకుపోతున్నారో వాటికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం అన్ని సరుకులు ఇస్తున్నప్పటికి చింతపండు, కారం, పసుపు వినియోగదారులు తీసుకుపోవడంలేదని డీలర్‌లు చేబుతున్నారు. అజయ్ కుమార్ గారు పామోలిన్ ఆయిల్ ఇస్తున్నామని అంటున్నారు కాని, పామోలిన్ ఆయిల్‌ని కేంద్ర ప్రభుత్వం చాల రోజుల క్రిందటే బంద్ చేసింది. భాస్కర్ గారు FCI హమాలీల గురించి చెప్పారు. పేదవారెవరిని విస్మరించేది లేదు. వారికి అరవై వేల రూపాయల ఇన్‌కమ్ ఉంటే దానిని లక్షయాభై వేల రూపాయలకు పెంచడం జరిగింది. అర్బన్ ఏరియాల్లో 75వేల రూపాయలుంటే రెండు లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. FCI హమాలీల విషయంలోగాని, ఇంకా ఎవరైనాతప్పిన వారు ఉంటే వారి విషయంలో కూడా ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. 15–20 రోజుల్లో అంటే ఏప్రెల్ సెలాఖరులోగా వెరిఫికేషన్ పూర్తి అయిన తరువాత బియ్యం కార్డులు ఇవ్వబోతున్నాము. ఆ కార్డు బియ్యం మరియు మిగిలిన సరుకుల కొరకు మాత్రమే ఉప యోగపడుతుంది. ఈ కార్డు ఆరోగ్యశ్రీకి గాని, స్కాలర్‌షిప్‌కిగాని, CMRF కి గాని వర్తించదు. వాటికి సంబంధించిన కార్డులు వేరే వుంటాయి. ఇంకా ఎక్కడైనా, మీ మీ నియోజక వర్గాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురండి. చివరి లబ్ధిదారుని వరకు కార్డులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు 1,01,24,734 ధరఖాస్తుల పరిశీలన జరిగింది, 89,21,000 మందికి రేషన్ ఇస్తున్నామని చెప్పారు. అంటే మిగిలిన 11,00,000 మందిని తిరస్కరించినట్టేనా, రెండవది మేమడిగినా వలస కార్మికుల గురించి మీరు క్లియర్‌గా చెప్పలేదు. గౌరవ సభ్యులు రవీంద్ర గారు చెప్పినట్లు సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకున్న వారికి, సమగ్ర కుటుంబ సర్వేలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి , పేర్లు నమోదైన వారికి ఆహార భద్రత కార్డు తిరస్కరించ వద్దని కోరుకుంటున్నాను. మరల ప్రతి స్కీమ్‌కి సర్వేలు జరుగుతూ వున్నాయి. వలస కార్మికులు, ప్రొద్దున్నే పనికి పోయి సాయంత్రం ఇంటికి వచ్చే వారి ఇళ్లకు తాళాలు వేసి వున్నప్పుడు డోర్ లాక్ అని రాసుకుని వెళ్లి వారి దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుంది, దీని వలన చాల మంది పేద వాళ్లకు నష్టం జరుగుతుంది. ఫుడ్ సర్వే అతి పెద్ద సర్వే అధికారుల కష్టాలను

మేము అర్థంచేసుకుంటాము. ఆహార భద్రతకు సంబంధించి 1, జనవరి 2015 నుండి 2.8 కోట్ల మందికి మేసులుబాటు కల్పించామని మీరిచ్చిన బడ్జెట్ ప్రసంగంలో వుంది. 89,21,000 కుటుంబాలకు కార్డులు ఇచ్చామని, దీనిలో 2.8 కోట్ల మందికి ఇప్పటికే ఆహార భద్రతా కార్డులు కల్పించామని చెప్పారు అంటే ఇది ఫైనల్ ఫిగర్ ప్రకారంగా చెప్పినట్లుగా మేము భావించాలా అని మంత్రిగారిని క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఇంకా క్లోజ్ కాలేదని చెప్పాను. ఈనాటి వరకు 89,21,000 కుటుంబాలకు కార్డులు ఇచ్చామని, ఇంకా ఈ ప్రాసెస్ జరుగుతూనే వుందని చెప్పాము. ఇంకా వలస కూలీల సమస్య, FCI హమాలీల సమస్య వుండి వుంటే, గతంలో సమగ్ర కుటుంబ సర్వే సమయంలో లేకపోతే, ఆధార్ కార్డు లింకప్‌కి సంబంధించిన సమస్య వుంటే మరొక నెల రోజుల కాల వ్యవధి వుంది, ఇప్పటికైన వివరాలు ఇవ్వవచ్చు దీనికి ఒక లాస్ట్ డేట్ అనేమి చెప్పలేదు. ఏప్రిల్ నెలాఖరు వరకు ప్రతి ఒక్క లబ్ధిదారునికి కార్డు ఇవ్వాలనే నిర్ణయించుకున్నాము. రెండవది ఏ ఏ జిల్లాకు ఎంతెంత ఇచ్చాము, ఆయా కార్డు సంఖ్య ఎంత అనే డేటా కూడా వుంది. ఆ వివరాలు కూడా కావాలంటే ఇంకొక అరగంటసేపు చెప్పడానికి సిద్ధంగా వున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం–1)

* 638.Q.- Smt. D.K. Aruna :- Will the Dy. Chief Minster (Revenue) be pleased to State:

(a) whether it is a fact that the Government is contemplating to abolish the Bhoodan Board;

(b) if so, the extent of land available with the Bhoodan Board at present;

(c) whether it is a fact that large scale irregularities took place in Bhoodan Board;

(d) if so, the action being taken inthis regard?

*638.A.-Deputy Chief Minsiter Revenue ( Sri Mohd. Mehmoodali) :- (a) No, Sir.

(b) Does not arise.

(c) Yes, Sir.

(d) Government appointed Sri Shyam Kumar Sinha, IAS (Retd) as Chairman, Task Force for verifying the appropriateness of land allotments vide G.O. Rt. No. 1261, General Administration (SC-A) Department, Dated 05-12-2014.

*931.Q.- Sarvasri Koosukuntla Prabhakar Reddy, Vemula Veeresham, Pailla Shekar Reddy and Smt. Gongidi Sunitha :- Will the Minister for Irrigation be pleased to state;

(a) whether there is any proposal to increase the capacity of Pillaipally Canal which fulfills the irrigation needs of Munugode, Nakrekal and Bhongir Constituencies of Nalgonda District.

(b) if so, the present stage of works of the above said canal; and

(c) the time by which the said works will be completed?

*931.A.- Minister for Irrigation (Sri T. Harish Rao) (a) Yes, Sir.

(b) The feasibility to increase the capacity of Pillaipally canal is under examination.

(c) Soon after completion of investigation and as per feasibility report the scheme will be proposed for taking up to increase the capacity of Pillaipally canal.

*877.Q.- Sarvasri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Kha, Mohd Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdullah Balala and Kausar Moinuddin:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the traffic problems are worsening day by day in the Twin Cities of Hyderabad and Secunderabad;

(b) whether it is also a fact that a team of officials visited other States and Foreign Countries to study their system so as to solve traffic snaris;

(c) if so, the details of the States and Countries they visited their findings and suggestions; and

(d) the funds spent ontheir visits ?

*877.A.- Minister for Home (Sri Naini Narasimha Reddy):- (a) No Sir.

(b) Yes Sir, Deputy Commissioners of Police, Traffic, Hyderabad have visited Metro Cities like Delhi, Chennai, Bangalore and Kolkata. No officials visited Foreign Countries to study Traffic Management.

(c) The following are the observations and suggestions :

(i) Delhi Police has one Team which studies the traffic problems and work in co-ordination with civic authorities and thereafter civic authorities take up road improvements.

Similar team has been formed in Hyderabad City Police and they are working with GHMC for

improvement of roads and working for pedestrain's safety.

(ii) In the Kolkata City Police they have public announcement system at all junctions of city. And also engaging sevics of Traffic volunteers for assisting the Traffic Police for regulating the traffic.

In Hyderabad City also public announcement system is tried on pilot basis at few junctions. (1600) Home Guards are being engaged for traffic regulation in Hyderabad City.

(iii) All Metro Major Cities are following e-Challan system for traffic violation by the commuters.

Hyderabad City Police have already started e-Challan in the year 2007 and it is working satisfactory.

(d) An amount of Rs. 48,000/- was spent for the visit of officers to the above cities.

*718.Q.- Sarvasri Ashannagari Jeevan Reddy, Guvvala Balaraju, Smt. Ajmeera Rekha, Sarvasri Putta Madhukar, Malipeddi Sudheer Reddy, Chinta Prabhakar, Vemula Veeresham, Challa Dharma Reddy, Akbaruddin Owasi, Mumtaz ahmed Khan, Mohd Moazam Khan, Jaffar Hussain, syed Ahmed Pasha Quadri Ahmed Bin Abdullah Balala and Kausar Moinuddin:- Will the Minister for Housing, Law and Endowments be pleased to State:

(a) whether it is a fact that the Government of India has assured in A.P. Re-organisation Act, 2014 to provide a separate High court for Telangana State;

(b) whether it is also a fact that due to inordinate delay in bifurcating the existing High Court the State Government, the General public and the district level courts are facing numerous problems; and

(c) if so, whether the Govenment is seriously pursuing with the Government of India to bifurcate the High Court, the details thereof ?

*718.A.- Minister for Law (Sri A. Indrakaran Reddy):- (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The Government is taking all steps for separationof High Court. On 18-03-2015 both the Hon'ble Houses of Legislature unanimously adopted a Resolution to request the Government of India to bifurcate the Common High Court at Hyderabad forthwith and sent to the Ministry of Law & Justice, Government of India. The Hon'ble Minsiter, Law and Justice, Government of India addressed a letter requesting the Hon'ble Chief Justice of High Court of Judicature at Hyderabad for the State of Telangana and the State of Andhra Pradesh to look into the matter so that the two separae High Courts for the t wo States are established at Hyderabad expeditiously.

*953.Q.- Sarvasri N.V.S.S. Prabhakar, Malipeddi Sudheer Reddy, Kalvakuntla Vidya Sagar Rao, Dr. G. Chinna Reddy, Tammannagari Ram Mohan Reddy, Challa Vamshichand Reddy and Puvvada Ajay Kumar :- Will the Hon'ble Chief Minister be pleased to State:

(a) whether it is a fact that the abnormal delay in the bifurcation of staff and fixation of cadre strength of each department adversely affecting the functioning of the Government; and

(b) if so, the measures to taken in the matter.

*953.A.- Chief Minister ( Sri K. Chandra Shaker Rao):- (a) Majority of the staff has ben allocated ona provisional basis.

(b) State Govt. has been remining the Govt. of India to complete the entire process expeditiously.

***NOTE FOR POSSIBLE SUPPLEMENTARIES ON LAQ 953 (STARRED)***

* Provisional orders to serve were issued on the eve of the appointed day i.e., 02-06-2014 by the Central Government to identified employees/ officers of the Andhra Pradesh Secretariat and Heads of Departments at the State level to serve the State of Telangana.

*The Central Government constituted an Advisory Committee on State Government employees, other than All India Services under Section -80 of the A.P. Reorganisation Act, 2014 on the 29th March, 2014, to frame guidelines for allocation of State Government employees for a period of one year which was extended up to 15-10-2015.

*The Advisory Committe met the employees associations, departmental officials, etc., visisted the State of Madhya Pradesh, held 8 sittings beginning with the 11th April 2014 till the 11th August 2014 in order to frame guidelines and framed guidelines and approvided by the Government of India on the 29th October, 2014.

***Details of approval of Guidelines***

* Draft Guidelines were approved in its meetings held on 30-06-2014.

*Revised draft Guidelines were approved in its meeting held on 25-07-2014.

*Draft Guidelines were published on 25-07-2014 in websites calling for comments and suggestions.

*Last date for receipt of comments and suggestions 05-08-2014.

*Date on which the Committee finalised the draft Guidelines in the lihgt of comments and suggestions 13-08-2014.

*Date of approval of Draft Guidelines and minutes of the Committee meeting by the committee circulation o 04-09-2014.

*Date of which the Draft Guidelines wre sent to the DOPT on 05-09-2014.

*Date of approval of the Guidelines by the G.O.I., on 29-10-2014.

*Date of submission of proposal to GOI for minor modification to the guidelines on 11-12-2014.

*Date of approval of modification on 01-01-2015.

*The actual proces of allocation started ofter receipt of approved guidelines i.e., in the month of January, 2015.

*In order to expeditiously undertake the whole process of determination of cadre strength and distribution of posts between the two Staes, calling of options and tentataive and final allocation of personnel are being computerised throught the CGG and the same kept in the A.P. Reorganisation Web site.

***The following are the major steps in allocation of State Cadre employees.***

*Determing the cadre strength of state cadre posts aws on 01-06-2014 and their Division (HOD-wise) between the two Sucessor States.

*Publication of provisional notificaion giving the details of the cadre strength proposed (category of post wise) and their division and inviting comments/representations there on.

*Review and consideration of the comments/ representations received on the notified proposed division of cadre strength, and revision/modification of the proposed Cadre Strength of each departemnt in consultation with H.O.Ds.

*Obtaining the prevailing seniority list of allocable employees as on 01-06-2014.

*Obtaining the confirmation/acceptance of the States to allow the allocation of all Last Grade Employees and light Vehicle Drivers as per their respective options, following guideline 18 (j).

*Facilitating the eligible allocable employees in state cadre posts provisionally notified and tentatively revised as above to fill in the Option Form online and obtaining the hard capies of the Option Form, duly signed by the employee, and verified/certified by the concerned HODs.

*Obtaining the updated, verified and authenticated data (Form-III), including proposal of the HODs for allocation of personnel, related to the listed allocable employees.

*Publication of Tentative Allocation List inviting representations there on.

*Consideration of representations and adjustment of cadre strength and final determination of cadre strength and its allocation between the two States, based on the representations.

*Preparationof Final Allocation List by the Commitee based on the recommendations of the Commiteee onthe represenatations against the tentative allocation notified.

*Submission of Proposed Final Cadre Strength (Recommended Final) and its division between the Successor States to GOI for approval.

*The process of calling for submission of option expressing preference to serve one of the States has also begun.

*The A.P. Government prepared a list of 89 departments. Total number of depts. for which cadre strength is published 76 out of 89 as on 13-03-2015. Total number of depts. for which last date for rgistering representations/ observations is over 75. Total number depts. for which option are called is 42. Total number of depts. for which date of option filing by the employees is over 25.

*Based on options and the final cadre strength so arrived final allocation of employees of the state cadres to the two States will be recommended to the Govt. of India for approval of the cadre strength and the final allocation of employees.

*Govt. is taking all necessary steps for completion of entire process of bifurcation and fixationof cadre strength by October 2015. Govt. of India has also given a detailed time table to complete the work by 15-10-2015. while extending the term of Kamalanathan Committee.

## Annexure - I

| Sl. No. | Task | Expected date of accomplishment |
|---|---|---|
| 1. | Determining the cadre strength of state cadre posts as on 01-06-2014 and their Division (HOD-wise) between the two Successor States. | 15-03-2015 |
| 2. | Publication of provisional notification giving the details of the cadre strength proposed (category of post wise) and their division between each HOD to the successor States and inviting comments/ representations there on. | 15-03-2015 |
| 3. | Review and consideration of the comments/representations received on the notified proposed division of cadre strength, and revision/modification of the proposed Cadre Strength of each department as may be necessary in consultation with HODs. | 31-03-2015 |
| 4. | Obtaining the prevailing seniority list of allocable employee is on 1-6-2014 corresponding to each of the notified categories of Posts from the concerned HODs. | 31-03-2015 |
| 5. | Facilitaing the eligible allocable employees in state cadre posts provisionally notified and tentatively revised as above to fill in the Option From online and obtaining the hard copies of the Option Form, duly singed by the employee, and verified/certified by the concerned HODs. | 30-04-2015 |
| 6. | Obtaining the updated, verified and authenticated data (Form-III), including proposal of the HoDs for allocation of personnel, related to the listed allocable employees. | 21-05-2015 |
| 7. | Preparation of Tentative Allocation List basd on modified cadre strength referred to in (iii) above. | 21-06-2015 |
| 8. | Completion of publication of Tentataive Allocatiaon Last inviting representation there on. | 21-06-2015 |
| 9. | Consideration of representation and adjustmentn of cadre strength and final determination of cadre strength and its allocation between the two States, basd on the representations. | 10-08-2015 |
| 10. | Preparation of Final Allocation List by the Committee based on the recommendations of the Committee on the representations against the tentative allocation notified. | 30-08-2015 |
| 11. | Submissionof Proposed Final Cadre Strength (Recommended Final) and its division between the Successor Staes to GOI for approval. | 30-09-2015 |
| 12. | Submission of (Recommended) Final Allocation Lists to GOI for approval. | 30-09-2015 |
| 13. | Examination & Submission of the recommendations of the AC by DOPT to MOS (PP). | 15-10-2015 |

*747.Q.- Sri Koppula Eshwar:- Will the Minister for Scheduled Tribes Development be peased to state:

(a) whether there is any proposals to establish a new Tribal Social Welfare Residential School at Gollapally Mandal of Karimnagar District; and

(b) if so, the time by which the said proposal will be implemented?

*747.A.- Minister for Tribal Welfare (Sri A. Chandulal):- (a) No Sir.

(b) Does not arise.

*952.Q.- Sri Aroori Ramesh, Smt. Gongidi Sunitha, Sarvasri Rasamai Balakishan and N.V.S.S. Prabhakar :- Will the Minister for S.T. Welfare & Tourism and Culture be pleased to state:

(a) whether it is a fact that the Bathukamma Festival 2014 was a great success and has evoked lot of interest among people ;

(b) if so, the measure taken to attract tourists withinthe Country and from abroad and promote tourism in Telangana ?

*952.A.- Minister for Youth Advancement, Tourism & Culture (Sri A. Chandulal):- (a) Yes, Sir.

(b) The festival was published throughout the Country as 'Telangana' Floral Festival' and TSTDC has launched special packages during Bathukamma to attract tourists from all over India.

*854.Q.- Sarvasri Solipeta Ramalinga Reddy and N.V.S.S. Prabhakar :- Will the Chief Minister be pleased to State:

(a) whether it is a fact that the Government is committed for the welfare of the Journalists in the State;

(b) whether it is a fact that the Government is intending to give Health Cards and Accreditation Cards to the Journalists in the State;

(c) whether it is also a fact that the Government has decided to release Rs. 10 cores towads the Journalist Welfare Fund;

(d) if so, the time by which the said welfare measures will be implemented ?

*854.A.- Chief Minister ( Sri K. Chandrashkar Rao):- (a) Yes Sir.

(b) Yes Sir.

(c) Yes Sir, Govt. have released the amount vide G.O.Rt. No. 618, GA (Ser. A) Dept., dated. 24-02-2015.

(d) Would be done expeditiously.

MR. SPEAKER: Now, the question hour is over. The remaining questions are deemed to have been answered.

## ప్రకటన – 1

## జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి

MR. SPEAKER: I am to announce to the House that as per the proviso Rule 41 and also sub rule (7) of Rule 51 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly, answers to 41 Starred Questions, 9 Un-Starred Questions and 1 Short Notice Questions, which were not included in the list till 26th March, 2015 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House. §

## ప్రకటన –2

## నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు నిబంధన 74, 344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి

I am also to announce to the House that in respect of Starred, Un-Starred, Short Notice Questions and notices under Rule 74, Rule 344 which were admitted and communicated to the departments for which answers have not been furnished, the Ministers concerned are directed to furnish the replies directly to the Members.

The Papers to be Laid on the Table, are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy of the Report of the Comptroller and Auditor General of India, on the State Finances for the year eneded March, 2014, as required under Article 151 (2) of the Constitution of India.

2. A copy each of the Report of the Comptroller and Auditor General of India, on the Appropriation Accounts and Finance Accounts for the year 2013-14, as required under Article 151 (2) of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India, on the General and Social Sector for the year ended March, 2014, as required under Article 151 (2) of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India, on the Revenue Sector for the year ended March, 2014, as required under Article 151 (2) of the Constitution of India.

5. A copy of 93rd Annual Report and Accounts of the Singareni Collieries Company Limited for the year 2013-14, as required under Section 394 of the Companies Act, 2013.

## ప్రభుత్వ బిల్లు

## 2015, తెలంగాణ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI T. SRINIVAS YADAV: Speaker sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2015."

MR. SPEAKER: Motion moved. The question is: "That leave be granted to introduce the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2015. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానం అనుమతి గురించి

ఆర్ రవీంద్ర కుమార్ గారు రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now tea break for 10 minutes.

(The House then adjourned at 10.47am for 10 Minutes)

(The House re-assembled at 11.27 a.m., with the Hon'ble Deputy Speaker in the Chair)

11.20 ఉ. MADAM DY. SPEAKER : The supplementary agenda is deemed to be have been laid. Now Government Resolution. Hon'ble Minister Sri Pocharam Srinivas garu……………

## ప్రభుత్వ తీర్మానాలు

### 1. పంటల బీమా పథకం గురించి

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ఈ విషయం రైతులకు సంబంధించినటువంటి అంశం, చాలా ముఖ్యమైనటువంటిది. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ జనాభాలో 75శాతం రైతులున్నారు. కాని ఆ రైతులకు ఎప్పుడైనా ప్రకృతి వైపరిత్యాల వల్ల పంట నష్టం జరిగితే, ఇప్పుడున్నటువంటి పద్ధతి చాలా లోపభూయిష్టంగా ఉన్నది. కనుక దీనికి భారతదేశంలోనే మొట్టమొదటిగా మన రాష్ట్రంలో ఒక కొత్త పద్ధతిని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని ప్రతిపాదిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క అనుమతితో, వారి ఆదేశంతో ఈ పంటల భీమా పథకాన్ని సవరించడానికి గౌరవ సభలో దీనిని ప్రతిపాదిస్తున్నాము.

### 11.30 ఉ. పంటల బీమా పథకంపై తీర్మానము

ఎండనక, వాననక ఆరుగాలం కష్టపడి రైతులు పండించడిన పంట చేతికోచ్చే దాకా నమ్మకం లేని పరిస్థితి ఉంది. అలాంటి సందర్భాలను మనం అనేక సార్లు చూశాం. వడగండ్లు, తుఫాన్లు, కరువు లాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. ఇలాంటి సందర్భాల్లో రైతులను అదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా పంటల బీమా పథకం సమగ్రంగా లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. మనుషులు, జంతువులకు ప్రాణహాని కలిగినా, జబ్బు చేసినా, చివరికి మనుషులకు చెందిన ఆస్తులు, వాహనాలు, ఇతరత్రా పరికరాలు చెడిపోయినా, పనికిరాకుండా పోయినా బీమా సౌకర్యం పొందే వెసులుబాటుంది. కానీ ప్రస్తుతం అమల్లో ఉన్న వ్యవసాయ బీమా పథకం వల్ల పంట నష్టపోయిన రైతులు బీమా సౌకర్యం మాత్రం పొందలుకపోతున్నారు. ఈ పథకం ఓ రైతు యూనిట్‌గా కాకుండా, ఓ గ్రామం యూనిట్గా అమలు కావడమే ఇందుకు కారణం.

ప్రస్తుతం మూడు బీమా పథకాలున్నాయి.

1. జాతీయ వ్యవసాయ పంటల బీమా పథకం.
2. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం.
3. సవరించిన జాతీయ వ్యవసాయ పంటల బీమా పథకం.

ఈ మూడు పథకాలు 2008 నుంచి అమల్లో ఉన్నాయి. ఈ పథకంలో భాగస్వాములయ్యేందుకు 48.25 లక్షల మంది రైతులు ప్రీమియం చెల్లించారు. అందులో కేవలం 8.86 లక్షల మంది మాత్రమే బీమా పరిహారాన్ని పొందగలిగారు. మిగతా వారు ప్రీమియం చెల్లించినా, పంట నష్టపోయినా పరిహారం పొందలేకపోయారు. దీనికి కారణం ప్రస్తుత బీమా పథకాలు గ్రామం యూనిట్‌గా తయారయ్యాయి. అంటే ఏదైనా వైపరీత్యం వచ్చి ఊరంతా నష్టపోతే తప్ప రైతులకు పరిహారం అందదు. చాలా సందర్భాల్లో ఎంతటివైపరీత్యం వచ్చినా కొద్ది మంది రైతులకు మాత్రమే నష్టం కలుగుతుంది. అలాంటి సందర్భాల్లో రైతులు పరిహారం పొందలేకపోతున్నారు. అందుకే ఇప్పుడున్న నిబంధనలు సవరించి, ఏ పంటకు ఆ పంటకు వర్తించేలా రైతులకు వ్యక్తిగతంగా పంటల బీమా వర్తింపచేసినట్లయితే కష్టకాలంలో బీమా పరిహారం అందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే బీమా పథకంలో మార్పులు రావాలని ఆకాంక్షిస్తున్నాము. బీమా యూనిట్‌ను గ్రామస్థాయి నుంచి రైతు స్థాయికి తగ్గించాలని కోరుతున్నాము. దీని వల్ల ప్రతీ రైతు బీమా పరిధిలోకి వస్తారు. ఏదైనా విపత్తు సంభవిస్తే మిగతా వారితో సంబంధం లేకుండానే.. తాను నష్టపోయిన పంటకు పరిహారం పొందుతారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా రైతు ఒక యూనిట్ ప్రాతిపదికన వ్యవసాయ బీమా పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మా విన్నపాన్ని మన్నించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ తీర్మానం చేస్తున్నది.

కె. చంద్ర శేఖర్ రావు,
ముఖ్యమంత్రి.

## 2. పంటల బీమా పథకం–రైతులను యూనిట్ ప్రాతిపదికగా తీసుకోవడం గురించి (ఆమోదించబడినది)

పంటల బీమా పథకాల క్రింద గ్రామాన్ని/ మండలాన్ని / జిల్లా యూనిట్‌గా కాకుండా, రైతును యూనిట్ ప్రాతిపదికగ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిందిగా ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుంది.

కె. చంద్ర శేఖర్ రావు,
ముఖ్యమంత్రి,
తెలంగాణ రాష్ట్రం.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు ప్రతిపాదించిన తీర్మానం ముఖ్యమైనది. గతంలో మండలం యూనిట్‌గా తదుపరి చేసిన మార్పులకనుగుణంగా గ్రామం యూనిట్‌గా కావడంతో యావత్ గ్రామంలో యాభై శాతం పైగా పంట నష్టపోతేనే బీమా సౌకర్యం అమలవ్వడానికి అవకాశం లేదు. తీర్మానంలో రైతు యూనిట్‌గా తీసుకోవాలని ఏదైతే ప్రతిపాదిస్తున్నారో ఇది చాలా సంతోషం, ఆహ్వానించదగ్గ ప్రతిపాదనగా భావిస్తున్నాము. రైతు యూనిట్‌గా పేర్కొనటంతోపాటుగా సర్వే నెంబర్ వారీగా కూడా దానికి యాడ్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఒక రైతు పది సర్వే నెంబర్లలో పది స్థానాలో పొలం కలిగి ఉంటాడు. ఆ రైతుకు మొత్తం అదనంగా ఉన్న భూమి యాభై శాతం నష్టపోతేనే తప్ప ఈ బీమా అందడానికి అవకాశం ఉండదు. ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం, ఏ సర్వే నెంబర్‌కు ఆ సర్వే నెంబర్ యాభై శాతం నష్ట పోతే అతనికి ఈ లబ్ధి చేకూరే విధంగా ఉంటుందనే ఆలోచన మీద్వారా వ్యక్తం చేస్తున్నాను. దానికి తోడు ఈ పంటల బీమా పథకంలో ప్రత్యేకించి హార్టీ కల్చర్ మామిడికి ఇన్స్యూరెన్స్ చేస్తే దానికి కొమ్మలు తెగిపడిపోతేనే తప్ప దానికి వర్తించే అవకాశం లేదు. పూత రాలిపోతే మరల రాదు, పిందె రాలిపోతే మరల రాదు. చెట్టు విరగవలసిన అవసరం లేదు. బీమా చేస్తున్న వారి ఆంక్షలకు అనుగుణంగా, వారి మార్గదర్శకాలకు అనుగుణంగా చెట్టు కొమ్మలు విరిగితేనే వర్తిస్తుంది. తప్ప లేకపోతే బీమా సౌకర్యం వర్తించదు. నేను ప్రాక్టికల్‌గా అనుభవించాను. దీనిని ఎగ్జామిన్ చేయించండి. పూర్తి స్థాయిలో రైతుకు లాభం చేకూరే విధంగా యాభై శాతం పంట ఏ సర్వే నెంబర్ వారీగా పండ్ల తోటలో ఉండే నష్టాన్ని కూడా పూత కాని పిందెకాని రాలిపోతే పొందే విధంగా, రైతుకు లబ్ధి చేకూరే విధంగా తగు మార్పులు చేస్తే బాగుంటుందని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె. లక్ష్మణ్ః అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈ తీర్మానాన్ని మేము స్వాగతిస్తున్నాము. మంత్రిగారు చెప్పినటువంటి విధంగా ఈ బీమా పథకం నేరుగా ఎవరైతే రైతు నష్టపోతున్నాడో ఆ రైతుకు వ్యక్తిగతంగా నష్టపరిహారం చెల్లించే రీతిలో ఈ బీమా పథకం కొనసాగాలనేది మంచి ఆలోచన. ఇంతకంటే ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో దాదాపు వ్యవసాయం అంతా బోరుబావుల మీద ఆధారపడి చేస్తున్నారు. అకాల వర్షాల వల్ల అయితేనేమి, కరువు వల్ల, తుఫానుల వల్ల, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు గతంలో గ్రామం, మండలం యూనిట్‌గా తీసుకోవడం వల్ల చాలా మంది అందులో ఆశించిన మేరకు ఈ నష్టపరిహారం రాకపోయేది. అనేక సందర్భాలలో మనం

చూశాము మన రాష్ట్రంలో తెలంగాణలో రైతు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడనే రైతులు దాదాపు నూటికి ఎనభై శాతం పైగా రైతులు అప్పుల ఊబిలోకి నెట్టబడ్డారు. అందుకే మన రాష్ట్రంలో ఎక్కువ రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. దానికి ప్రత్యామ్నాయంగా ఉపశమనం కల్పించడానికి రైతు కష్టపడి అప్పు చేసి పంట పండిస్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాన్ని ఆదుకోవడానికి ఇది దోహదపడుతుందని నేను భావిస్తున్నాను. గతంలో కూడా జయతీ గోష్ కమిటీ, స్వామినాథన్ కమిటీ వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఎన్ని సిఫారసులు వచ్చినప్పటికీ చివరికి ప్రకృతి మీద ఆధారపడి రైతు బ్రతికే పరిస్థితి వస్తుంది కాబట్టి ఈ సందర్భంలో వారు చెప్పినట్టుగా రైతు కౌలుదారు అయినా, స్వంత దారు అయినా అందరికీ వర్తింప చేసే రీతిలో బీమా అనేది రైతు వ్యక్తిగతంగా చేయడం సబబుగా భావిస్తూ భారతీయ జనతాపార్టీ పరంగా దీనిని మేము సమర్థిస్తున్నాము.

శ్రీ రవీంద్రకుమార్ రమావత్: మేడమ్ గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన పంటల భీమా పథకానికి సంబంధించి రైతులు చాలా లాభం ఉంటుంది. చాలా రోజుల నుండి సిపిఐ పార్టీ తరపున అనేక రకాలుగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాము. ఈ బీమా పథకంలోని లొసుగుల వల్ల భీమా పథకాన్ని పొందే అవకాశం లేకుండా పోతుంది. వర్షాలు ఒకే ఊరిలో ఒకే భూమిలో ఒకే సర్వేనెంబర్‌లో ఒక వైపున వర్షం పడుతుంది, ఒకవైపు వర్షం పడక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వర్షాలు కూడా ఆ విధంగా మారిపోయాయి. బయట ప్రయివేటు అప్పులు, బ్యాంకులలో కొత్త అప్పులు రాకపోవడం వల్ల వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. రైతులను ఆదుకోవడానికి ఈ రోజు రైతుల వారీగా నష్టపోయే వారిని పంటల భీమా పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని తీర్మానం చేయడానికి మేము స్వాగతిస్తున్నాము. దీనితోపాటు ఇది సందర్భం కాకపోయినా మంత్రిగారు రైతు ఆత్మహత్యల గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు రైతుల గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది . ఆ రైతుల యొక్క ఎక్స్‌గ్రేషియా పెంచడానికి ఆలోచన చేయాలని పదేపదే అడుగుతున్నాను. దాని గురించి మేము వాయిదా తీర్మానం కూడా ఇచ్చి ఉన్నాము. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం వారికి భరోసా కల్పించడానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించే క్రమంలో ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే పక్క రాష్ట్రం వారు రూ1.5 లక్షల నుండి రూ.5 లక్షలు చేశారు.

**11.40 ఉ.** రైతులకు రూ. 5,00,000/ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. రైతులకు సంబంధించి రైతుల ఉత్పత్తుల మీద ఆ పరికరాల మీద అయిదు శాతం వ్యాట్ ఉంది. వజ్రాలు, వైడూర్యాలు కొనుక్కునే వారికి మాత్రం వన్ పర్సెంట్ వ్యాట్ ఉంది. రైతులకు సంబంధించి ఇలాంటి కొన్ని ఇబ్బందులున్నాయి. మంత్రి గారు ఈ విషయమై ఆలోచించాలి. రైతులకు సంబంధించి మా మద్దతు ఉంటుంది, ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సిపిఐ(ఎం) పార్టీ స్వాగతిస్తుంది. పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల, పంట మొత్తం దెబ్బతింటుంది. రైతును యూనిట్‌గా తీసుకొని వారికి రుణ సహాయం చేయడం మంచి పరిణామం. తెలంగాణ రాష్ట్రంలో 800 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. వారికి మనోధైర్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER: The question is:

"That this House unanimously resolves to urge the Government of India to treat ***Farmer as Unit*** instead of Village/Mandal/District as unit under the Agriculture Crop Insurance Schemes."

(PAUSE)

The Motion was adopted and the Resolution was passed.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2015, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.1) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.1) Bill, 2015."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.1) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### 2. 2015, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2015."

MADAM DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now discussion on the Appropriation Bills.



## సభా కార్యక్రమము

MADAM DEPUTY SPEAKER: The Notice of Privilege Motion is under consideration of the Hon'ble Speaker.

(INTERRUPTIONS FROM Dr.J.GEETHA)

ఆ విషయం స్పీకర్ గారి కన్సిడరేషన్‌లో ఉంది. వారి కన్సిడరేషన్‌లో ఉండగా మీరు మాట్లాడతామనడం సబబు కాదు. మీరు సీనియర్ సభ్యులు, ప్రతి దానికి ఇలా అడ్డం పడడం కరెక్ట్ కాదు. అప్రాప్రియేషన్ బిల్ మూవ్ అయ్యింది.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, వాళ్లు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. స్పీకర్ గారి కన్సెంట్ ఉంటేనే వారు మూవ్ చెయ్యవచ్చు. స్పీకర్ గారి కన్సెంట్ తీసుకొని వారు మూవ్ చెయ్యవచ్చు. దయచేసి స్పీకర్ గారు వచ్చినప్పుడు మూవ్ చేయమని కోరుతున్నాను.

SRI K. TARAKARAMA RAO: The Rules of Procedure and Conduct of Business are very clear. Rule 168 deals with "Question of Privilege" and Rule 169 deals with "Notice of question of Privilege".

Rule 168 says, "A member may, with the consent of the Speaker, raise a question involving a breach of privilege either of a member or of the House or of a Committee thereof.'

Rule 169 says, "A member wishing to raise a question of privilege shall give notice in writing to the Secretary before the commencement of the sitting on the day the question of privilege is proposed to be raised. If the question of privilege raised is based on a document, the notice shall be accompanied by the document."

Madam Deputy Speaker, the Notice has been served. The Hon'ble Speaker is already considering it. Therefore, there is no point for raising it again in the House. When the matter is under consideration of the Hon'ble Speaker, he has to await his decision. There is no other way around it.

## ప్రభుత్వ బిల్లులు
## 1. 2015, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.1) బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.6) మరియు 2. 2015, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లులపై - చర్చ (2015/ఎల్.ఎ.బిల్లు నెం.7) (ఆమోదించబడినవి)

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్ పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి ఫుల్ బడ్జెట్ ప్రెజెంట్ చేసినందుకు గౌరవ ఆర్థిక మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి నా శుభాకంక్షలు, నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

11.50 ఉ. అప్రాప్రియేషన్ బిల్లు 2015 విషయంలో ముందుగా ఆర్థిక మంత్రిగారు శాసనసభలో ప్రవేశపెట్టిన ఫిగర్లు, రివైజ్డ్ ఎస్టిమేట్ ఫిగర్స్ అరెండూ ఒకే విధంగా ఉన్న విషయాన్ని గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇదివరకే ఎత్తిచూపడం జరిగింది. దీనిపై చాలా మంది పెద్దలు ఇప్పటికే ఈ సభలో మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఆర్థిక మంత్రిగారు కూడా ఈ సమావేశాలు పూర్తయ్యేలోపు రివైజ్డ్ ఫిగర్లు ఈ సభలో ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. కానీ ఈరోజు వరకు అంటే సమావేశాల చివరి రోజు కూడా రివైజ్డ్ ఎస్టిమేట్ ఫిగర్లు ఈ సభకు ఇవ్వలేదు. రివైజ్డ్ ఎస్టిమేట్ ఫిగర్లు సభకు సమర్పించకపోవడం శాసనసభకే అగౌరవం. The sanctity of the Assembly is under doubt. బడ్జెట్ ఎస్టిమేట్లు సంవత్సరం బిగినింగ్‌లో ఇచ్చి సంవత్సరం చివర్లో రివైజ్డ్ ఎస్టిమేట్లు ఇవ్వడం జరుగుతుంది. దానిపై చర్చ జరుగుతుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి మాసంలో జరిగినప్పుడు కూడా revised estimates used to be submitted to the House alongwith the budget. ఇవ్వాళ 26 మార్చి అయినప్పటికీ రివైజ్డ్ ఎస్టిమేట్లు శాసనసభలో ప్రవేశపెట్టలేదంటే ఆర్థిక శాఖ ఏ విధంగా పని చేస్తుందనేది అర్థం కావడం లేదు. ఈ సందర్భంలో ప్రభుత్వం వద్ద ఫిగర్సు ఉండి కూడా సభలో పెట్టదల్చుకోలేదని మేం భావిస్తున్నాము.

అప్రాప్రియేషన్ బిల్లు ద్వారా ఈ బడ్జెట్‌లో ఆమోదించిన నిధులకు ఖర్చు పెట్టుకునే అధికారం మనం వివిధ ప్రభుత్వ శాఖలకు ఇస్తున్నాం. ఇప్పుడున్న ఆర్థిక సంవత్సరంలో యాక్చువల్ ఫిగర్లు, రివైజ్డ్ ఎస్టిమేట్ ఫిగర్లు ఏమిటని తెలియకుండా అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడటం చాలా కష్టం. అయినప్పటికీ నేను కొంత గెస్‌వర్క్ చేసుకొని మాట్లాడుతున్నాను. 2014-15 బడ్జెట్‌లో ప్లాన్ కింద రూ.48 వేల కోట్లుగా అంచనాలు వేసి నాన్‌ప్లాన్ క్రింద రూ.52 వేల కోట్లు అంచనా వేసి సభకు సమర్పించడం జరిగింది. ఆ తరువాత అసలు దేనికి ఎంత ఖర్చు పెట్టారు అనేది ఎవరికీ తెలియదు. కానీ ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌పై గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ plan expenditure as on 23rd March is Rs.20,010 కోట్లు అని చెప్పారు. అంటే రూ.48 వేల కోట్ల ప్లాన్ బడ్జెట్‌కు ఈ ప్రభుత్వం కేవలం రూ.20 వేల కోట్లు మార్చి, 23 వరకు ఖర్చు పెట్టిదంటే ఏ స్థాయిలో ప్రభుత్వం అభివృద్ధి గానీ సంక్షేమ పథకాలు గానీ నీరుగారుస్తుందో ఒకసారి గమనించాలని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్: ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చర్చకు వచ్చినప్పుడు మన గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ రూ.48 వేల కోట్ల ప్లాన్ బడ్జెట్‌లో ఈసారి రూ.20 వేల 10 కోట్లు మాత్రమే మార్చి 23 వరకు ఖర్చు పెట్టామని చెప్పారు. Whether it is fact or not, let the Finance Minister has to clarify.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: లక్ష్మణ్ గారూ మీరు లేవనెత్తిన అంశానికి సంబంధించి ఆర్థిక మంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, నేను వంద సార్లైనా ఈ సభలో చెప్పి ఉంటాను. 2014-15 బడ్జెట్ ఎస్టిమేట్లు తయారు చేసేప్పుడు మాకు చరిత్ర లేదు. పాత ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడు పాత రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం గానీ ఖర్చు గానీ చేసేటప్పుడు పది సంవత్సరాలు వెనక్కి వెళ్లి బడ్జెట్ రూపకల్పన చేసుకుంటారు. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే జూన్ 2వ తేదీనాడు. మనం సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు కేవలం ఈ పది జిల్లాలకు ఎంత ఆదాయం వచ్చింది, ఎంత ఖర్చు పెట్టే ఆస్కారమున్నదనేది అందాజాగా మాత్రమే వేసుకోవడం జరిగింది. అంతే కాకుండా బడ్జెట్ రూపకల్పన సందర్భంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి కూడా వాళ్ల వాళ్ల బడ్జెట్ పుస్తకాలలో ప్రాజెక్ట్ చేసి రాష్ట్రాలకు కమ్యూనికేట్ చేయబడిన అంశాల మీద ఆధారపడి మేం బడ్జెట్ రూపకల్పన చేసుకున్నాము. కొత్తగా రాష్ట్రం ఏర్పడింది కాబట్టి బ్యాక్‌వర్డ్ రీజియన్‌లకు కొంత ఫండ్‌నిచ్చే ఆస్కారముంటుందనే ఉద్దేశంతో రీ ఆర్గనైజేషన్ బిల్లులో పొందుపర్చిన ప్రకారమే చేశాము. మొన్న కూడా నేను చెప్పిందేమిటంటే తప్పకుండా ఇది ప్రజలకు తెలియాల్సిన అంశం, ఇది దాచిపెడితే దాగేది కాదు, వందకు వంద

శాతం ఈ సభ ద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేయాల్సిన అవసరమున్నది కాబట్టి నూటికి నూరు శాతం 26వ తారీఖు వరకు ఎంత ఆదాయం వచ్చింది, ఎంత ఖర్చు అయిందన్నది తప్పనిసరిగా చెబుతాం. సభ్యులందరు మాట్లాడిన తరువాత ప్రభుత్వపరంగా సమాధానం చెప్పేటప్పుడు ఆదాయం ఎంత, ఖర్చు ఎంత అనేది తప్పనిసరిగా చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రి గారు చెప్పేది తప్పు. మేం మాట్లాడిన తరువాత మంత్రిగారు సభకు ఫిగర్లు సబ్‌మిట్ చేస్తామంటే ఎలా? తెలంగాణ రాష్ట్రం జూన్, 2వ తారీఖున ఏర్పడింది కాబట్టి అప్పటి నుంచి ఎంత ఖర్చు పెట్టారనేది చెప్పమంటే చెప్పడం లేదు.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, యాక్చువల్ బడ్జెట్ ఇప్పుడైతే వచ్చే ఆస్కారం లేదని గౌరవ సభ్యులకు తెలుసు. 2014-15కి సంబంధించిన యాక్చువల్ బడ్జెట్ ఆడిట్ పూర్తయిన తరువాత తప్పకుండా సభలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇప్పుడు కేవలం అప్రాక్సిమేట్ ఫిగర్లు మాత్రమే మేం ఇవ్వగలం. రివైజ్డ్ బడ్జెట్ కూడా ఈ సభలో ఎందుకు ప్రవేశపెట్టలేదనేది కూడా స్పష్టంగా చెప్పాం. బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత జరిగిన చర్చలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ అందాజాగా రూ.60 వేల కోట్ల పైచిలుకు ఆదాయం వచ్చినట్లుగా ఉన్నది. రూ.60 వేల కోట్ల పైచిలుకు ఖర్చు పెట్టామని చెప్పారు. వీటికి సంబంధించిన కారణాలను కూడా ముఖ్యమంత్రి గారు ఇదివరకే చెప్పారు. ఆడిట్ జూన్, జూలై మాసాలలో జరుగుతుంది. ఆడిట్ కాకపోయినా కూడా రాష్ట్రఆదాయం, ఖర్చు ఏమిటన్నది సుమారుగా చెప్పాం.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఆడిట్ జరిగిన తరువాత లెక్కల్లో అయిదు, పది శాతం అటూ, ఇటూ అవుతుంది. ఇప్పటివరకు సుమారు రూ.60 వేల కోట్లు ఖర్చు పెట్టామని ప్రభుత్వం తరఫున చెప్పారు. దీనిని ఆధారం చేసుకొని మేం చర్చించాల్సిన అవసరమున్నది. మొత్తం ఒక లక్షా ఆరు వేల కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ.60 వేల కోట్లు ఖర్చు చేశారంటే సుమారు 40 శాతం బడ్జెట్ లేదంటే ఇది అపహాస్యమైన బడ్జెట్ కాదా అనే విషయాన్ని గమనించడమే కాకుండా రూ.60 వేల కోట్లు మాత్రమే వచ్చిందని మమ్మల్ని చర్చించమంటారా? అందుకనే ప్రభుత్వాన్ని అడుగుతున్నదేమిటంటే రివైజ్డ్ బడ్జెట్ గురించి చెప్పారు, వదిలేశాం. కానీ గడచిన పది నెలల కాలంలో రూ.60 వేల కోట్లలో యాక్చువల్‌గా నాన్‌ప్లాన్‌కు ఎంత ఖర్చు చేశారు, ప్లాన్‌కు ఎంత ఖర్చు చేశారు అనేది చెబితే చర్చ మొదలవుతుంది.

12.00 మ.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, రూ. 60 వేల కోట్ల పైచిలుకులో ప్లాన్ ఎంత, నాన్ ప్లాన్ ఎంత అని గౌరవనీయులు జానా రెడ్డి గారు అడిగారు. దాదాపుగా 10నెలల లెక్కలకు సంబంధించి దాదాపుగా మొత్తం రూ.65వేల కోట్ల పైచిలుకు ఖర్చు అయినట్లు, అందులో ఇప్పటి వరకు రూ.35వేల కోట్ల వరకు నాన్ ప్లాన్ క్రింద, రూ.30వేల కోట్ల వరకు ప్లాన్ క్రింద ఖర్చయినట్లు ఇతమిద్ధంగా ఉంది మరియు ఇంకో 15 రోజుల సమయానికి కూడా అవకాశం ఉంది. ఒకవేళ 12 నెలలు అని అనుకున్నట్లయితే దాదాపుగా రూ.78వేల కోట్ల నుండి రూ.80వేల కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. ఈ లెక్కల ప్రకారం ఎంత పెరుగుతుందనే మొదలైన విషయాలను మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి శ్రీహరి గారు శాసన సభలో సమర్పించిన పత్రాల్లో మార్చి 23వ తేదీ వరకు 20వేల 10కోట్ల రూపాయల ప్లాన్ బడ్జెట్ ఖర్చు జరిగినట్లుగా గౌరవ ముఖ్యమంత్రి గారి పేరు మీదుగా ఆ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. బడ్జెట్ ఎస్టిమేట్స్ ఒకవిధంగా వేసుకుని భారీగా కోతలు విధించుకుంటే ఎంత ప్రమాదమో అనే విషయాన్ని ఆలోచించాలని నేను మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉదాహరణకు ఎస్.సి., ఎస్.టి సబ్ ప్లాన్ బడ్జెట్‌లో రూ.7,500 కోట్లు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ప్లాన్ బడ్జెట్ తగ్గిందని రూ.20,000 కోట్లకు అనుగుణంగా ఎస్.సి. సబ్ ప్లాన్ రూ.7,500 కోట్ల నుండి రూ.3,100 కోట్లకు తగ్గించారు. వాస్తవంగా ఎస్.సి. సబ్ ప్లాన్ క్రింద ఖర్చు పెట్టింది రూ.2,300 కోట్లు. అంటే వేసుకున్న బడ్జెట్ రూ.7,500 అయితే ఖర్చు పెట్టింది రూ.2,300 కోట్లు. నేను ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్ నుండే చదువుతున్నాను. ఎస్.టి సబ్ ప్లాన్ బడ్జెట్‌లో రూ.4,500 కోట్లకి బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. తరువాత అది రూ.1,800 కోట్లకు తగ్గించడం జరిగింది. దాంట్లో రూ.1,100కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. బడ్జెట్ ఎస్టిమేట్స్ వేసేటప్పుడు ట్రైబల్ సబ్ ప్లాన్‌కి రూ.4,500 కోట్లకి బడ్జెట్ కేటాయిస్తామని చివరికి రూ.1,100కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఎస్.సి. లకు 11శాతం, ఎస్.టి. లకు 6శాతం ఖర్చు పెట్టారనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి సబ్ ప్లాన్ చట్టం క్రింద ఎస్.సి. లకు 15.58శాతం, ఎస్.టి. లకు 9.34శాతం ఖర్చు పెట్టాల్సి ఉండగా దాని కన్నా ఎంత తక్కువగా ఖర్చు పెట్టారనే విషయాన్ని నేను అధ్యక్షుల ద్వారా సభకు తెలియజేస్తున్నాను. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ విషయంలో ఏవిధంగా జరుగుతుందనే విషయానికి మరొక ఉదాహరణను వివరిస్తాను.

దళితులకు 3 ఎకరాల భూమిని అందజేసే కార్యక్రమాన్ని మేము కూడా అభినందిస్తున్నాము. పోయిన సారి బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ప్రవేశ పెట్టిన బడ్జెట్ రూ.1000కోట్లు, రిలీజ్‌చేసిన బడ్జెట్ రూ.150కోట్లు, వాస్తవంగా ఖర్చు పెట్టింది రూ.56 కోట్లు. I am subject to correction దళితులకి 3 ఎకరాల భూమి కార్యక్రమంలో రూ.1,000 కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్‌లో పెడితే, ఖర్చు పెట్టింది రూ.56 కోట్లు. బడ్జెట్‌లో ఇంత భారీ స్థాయిలో మార్పులు ఉన్నందున దీని గురించి ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. గౌరవ ఆర్థిక మంత్రి గారికి తెలియజేయ దలుచుకున్నదేమంటే జాతీయ స్థాయిలో భారత దేశంలో స్వాతంత్ర్యం తరువాత అన్ని రాష్ట్రాల్లో రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి సంబంధించి ఒక పద్ధతితో కూడిన కాలిక్యులేషన్ ఉంటుంది. దీనిని బట్టి సంవత్సరాంతంలో ఎక్కువ ఖర్చు పెట్టినా, తక్కువ ఖర్చు పెట్టినా, ఏ శాఖలో ఎంత కోత విధించారన్నది సభలో షేర్ చేసుకోవాల్సిన అవసరం ఉందని మీకు మనవి చేస్తున్నాను. ఖర్చుల విషయం కూడా ఇప్పటి వరకు ఫైనలైజ్ కాలేదనే విధంగా చెప్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలో చాలా రాష్ట్రాల్లో all the details regarding Revenue and Expenditure are available even on daily basis and will be on public domain. కానీ, మనకు ఈ విధంగా కావడం దురదృష్టకరం. ప్లాన్డ్ బడ్జెట్ మార్చి 23వ తేది వరకు రూ.20వేల కోట్లు ఉందని, ఇప్పుడు రూ.30వేల కోట్లుగా ఉందని ఆర్థిక మంత్రి గారు అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఆర్థిక మంత్రి గారు సభలో మాట్లాడుతూ, బడ్జెట్ సుమారు రూ.60వేల కోట్లు అని చెప్పారు. లక్ష కోట్ల రూపాయలకు బడ్జెట్ పెట్టుకుని రూ.60-65వేల కోట్లు ఖర్చు చేయగలిగామంటే 40-45 శాతం తేడా ఉందని మనవి చేస్తున్నాను. గతంలో FRBM 3-3.5 శాతం అడుగుతామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ శాసన సభే 3.0 అని రిస్ట్రిక్షన్స్ పెట్టుకుని చట్టం పాస్ చేసుకుంది. ఆ విధంగా కేంద్రాన్ని అడిగే ముందు శాసన సభలో చట్టం చేయాలి కదా. As regards 3.0 restriction, the Act is already in force. But, that has to be adopted now in this state. పోయిన సారి 3.5 అడుగుతామని, మరల ఈ బడ్జెట్‌లో కూడా అడుగుతామని అన్నారు. కానీ అడగలేదు. పోయిన సారి అంటే కొత్త రాష్ట్రం ఏర్పడినందున మనకు అంచనాలు లేవు. కానీ, మరల ఈసారి ప్లాన్ బడ్జెట్‌ను రూ.48వేల కోట్ల నుండి రూ.52వేల కోట్లకు పెంచడం జరిగింది. నాన్‌ప్లాన్ బడ్జెట్‌ను రూ.52వేల కోట్ల నుండి రూ.63వేల కోట్లకు పెంచడం జరిగింది. 1.15 లక్షల కోట్లు నిజంగా ఖర్చు చేసినట్లయితే మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తాం. కానీ, మీరు unrealistic targets, over ambitious targets, reach కాని figures పెట్టుకుని ఈ బడ్జెట్‌లో వివిధ శాఖలకు కేటాయించిన అన్ని అంకెలు ఈ సంవత్సరాంతం వరకు మారబోతున్నాయన్నదే మా అంచనా అని మనవి చేస్తున్నాను. మేము వేసిన అంచనాల మేరకు మీరు ఇచ్చిన ఒక డాక్యుమెంట్‌లో economic growth is shown as on today at 5.3%. May be you will do better, but now it is at 5.3% only. మీరు దానిని revenue growth లో translate చేసుకున్నా మీరు అనుకున్న మొత్తానికి మొత్తం ల్యాండ్ సేల్ చేయగలిగినా, State Sale Taxes, Non-tax Revenue, Central Funds, Borrowings అన్ని కలిపినా మా అంచనాల్లో మీరు పెట్టిన రూ.1,15,000 వేల కోట్లబడ్జెట్ ఈ వచ్చే2015-16 సంవత్సరానికి రూ.90వేల కోట్లకు దాటదని, జానా రెడ్డి గారు 80-85 వేల కోట్లకు దాటదని అంటున్నారు. బేసిక్‌గా మరోసారి **రూ.** 25-30వేల కోట్లు మీరు చేసిన అంచనాలకి, ఫైనల్‌కి తేడా ఉండబోతుందని మనవి చేస్తున్నాను.

**12.10 ము.** అది ఎందుకు ప్రమాదం అంటే ఎస్.సి. ఎస్.టి సబ్‌ప్లాన్ అన్నట్లుగానే, దళితులకు 3 ఎకరాల భూమి అన్నట్లుగానే మీరు ఒక ఆంబీషియస్ టార్గెట్‌తో ముందుకు పోతే ఆర్థిక సంవత్సరాంతం వరకు భారీ కోతతో ఏ ఏ శాఖలో ఎంత మైనస్ అవుతుందో దాని వలన నిరు పేదల సంక్షేమం , అభివృద్ధి దెబ్బ తింటాయని మనవి చేస్తున్నాను. తెలంగాణ ధనిక రాష్ట్రమని, రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఉందని గౌరవ ఆర్థిక మంత్రిగారు మనవి చేస్తూ, అన్నింటికి కాంగ్రెస్ పార్టీని తిడుతూ ఉంటారు. మరి తెలంగాణ ధనిక రాష్ట్రం అవడానికి, రెవెన్యూ సర్‌ప్లస్ రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని నేను అడుగుతున్నాను. బడ్జెట్ మరియు అప్రాప్రియేషన్ బిల్ గురించి మనం మాట్లాడుతున్నాము ఇది ఆర్థిక విషయం కాబట్టి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించబోయినప్పుడు, తెలంగాణ బిల్లు డ్రాఫ్ట్ చేయబడినప్పుడు ఆ బిల్ డ్రాఫ్టింగ్‌లో, సంప్రతింపుల్లో మొత్తం 13 జిల్లాల సీమాంధ్ర ప్రజలు, నాయకులు అందరు కలిసి 60 ఏళ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 23 జిల్లాలు కలిసి హైదరాబాద్‌ని, చుట్టు ప్రక్కల ప్రాంతాల్ని అభివృద్ధి చేసుకున్నాయి ఇప్పుడు మీరు రాష్ట్రాన్ని విభజిస్తున్నారు. కాబట్టి, రెవెన్యూ షేర్ మాకు కూడా ఇవ్వాలని ఢిల్లీలో ఆనాటి యు.పి.ఎ. ప్రభుత్వంపైన మేడమ్ సోనియా గాంధి గారిపైన తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారు. యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ అయినటువంటి సోనియా గాంధి గారు ఆనాడు అటువంటి చర్చకు ఆస్కారం ఇవ్వకుండా ఏదేమైనా, హైదరాబాద్ పూర్తిగా అన్ని రకాలుగా రెవెన్యూ

షేర్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో అంతర్భాగం అని స్పష్టంగా చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున మేము మూల్యం చెల్లించాము. అయినా సరే వెనుకకు పోయేది లేదని తెలియజేస్తూ తెలంగాణ ధనిక రాష్ట్రం అయినా, రెవెన్యూ సర్‌ప్లస్ అయినా it is because of the revenue of Hyderabad and surrounding areas. NTPC 4,000 మెగా వాట్ల పవర్ ప్రాజెక్టు పెట్టాలని బిల్లులోనే చేర్చడం జరిగింది. ఈ రోజు చాలా మంది పెద్దలు మాట్లాడుతున్నారు. కానీ, ఈ పవర్ ప్రాజెక్ట్ ఏ విధంగా వచ్చిందనే విషయం మాత్రం మాట్లాడడం లేదు. తెలంగాణలో విద్యుత్ కొరత ఉంటుంది. ఈ కొరత తీర్చడానికి NTPC is in the top ten companies of the world. పూర్తిగా NTPC పెట్టుబడి ద్వారానే రాష్ట్ర ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా 4,000 మెగా వాట్ల పవర్ ప్రాజెక్టును దామర్‌చర్లలో ముఖ్యమంత్రి గారు పెడుతున్నారంటే ఆనాటి యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క చొరవతోనే అని మనవి చేస్తున్నాను. 4,000 మెగా వాట్ల పవర్ ప్రాజెక్టు అంటే రూ.24వేల కోట్ల పెట్టుబడి. let us be thankful. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వారు ముందు చూపుతో NTPC ద్వారా 24వేల కోట్ల పెట్టుబడితో 4,000 మెగా వాట్ల పవర్ ప్రాజెక్టు తెలంగాణలో ఏర్పాటు చేయడం కొరకు, బిల్లు డ్రాఫ్ట్ చేసిన వాళ్లకు, సోనియా గాంధి గారికి thanks చెప్పాలి. అదే విధంగా ఆరోజు బిల్లులో పెట్టి ఇంకా ఆచరణకు రాని విషయాల గురించి చెప్పాలంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడా లేదు, ఇక్కడ కూడా లేదు కాబట్టి పూర్తిగా మీ మీద ఆధారపడి ఉంది. బయ్యారంలో స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఇండస్ట్రీస్‌కి ఇన్‌సెంటివ్స్, ట్రైబల్ యూనివర్సిటి, హార్టికల్చర్ యూనివర్సిటి వీటన్నింటి గురించి బిల్లులోనే పెట్టడం జరిగింది. వీటన్నింటిని గురించి నేనెందుకు మాట్లాడుతున్నానంటే ప్రస్తుత ప్రభుత్వంలో మీరు ఉన్నారు. మీ సమర్థత మీద ఆధారపడి ఉంటుంది. కాని, ఆరోజే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, యు.పి.ఎ ఛైర్ పర్సన్ సోనియా గాంధి గారు తెలంగాణ బిల్లులోనే చేర్చడం జరిగింది. గౌరవ ఆర్థికమంత్రిగారు incentives for industries కి సంబంధించి ఎంత వరకు ప్రోగ్రెస్ అయ్యారో నాకు తెలియదు. I am subject to correction ఇది ఎక్సైజ్, కస్టమ్స్ exemption రాష్ట్ర ప్రభుత్వం తరపున మనం అడుగుతున్నామా, అక్కడ ఉన్న వాటిలో ఉందా అనేది సమాధానంలో చెప్పగలరని కోరుతున్నాను. మీరు సమర్పించిన బడ్జెట్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తే 2014-15 నుండి కొన్ని కీలక రంగాల్లో 2015-16 లో తగ్గించడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. 2014-15 లో వ్యవసాయానికి 8.46శాతం కేటాయిస్తే 2015-16 లో 7.29 శాతానికి తగ్గించారు. రూరల్ డెవలప్‌మెంట్ బడ్జెట్ 2014-15, 2015-16 సంవత్సరాల్లో 10.82శాతం నుండి 8.39 శాతానికి అంటే సుమారు 12 వందల కోట్ల రూపాయలు రూరల్ డెవలప్‌మెంట్ బడ్జెట్‌ను తగ్గించిన విషయం తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఎనర్జీలో నాన్ ప్లాన్ బేసికల్లీ సబ్సిడీస్‌కి పోతుంది. ప్లాన్డ్ బడ్జెట్ కొత్తగా ఇన్వెస్టిమెంట్ కోసం ఉపయోగపడుతుంది. 2014-15 సంవత్సరానికి ప్లాన్డ్ బడ్జెట్ 3.36శాతం ఉంటే 2015-16 సంవత్సరానికి 2.62శాతం తగ్గించబడింది. అంటే సుమారు 3 వందల కోట్లు తగ్గించబడింది. విద్యకు చాలా ప్రాధాన్యత ఉందని మేము భావించాము కాని విద్యకు 10.51శాతం నుండి 9.28 శాతానికి తగ్గించారు. హౌసింగ్‌కి 1.03 శాతం ఉంటే 2014-15 సంవత్సరానికి .76 శాతానికి తగ్గించడం జరిగింది. కీలక మరియు ప్రాధాన్యత ఉన్న రంగాల్లో బడ్జెట్ మొత్తంలో బడ్జెట్ శాతాన్ని తగ్గించడం కాంగ్రెస్ పార్టీగా వ్యతిరేకిస్తున్నానని తెలియజేస్తున్నాను. ఈరోజు వ్యవసాయం సంక్షోభంలో ఉంది. నెగిటివ్ గ్రోత్ రేట్ అంటే 10శాతానికి తక్కువగా గ్రోత్ రేట్ ఉందని మీరు ఇచ్చిన్న పుస్తకంలోనే నేను చదివాను. 10శాతానికి తక్కువగా గ్రోత్ రేట్ ఉన్నప్పటికి అగ్రికల్చర్ బడ్జెట్ తగ్గించడం జరిగింది. 60శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్రంలో exact figure I am subject to correction Food Grain production fell by 30 lakh tons. It may be rainfall deficit or anything else. కానీ, ఆహార ధాన్యాల ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఇదే జిల్లాలో పోలిస్తే 30 లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గిందని మీరిచ్చిన బుక్‌లో ఉంది. గతంలో ఉన్న యు.పి.ఎ. ప్రభుత్వం అగ్రికల్చర్‌ని ప్రమోట్ చేయడానికి చేసిన వివిధ స్టెప్స్‌లో Interest & Crop loans ముందు 9శాతానికి, 7శాతానికి, 4శాతానికి తగ్గించిన విషయం మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం major rice producing state. దీని MSP స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 2004 వరకు రూ.500 కంటే తక్కువ ఉండేది. 2004 నుండి 2014 వరకు ఒక క్వింటాల్ ప్యాడీ రూ. 500 నుండి రూ.1370Miü UPA ప్రభుత్వం పెంచింది. NDA ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో ఎమ్.ఎస్. స్వామినాథన్ కమిటీ రిపోర్ట్‌ని అమలు చేస్తామని చెప్పారు. ఆ కమిటీ రిపోర్ట్‌లో Paddy should be procured at cost + 50% అని ఉంది. NDA ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ విధంగా చేయకపోగా MSPని కేవలం రూ.50లకు మాత్రమే పెంచారు. గత 11 సంవత్సరాల్లో అతి తక్కువగా ఇప్పుడే పెంచడం జరిగింది. NDA ప్రభుత్వంలో మాజీ హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి శాంత కుమార్ గారి ఆధ్వర్యంలో food grains procurement

మరియు future FCI Policy మీద ఒక కమిటీ వేయడం జరిగింది. శాంత కుమార్ రికమండేషన్స్ NDA ప్రభుత్వానికి no MSP and no procurement. Free market economy దిశలో పోవాలని శాంత కుమార్ కమిటి ఎన్.డి.ఎ ప్రభుత్వానికి రికమండ్ చేయడం జరిగిది. దీని వల్ల మన రాష్ట్రానికి చాలా ప్రమాదం జరగబోతోంది.

12.20 ప. అధ్యక్షా, దీని వలన మన రాష్ట్రానికి చాలా ప్రమాదం జరగబోతోంది. ఎన్.డి.ఎ ప్రభుత్వం 75శాతం రైస్ ప్రొక్యూర్‌మెంట్ ఇచ్చి 25శాతం తగ్గించారు. గతంలో ఒకసారి యు.పి.ఏ ప్రభుత్వం ఇలా చేస్తే ఆ డెసిషన్‌ను రివర్స్ చేయించాము. ముఖ్యమంత్రి గారు ఉంటారనుకొని ఈ విషయాన్ని రిపీట్ చేశాను. కాని వారు సభలో లేరు. కాని వారు ఇష్యూ సీరియస్‌నెస్ గమనించాలని ఇది మన రాష్ట్రానికి ఒక ప్రమాద హెచ్చరికని మీకు నేను స్వయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక ఫిగర్ ఇవ్వడానికి ప్రొక్యూర్‌మెంట్ మీద అంత ప్రెజర్ అనిపించదు. ఎందుకంటే పంట చాలా తక్కువగా ఉంది కాబట్టి, Just to give you some figures, 2013-14లో 43లక్షల టన్నుల రైస్ ప్రొక్యూర్డ్, 2014-15లో 15 లక్షల టన్నుల రైస్ ప్రొక్యూర్డ్. ఈ విధంగా రైస్ ప్రొక్యూర్ మెంట్ కేంద్ర ప్రభుత్వ ఇన్‌స్ట్రుమెంట్ ఎఫ్.సి.ఐ ద్వారా తగ్గిపోతే మన రాష్ట్రానికి చాలా ఇబ్బంది అవుతుంది. ఎక్కువ శాతం రైతులు స్మాల్ ల్యాండ్ హోల్డింగ్స్ 2-3 ఎకరాలు ఉన్నవారు. వారు స్టోర్ చేసుకోడానికి ఆర్థికంగా కెపాసిటీ లేదని మనవి చేస్తున్నాను. అప్పుడు The State Government has to step up procurement. If State Government has procure and if you want to procure ఇదే పాలసీతో ప్రొక్యూర్ చేయాల్సి వస్తే మా అంచనాలలో మీకు సంవత్సరానికి రూ.8-9వేల కోట్లు అవసరమవుతాయి. మరి ఇంత భారీ స్థాయిలో మనం చేయగలుగుతామా ఆలోచన చేయాలని కోరుతూ, కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి ఈ సభ ద్వారా ఒక సూచన ఇస్తున్నాము. ఈ సభ ద్వారా ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి రైస్ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ రివర్స్ చేయద్దని దయచేసి 75 శాతం ఉండాలని మనందరం కలిసి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేద్దామని మీకు మనవి చేస్తున్నాను. అదే విధంగా గౌరవ మంత్రి గారికి చెప్పాను. మరీ మరొకసారి గుర్తుచేస్తున్నాను. రైస్ మిల్ ఇండస్ట్రీ క్రైసిస్‌లో ఉందంటే లేదని తెలిపారు. Iam not disagreeing with you. Probably you may be right. కానీ నేను ఉండే ప్రాంతంలో కూడా రైస్ మిల్ ఇండస్ట్రీ పెద్ద ఎత్తున ఉంటాయి కనుక ఈ లేవీ ప్రొక్యూర్‌మెంట్ 75శాతం నుంచి 25శాతం తగ్గిపోయి వాళ్లు ఒక అష్యూర్ మార్కెట్‌కి అలవాటు పడిపోయి రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ తెలంగాణ రాష్ట్రంలో సంక్షోభం దిశలో పయనిస్తుందని మనవి చేస్తున్నాను. లక్షలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

అదే విధంగా ప్రత్తి దక్షిణ భారతదేశంలో 40% of Cotton is produced in Telangana. కాటన్ ఎమ్.ఎస్.పి. రూ.50 పెంచడం ఇది చాలా బాధాకరమైన విషయం.

పెద్దలు శ్రీనివాస రెడ్డి గార్కి పదే పదే ఈ విషయాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాము. డైరీని ప్రమోట్ చేయడానికి ఇన్సెంటీవ్‌గా లీటరుకి నాలుగు రుపాయలు ఏదైతే ఇస్తున్నారో అది నల్గొండ, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలలో వర్తింపు కావడం లేదు. Again you are pleading on behalf of three districts. ఈ మూడు జిల్లాల తరఫున అప్లై చేస్తున్న పాలసీ ఈ మూడు జిల్లాలకు వర్తింపు కావడం లేదు. మీ ఆలోచనలు మీకు ఉండవచ్చు.

అదే విధంగా రైతులకు ఆల్టర్‌నేట్ ఇన్‌కమ్ క్రింద డైరీ ప్రమోట్ చేయడానికి రెండు విషయాలు. అందులో ఒకటి రాజస్థాన్‌ను ఒక మోడల్‌గా తీసుకుంటే ఒక డ్రై స్టేట్ భారతదేశంలో పాల ఉత్పత్తిలో మొదటి, రెండవ స్థానాలలో ఉంది. రెండు విషయాలపై వీరు ఫోకస్ చేశారు. May be Genetic Breeding ఒక అంశం. రెండవది మనకు ఉన్నట్టే ఈ రోజు వాళ్లకు మారు మూల గ్రామీణ ప్రాంతాలలో వెటర్నిటీ డాక్టర్స్ , కాంపోడర్స్ షార్టేజ్ సివియర్‌గా ఉండేది. Iam informed that ఇవాళ మనకు 104 సర్వీస్ ఎలాగైతే మనుషుల కొరకు ఉందో, అలా ఆనిమల్స్ కోసం మొబైల్ సర్వీస్ పెట్టి ఆ వెహికల్స్ ద్వారా ఆ ఊర్లలో తిరిగి పశువులకు ట్రీట్‌మెంట్ చేసి వాటి ఆరోగ్యం కాపాడుతారని ఈ ఉదాహరణను తెలుపుతూ దీనిని ఫాలో అవ్వాలని మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత అత్యంత బాధాకరమైన విషయం రైతు ఆత్మహత్యలు. ఇవి జరిగినప్పుడల్లా అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ పెద్దలు అందరూ మీ వల్లే జరిగాయని అంటున్నారు. దీని గురించి ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. సంఖ్య కూడా తెలిపారు శ్రీనివాస రెడ్డిగారు 89 అని చెప్పినట్టున్నారు. నేను మీకు కొన్ని ఫిగర్స్‌ను పేర్లు, ఊర్లతో సహా పంపిస్తాను. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వేశ్వర్ వీరితోపాటు కొంతమంది ముందుకు వచ్చి తెలంగాణలో ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో మూడు నెలల క్రితం ఒక సర్వే చేసి ఒక సంఖ్యను పంపారు. అది మీకు అందచేస్తాను. ఈ విషయంపై మనందరం తీవ్రంగా బాధపడవలసిన అవసరం ఉంది. నూతన

రాష్ట్రంలో మంచి భవిష్యత్తు ఉందని అందరూ ఆశించే సమయంలో కొందరు నిరాశ, నిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకున్నారంటే ఏదో ఒకకారణం ఉంటుంది. నీటికి ప్రధానంగా మూడు కారణాలు విద్యుత్ సమస్య, అప్పుల బాధ, నీటి సమస్య. నీటి సమస్య రైన్ టు డిఫీట్ అయితే ఏమి చేయలేము. కానీ అప్పుల బాధ ఎక్కువగా ఉండి బయటికి రాలేనని నిరాశ, నిస్పృహలలో ఉన్నా, విద్యుత్ సమస్య అయినా ప్రభుత్వం వీటిపై బాధ్యత వహించాలని మీకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో మేము అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. కనుక మనం కంబైండ్‌గా అప్పీలు చేసి రైతు ఆత్మహత్యలు నివారణ చేయాలని మనవి చేస్తున్నాను.

ల్యాండ్ అక్విజిషన్ బిల్లుపై భారత దేశంలో 2013లో యు.పి.ఏ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక చట్టం తీసుకువచ్చింది. దానిని ఈనాటి కేంద్ర ప్రభుత్వం అమెండ్‌మెంట్స్ తీసుకువచ్చి దానిని డైల్యూట్ చేయాలని ప్రయత్నం చేస్తోంది. Government projects కి consent అవసరం లేకున్నా private Projects కి ppp mode Projects కి ఆ బిల్లులో రైతులు consent అవసరం ఉండేది. కానీ ఆర్డినెన్స్‌లో ఆ consent provision తీసేశారు. అదే విధంగా బిల్లులో social impact assessment కు చాలా ప్రాముఖ్యతనిచ్చారు. అభివృద్ధి కావాలి. కాని ఎవరిదో రైతు జబర్దస్తీగా లాక్కొని ఈ డెవలప్‌మెంట్ గురించి మాట్లాడితే అర్థ రహితం. గతంలో యు.పి.ఏ పెట్టిన బిల్లులో ఆ భూమిలో ఎవరైతే ల్యాండ్ లెస్ లేబర్ బతుకుతున్నారో వారికి కూడా నష్ట పరిహారం ప్యాకేజ్ ఉండేది. ఈ విషయాలన్నీ అమెండ్ మెంట్స్‌లో తీసి వేయబడుతున్నాయి. నేను ప్రభుత్వ పెద్దలకు, ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తరఫు నుంచి అప్పీలు చేస్తున్నాను. We want to develop Telangana along with you. We want to develop Telangana with human face. ఎవరిదో రైతు భూమి మనం ఫోర్స్ పై లాక్కుని కార్పొరేట్స్‌కి ఇవ్వడం అనేది అన్యాయం. గతంలో యు.పి.ఏ పాస్ చేసిన బిల్లుకు మద్దతు పలకండి. వస్తున్న అమెండ్‌మెంట్స్‌ని మన రాష్ట్రంలో తిరస్కరిద్దామని మేము అప్పీలు చేస్తున్నాము. ఎన్నికలలో ప్రజలకిచ్చిన ఆకర్షణీయమైన హామీల వలన మీరు గెలిచారు, మేము ఓడిపోయాము. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఏమైతే ప్రజలకు హామీలిచ్చారో వాటిని గుర్తు చేయవలసిన బాధ్యత మాపై ఉంది. దళితులకు మూడు ఎకరాలు రూ. 2-7 లక్షలలో దొరికితే ల్యాండ్ కొంటామని ముఖ్యమంత్రి గారన్నారు. తెలంగాణలో ఎన్ని గ్రామాలలో వ్యవసాయ పొలం రూ.7లక్షలకంటే తక్కువుందనే విషయాన్ని సభ్యులందరూ ఆలోచన చేయాలి. మీరు రూ. 7లక్షల కంటే వ్యవసాయ పొలం తక్కువకు దొరకదు కాబట్టి, మేము కొనము, ఇవ్వము. గత సంవత్సరం రూ. 56కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రూ.1,000కోట్లు బడ్జెట్‌లో పెట్టారు ఎంత ఖర్చు చేస్తారు మాకు తెలీదు. మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నదేమంటే దళితులకు మూడు ఎకరాలు ఇస్తామన్నారు. వారు మిమ్మల్ని నమ్మారు మీరు తప్పనిసరిగా వారికి భూమినివ్వాలి. ఆ భూమిని ఇవ్వడానికి రూ.50,000కోట్లు నుంచి లక్ష కోట్లు అవుతాయి. రాజేందర్ గారు గత బడ్జెట్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది నియంత్రణ కార్యక్రమం అన్నారు. 5 సంవత్సరాలలో పూర్తి చేయదలచుకోలేదా. మీరు ఇచ్చిన హామీ ల్యాండ్ లెస్ దళితులందరికీ మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు మీరు ఈ 5 సంవత్సరాలలో ఆ హామీని పూర్తి చేసేటటువంటి బాధ్యత మీమీద ఉన్నది. దయచేసి మీరు ఒక నిర్దిష్టమైన స్టేట్‌మెంట్ ఇవ్వాలి. హామీ ఇచ్చాము చేయదలచుకోలేదని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. గిరిజనులకు భూమి వారికి మూడు ఎకరాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఏ గిరిజన కుటుంబానికైనా ఈ రాష్ట్రంలో ఒక ఎకరమైనా ఇచ్చారా అని అడుగుతున్నాను. ఈ బడ్జెట్‌లోనైనా ఒక్క ఎకరం ఇచ్చే provision ఉందా !

**12.30 మ.** ఈ విషయంలో పది నెలలు కావస్తుంది. ఈ బడ్జెట్‌లో కూడా ఒక్క ఎకరం ఇచ్చే ప్రొవిజన్ కూడా లేదని మనవి చేస్తున్నాను. ట్రైబల్స్, ముస్లిమ్స్ రిజర్వేషన్ విషయంలో మీరు ఎన్నికలలో హామీ ఇచ్చారు. షాద్‌నగర్‌లో ఎన్నికల సందర్భంగా ఒక మీటింగ్‌లో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. ట్రైబల్స్‌కు, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ క్రియేట్ చేయడానికి, మీరు ఏ విధంగా నిర్ణయం తీసుకున్నా We will back the Hon'ble Chief Minister and the Government. మాకు వచ్చిన వత్తిడి గురించి మీకు తెలియ చేస్తున్నాను. చాలామంది గిరిజనులు, ముస్లింలు అడుగుతున్నారు. లక్షా యాభై వేల ఉద్యోగాలిస్తామని మంత్రిగారు అన్నారు. త్వరగా ఆ ఉద్యోగాలు భర్తీ చేయాలి. వాటిని ఫిలప్ చేసే లోపల గిరిజనులకు, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతున్నారు.

హౌసింగ్: నేను గత గవర్నమెంట్‌లో చివర్లో హౌసింగ్ మినిస్టరుగా పని చేశాను. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చాలా ఎక్కువ బాధ కలిగిస్తున్నాయి. మేమైతే చాలా సిన్సియర్‌గా పని చేశాము. ఈ రోజు ఇళ్ల కట్టుకున్న వారికి బిల్లులు ఆపివేశారు. గవర్నమెంట్‌కు ఇది కంటిన్యువస్ ప్రాసెస్.

గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు అప్పు చేసి ఇళ్లు కట్టుకుంటుంటే , కొన్ని ఇళ్లు క్వార్టర్, ఆఫ్, త్రీఫోర్త్ దశల్లో ఆగిపోతే ఎంత అన్యాయమైన విషయం ఇది. ముఖ్యమంత్రిగారు కూడా ఈ రోజు సభలో ఉండాలని కోరుకున్నాను. మేము బడ్జెట్ కేటాయించం, అక్రమంగా కట్టిన వారిని ముక్కు పిండి వసూలు చేసి వీరికి ఇస్తామన్నారు. ఇది ఆచరణసాధ్యమా? ఇంకో విషయం సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. 2004 లో ప్రభుత్వం రూ.25 వేలు ఇస్తే, లక్ష రూపాయలతో ఇల్లు కట్టుకున్నారు. దానిని మనం ఈ రోజు ప్రశిస్తున్నాము. అక్రమంగా తీసుకుంటే పనిష్ చేసి రికవరీ చేయండి. మీ వెంట మేముంటాము. రూల్సు ప్రకారం, చట్టం ప్రకారం, అర్హత ప్రకారం ఇల్లు మంజూరు అయి కట్టుకున్న వారికి బిల్లులు ఆపడం చాలా బాధకరం, చాలా అన్యాయమైన విషయం . ఇప్పుడు మొదలు పెట్టిన ఇళ్లు ముఖ్యమంత్రిగారు ఆపమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో మేము మంచినీళ్లకు, కరెంటుకు కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ తెచ్చాము. ఆ బిల్లుకూడా ఆపేశారు. మొత్తం విషయంలో తప్పు చేస్తే శిక్షించండి. ఒకసంవత్సరం దాటి పోయింది. ఇది చాలా అన్యాయమైన, బాధాకరమైన విషయమని మనవి చేస్తున్నాను.

టు బెడ్ రూమ్ హౌస్ విషయంలో గౌరవ ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను. సంఖ్యాపరంగా అప్రాప్రియేషన్ బిల్ -2015 మీద మాట్లాడుతున్నాము. 2015-16 ఆర్థిక సంవత్సరంలో టు బెడ్‌రూమ్ హౌస్ ఎంత మందికి ఇస్తారో దయచేసి చెప్పండి. అంత మందికి మీరు భూసేకరణ చేశారా? ల్యాండ్ ఉందా? ఆలోచన చేయండి. ఈ విషయంలో దయచేసి ముఖ్యమంత్రిగారు ఉంటే వారికి అప్పీల్ చేద్దామనుకున్నాను. దయచేసి కొంత మానవీయ కోణంతో నిరుపేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు ఇల్లు కట్టడం మొదలు పెట్టారో వారి విషయంలో ఆలోచన చేయమని అప్పీల్ చేద్దామనుకున్నాను.

వుమెన్ విషయానికి వస్తే గతంలో బంగారుతల్లి అనే పథకం ఉండేది. అది చట్టరూపం దాల్చింది. గతంలో ఉన్న చట్టాలు - they are in force unless this Government rejects them. బంగారు తల్లి అనే చట్టం బాలికలకు ఆ పథకం ఉన్నదా , లేదా?

హరీష్‌రావుగారు కూడా సభలో లేరు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను ప్రభుత్వమే టేకోవర్ చేయాలి. నా ఇరవై సంవత్సరాల అనుభవంతో రైతులకు వదలి వేస్తే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఎఫిషియెంట్‌గా నడవడం లేదు. పూర్తి స్థాయి ఆయకట్టు పారడం లేదు. అవసరమైతే వారి నుండి ఛార్జ్ వసూలు చేయాలి కాని గవర్నమెంట్ ఒక టెక్నీషియన్‌తో నడిపిస్తే అది బాగా నడుస్తుందని మనవి చేస్తున్నాను.

బిసి వెల్ఫేర్ విషయంలో మీ ప్రభుత్వం, మీ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో రూ.25 వేల కోట్లు ఖర్చు పెడతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పారు. అంటే సంవత్సరానికి రూ.5 వేల కోట్లు పెట్టాలి. మీరు పోయిన సంవత్సరం రూ.2వేల కోట్లు చిల్లర కేటాయించి రూ.700 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం కూడా రూ.2 వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. మరి బీసిలకు మీరు ఇచ్చిన హామీలు అమలు చేయదలచుకున్నారా, లేదా? అదే విధంగా ఇండస్ట్రీస్ విషయంలో రామారావుగారికి సూచన చేస్తాను. మీకు ఈరోజు డిఫెన్స్ సెక్టారులో ఎఫ్‌డిఐ ఓపెన్ కావడం, అది హైదరాబాదు నగరానికి ఒక మంచి శుభ పరిణామమని మనవి చేస్తున్నాను. భారత దేశంలో ఎక్కడా లేని డిఫెన్స్ ల్యాబరేటరీస్ హైదరాబాదులో ఉన్నాయి. అనుబంధ పరిశ్రమలు ఉన్నాయి. రక్షణ రంగంలో FDI ఓపెన్ అప్ అయింది కాబట్టి దానిలో మీరు చొరవ చూపుతారని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ రోజు fastest growing industry in India is Pharma. ఫార్మా ఇండస్ట్రీలో కూడా మరింత చొరవ తీసుకుంటే ఫార్మా ఇండస్ట్రీలో కూడా చాలా పెద్ద ఎత్తున హైదరాబాదుకు వచ్చే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. సాఫ్ట్‌వేర్ విషయంలో తెలంగాణ, ఆంధ్ర విభజన జరిగినప్పుడు 99 శాతం సాఫ్ట్‌వేర్ కంపెనీలు హైదరాబాదులో ఉన్నాయి. గత ప్రభుత్వంలో రూ.80 వేల కోట్లు ఎక్స్‌పోర్ట్స్ తెలంగాణ రాష్ట్రం నుండి జరుగుతున్నాయి. We have given good base to start that. అదే విధంగా ఐటిఐఆర్ గురించి, ఎన్ఐఎమ్‌జెడ్‌కు సంబంధించి ప్రింట్ మీడియాలో చాలా విషయాలు చూస్తున్నాము. ఫీల్డ్‌లో ప్రోగ్రెస్ కనిపించడం లేదని మీకు సవినయంగా మనవి చేస్తున్నాను.

రెండు విషయాలు చాలా బాధాకరమైనవి. నూతన తెలంగాణ రాష్ట్రంలో మీరు అధికారంలో ఉన్నారు. కాని మేము అపోజిషన్‌లో ఉన్నాము. కాని పవర్‌లో ఉన్న వాళ్లు రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన చేయడం చాలా బాధాకరము. తెలంగాణ పోరాటంలో, తెలంగాణ రావడంలో మీ కృషి తో పాటు మేము మా పార్టీని ఒప్పించి చేసిన విషయం అందరికీ తెలుసు. అయినా సరే మీరు గెలిచారు. we have to go beyand that. అధికారంలోకి వచ్చిన తురువాత ఏ విధంగా అయితే అధికారం ఉపయోగించుకొని, కాన్‌స్టిట్యూషన్ వాయిలేషన్స్ జరుగుతున్నాయి. అది మీ అందరికీ తెలిసిన విషయమే. తెలంగాణ రాష్ట్రంలో కాన్‌స్టిట్యూషన్ పోస్టుల్లో ఉన్న వారు కాన్‌స్టిట్యూషన్‌ను వాయిలేట్ చేయడం దురదృష్టకరమని మనవి

చేస్తున్నాను. I am not making allegations. I am sharing the facts.

చివరిగా ఆర్‌డబ్ల్యుఎస్ మంత్రిగారికి, ఈ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు సంబంధించి మీ ఉద్దేశ్యాలు, లక్ష్యాలతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము. కాని కొన్ని విషయాలలో కాషన్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు రూ.10వేల కోట్లు హడ్కో, రూ.3వేల కోట్లు నాబార్డు, రూ.6 వేల కోట్లు కొరియన్ కంపెనీ ఇస్తుందని అన్నారు. హడ్కో, మరియు నాబార్డు కంపెనీలు డెట్‌లో ఉన్నాయి. కొరియన్ కంపెనీ గురించి రిప్లైలో చెప్పండి. మీరు ఈ అమౌంట్‌కార్పోరేషన్‌కు తీసుకు వస్తుంటే ఆ వాటర్ గ్రిడ్ మెయింటెనెన్సు కోసం కన్స్యూమర్ మీద ఛార్జ్ చేయబోతున్నారా? లేదంటే స్టేట్ బడ్జెట్ నుండి మీట్ అవుతారా? ఎందుకంటే, ఆ విషయాలలో రూ. 40వేల కోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు, శాసనసభను మీరు కాన్ఫిడెన్సులోకి తీసుకోవలసిన అవసరం ఉందని మీకు మనవి చేస్తున్నాను.

ఇంకొకటి రూ.1000 కోట్ల టెండర్సు విషయంలో బయట రకరకాలుగా చెప్పుకుంటున్నారు. నేను ఎలిగేషన్సు చేయడం లేదు. ఉన్న ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. 14 ప్యాకేజీలుగా టెండర్ కాల్‌ఫర్ చేశారని, ఈ ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లూయెన్స్ చేసి , దానిని ఐదు ప్యాకేజీలు చేశారని, ఐదు ప్యాకేజీలు కూడా టెండర్సు ఎవరు కోట్ చేశారో తెలియదు. ఒక ప్యాకేజీ రూ.250 కోట్లు, ఒక కంపెనీ .5 శాతం లెస్, ఒక కంపెనీ .7 శాతం లెస్, ఒక కంపెనీ .5 శాతం లెస్. ఈ టెండర్సు అన్నీ కూడా ఒకే చోట కూర్చుని టెండర్లు నింపినట్లుగా చాలా స్పష్టంగా కనబడుతుంది. I leave it to you. ఈ విధంగా ఇంత ప్రిస్టేజియస్ ప్రాజెక్టు, మంచినీరు ఇచ్చే ప్రాజెక్టు ఇంత అప్రతిష్టపాలు, అనుమానాలపాలు కావద్దని మంత్రిగారికి రెక్వెస్ట్ చేస్తున్నాను. ఈ విషయంలో మంత్రిగారు తగిన చర్యలు తీసుకుంటారని తెలియ చేస్తున్నాను.

12.40 మ. మీ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం బాగుపడాలని మేము కోరుకుంటున్నాము. తెలంగాణ ప్రజలు బాగుపడాలని, తెలంగాణ ప్రజల జీవితం మరింత మెరుగుపడాలని మేము కోరుకుంటున్నాము. మీరు బడ్జెట్ అంచనాలను వేయడంలో, మీరు చెప్పిన మాటలను అమలు పరచడంలో విఫలం అయ్యారని నేను మనవి చేస్తున్నాను. అప్రాప్రియేషన్ బిల్లుకి సంబంధించి ఈ లక్షా పది హేను వేల కోట్ల బడ్జెట్ అనేది అవాస్తవమైన ఫిగర్. ఇవి అన్ రియలిస్టిక్‌గా ఉన్నాయని చెప్పి మనవి చేస్తూ కాంగ్రెసు పార్టీ తరపున ఈ అప్రాప్రియేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి గారు మాట్లాడుతూ, బడ్జెట్ అంటే జీవం లేని అంకెలు కాదు సారం లేని గుణాంకాలు కావు అని ఘనంగా పేర్కొన్నారు. మేము ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. గత సంవత్సరం బడ్జెట్‌కు ఎంత జీవం పోసారో, గత సంవత్సరం బడ్జెటులో ఎంత సారం ఉందో ప్రభుత్వం ఇప్పుడు చర్చిస్తున్నటువంటి చర్చలతో అర్థం అవుతుంది. గత పది నెలల పాలనలో, ముఖ్యంగా బడ్జెటు విషయంలో జరిగినటువంటి అనేకమైన లోపాలను ఇతరుల మీద నెట్టేటటువంటి ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. బడ్జెటు ప్రవేశ పెడుతున్నపుడు, నిధులు కేటాయిస్తున్నప్పుడు, ప్రభుత్వం రోజుకొక ఉత్సాహమైన బాధ్యతను నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నది. మనది ధనిక రాష్ట్రం, మనది మిగులు బడ్జెటు అని పదే పదే ప్రభుత్వం నుంచి ప్రకటిస్తున్నారు. దీని ద్వారా లాభం కంటే నష్టం ఎక్కువగా ఉంటుంది. ఆ విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మిగులు బడ్జెట్, ధనిక రాష్ట్రం అంటే ప్రజల ఆకాంక్షలు మరింత పెరుగుతాయి. కానీ మీరు ప్రకటించినటువంటి అనేకమైనటువంటి పథకాలకు సంబంధించి ఇంత వరకూ ఒక్క పెన్షన్ల పథకం తప్ప మిగిలిన కార్యక్రమాలకు సంబంధించి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా ఉన్నది. ఈ బడ్జెట్‌ను చూస్తే ఊపర్ శార్వాణీ అందర్ పరేషాని అన్నట్లుగా ఉంది. ఎందుకంటే గత బడ్జెటును మీరు ఏ విధంగా ప్రవేశ పెట్టారు, ఎంత ఖర్చు పెట్టారు, ఎంత ఆదాయం వచ్చింది అనే విషయాలు చూస్తే అర్థం అవుతుంది. కాబట్టి ఈ బడ్జెటు విషయంలో కేంద్రం ద్వారా అధికంగా నిధులు వస్తున్నట్లు చూపించారు, భూముల అమ్మకం ద్వారా అధిక రాబడి వస్తుందని, రిజిస్ట్రేషన్ల ద్వారా వస్తుందని చూపించారు. కాని ఆ లోపాలను కూడా ఈ రోజు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ బడ్జెటులో కరువు గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. రైతుల ఆత్మహత్యల గురించి, పత్రికలలో వస్తున్నా, ప్రతి పక్ష పార్టీలు పదే పదే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నా, ఆత్మహత్యలు జరగడం లేదనే విధంగా వాటిని చాలా తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారు. 401 మండలాలలో వర్షపాతం తక్కువగా ఉందని నివేదికలు వచ్చాయి, భూగర్భ జలాలు రికార్డు స్థాయిలో పూర్తిగా అడుగంటిపోయాయి. మన రాష్ట్రంలో కరువు లేదు. కరువు నివేదికలు, కరువు సహాయక చర్యలు అవసరం లేదనే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఇలాంటి సమయాలలో కరువు నివారణ చర్యలకు సంబంధించి ఒక

ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. ప్రభుత్వం నిమ్మక్కు నీరెత్తినట్టు కరువు సహాయక చర్యల విషయంలో ఏ రకమైన కార్యక్రమాలను తీసుకోలేదు. అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదులో ఒక కోటి జనాభా ఉంది. ఈ కోటి జనాభాకు సంబంధించి త్రాగునీటి విషయంలో అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతుంటే, ఇప్పటి వరకు ఏ రకమైన దూరదృష్టితో ఆలోచన చేస్తుందో నాకైతే అర్థం కావడం లేదు. ప్రభుత్వం ఇచ్చినటువంటి రిపోర్టు ప్రకారం జూన్2, 2014 నుంచి ఫిబ్రవరి 28, 2015 వరకు 96 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయని ప్రభుత్వం పేర్కొంది. ఇది వాస్తవం కాదు అధ్యక్షా. రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ప్రభుత్వం ఉదారభావంతో రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. మన ప్రకక రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, ఆ ప్రభుత్వం, ఆ రైతులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియాను ఇస్తున్నారు. 2004 సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను మీరు మారుస్తున్నప్పుడు, అనేక నిర్ణయాలను మీరు విభేదిస్తున్నప్పుడు, బంగారు తెలంగాణలో కొత్త నిర్ణయాలు కొత్త ఆలోచనలు ఉంటాయి అన్నప్పుడు 2004వ సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ చేసినటువంటి జీఓకె ఎందుకు కట్టుబడి ఉండాలి? ఎందుకు దానిని మార్చరు అని చెప్పి నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా తెలంగాణ అమర వీరుల విషయంలో ఏ రకంగా వ్యవహారం చేస్తున్నారు? 481 మంది తెలంగాణ అమర వీరులు చనిపోయారని బడ్జెటు ప్రసంగంలో ఆర్థిక మంత్రి గారు చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో మనమందరం భాగస్వాములుగా ఉన్నాము, జేఏసిలో భాగస్వాములుగా ఉన్నాము. ఇదే శాసన సభలో అనేక మంది ఉద్యమంలో 1200 మంది బలిదానాలు జరిగాయని చెప్పారు. ఇదే శాసన సభలో సత్యమేవ జయతే అని రాసుకున్నాము. మరి దానిని 481 కి ఎందుకు కుదించాల్సి వచ్చిందో ఈ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం వుంది. ఇదే జేఏసి గవర్నరు గారికి ఒక నివేదిక ఇచ్చింది. 2013 సంవత్సరంలో ఒక నివేదిక ఇచ్చాము. దీనిలో సంతకాలు పెట్టిన వారు కూడా ఇప్పుడు ఈ శాసన సభలో ఉన్నారు. శ్రీనివాస గౌడ్‌గారు, రసమయి బాలకిషన్‌గారు అప్పుడు సంతకాలు పెట్టారు. కోదండరాం వంటివారు సంతకం పెట్టి గవర్నరు గారికి జేఏసి తరఫున నివేదికను ఇచ్చాము. ఈ నివేదిక మీకు కూడా పంపిస్తున్నాను. ఎవరైతే అమర వీరులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారో వారి లిస్టు ఇది. మరి ఈరోజు ఆ లిస్టు ఉండగా ఎందుకు ఆ సంఖ్యను తగ్గించారు. అమర వీరుల విషయంలో ప్రభుత్వం మరొకసారి ఆలోచన చేయాలి. ఆత్మ బలిదానాలు చేసుకున్నటువంటి అందరికీ సహాయం చేయవల్సిందిగా, ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు ప్రభుత్వం చేపడుతున్నటువంటి అనేక కార్యక్రమాలలో ఏది ముందు చెయ్యాలి, ఏది వెనుక చెయ్యాలి అనేది ప్రయారిటైజ్ చేసుకోవాలని మా కోరిక. ఈ ప్రభుత్వం సెక్రటేరియట్‌ను షిఫ్టు చేస్తాము, రవీంద్ర భారతిని షిఫ్టు చేస్తాము, ఫిల్మ్ సిటీ కడతాము అని చెపుతున్నారు. అవి ఎప్పుడు కడతారో తెలియదు. మీ ప్రయారిటీలో సెక్రటేరియట్, రవీంద్ర భారతి, ఫిల్మ్ సిటీలు ఉండాలా? ఈ ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. మన హైదరాబాదును ఈ ప్రభుత్వం ఇస్తాంబుల్ చేస్తాము, నిజామాబాద్‌ను న్యూయార్క్, వరంగల్‌ను లండన్, కరీంనగర్‌ను డల్లాస్‌గా చేస్తాము అన్నారు. చాలా సంతోషం అధ్యక్షా, కానీ ఫ్యాన్సీ మాటలతో ప్రజల సమస్యలు తీరవు. వారి కష్టాలు తీరవు. అందుకోసం తెలంగాణను తెలంగాణలాగానే అభివృద్ధి చేయాలి తప్ప ఇతర దేశాలను దృష్టిలో పెట్టుకొని మాటలు చెప్పినంత మాత్రాన అవి పరిష్కారం కావు. ఈరోజు హైదరాబాదులో ఆకాశ హర్మ్యాలు, ఆకాశ రోడ్లు, ఇంటర్నేషనల్‌సిటీని చేస్తాము. విశ్వనగరంగా తీర్చి దిద్దుతాము అంటున్నారు. హైదరాబాదు పరిస్థితి ఏ రకంగా ఉందంటే, హైదరాబాదులో శ్యానిటేషన్‌కు సంబంధించి, ఇంటింటికీ వెళ్లి రిక్షాల ద్వారా చెత్త తీసుకువెళ్తారు. ఆ రిక్షాలు విరిగి పోతున్నాయి, కొత్తవి ఇవ్వండి అని ఉత్తరాలు రాస్తానే ఉన్నాము.డస్ట్ బిన్స్ పాడై పోయాయి.డస్ట్ బిన్లు లేవు. కొత్త డస్ట్ బిన్లు ఇవ్వడం లేదు. చెత్త తీసుకు వెళ్లే వాహనాలు శిథిలావస్థలో ఉన్నాయి. ఎప్పుడు ఏమి విరిగిపోతాయో తెలియదు. అసెంబ్లీ ముందు నుంచి కూడా ఆ చెత్తను తీసుకువెళ్లే లారీలు వెళ్తాయి. అది వెళ్తుంటే, బొగ్గును తీసుకువెళ్లే ట్రైను వెళ్తుంటే, ఏ విధంగా శబ్దం వస్తుందో అదే రకంగ శబ్దం వస్తుంది. ఆ వాహనాల నుంచి పొగ కూడా అలాగే వస్తుంది.

**12.50 మ.** ఆ రకమైన వాహనాలు మన దగ్గర ఉంటే ఇప్పుడున్న సెక్రటేరియట్‌ను కూలగొట్టడం అవసరమా అని అడుగుతున్నాను. మన హైదరాబాదు నగరాన్ని విశ్వనగరంగా మార్చాలంటే ముందుగా మౌలిక వసతులపైన దృష్టి పెట్టాలి. ఆ తరువాత సెక్రటేరియట్‌ను కూలగొట్టవచ్చును. ఆ తరువాత కొత్త రవీంద్ర భారతిని కట్టుకోవచ్చును. తప్పులేదు. దానికి ఇంకా సమయమున్నది. మనకు తెలంగాణ రాష్ట్రం ఇప్పుడిప్పుడే వచ్చింది. గత పదిమాసాల నుంచి చెత్త తీసుకెళ్లడానికి ఒక్క కొత్త రిక్షా కూడా కార్మికులకు ఇవ్వలేదు. ఒక కొత్త చెత్త కుండీ గానీ ఒక కొత్త లారీ గానీ కొనుగోలు చేయలేదు. ఈ ప్రభుత్వం ఇతర విషయాలపైన ఎక్కువ దృష్టిని కేంద్రీకరిస్తున్నది. ఈ ప్రభుత్వం మౌలిక వసతుల విషయంలో

ఆలోచన చేయాల్సిందిగా నేనొక నిర్మాణాత్మకమైన సూచనను ఇస్తున్నాను.

హైదరాబాదులో ఉన్న ఫీవర్ ఆసుపత్రికి కుక్కకాటు మందు గురించి ప్రతిరోజు ముప్పై నుంచి నలభై మంది వరకు వస్తుంటారు. కాబట్టి దీనికి ప్రాముఖ్యతనిచ్చి కుక్కకాటు బాధితులకు సరైన చికిత్సను అందించే ప్రయత్నం చేద్దాం. కోతులతో హైదరాబాదు ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రజలకు ఈ విషయంలో రక్షణ కల్పిద్దాం. నేను చిన్న చిన్న విషయాలే చెబుతున్నాను. పెద్ద విషయాల జోలికి వెళ్లడం లేదు. బడ్జెట్ గురించి సభ్యులు చాలా విషయాలు చెప్పారు నేను బడ్జెట్ గురించి తరువాత మాట్లాడతాను. రోడ్ల మీద ఎక్కడ వెళ్లి చూసినా మట్టి కుప్పలు, చెత్త దిబ్బలు కనిపిస్తుంటాయి. ముఖ్యమంత్రి గారు ఈ మధ్య కాలంలో నాగోల్‌కు వెళ్లి అక్కడ ఉన్న చెత్త చూశారు కాబట్టి వారు ప్రతిరోజు చెక్ చేస్తే బాగుంటుంది ఎందుకంటే ముఖ్యమంత్రి గారు వస్తున్నారని అయినా శుభ్రం చేస్తారు. గతంలో హైదరాబాదు సిటీకి క్లీన్ అండ్ గ్రీన్ సిటీ అవార్డు వచ్చింది. హైదరాబాదులో గోతులు పడిన రోడ్లు, వెలగని లైట్లు, ఎండిపోతున్న పార్కులు, కళ తప్పుతున్న కమ్యూనిటీ హాళ్లు, పొంగి పొర్లుతున్న డ్రైనేజీలు ఎక్కువగా కనిపిస్తాయి.

హైదరాబాదు నగరంలోని పేదలకు పావలా వడ్డీ రుణాలు రావడం లేదు. నా నియోజకవర్గంలో 900 పొదుపు సంఘాలను ఏర్పాటుచేసి వాళ్లను ప్రోత్సహించే విధంగా సభ్యులందరూ రుణాలు సకాలంలో చెల్లిస్తే జీరో వడ్డీతో మళ్లీ రుణం ఇస్తారని చెప్పాం. బ్యాంకులు వడ్డీ కట్టించుకున్నారు. కానీ ప్రభుత్వం తరఫున సంవత్సరం నుంచి ఇప్పటివరకు కూడా పావలా వడ్డీ జమచేయలేదు. నేను కేవలం మౌలిక విషయాలనే ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకెడుతున్నాను. హైదరాబాదు అంటే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ మాత్రమే కాదు. హైదరాబాదులో కార్మికులు, మైనారిటీలు, పేద బస్తీలు, మధ్య తరగతి ప్రజలు ఉన్నారు, వీరు చాలా నిర్లక్ష్యానికి గురవుతున్నారు.

ప్రాపర్టీ ట్యాక్స్ ఎంత అధ్వాన్నంగా ఉన్నదంటే నా నియోజకవర్గంలోని ఒక ఎయిడెడ్ పాఠశాల శ్రీరామా హైస్కూల్‌ను పది సంవత్సరాల క్రితం ప్రభుత్వం టేకోవర్ చేసింది. ఈ పాఠశాలకు సంబంధించి ప్రభుత్వం(GHMC) ఒకనోటీసు ద్వారా రూ.3,70,000 కట్టాలని పంపించింది. ప్రభుత్వ పాఠశాలకు రూ.3,70,000 ఎక్కడి నుంచి కడతారు? అదే విధంగా హిందూ పబ్లిక్ స్కూల్ అని ఉన్నది. దానికి గత సంవత్సరం రెగ్యులర్‌గా బిల్లు కట్టారు. ఈసారి రూ.25,91,000 బిల్లు కట్టాలని పంపించారు, సంబంధితకాపీని మీకు ( సభాపతి) గారికి పంపిస్తున్నాను.

(సంబంధిత పత్రాలను సభాపతి గారికి అందజేయడం జరిగింది.)

GHMC వాళ్లు ప్రాపర్టీ ట్యాక్స్ కట్టని వారి ఇండ్ల ముందు చావు డప్పులు మోగిస్తున్నారు. లేదంటే తాళాలు వేస్తున్నారు. గతంలో టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న విజయరామారావు గారి హాస్పటల్‌కు సంబధించిన ప్రాపర్టీ ట్యాక్స్ కట్టలేదని GHMC అధికారులు హాస్పటల్ ముందు చెత్త తీసుకెళ్లి పడేశారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాల్సింది పోయి ఇంకా బయటి నుంచి తీసుకెళ్లి చెత్త వేస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను?

అదే విధంగా ఇతర పార్టీలకు చెందిన MLAలు, ఇతర పార్టీలకు చెందిన ZPTCలు, Z.P ఛైర్మన్‌లు మొదలైన వారందరిని ఏ రకంగా భయపెట్టిస్తున్నారంటే టీఆర్ఎస్ పార్టీలో చేరితేనే అభివృద్ధి పనులకు నిధులు ఇస్తామని అంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నియోజకవర్గాలలో ఎమ్మెల్యే గారు చెప్పిన విధంగా నిధులు కేటాయిస్తామని గ్రామీణ ప్రాంతంలో XIII ఫైనాన్స్ ఇచ్చిన సర్క్యులర్‌లను మీకు(సభాపతి) గారికి పంపిస్తున్నాను.

(సంబంధిత పత్రాలను సభాపతి గారికి అందజేయడం జరిగింది.)

మనం ప్రజాస్వామ్య పద్దతిలో ఉన్నాము. తెలంగాణ అంటే టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతమే తెలంగాణ కాదు. తెలంగాణ అంటేనే పది జిల్లాలు. ఈ పది జిల్లాలలో ఏ ఒక్క గ్రామం వెనుకబడిపోయినా, నిధులు రాకపోయినా తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడం సాధ్యం కాదనేది గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు మాట్లాడుతూ కొంత మంది విపక్ష ZPTCల మీద, సర్పంచుల మీద శాసనసభ్యుల మీద టీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా XIII వ ఆర్థిక సంఘం మన రాష్ట్రానికి చెందిన గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించినంతవరకు రూ.1300 కోట్లు విడుదల చేయాల్సి ఉంటే అందులో రూ.780 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. రూ.780 కోట్లలో గతంలో ఉన్న ఆనవాయితీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అధికారికంగా ఇక్కడే కొంత కోత విధించేవారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క పైసా కూడా రాష్ట్రప్రభుత్వం కోత విధించకుండా రూ.779 కోట్లను 70% డైరెక్టుగా గ్రామ పంచాయతీలకు, 20% డైరెక్టుగా జిల్లా పరిషత్తులకు, 10% డైరెక్టుగా మండల పరిషత్తులకు అందించిన మొట్టమొదటి ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తించాలి.

గౌరవ ముఖ్యమంత్రి గారు రాబోయే నాలుగు సంవత్సరాలలో నల్లా ద్వారా ఇంటింటికి నీళ్లు ఇస్తామని చెప్పారు. ఇందులో ఏమైనా

వివక్ష చూపిస్తామన్నామా అని అడుగుతున్నాను. రెండవది రహదారులకు సంబంధించి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఒక ప్రణాళిక రూపొందించి ఏ మండలానికైతే జిల్లాతో ఒక టేలెండ్ కన్క్టివిటీ లేదో, ఏ జిల్లాకైతే డైరెక్టుగా రాష్ట్రరాజధానికి ఫోర్‌లేన్ కన్క్టివిటీ లేదో వాటన్నింటి గురించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెడుతున్నాం తప్ప ఇంకొక ఉద్దేశం లేదు. మా ప్రభుత్వం వివక్షచూపుతున్నట్లు ఆధారాలు ఉంటే చూపించమనండి, ఎలాంటి ఇబ్బంది లేదు. ఆధారాలు లేకుండా ఆధార రహితంగా గౌరవ పెద్దలు మాట్లాడటం సబబు కాదు, వారు సీనియర్ శాసనసభ్యులు. వివక్ష చూపుతున్నామనే దాని గురించి నేను మొన్న కూడా చెప్పాను. ఇబ్రహీంపట్నం గానీ, పాలకుర్తి గానీ, జహీరాబాద్ గానీ, నారాయణ్‌ఖేడ్ గానీ, గత ప్రభుత్వాలు ఏనాడు తీసుకోనంత పెద్ద మొత్తంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బిలో రూ.15,000 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు స్థానిక సంస్థల గురించి గ్రామీణ ప్రాంతాల గురించి చాలా బాధతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పంచాయతీరాజ్ విభాగానికి, గ్రామీణ ప్రాంతాలకు శరాఘాతం తగిలింది. ఒకటి కాదు రెండు కాదు మొత్తం నాలుగు స్కీములను ఎత్తివేశారు. BRDF క్రింద తెలంగాణలో తొమ్మిది జిల్లాలుంటే అసలు BRDF పథకాన్నే రద్దు చేశారు. PMGSY పథకాన్ని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేశారు. RGPSA రాజీవ్‌గాంధీ పంచాయతీ స్వశక్తీకరణ అభియాన్ పథకం కింద గ్రామపంచాయతీ భవనాలు గానీ, గ్రామపంచాయతీ సిబ్బందికి శిక్షణనిచ్చే పథకాన్ని కూడా ఎత్తేశారు .

మన రాష్ట్రంలో వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని చాలా పెద్దఎత్తున తీసుకున్నాం. దీని శంకుస్థాపనకు ప్రధానమంత్రి గారిని ఆహ్వానిస్తున్నాము. వాటర్‌గ్రిడ్‌కు అయ్యే ఖర్చు యాభై శాతం కేంద్ర ప్రభుత్వం, యాభై శాతం రాష్ట్రప్రభుత్వం పెట్టుకుంటుందని చెప్పాం. గత కేంద్ర బడ్జెట్‌లో రూ. 10,890 కోట్లు RWSకి కేటాయిస్తే ఈసారి పూర్తిగా తీసేసి కేవలం రూ.2,500 కోట్లు కేటాయించారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే గౌరవ సభ్యులు గ్రామీణ ప్రాంతాల గురించి చాలా ప్రేమగా మాట్లాడారు. కేంద్రప్రభుత్వమే గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన అయిదారు కీలకమైన పథకాలను రద్దు చేసింది. కిషన్‌రెడ్డి గారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కాబట్టి కేంద్రంలో మీకుండే పలుకుబడిని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై మీకున్న ప్రేమను మాటల్లో కాకుండా చేతలో చూపించమని కోరుతున్నాను.

(బిజెపి సభ్యులు శ్రీ చింతల రాంచంద్రారెడ్డి గారి నుంచి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రాంచంద్రారెడ్డి గారూ దయచేసి కూర్చోండి.

**1.00 మ.** శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఈ శాసన సభలో ఛాలెంజ్ చేస్తున్నాను. ఏ గ్రామానికి ఎలాట్‌మెంట్ చేశారు? ఏ గ్రామాలకు ఎలాట్ చేయలేదనే, ఒక మండలానికి సంబంధించిన నివేదిక నా వద్ద ఉంది. నిజామాబాద్ జిల్లాలో తాడ్వాయి మండలంలో 18 గ్రామాలకు ఇవ్వగా అవన్నీ టి.ఆర్.ఎస్ గ్రామాలే. చాలాపూర్, దేవరపల్లి, బ్రాహ్మణపల్లి, కాళోజిగూడ, నందివాడ, ఎర్రపాడు మొదలైన మా బి.జె.పి ఎమ్.పి.టి.సి.లు ఉన్నటువంటి గ్రామాల లిస్ట్ మరియు అదే విధంగా మీరు ఆమోదం చేసిన లిస్ట్ కూడా నా దగ్గర ఉంది. ఈ ప్రభుత్వ ప్రొసీడింగ్స్, ఎమ్.పి.పి ప్రొసీడింగ్స్ నేను చేసినవి కావు పూర్తిగా ప్రభుత్వం చేసినవి. నా వద్ద ఉన్న గ్రామాల లిస్ట్ మంత్రి గారికి పంపిస్తాను. దయచేసి గ్రామాల పట్ల వివక్షత లేకుండా దానిని సరిదిద్దాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, మనకు ఉండే 5 అంచెల వ్యవస్థలో గ్రామానికి సంబంధించినంత వరకు సర్పంచ్ గారు కీలక వ్యక్తి. గ్రామ పంచాయతిలో సర్పంచ్ గారికి పూర్తి స్థాయి నిర్ణయాధికారం ఉంటుందని గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. 5 అంచెల వ్యవస్థలో ఎమ్.పి.టి.సి.లు గ్రామ పంచాయతికి, మండలానికి అనుసంధానంగా కర్తగా వ్యవహరిస్తూ మండలాల నుంచి రావాల్సిన నిధులను గ్రామాలకు అందజేయడం ఎమ్‌పిటిసిల విధి . బి.జె.పి ఎమ్.పి.టి.సి.లు ఉన్న దగ్గర వివక్ష చూపుతున్నారనేది కరెక్ట్ కాదు. 13వ ఆర్థిక కమిషన్ నుండి రూ.780 కోట్లు వస్తే సంపూర్ణంగా 70% జి.పి.కి, 20% జెడ్.పి.కి, 10% డైరెక్ట్‌గా మండల పరిషత్‌కి ఇచ్చాము. తాడ్‌వాయి మండల పరిషత్‌లో ఉన్న 10% నిధులు ఏ గ్రామానికి ఎంత నిర్ణయించాలన్నది స్థానిక ప్రభుత్వమైన మండల పరిషత్ నిర్ణయం తీసుకుంటుంది. అందులో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ రకమైన జోక్యం ఉండదు. స్థానిక ప్రభుత్వం పరిపుష్ఠం కావాలంటే నిర్ణయాధికారం, నిధులు వారికే ఇస్తే వారే నిర్ణయం తీసుకుంటారని చెప్తున్నానే తప్పా ఇందులో రాష్ట్రప్రభుత్వానికి ఏ రకమైన జోక్యం ఉండదు. గ్రామీణాభివృద్ధి శాఖ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఫలాన వారికి ఇంతే ఇవ్వండి, ఫలాన వారికి ఇవ్వకండి అని, వివక్ష చూపమని సర్క్యులేట్ చేసి ఉంటే దానిని మాకు ఇవ్వమనండి మేము సరి చేసుకుంటాము.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, బి.జె.పి., కాంగ్రెస్, టి.డి.పి., కమ్యూనిస్టు గ్రామాలకు నిధులు ఇవ్వకుండా మీ టి.ఆర్.ఎస్. గ్రామాలకు నిధులు ఇస్తే ఏ విధంగా బంగారు తెలంగాణ అవుతుంది? ఎవరైనా సరే వాళ్లకు నిధులు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

మేడమ్ డిప్యూటి స్పీకర్: కిషన్ రెడ్డి గారు మీరు డైరక్టుగా అంశంపై మాట్లాడండి. దయచేసి సబ్జెక్టు నుంచి డీవియేట్ కావద్దు.

శ్రీ జి.కిషన్ రెడ్డి: ఇది 13వ ప్లానింగ్ కమీషన్‌కి సంబంధించిన నివేదిక. ఇవి తప్పు కాదు. ఈ డబ్బులు 13వ ప్లానింగ్ కమిషన్‌కు సంబంధించినవి. మండల ప్రజా పరిషత్‌లు ఏమి చేసుకున్నావో నాకు తెలియదని అనకూడదు. ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత. దానికి సంబంధించిన.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, పెద్దలు వారికి అన్నీ తెలిసి ఈ విధంగా దురుద్దేశాలు ప్రస్థావించడం మంచిది కాదని వారికి మరల విజ్ఞప్తి చేస్తున్నాను. రూ.779 కోట్లలో 70% అంటే దాదాపు రూ.500 కోట్లు డైరెక్టుగా గ్రామాలకు వెళ్లాయి. వారు చెప్తున్న తాడ్వాయి మండలం బి.జె.పి. ఎమ్.పి.టి.సి ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలకు, మండలాలకు సంబంధించి వారు నేను కలిసి ఆ గ్రామాలకు వెళ్దామని వారిని ఆహ్వానిస్తున్నాను. నాకేమీ అభ్యంతరం లేదు. ఈ సభవేదికగా నేను చాలెంజ్ చేస్తున్నాను. ఖచ్చితంగా ఆ గ్రామాలకు 70% నిధులు 13వ ప్లానింగ్‌కి సంబంధించిన నిధులు రాకపోతే, నేను దేనికంటే దానికి సిద్ధంగా ఉంటానని వారికి మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నాను. 70% funds have been given to the Gram Panchayat, 20% funds have been given to the Zilla Parishad, 10% funds have been given to Mandal Parishad. మండల పరిషత్‌కి వెచ్చించాల్సిన 10% మిగులు విషయంలో ఎక్కడ వెచ్చించాలి అన్నది మండల పరిషత్‌కి సంబంధించింది తప్ప మాది కాదు. రాష్ట్రప్రభుత్వం సంపూర్ణంగా పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి తప్పకుండా కట్టుబడి ఉంది. మండల పరిషత్ బలోపేతం కావాలంటే వారు స్వయం నిర్ణయాధికారంతో ఉండాలని కోరుకుంటున్నాను తప్ప రాష్ట్రప్రభుత్వం శాసించాలని కోరుకోవడం లేదు.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, నా దగ్గర ప్రొసీడింగ్ ఉన్నాయి. నేనేమి తప్పుగా మాట్లాడటం లేదు. క్రింది స్థాయిలో పొరపాట్లు జరుగుతున్నాయి. నేను ఆర్థిక మంత్రి గారిని అదే ప్రశ్నించాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మండల పరిషత్ నిధులు మండలానికి సంబంధించిన ఎమ్.పి.టి.సి.ల తీర్మానంతో జరుగుతుందని మంత్రి గారు స్పష్టంగా చెప్పారు. వేరే సబ్జెక్ట్ గురించి ప్రస్థావించండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అటువైపుగా గొడవ చేస్తున్నందున మీరు చెప్పేదేమి కూడా నాకు వినబడటం లేదు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరడిగిన ప్రశ్నకు మంత్రి గారు సమాధానం ఇవ్వడం జరిగింది. కావున, మీరు డైరక్టుగా సబ్జెక్ట్‌పై మాట్లాడండి

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈ రిపోర్టు తమరి ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను. ఆ రిపోర్టును చూడాల్సిందిగా నేను కోరుతున్నాను. ఇతర పార్టీలు సర్పంచ్‌లను కూడా వేధిస్తున్నారు. దీని మీద ప్రభుత్వం ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన పార్టీలు గాని, సర్పంచ్‌లు గాని, జెడ్.పి.టి.సి.లు గాని, మేము చేసే సూచనలు, మాకు ఉన్న కష్టాలను చెప్తుంటే మీరు వినడానికి సిద్ధంగా లేరు.

(అంతరాయం)

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, ప్రభుత్వం వినడానికే సిద్ధంగా లేదని అంటున్నారు. ప్రభుత్వం వినడానికే కాదు వారితో క్షేత్ర స్థాయి పరిశీలనకు కూడా సిద్ధంగా ఉందని వారితో ఇప్పుడే చెప్పాను. ఇందులో దాపరికం ఏమీ లేదు. సభ ముందు వివరాలు చెప్పాలని శాసన సభా వ్యవహారాల మంత్రి గారిని కూడా కోరుకుంటున్నాను. ఈ శాసన సభలో భారతీయ జనతా పార్టీకి ఐదుగురు శాసన సభ్యులు ఉన్నారు. ఐదుగురు సభ్యులు కూడా చాలా సందర్భాల్లో సబ్జెక్ట్‌ల్లో చాలా క్షుణ్ణంగా స్టడి చేసి బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. దయచేసి భారతీయ జనతా పార్టీ సభ్యులు ఎన్ని గంటలు ఈ సభలో మాట్లాడారు, టి.ఆర్.ఎస్. సభ్యులు ఎన్ని గంటలు మాట్లాడారు అన్నది ఈ సభ ముందు పెట్టండి. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా లేదు అని వారు మాట్లాడే ముందు ఐదుగురు సభ్యులున్న భారతీయ జనతా పార్టీ ఎన్ని గంటలు మాట్లాడింది, డెబ్బై మంది ఉన్న టి.ఆర్.ఎస్. పార్టీ ఎన్ని గంటలు మాట్లాడింది అన్న విషయాన్ని దయ చేసి తమరు కూడా చెప్పాలని కోరుతున్నాను అధ్యక్షా. అదే విధంగా శాసన సభా వ్యవహారాల మంత్రి గారు ఈ విషయంలో స్పందిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, మీరు ఎంత బాగా మాట్లాడారు, మేము ఎంత హుందాగా వ్యవహరిస్తున్నాము, ఈ సభను ఎంత బాగా జరుపుతున్నాము అనేది మీకే కాదు లక్ష్మణ్ గారు మొత్తం రాష్ట్రానికి కూడా తెలియాల్సిన అవసరం ఉంది. 65 మంది సభ్యులు ఉన్న టి.ఆర్.ఎస్. పార్టీ పద్దుల మీద మాట్లాడింది గం.5.10 ని.మి.లు, 5గురు సభ్యులున్న బి.జె.పి పార్టీ పద్దులపై మాట్లాడింది గం.2.35

ని.మి.లు. 5గురు ఉన్న మీకు గం.2.35 ని.మి.లు., 65 మంది సభ్యులున్న మేము మాట్లాడింది గం.5.10 ని.మి.లు. సభలో ఎవరు ఎక్కువ మాట్లాడుతున్నారు, ఈ ప్రభుత్వం ప్రతిపక్షాల పట్ల ఎంత హుందాగా వ్యవహరిస్తుంది, వారు చెప్పింది వినడానికి ఈ ప్రభుత్వం ఎంత సిద్ధంగా ఉంది అనడానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

డా.కె.లక్ష్మణ్‌: అధ్యక్షా, గౌరవ మంత్రి తారక రామారావు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రం పట్ల వివక్షత చూపింది అన్న రీతిలో మాట్లాడారు.

(అంతరాయం)

సరే మీరు అనలేదు. కొన్ని కార్యక్రమాలు తగ్గించారని అన్నారు. కేంద్రం ద్వారా ఈ రాష్ట్రానికి ఎంత మేలు జరిగిందనేది ఈ రోజు సభలో చర్చిద్దాం. ప్రకాష్‌ జవదేకర్‌ గారు దేశంలో ఎక్కడా లేని విధంగా 10వేల ఎకరాలకు మేము ఊహించిన దానికన్నా భిన్నంగా పర్యావరణానికి అనుమతినిచ్చారని నిన్న ముఖ్య మంత్రిగారు స్వయంగా ఒప్పుకున్నారు. దామరచర్ల థర్మల్‌ ప్రాజెక్టుకు ఆపదకాలంలో అనుమతినిచ్చిన ఘనత ఎన్‌.డి.ఏ. ప్రభుత్వానిది, బి.జె.పి. ప్రభుత్వానిది. మొన్నటికి మొన్న జడ్చర్లలో 222 మెగా వాట్లు ఏ తెలంగాణ రాష్ట్రమైతే విద్యుత్‌ సంక్షోభంలో ఉందో, అటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షోభం నుండి గట్టెక్కడానికి తీసుకుంటున్న చర్యల్లో కేంద్ర ప్రభుత్వం పాత్ర ఉంది. ఆల్‌ ఇండియా ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ మెడికల్‌ సైన్సెస్‌, ఉద్యాన వన యూనివర్సిటి, గిరిజనుల యూనివర్సిటి ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన అంశాలతోబాటు, ఇతరత్రా విషయాల్లో కూడా తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, తెలంగాణ అభివృద్ధి చెందాలనే పెద్ద హృదయంతో సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి గారే సభలో అనేక సందర్భాల్లో చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేయడం వలన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉండే ఆవేదన వారికి తెలుసు. కాబట్టే, మన రాష్ట్రం పట్ల కూడా అదే సహృదయంతో ఎన్నడూ లేని విధంగా మొన్నటికి మొన్న 14th Finance Commission recommendations ప్రకారంగా 32శాతం ఉన్న కేంద్ర పన్నుల వాటాను 42శాతానికి పెంచారంటే

1.10 ము. 14th Finance Commission recommendations ప్రకారంగా 32 శాతం ఉన్నటువంటి కేంద్ర పన్నుల వాటాను 42 శాతానికి పెంచి రాష్ట్రాలకు పూర్తిగా ఆర్థిక స్వేచ్ఛ ఇచ్చి పథకాలు, కార్యక్రమాలను రాష్ట్రాలనే రూపొందించుకోమన్నారు. ఇంత పెద్ద ఆర్థిక స్వేచ్ఛ ఇచ్చినటువంటి ప్రధానమంత్రిని కొనియాడిన ముఖ్యమంత్రిని కాదనే విధంగా మాట్లాడుతున్నారు. రాజకీయ పరంగా కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తే సబబు కాదు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి వివక్ష లేకుండా రాష్ట్రాలు అభివృద్ధి కావాలనే ఉద్దేశంతో నిధులను కేటాయిస్తున్నది. ఈ 9 మాసాల్లో తెలంగాణకు కేంద్రం ఎంత మేరకు నిధులను కేటాయించిదనే విషయాలను కూడా చర్చిద్దాం. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు కలిసి టీమ్‌ ఇండియా అని ప్రధానమంత్రి గారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధుల క్రింద స్థానిక సంస్థలకు ఇవ్వండి. ఏ రకమైన వివక్షత లేకుండా వ్యవహరించమని మా సభ్యులు చెప్పారు గాని, పార్టీలో ఎవరు పవర్‌లో ఉన్నారు ఏ రాష్ట్రం .....

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్న సందర్భం కాకపోయినప్పటికి ఎంతో హుందాగా ప్రవర్తించారు. కేంద్ర మంత్రి ప్రకాష్‌ జవదేకర్‌ గారు తెలంగాణ రాష్ట్రానికి మేలు చేసే విధంగా, ఒక దామరచర్ల వంటి మంచి ప్రాజెక్టు విషయమై తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని హుందాగా ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత హుందాగా ఉందో చెప్పడానికి అది ఒక తార్కాణం. అయితే మంచిని మంచిగా చెబుతూ ఎక్కడైతే నష్టం జరిగిందో దానిని కూడా ప్రస్థావించాల్సిన బాధ్యత మనపై వుంది. ఇంతకు ముందు మేము చెప్పింది కూడా RGPS, BRGF, PMGSY, NRDWP పథకాలను కూడా కేంద్ర ప్రభుత్వం తొలగించిన మాట వాస్తవము. ఏ రకంగా కొన్ని కార్యక్రమాల్లో మంచి చేస్తున్నారో మరి కొన్ని కార్యక్రమాల్లో నష్టం జరుగుతున్న మాట కూడా వాస్తవము. దానితోబాటు డెవల్యూషన్‌ 42శాతానికి పెంచారని అన్నారు. కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో తీసుకున్న చందంగా ఇచ్చిన దాని కన్నా ఎక్కువగా తీసుకున్న మాట వాస్తవమా కాదా అనే విషయం వారే ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రోజు కేంద్రం చేసే మంచి పనుల గురించి చెప్పుకుంటున్నాము. తెలంగాణకు సంబంధించిన 7 ఆది వాసి మండలాలను ఆర్డినెన్సు రూపంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒక్క మాట కూడా చెప్పకుండా తీసుకుపోయి ఆంధ్రలో కలిపింది కూడా అదే కేంద్ర ప్రభుత్వం మరి దాని గురించి ఎందుకు ప్రస్థావించడం లేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల వలన ప్రభుత్వానికి గాని, రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే గమనించాల్సిన అవసరం ఉంది. మాకు విమర్శనాత్మకంగా మాట్లాడాల్సిన అవసరం లేదు. కానీ, గౌరవనీయులు కిషన్‌ రెడ్డి గారు గ్రామీణ ప్రాంతాల పట్ల వారు ప్రేమగా మాట్లాడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేయాలని వారు మాట్లాడినప్పుడు ఈ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వమే తొలగించిందని చెప్పాము తప్ప మా ముఖ్యమంత్రి గారికి, మా ప్రభుత్వానికి, మాకు కూడా వేరే రకమైన ఆలోచన లేదు. తెలంగాణ

ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అంటే గౌరవం ఉంది. కానీ, ఏదైనా నష్టం జరుగుతున్నప్పుడు చెప్పాల్సిన బాధ్యత కూడా మాపై ఉంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : లక్ష్మణ్ గారు, మంత్రి గారు క్లారిఫై చేశారు. మనం అప్రాప్రియేషన్ బిల్ గురించి ప్రస్తావిస్తున్నాము. ఏమైనా మెసేజ్ ఉంటే పాస్ చేయండి.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, ప్రధాన మంత్రి అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ఏ రకంగా కోరుకుంటున్నారో అదే విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అదే పంథాలో అభివృద్ధి జరిగితేనే బంగారు తెలంగాణ అవుతుంది. కాబట్టి, కొన్ని గ్రామాల పట్ల వివక్షత కొనసాగుతుందని మా సభ్యులు మీ దృష్టికి తీసుకు వచ్చారు. దానిని సరిదిద్దుకోడానికి ప్రయత్నం చేయండి. పార్టీలకు అతీతంగా గ్రామాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎమ్.పి.టి.సి.లు అందరు కలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందాము. అప్పుడే మన తెలంగాణ అభివృద్ధి చెందుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, 2014-15, 2015-16 సంవత్సరాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల వివరాలు ఏ విధంగా ఉన్నాయని చూసుకుంటే 2014-15 సంవత్సరంలో sharing with Central taxes రూ.11,366,67,00,000, devolution of taxes 42శాతం చేయడం వలన పెరిగిన మొత్తం రూ.12,823,25,00,000. At the same time, Centrally Sponsored Schemes ను తొలగించడం మరియు కుదించడం వలన మనకు రావలసిన ప్లాన్ గ్రాంట్స్ 2014-15 లో రూ.8680 కోట్లు వచ్చాయి. ఇప్పుడు అది రూ.6497 కోట్లకు వచ్చింది. అంటే అంచనా ప్రకారం తెలంగాణకు even after devolution of taxes 42% పెంచిన తరువాత Centrally Sponsored Schemes కుదించడం వలన లేదా ఎత్తివేయడం వలన రూ.1500 కోట్ల వరకు నష్టం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉదారంగా ఇచ్చేస్తుందని మీరు అనడం కరెక్ట్ కాదు. మనకు నష్ట జరుగుతుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ప్లానింగ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కొన్ని స్కీమ్స్‌ని కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని రికమండ్ చేస్తూ, డెవల్యూషన్‌ను 32శాతం నుండి 42 శాతానికి పెంచాలని అన్నారు. అందులో మన రాష్ట్రానికి 2015-16 సంవత్సరానికి రూ.1281కోట్లు లాభం వస్తుంది. అదే విధంగా 2016-17 సంవత్సరానికి రూ.17,494 కోట్లు లాభం వస్తుంది, 2017-18 సంవత్సరానికి .....

(అంతరాయం)

మంత్రులు సీనియర్ సభ్యులు పార్లమెంట్ సభ్యులు, ఇంకా ఎమ్.ఎల్.ఏ. గానే ఉన్నారు, ఇంకా ఎమ్.పి. కాలేదు వారికి అన్ని విషయాలు తెలుసు కేంద్రం ఒక్క తెలంగాణకు అన్యాయం చేయడం లేదు. దేశం మొత్తం ఒక పాలసీని అమలు చేస్తుంది. దానిని మీరు అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

కేంద్రం దేశం మొత్తంమీద ఒక పాలసీని అమలు చేస్తూ రాష్ట్రాలకు డైరెక్టుగా నిధులు ఇస్తుంది. మీరు ఏ స్కీమ్‌లు పెట్టుకుంటారు, ఏ విధంగా బంగారు తెలంగాణ చేసుకుంటారో చేసుకోండి మేము మీకు డబ్బులు ఇస్తాము మేము ఢిల్లీలో కూర్చుని చిన్న చిన్న స్కీమ్స్ గురించి మేము ప్లాన్ చేయము మీకు ఏ విధంగా కావాలో ఆ విధంగా ప్లాన్ చేసుకోండి అని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే దానికి మీరు వంకలు పెడితే ఎలా. అనేక రోజులుగా చాలా మంది ముఖ్య మంత్రులు ఫెడరల్ సిస్టమ్‌లో మీరు ఢిల్లీలో కూర్చుని స్కీమ్‌లు పెడుతున్నారు. ఆ రకంగా చేయకుండా మా రాష్ట్రానికి సంబంధించిన నిధులు మాకు ఇవ్వండి మా స్కీమ్స్ మేము ప్లాన్ చేసుకుంటాము. పావర్టీ అలివేషన్, మౌలిక వసతుల కల్పన, వెల్ఫేర్ స్కీమ్స్ మేము ప్లాన్ చేసుకుంటాము మీరు చేయొద్దని కేంద్రానికి గతంలో అనేక సార్లు చెప్పారు. కోల్ మీద మన రాష్ట్రానికి చాలా లాభం వస్తుంది. ఈ విధంగా అనేక రకాలుగా మనకు నిధులు వస్తున్నాయి. నరేంద్ర మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్ర ప్రజలు 5 సంవత్సరాల వరకు తిరిగి చూడలేదు. ఎవరూ డెవలప్‌మెంట్ గురించి ఆలోచించలేదు. 5 సంవత్సరాల తరువాత రియల్ డెవలప్‌మెంట్ అనేది వచ్చింది. అదే విధంగా భారత దేశం కూడా రానున్న రోజుల్లో ఏ రకంగా అభివృద్ధి జరుగుతుందో ప్రధాన మంత్రిగారు ఒక లాంగ్ టెర్మ్ ప్లానింగ్‌తో ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోడానికి ప్రయత్నం చేస్తున్నారు. బీహార్, వెస్ట్ బెంగాల్‌లలో ఎలక్షన్స్ జరుగుతున్నాయి వాటికి సంబంధించి మా పార్టీ ఏ రకంగా నిధులు కేటాయించిందంటే మాకు ఏ రకమైనటువంటి వివక్షత లేదు, ప్రాంతాలతో నిమిత్తం లేదు, పార్టీలతో నిమిత్తం లేదు భారత దేశం మొత్తం ఒక టీమ్ ఇండియాగా ఉండాలి అనేదే ప్రధాన మంత్రి గారి ముఖ్య ఉద్దేశం. భారత దేశం అంతా అభివృద్ధి జరగాలని భారత ప్రధాన మంత్రి కోరుకుంటున్నారు అదే దృక్పథంతో భారత దేశాన్ని ముందుకు తీసుకువెళ్తారు. వారు తీసుకున్న అనేక నిర్ణయాలు 2-3 సంవత్సరాల్లో మీకు తెలుస్తుంది. ఖచ్చితంగా 3-4 సంవత్సరాల తరువాత ప్రధాన మంత్రిని విమర్శిస్తున్న ప్రతి ఒక్కరూ ఆ రోజు అభివృద్ధి ఫలాల ద్వారా జవాబు దొరుకుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

పంచాయతి రాజ్ శాఖ నుండి రోడ్ల కొరకు ఏ ఏ నియోజక వర్గాలకు ఎంతెంత నిధులు ఇచ్చారో చెప్పగలుగుతారా అని గౌరవ పంచాయతి రాజ్ శాఖ మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఈ రోజు ఋణ మాఫీ గురించి మాట్లాడారు గత సంవత్సరంలో చేపట్టాల్సిన ఋణ మాఫీ 5 సంవత్సరాలకు వాయిదా వేస్తే సంవత్సరానికి 25శాతం చొప్పున 4 సార్లలో పూర్తి అయిపోతుంది. అదనంగా వస్తున్న కరువు, ఇతరత్రా ఇబ్బందులకు రైతులు గురవుతారు. దాని కారణంగా ఈ రోజు ఆత్మ హత్యలు పెరుగుతున్నాయనే విషయాన్ని ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఎస్.సి. ఎస్.టి ల భూమి విషయం గాని, రెండు పడక గదుల ఇండ్ల విషయం గాని, కె.జి. టు పి.జి., వితంతువుల పెన్షన్స్ వీటికి సంబంధించి బడ్జెట్‌లో ఒక క్లారిటీ మంత్రిగారు ఇవ్వలేక పోయారు. పెన్షన్ విషయానికి సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లాలో బిజినే పల్లిలో ఎమ్.ఆర్.ఓ ఆఫీసు ముందు ఒక వికలాంగుడు ఏ రకంగా పెట్రోలు పోసుకుని కాల్చుకుని చనిపోయాడు. ఇది చాలా దీనాతిదీనమైన సంఘటన. పేద వారికి సంబంధించి ఈ రకమైన సంఘటనలు జరగకుండా చూడాలి. ఈ రోజు ఉదయం నేను సభకు వస్తున్న సమయంలో ముగ్గురు ముదుసలి మహిళలు నా వద్దకు వచ్చి ఇంతకు ముందు మాకు పెన్షన్ వచ్చేది, మేము చాలా పేదవాళ్లము మాకు ఇప్పుడు పెన్షన్ రాలేదు అని అన్నారు. ఈ విధంగా అటువంటి పేద మరియు ముసలి వారైన అనేక మందికి రాష్ట్రంలో పెన్షన్స్ రాలేదు. అది మీరు గుర్తు పెట్టుకోండి.

(అంతరాయం)

1.20 మ. శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు అన్ని విషయాలు మాట్లాడారు. నరేంద్ర మోడి గారి గురించి మాట్లాడినప్పుడేమో, రాష్ట్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీని రిజల్ట్ ఇప్పుడు రావు, 2 సంవత్సరాల తరువాత వస్తాయన్నారు. అదే విధంగా మా ప్రభుత్వం చేస్తున్న విషయం గురించి కూడా చెప్పాలి కదా! కొన్ని లక్షలాది మందికి పెన్షన్స్ ఇస్తున్నాము. వారి నియోజక వర్గంలో ఎంత మందికి పెన్షన్స్ ఇస్తున్నారో తెలపాలి కదా? కానీ "ముగ్గురు మా ఇంటి వద్దకు వచ్చారని" చెప్పడమేంటి. మీ నియోజక వర్గంలో వృద్ధాప్య పెన్షన్స్, వితంతు పెన్షన్స్, వికలాంగులకు ఎంత మందికి పెన్షన్స్ ఇస్తున్నారో సభ్యులు గమనించాల్సిందిగా కోరుతున్నాను.

హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ విషయంలో గతంలో డస్ట్‌బిన్ లేదు, డస్ట్‌బిన్ రిక్షా లేదంటే, మా ప్రభుత్వం వచ్చిన తరువాతే ఇవన్నీ జరిగాయా అని గౌరవ సభ్యులను అడుగుతున్నాను. ఈ రోజు హైదరాబాదులో కోటి మంది జనాభా ఉంది. దీనికోసం ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి జరపడానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. దీనిలో భాగంగా ముఖ్య మంత్రి గారు హైదరాబాద్ ప్రాంతాన్ని విశ్వ నగరంగా చేసేందుకు కొన్ని కార్యక్రమాలను చేపడుతున్నారు.

రెండవ అంశం టి.డి.పి. ఎమ్.ఎల్.ఏ లకు నియోజకవర్గ అభివృద్ధి కింద రూ.75లక్షలు ప్రతి ఎమ్.ఎల్.ఏకి ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష శాసనసభ్యులకు నియోజక అభివృద్ధి నిధులు ఇవ్వలేదు. ఇవన్నీ మీకు తెలియనివి కావు. ముఖ్య మంత్రిగారు మంచి కార్యక్రమాలను తీసుకుని చేసినప్పుడు అభినందించి, ఒకవేళ ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపట్టకపోతే విమర్శిస్తే బాగుంటుంది. అదే క్రమంలో భారత ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పథకాలను మేము తప్పకుండా అభినందిస్తాము. మా ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చాలా ఉన్నాయి. మిషన్ కాకతీయ, వాటర్ గ్రిడ్ కార్యక్రమాలు అందులో భాగంగా ఉన్నాయి. అంతేకాకుండా హైదరాబాదులోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ కోతలు ప్రస్తుతం లేవు. ఆ విషయాలను మీరు చెప్పాలి కదా? హైదరాబాదులో 900 స్లమ్ ఏరియాలు ఉన్నాయి. వాటిని రెగ్యులరైజ్ చేస్తున్నాము. విమర్శలు చేయవద్దని చెప్పము కానీ మంచి కార్యక్రమాల గురించి ప్రస్తావించి అభినందిస్తే బాగుంటుందని మా ఉద్దేశం.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవనీయులు కిషన్ రెడ్డి గారికి పెన్షన్ల విషయంలో విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో 29లక్షల పెన్షన్లు ఉండేవి. మన తెలంగాణ రాష్ట్రంలో, ప్రస్తుతం 33లక్షల పెన్షన్స్ ఇస్తున్నారు. 4లక్షల పెన్షన్స్ పెరిగిన విషయం గమనించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. గతంలో హైదరాబాదు మహానగరంలో 80వేల పెన్షన్స్ ఉండేవి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెన్షన్ సంఖ్య పెరిగి అవి ఒక లక్ష 40వేలు పెరిగిన విషయాన్ని గౌరవ పెద్దలు గమనించాలని కోరుతున్నాను. ఈ రోజు ఉదయం పెన్షన్ గురించి బిజినేపల్లిలో ఒక యువకుడు చనిపోయాడని అతని పేరు రామక్రిష్ణ అని లక్ష్మారెడ్డి గారు తెలిపారు. ఆ యువకునికి అంగవైకల్యంకు సంబంధించిన సర్టిఫికెట్ 37శాతం వచ్చింది. మన ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం దాటితేనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. నిజానికి అతనికున్న అంగవైకల్యం చూసినట్లయితే పెన్షన్ రాదు. కాని దురదృష్టవశాత్తు అతను తిరిగి తిరిగి ఏదో ఒక రకంగా పెన్షన్ తెచ్చుకోవాలనే ప్రయత్నం చేశాడు. అతను ఆత్మహత్యా ప్రయత్నం చేసినమాట నిజమే కానీ అతను చనిపోలేదు. పెన్షన్ ఇవ్వలేమని అధికారులు పదే పదే చెప్పారు కాని అతను ఆశ

చంపుకోలేక తిరిగాడు. ప్రస్తుతం ఆ యువకుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కనుక గౌరవ సభ్యులు మాట్లాడిన మాటలను సవరించుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఈ ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలుగా ఈ రకమైనటువంటి సమస్యలున్నాయి. ఇందులో పాపం మీ ఒక్కరిదే కాదు, కాంగ్రెస్ పార్టీ పాపం కూడా ఉందని తెలిపాను. మంత్రి గారు వినకపోతే నేనేమి చేయలేను. గతంలో డస్ట్ బిన్స్ లేవు. రిక్షాలు రెండు మూడు నెలలకు రెగ్యులర్‌గా పంపిణీ చేస్తుండేవారు. కానీ ప్రస్తుతం ఇవ్వడం లేదని అన్నాను కానీ, మీరు అధికారంలోకి వచ్చాక చెత్త తీసుకెళ్లలేదు, రిక్షాలు లేవు అని అనలేదు. గౌరవ మంత్రి వర్యులు అర్థం చేసుకోవాలి.

అదే విధంగా బి.సి సబ్ ప్లాన్ విషయంలో చాలా ఆందోళనలు జరిగాయి. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టి.ఆర్.ఎస్ పార్టీ కూడా ఈ విషయంలో ఆందోళన చేసింది. కాబట్టి బి.సి. సబ్‌ప్లాన్ విషయంలో నిర్మాణాత్మకంగా మీరు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. కులాల వారిగా భవనాలను కట్టవలసినటువంటి అవసరం ఉన్నది. వెనుకబడిన కులాలు, బడుగు బలహీన వర్గాల కులాలలో ఆకాంక్షలు పెరిగాయి. వారి పిల్లలు చదువుకోవాలని, ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ ఇతరత్రా విషయాలలో వారు ముందుకు వస్తున్నారు. కనుక హైదరాబాదులో అణగారిన కులాల వారికి భవనాలు నిర్మించాలని తద్వారా వారి ఆత్మ గౌరవం పెరుగుతుందని తెలియచేస్తున్నాను. కులాల వారిగా హాస్టల్స్ కానీ, భవన నిర్మాణాలు చేయాలనుకుంటున్నారో అలాగేవెనుకబడినటువంటి అన్ని కులాలకు ఇది వర్తింపచేసే విధంగా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలా కులాల వారు హాస్టల్స్ విషయంలో పద్మశాలీలు, రజకులు, పెరికె, ఆరకటిక, మున్నూరు కాపు, జంగం దేవర తదితర సంచార జాతుల నుంచి వచ్చిన వారు, వడ్రంగి, నాయి బ్రాహ్మణులు, గౌడ్స్, భట్రాజుల, దూదేకులు, గంగపుత్రులు, మేదర, ఇలా అనేక కులాల వారి కులాలకు సబంధించినటువంటి భవనాలు హైదరాబాదులో ఉండాలి అని కోరుకుంటున్నారు. ఆ భవనాల ద్వారా వారికి ఆత్మగౌరవం పెరుగుతుందనే ఆలోచన ఉన్నది కాబట్టి, ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. 1956లో మన రాష్ట్రం విడిపోక ముందు కన్నడ, మరాఠీ మాట్లాడే అనేక జిల్లాలు మన దగ్గర ఉండేవి ఇప్పుడు ఈ రెండు భాషలు 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాలు వచ్చినప్పుడు విడిపోయాయి. ఆ కన్నడీయులకు, మరాఠీలకు సంబంధించి మనం ప్రోత్సాహం ఇవ్వవలసినటువంటి బాధ్యత మన మీద ఉన్నది. నిజాం పరిపాలన నుంచి 1956 వరకు కూడా కన్నడీయులు, మరాఠీలు మనతో కలిసి ఉన్నారు. కనుక వారికి కూడా హైదరాబాదులో రెండు భవనాలు వంచిగా నిర్మించి వంన స్నేహ భావాన్ని తెలపవలసినటువంటి అవసరం ఉన్నది.

గత ప్రభుత్వం అనేక ఫెడరేషన్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సర బడ్జెట్‌లో ఏ యొక్క ఫెడరేషన్‌కి కేటాయించిన నిధుల లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ప్రస్తుత బడ్జెట్‌లో ఫెడరేషన్స్‌కు నిధులు కేటాయించారు. అలాగే గత బడ్జెట్‌లో గీత కార్మిక, రజకులు, వడ్డెర, సహకార సంఘాల సమైక్య, విశ్వ బ్రాహ్మణులు, కుమ్మరి, శాలి వాహన, వాల్మీకి, బోయ, నాయి బ్రాహ్మణ సహకార సంఘం, సగర, ఉప్పర సహకారం సంఘం, భట్ర సంఘం వీటన్నిటికీ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కానీ నిధులు ఖర్చు చేయలేదు. బి.సి సబ్ ప్లాన్‌లో కేటాయించిన డబ్బులో నయా పైసా కూడా ఖర్చు చేయలేదు. కనుకనే ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకు వెళుతున్నాను.

శాసన సభ జరుగుతున్నప్పుడు ఇందిరా పార్కు దగ్గర అనేక రకాలైన విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు అన్ని సంఘాలు ఆందోళన చేస్తుంటాయి. అక్కడ స్థలం లేదు. కనుక అక్కడ విధించే ఆంక్షల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే ఒక సలహా ఇవ్వదలచాను. ఇందిరా పార్కు దగ్గర ఏ ఏ సంఘాలు ఏ విషయంపై ఆందోళన చేస్తున్నాయని ప్రభుత్వానికి తెలిపేందుకు వీలుగా ప్రభుత్వ పరంగా ఒక నోడల్ అధికారిని నియమించి సదరు విషయాలను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియచేసేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలి. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అన్ని సంఘాలు మీ వద్దకు వచ్చి ఉంటాయి. మనమందరం కూడా సంఘాలకు ధైర్యం కలిగించాము. ఉద్యమ బాటలో వారికి చేయుతనిచ్చాము.

1.30 మ. ఈ రోజు మీరు అధికారంలోకి వచ్చారు. కనీసం ఆందోళన చేస్తున్న అనేక సంఘాల విషయంలో ఈ ప్రభుత్వం సానుకూలంగా ఆలోచన చేసి ఒక నోడల్ ఆఫీసర్‌ను పెట్టాలని కోరుతున్నాను. కేటిఆర్‌గారు పాపం ఎప్పుడు చూసినా జపాన్, అమెరికా వాళ్లతో మాట్లాడుతూ మీడియాలో కనిపిస్తూ ఉంటారు. విదేశీ పెట్టుబడులు అనేకం రావాలని కోరుతున్నాను. మా ప్రధాన మంత్రిగారు కూడా విదేశాల నుండి పెట్టుబడులు రావాలని కోరుతున్నారు. . మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా కావాలని ప్రధాన మంత్రిగారు కూడా కోరుతున్నారు. డిజిటల్ ఇండియా

కావాలని, ఎంప్లాయ్‌మెంట్ ఇండియా కావాలని మా ప్రధానమంత్రిగారు కోరుతున్నారు. మేడ్ ఇన్ తెలంగాణ కూడా కావాలని నేను కూడా కోరుకుంటున్నాను. దానికి ఈ రోజు కొత్త పరిశ్రమలు ఎన్ని వస్తున్నాయో కాని ఉన్న పరిశ్రమలు, పెద్ద పెద్ద పరిశ్రమలు గౌరవ ప్రదమైనటువంటివి మూలవిరాట్టుగా ఉన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. సిర్‌పూర్ పేపర్ మిల్, ఎపి రేయాన్స్ మొదలైన పరిశ్రమలు మూతపడుతున్నాయి. వాటి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఆలోచన చేసి రాష్ట్రప్రభుత్వం ద్వారా ఆ కార్మికులను ఆదుకోవడానికి, జిల్లాలను ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేయాలి. ఉన్న పరిశ్రమలు మూతపడుతుంటే కొత్త పరిశ్రమలు ఎలా వస్తాయి అధ్యక్షా. ఉన్న పరిశ్రమలు మూతపడకుండా ఏదైనా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ రోజు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, తాత్కాలిక ఉద్యోగస్తులు అనేక శాఖలలో పని చేస్తున్నారు. వారి విషయంలో ఈ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ ముఖ్యమంత్రిగారు చెప్పారు. లక్షమంది కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన స్టేట్‌మెంట్ నా దగ్గర ఉంది. మీకు పంపుతాను. కాబట్టి ఈ రకంగా అనేక విషయాలలో వారికి ఒక ఆకాంక్ష, ఆశలను రేకెత్తించింది. తెలంగాణ రాష్ట్రం కోసం రాష్ట్ర సాధన ఆశయంతో మాతో ఉండి, మా ఉద్యమంలో ఉండి, మా ఉద్యమంలో పాల్గొని, మాతోపాటు ఉపన్యాసాలు ఇచ్చినవారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అధికారంలోకి వచ్చిన వారు మంత్రులు, ముఖ్యమంత్రులు, ఎమ్ఎల్ఏలు అయ్యారు. కాబట్టి మా కోరికలు నెరవేరుతాయనేటువంటి ఆలోచన వారిలో ఉంటుంది. తాత్కాలిక ఉద్యోగస్తులు కావచ్చు, నిరుద్యోగ సమస్యల విషయంలో సానుకూలంగా వ్యవహారం చేయాలనేటువంటి అవసరాన్ని చెప్పదలచుకున్నాను.

ఫీజు రీ ఇంబర్స్‌మెంట్‌కు సంబంధించి 290 ఇంజనీరింగు కాలేజీలున్నాయి. ఈ రోజు ఫీజు రీఇంబర్సుమెంట్ విషయంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చాలా కాలేజీలు ఫీజు రీ ఇంబర్సుమెంటు కోసమే పుట్టాయని అన్నారు. ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ రాకముందే తెలంగాణలో 290 కాలేజీలున్నాయి. మనకు 2009లో ఫీజు రీఇంబర్స్‌మెంట్ స్కీమ్ వచ్చింది. తరువాత యాభై కొత్త కాలేజీలు మాత్రమే వచ్చాయి. కాలేజీలలో చదువుతున్న విద్యార్థులు అందరూ బోగస్ విద్యార్థులా అనే ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. ఎమ్‌సెట్ అడ్మిషన్సు చాలా ఆలస్యంగా జరిగాయి. ఎమ్‌సెట్ అడ్మిషన్సు జూన్ నెలలో జరగవలసి ఉండగా, అక్టోబర్, నవంబర్ నెలల్లో జరిగాయి. అంటే ఐదు నెలలు ఆలస్యంగా అడ్మిషన్సు జరిగాయి. ఇప్పుడు అప్లికేషన్సు పెట్టుకుంటున్నారు. ఎగ్జామ్స్ అయి పిల్లలు వెళ్లిపోతుంటే ఇప్పుడు అప్లికేషన్సు పెట్టుకుంటే ఎలా? వచ్చే సంవత్సరం అయినా ఈ పొరపాటు జరగకుండా, సకాలంలో అప్లికేషన్సు పెట్టుకునే విధంగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని సకాలంలో అమలు చేసే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు, ఎయిడెడ్ జూనియర్ కాలేజిలలో చాలా మంది లెక్చరర్స్ పని చేస్తున్నారు. అందులో కాంట్రాక్టు లెక్చరర్స్ కూడా చాలామంది పని చేస్తున్నారు. గవర్నమెంట్ కాలేజీలలో కూడా కాంట్రాక్టు లెక్చరర్స్ పని చేస్తున్నారు. చాలా వాటిలో కాంట్రాక్టు ఉద్యోగస్తులు పని చేస్తున్నారు. వారందరినీ రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. 472 మంది ఎమ్ఇఒ పోస్టులుంటే, 440 మంది ఎమ్ఇఒలు పనిచేస్తున్నారు. 56 డిప్యూటీ ఇఓ పోస్టులుంటే 46 ఖాళీలున్నాయి. 206 డైట్ కాలేజీ లెక్చరర్స్ పోస్టులు ఉంటే 156 ఖాళీలున్నాయి. బిఎడ్ కాలేజీలలో 107 పోస్టులుంటే 80 ఖాళీలున్నాయి. 86 శాతం ఖాళీలున్నాయి. వాటన్నిటినీ భర్తీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వ మీద ఉన్నది. ఇది ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యావాలంటీర్స్‌ని నియమించుకున్నారు. ఈ సంవత్సరం ఇంతవరకు డిఎస్‌సి జరగలేదు. కొత్త టీచర్సు రిక్రూట్‌మెంట్ లేదని చెబుతున్నారు. కనీసం మీరైనా ఆ యొక్క స్కూల్సులో విద్యా వాలంటీర్సు రిక్రూట్ చేస్తే బాగుంటుంది. స్కూల్సు క్లోజ్ అయిపోతున్నాయి. ఇప్పటి వరకు ఒక విద్యావాలంటీర్‌ను కాని, కొత్త టీచర్సును కాని ఇవ్వలేదు. ఏ రకంగా బంగారు తెలంగాణ అవుతుంది? ఏ రకంగా కేజి టు పిజి అమలవుతుందని ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఖాళీ ఉద్యోగాల విషయంలో నిర్ణయం తీసుకోవాలి. అదే విధంగా ఉద్యోగాలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలి. చివరకు అర్చకులు కూడా మన తెలంగాణ కోసం, దూప దీప నైవేద్యాలు ఆపి మన ఉద్యమంలో పాల్గొన్నారు. కాబట్టి అర్చకులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చెస్ట్ హాస్పిటల్ ఎంత ప్రాధాన్యత ఉన్న హాస్పిటల్ అనేది అందరికీ తెలుసు. ఆ హాస్పిటల్‌ను 1939లో అప్పుడున్న నిజాం ప్రారంభించాడు. ఆ తరువాత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత

జవహర్‌లాల్‌నెహ్రూగారు 1952లో దానిని విస్తరించి ప్రారంభోత్సవం చేశారు. అటువంటి ప్రాధాన్యత ఉన్న హాస్పిటల్‌ను జనరల్ హాస్పిటల్‌గా మనం దానిని కన్వర్ట్ చేయడం జరిగింది. విస్తరించడం జరిగింది. హెచ్‌ఐవి పేషెంట్సుకు ప్రత్యేకంగా అక్కడ వసతులున్నాయి. మన హైదరాబాదులో వేలాదిమంది హెచ్‌ఐవి పేషెంట్సు ఉన్నారు. కాబట్టి ఈ హాస్పిటల్‌ని 70కిలోమీటర్ల ఆవలకి షిఫ్ట్ చేస్తామంటే హైదరాబాదు ప్రజలకు అన్యాయం జరుగుతుంది. ఈ హాస్పిటల్‌ను ఎట్టి పరిస్థితులలో షిఫ్ట్ చేయకుండా, దానిని ఆధునీకరించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. గాంధీ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్ అనుసంధానంగా ఈ హాస్పిటల్ చూపించి పిజీ సీట్సు ఇచ్చారు. పిజీ సీట్సు ఉండాలంటే నార్మ్స్ ప్రకారం పది కిలో మీటర్ల దూరంలో కాలేజీ, హాస్పిటల్స్ ఉండాలి. 75కిలో మీటర్లు అవతలకు చెస్ట్ హాస్పిటల్‌ను మారిస్తే పిజీ సీట్సు కూడా దూరమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం దీని గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం జూన్ 2, 2014న అధికారంలోకివచ్చి 27.9.14న అన్ని యూనివర్సిటీలకు ఆదేశాలు ఇచ్చింది. ఆ కాపీ మీకు పంపిస్తాను. The Orders state, “not to make any further appointments either temporary or permanent in teaching and non-teaching categories without permission of the Government.” ఈ ఆదేశాలకను అన్ని యూనివర్సిటీలకు పంపించారు. గతంలో రిక్రూట్ చేయబడినవాటి ని కూడా ఎంక్వైరీ , ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఈ రిక్రూట్‌మెంట్ విషయంలో అధ్యాపక, టీచింగ్ పోస్టులలో ఖాళీలున్నాయి. వాటి గురించి కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మన దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. మన తెలంగాణకు 1948లో సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చింది. ఆ స్వాతంత్ర్య ఉత్సవాలు మనం జరుపుకోవాలి. అంతకు ముందు సమైక్య ఆంధ్రలో ఉండే పాలకులు అన్యాయం చేశారని కెసీఆర్‌గారు స్వయంగా అనేక మీటింగ్సులో మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్ఎల్ఏలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. కాబట్టినేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సెప్టెంబర్ 17న సంస్థ యొక్క వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటాము. పది జిల్లాలకు స్వాతంత్ర్యం వచ్చిన రోజును మనం ఎందుకు నిర్వహించుకోవడం లేదనేది ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇటీవల ముఖ్యమంత్రిగారు పదే పదే నిజామ్‌ను పొగుడుతున్నారు. తెలంగాణలో నిజాం మీద అనేక రకాలుగా ప్రజలు వ్యతిరేక పోరాటాలు చేసిన చరిత్ర ఉన్నది. అటువంటి నిజాం పాలనను పొగడడం మంచిది కాదు. మాతృభాషలో కూడా చదువుకోకూడదని ఆ రోజు అడ్డంకులు పెట్టిన నిజాం పరిపాలనను పొగడడం మంచిది కాదు. ఆ పోరాటాలు చేసిన వారు గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ పెన్షన్సు తీసుకుంటున్నారు. నిజాంకు వ్యతిరేకంగా కొమరం భీమ్, చాకలి ఐలమ్మగారు, వందేమాతరం శ్రీనివాసరావుగారు, నారాయణరావుగారు పోరాటం చేశారు. ఆ పోరాటాలలో అనేక మంది అమరులయ్యారు. ఇప్పటికీ ఆ పోరాటం చేసిన వారికి మనం పెన్షన్సు ఇస్తున్నాము. సత్కరిస్తున్నాము, వారిని గౌరవిస్తున్నాము. కాబట్టి ఈ ఆలోచనా విధానాన్ని ఈ ప్రభుత్వం మార్చుకోవలసిన అవసరం ఉందని చెప్పి కోరుతున్నాను.

**1.40 మ.** ఈరోజు చాలా అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా జిల్లా పరిషత్, మండల పరిషత్‌లలో పనిచేసే పార్ట్ టైం స్వీపర్లు, ప్రైవేట్ లెక్చరర్ల సమస్యలు, బీడీ కార్మికుల పెన్షన్ల విషయం గురించి చెప్పాను. దారిద్ర్య రేఖకు దిగువున వున్న వారి విషయం చెబుతున్నాను. అర్బన్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, ఐటిడిఏ కాంట్రాక్ట్ టీచర్స్, తెలంగాణలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల గురించి ముఖ్యమంత్రి గారు స్వయంగా హామీ ఇచ్చారు. కాంట్రాక్టు టీచర్లు, రిటైర్డ్ అయినటువంటి వృద్ధులకు వైద్య వసతి, వృద్ధాప్య పెన్షన్ విషయం, బస్ చార్జీల రాయితీల విషయం, వికలాంగుల ఉద్యోగుల సమస్యలు, సింగరేణి కార్మికులకు సంబంధించినటువంటి వారసత్వపు ఉద్యోగాల విషయం గురించి ఆలోచించాలి. నిజామాబాద్ సహకార ఫ్యాక్టరీ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్, ఆర్‌డబ్ల్యుఎస్ కాంట్రాక్ట్ వర్కర్ల యూనియన్, హౌసింగ్ బోర్డులో పనిచేస్తున్నటువంటి వారి గురించి కూడా ఆలోచించాలి. అధ్యక్షా ఈరోజు సంచార జాతులకు సంబంధించిన విషయం కూడా ఆలోచన చేయాలి. అందరికీ మీరు ఇళ్లు ఇస్తామని చెప్పారు. నేను కేసీఆర్ గారి పక్కనే కూర్చుని ఎగ్జిబిషన్ గ్రౌండులో, జర్నలిస్టుల అసోసియేషన్ మీటింగ్‌లో పాల్గొన్నాను. ఆరోజు ముఖ్యమంత్రి గారు చెప్పారు. తప్పకుండా కాంట్రిబ్యూటర్లతో సహా అందరికీ ఇళ్లస్థలాలు కల్పిస్తాను, సమైక్యాంధ్రలో ఇవ్వలేదన్నారు. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మనం లక్ష్యాలు నెరవేర్చుకుందామని చెప్పారు. కాబట్టి ఈరోజు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మండల కేంద్రాలలో కాంట్రిబ్యూటర్లు ఎవరున్నారు, అన్ ఎంప్లాయిడ్ యూత్ ఉన్నారు అధ్యక్షా. ఎవరో ధనవంతుల పిల్లలు కాంట్రిబ్యూటర్లుగా చేరరు. వారికి జీతం నెలకు రూ.3000 లోపే ఉంటుంది. అంత పేదరికంలో కాంట్రిబ్యూటర్లు పనిచేస్తున్నారు.

వారికి హౌసింగ్ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయాల్సిందింగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా బీసి వర్గాలకు కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేయాలి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వర్తింపచేస్తున్నారు.

అధ్యక్షా, సంచార జాతులకు సంబంధించినటువంటి కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి వారికి నిధులను కూడా కల్పించాలని ఆర్థిక మంత్రి గారిని నేను కోరుతున్నాను. ఈ యొక్క అప్రాప్రియేషన్ బిల్ సందర్భంగా సంచార జాతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి సంబంధించి నేను చెప్పాల్సినవి ఇంకా అనేక అంశాలున్నాయి. వాటిని అనేక వేదికల ద్వారా తరువాత చెబుతాను, ఇప్పుడు సమయం లేదు కాబట్టి, మీరు సమయం ఇవ్వడం లేదు కాబట్టి .....

మేడమ్ డెప్యూటి స్పీకర్ : ఒక గంట మాట్లాడిన తరువాత కూడా మీరు మళ్లీ సమయం ఇవ్వడం లేదు అంటున్నారు. ఇది సమంజసం కాదు. మీకు చాలా సమయం ఇచ్చాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను కంక్లూడ్ చేస్తున్నాను.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : మీకు చాలా సమయం ఇచ్చాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను కంక్లూడ్ చేస్తున్నాను మేడం.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : గొంగిడి సునీత గారు, మీరు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఒకటే కోరుతున్నాను, మీరు అనుమతి ఇవ్వాలి. మన శాసనసభలో ఆ రోజు జరిగినటువంటి సంఘటన నాకు బాగా అనిపించలేదు. ఎవరికీ నచ్చలేదు. తెలంగాణ ప్రజలు ఎవ్వరూ మెచ్చుకోరు. గవర్నరు గారి ప్రసంగం రోజు జరిగిన సంఘటన శాసన సభకు శోభను తీసుకురాదు. సమావేశాలు ముగుస్తున్న సందర్భంగా మనమందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇక్కడ బయట వందల మంది మార్షల్స్ ఉండగా అధికార పార్టీ వాళ్లు ఎందుకు ఇటు వచ్చారు. ఇటు రావలసిన అవసరం ఏముంది?

మేడమ్ డెప్యూటి స్పీకర్ : ఇది అప్రాప్రియేషన్ బిల్‌కు సంబంధించిన అంశం కాదు కిషన్‌రెడ్డి గారు. సునీత గారు మీరు మాట్లాడండి.

శ్రీమతి గొంగిడి సునీత : అధ్యక్షా, ఈ సమావేశాల చివరి రోజున నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. ఇన్ని రోజులు సహకరించిన అన్ని పార్టీల సభ్యులందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నిజంగా ఇది చాలా గొప్ప బడ్జెట్. ప్రణాళికా, ప్రణాళికేతర వ్యయం, మిగులు అంతా కలుపుకొని రూ.1,15,689 కోట్లు బడ్జెటును ఈరోజు ప్రవేశపెట్టిన మా ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఈటల రాజేందర్ గారికి అభినందనలు తెలుపుతున్నాను. మన రాష్ట్రం మనకు వస్తే, మన పాలన మనం చేసుకుంటే, రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవచ్చో మన ఆర్థిక శాఖ మంత్రి గారు ఈరోజు బడ్జెటు రూపకంగా మన కళ్ల ముందు ఉంచారు. ఈరోజు ఈ బడ్జెటు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యంగా రైతులకు, బడుగుబలహీన వర్గాలకు మేలు చేసే విధంగా ఉంది. ఆ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ గారి నాయకత్వంలో ఈరోజు ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లుగా నేను భావిస్తున్నాను. ఈరోజు దళిత, గిరిజన వర్గాలకు మంచి న్యాయం చేకూర్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించారని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ చర్చ జరుగుతున్నన్ని రోజులూ నేను గమనించింది ఏమిటంటే, మా ఆర్థిక మంత్రి గారు, ఈరోజు ప్రతి పక్షాల, విపక్షాల మన్ననలను కూడా పొందుతూ, వారి అనుమానాలన్నీ కూడా తీరుస్తూ, ప్రతి అంశం మీద గంటల తరబడి చర్చ జరిపి అందరి సలహాలు, ఆలోచనలను కూడా ఆయన స్వీకరించి ఈ సభను ముందుకు తీసుకువెళ్లడానికి పూర్తి ప్రయత్నం చేశారని నేను భావిస్తున్నాను. సంక్షేమ పథకాల విషయానికి వస్తే, గత ప్రభుత్వాలు రూరూ కోట్లు పెన్షన్ల రూపకంగా ఇచ్చింది. కానీ ఒక విచిత్రమైన సంఘటన మీకు చెప్పాలి. గతంలో నేను సర్పంచ్‌గా పనిచేశాను. మన గౌరవనీయులు కీర్తిశేషులు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆరోజు వారు అందరికీ పెన్షను ఇస్తానని చెప్తే ఒక సర్పంచిగా నేను కూడా సంబరపడ్డాను. కానీ విషయం ఏమిటంటే అందరికీ పెన్షన్ ఇస్తానన్న ఆనాటి ముఖ్యమంత్ర ిగారు మూడు విడతలుగా పన్షన్లను మంజూరు చేశారు. నేను ఒక గ్రామానికి సర్పంచిగా ఉన్నాను. మా మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉంటే, ఆరోజు విడతల వారీగా పెన్షన్లు మంజూరు చేసినపుడు, ఒక సంవత్సరంలో 8 గ్రామాలు, ఇంకొక సంవత్సరంలో 8 గ్రామాలు, ఇంకొక సంవత్సరంలో 7 గ్రామాలలో మంజూరు చేయడం జరిగింది. నిజంగా నాకు చాలా బాధ అనిపించింది అధ్యక్షా. ఆరోజు నేను టీఆర్ఎస్ సర్పంచిగా ఉన్నందుకు నా గ్రామాన్ని మూడవ విడతలో పెట్టి మంజూరు చేయించారు. అందరికీ పెన్షన్ ఇస్తాము అన్నారు. కాని, నా గ్రామానికి మూడవ సంవత్సరంలో వచ్చింది పెన్షను. ప్రతిపక్షసభ్యులు హర్షించాలి అధ్యక్షా. మమ్మల్ని చూసి మెచ్చుకోవాలి. మమ్మల్ని ఇంకా ప్రోత్సహించాలని నేను అనుకుంటున్నాను. ఈ ప్రభుత్వంపై ఒకేసారి ఏకబిగిన రూ.4000/ కోట్ల భారం పడుతున్నా సరే, అందరికీ పెన్షన్లు అందించాలని ఆసరా పథకం ద్వారా మంచి కార్యక్రమాన్ని తీసుకుంది.

ఈరోజు గీతన్నలకు, నేతన్నలకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అందరికీ కూడా ఈ సౌలభ్యాన్ని కల్పిస్తున్నాము. అంతేకాదు అధ్యక్షా, ఈరోజు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నాము. ఒక మేన మామ లెక్క ఆడపిల్లను ఆదుకోవాలని మంచి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గిరిజన, దళిత కుటుంబాలలో వున్న పేదింటి ఆడపిల్లకు పెళ్లి చేయాలి అంటే, ఈరోజు గుదిబండగా భావిస్తున్న ఈ పరిస్థితులలో తప్పకుండా నేను అండగా ఉంటాను అని చెప్పి ముఖ్యమంత్రి గారు ఒకమంచి నిర్ణయం తీసుకొని కల్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.51,000/ ప్రతి దళిత, గిరిజన ఆడపిల్లకు ఇవ్వడమే కాకుండా అనేక మతాలకు నిలయమైన మన తెలంగాణ ప్రాంతంలో ఉన్న మైనారిటీ, క్రిస్టియన్ ఆడపిల్లలకు రూ.51,000/ ఇవ్వడం నిజంగా గర్వించదగిన విషయం అధ్యక్షా.

1.50 మ. అదే విధంగా క్రిస్టియన్ ఆడబిడ్డలకు, సిక్కుల ఆడబిడ్డలకు కూడా తప్పకుండా పెద్దదిక్కుగా ఉంటానని వారి పెళ్లికి షాదీ ముబారక్ ద్వారా రూ.51,000లను ఇవ్వడం నిజంగా గర్వించదగిన విషయం. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో ఆరోగ్య తెలంగాణగా ఉండటం కోసం ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పేదలకు అనేక రకాల కార్యక్రమాలను తీసుకున్నది. కడుపులో ఉన్న బిడ్డ దగ్గర నుంచి వారికి ఆరు సంవత్సరాల వయసు వచ్చే వరకు వారికి మంచి పౌష్టికాహారాన్ని ఇచ్చి తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండే విధంగా అంగన్‌వాడీ సెంటర్లద్వారా పౌష్టికాహారాన్నిచ్చి అందజేస్తున్నది. గతంలో దొడ్డు బియ్యంతో భోజనం పెట్టేవారు. సభ్యులు సంపత్ కుమార్ గారు చెబుతుంటారు నేను హాస్టల్‌లో చదువుకున్నప్పుడు ఆరోజు దొడ్డు బియ్యం భోజనం చేశానని చెప్పారు. మన సివిల్ సప్లైస్ మంత్రిగారు కూడా హాస్టల్‌లో ఉండి ముక్కిపోయిన బియ్యం, నూకలన్నం, పురుగులు పట్టిన బియ్యంతో వండిన అన్నం తిని చదువుకున్నారు కాబట్టివారు మంచి ఆలోచనచేసి హాస్టల్ విద్యార్థులకు మంచి ఆహారం పెట్టాలనే ఉద్దేశంతోనే హాస్టళ్లకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టడమే కాకుండా వారికి సంపూర్ణ భోజనం అంటే కోడిగుడ్డు, ఇతర కూరగాయలతో కూడిన పౌష్టికాహారం ఒకపూట అందే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టడమే కాకుండా గతంలో ఒక్కొక్కరికి 100 గ్రాములు, 200 గ్రాములు అనే నిబంధనను నిర్ణయించేవారు. కానీ మా ప్రభుత్వం మాత్రం విద్యార్థులు ఎంత తినగలిగితే అంత భోజనం పెట్టే విధంగా నిర్ణయం తీసుకున్నది. గతంలో హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఖర్చుల కోసం ఒక్క మనిషికి రోజుకు రూ.14/ ఇస్తే ఇప్పుడు ఈ ప్రభుత్వం ఒక్క మనిషికి రోజుకు రూ.28/ ఇచ్చి వారికి మంచి సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నది.

తెలంగాణ ఉద్యమంలో ప్రభుత్వోద్యోగులు, కళాకారులు, జర్నలిస్టులు, న్యాయవాదులు అనేక రంగాలకు, వర్గాలకు చెందిన వారు పాల్గొన్నారు. అందుకోసమే వృద్ధకళాకారులకు పెన్షన్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం నిజంగా హర్షించదగిన విషయం. దీనిని ప్రతిపక్షాలు కూడా హర్షించాలి. ఎందుకంటే మనందరం ఆరోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోరుకున్నాం. ప్రతిపక్ష సభ్యులు కూడా తెలంగాణ కావాలని కోరుకున్నప్పటికీవారు అప్పుడున్న పరిస్థితులలో బయటికి రాకపోవచ్చు కానీ వారి మనసుల్లో మాత్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలని ఉండిందని ప్రజలందరూ గమనించారు కాబట్టే తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు. ముఖ్యంగా ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు దాదాపు 550 మందికి ఉపాధి కల్పించే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతున్నది.

ఏ ప్రభుత్వమైనా సరే ఏ రంగం వారికైనా సరే మంచి చేయాలన్నా, వారి అభివృద్ధి కోరుకోవాలన్నా ఎప్పుడు కూడా సెక్రటేరియట్‌లో కూర్చొని నాలుగు గోడల మధ్యన నిర్ణయం తీసుకునేవారు. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వంలోని కేబినెట్ మంత్రులందరూ ఏయే రంగాలకు ఏమేం అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనుకున్నారో సంబంధిత వారితో కూర్చొని చర్చించి వారి ఆలోచనల మేరకే నిర్ణయం తీసుకోవడం నిజంగా హర్షించదగిన విషయం.

ఈ ప్రభుత్వం పాత్రికేయుల కోసం ఒక సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి వారు కోరుకున్న విధంగానే జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే విధంగా ఒక ఛైర్మన్ గారికి బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది. అదే విధంగా న్యాయవాదులకు కూడా వెల్ఫేర్ ఫండ్‌ను ఏర్పాటుచేసి వారి సంక్షేమాన్ని ఏ విధంగా కోరుకుంటున్నారో అదే విధంగా చేసుకోవడానికి ఈ ప్రభుత్వం అవకాశమిచ్చినందుకు అభినందిస్తున్నాను.

అదే విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులందరికీ 43 శాతం ఫిట్‌మెంటునిచ్చిన సంగతిని గుర్తుచేస్తున్నాను. అదే విధంగా రైతులకు రూ.4,250 కోట్లు రుణమాఫీ చేసి రైతులకు అండదండగా ఉండాలని ప్రభుత్వం సంకల్పం చేయడం చాలా సంతోషం. నిజానికి 2004 నుంచి చూస్తే నీలం తుపాను, పైలిన్ తుపాను, వడగండ్ల

వాన, కరువు వంటి అనేక కష్టాలను ఎదుర్కొన్న మన రైతులు ఆర్థికంగా చితికిపోతే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతన్నలకు సబ్సిడీ అందించిన విషయాన్ని గమనించాల్సిందిగా కోరుతున్నాను.

ఉపాధి కోసం ఆటో ట్రాలీలు, ట్రాక్టర్లు నడుపుకుంటున్న సోదరులకు కూడా వాహన పన్నులు రద్దుచేసి వారికి కూడా కొంత ఆర్థిక వెసులుబాటును కల్పించింది. గ్రామాలలో ఎక్కువగా రైతన్నలతోబాటు పద్మశాలీలకు, గౌడన్నలకు, ఇంకా చాలా మంది అనేక రకాల కులాల వారు ఈ ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నందుకు వారందరినీ సమగ్ర అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సభ్యులు కిషన్‌రెడ్డి గారు చెప్పారు, నిజంగా దీనిని మనం స్వీకరించాల్సిన అవసరమున్నది. అంచలవారీగా తప్పకుండా ఒక్కొక్క వర్గానికి న్యాయం చేసే విధంగా ఈ ప్రభుత్వం కొంతమేరకు బడ్జెట్‌లో వెసులుబాటు కల్పించింది. ఇంకా మున్ముందు కూడా అటువంటి వెసులుబాటు కల్పిస్తుందని నేను భావిస్తున్నాను.

వీవర్స్‌కు కూడా రుణమాఫీ వర్తింపజేసిన విషయం అందరికీ తెలుసు. అదే విధంగా అన్ని కులాలకు సంబంధించిన వారు ఈ రాష్ట్రంలో సమానంగా ఉన్న మహిళలకు వడ్డీలేని రుణాలు ఈ ప్రభుత్వం ఇస్తున్నది. గత సంవత్సరంన్నర కాలంగా వడ్డీలేని రుణాలకు సంబంధించిన నిధులు విడుదల కాలేదు కాబట్టి ఈ బడ్జెట్‌లో దాదాపు రూ.2 కోట్ల 70 లక్షలు విడుదల చేయడం నిజంగా హర్షించదగిన విషయం.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా తండాలలో నివశించే గిరిజనుల పరిస్థితి అయోమయంగా ఉన్నది. ఎక్కడో కొండల్లో, కోనల్లో, గుట్టల్లో విసిరేసినట్లు ఉండే ఆదివాసీల తండాలు చూస్తే చాలా బాధ అనిపిస్తుంది. ఇప్పటివరకు కూడా వారికి సరైన నీటి సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యం, రవాణా సౌకర్యం, విద్య, వైద్య సదుపాయాలు లేక ఆదివాసీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం తండాలను కూడా గ్రామ పంచాయతీలుగా గుర్తించాలనే నిర్ణయం తీసుకోవడం, అదే విధంగా వారికి వెసులుబాటు కల్పించడం కోసం తండాలలో కొత్తగా రేషన్ షాపులు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకోవడం నిజంగా హర్షించదగిన విషయం. వారికి విద్య, వైద్యం అందాలన్నా తప్పకుండా వారి తండాలకు, ఆదివాసీ గూడాలకు రోడ్లు కూడా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అదే విధంగా ఒకమంచి గుర్తింపునివ్వాలనే ఒకమంచి ఉద్దేశంతో బంజారా భవనాన్ని వారికి నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బంజారాహిల్స్ అంటే పేరుకు మాత్రమే బంజారాహిల్స్ కానీ అక్కడ ఎవరుంటారనేది మనందరికీ తెలుసు.

**2.00 మ.** కానీ, బంజారాలకు మాత్రం అక్కడ చోటు లేదు. మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు బంజారాలకు కూడా గౌరవాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో ఒక భవనాన్ని నిర్మించాలని అక్కడ బంజారాల కొరకు ఉచితంగా ల్యాండ్‌ను కేటాయించడమే కాకుండా బంజారాలకు, ఆది వాసీలకు భవనాలు నిర్మించడానికి బడ్జెట్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గిరిజనుల సంక్షేమానికి ఒక కమిషన్‌ను వేసి తద్వారా వారి రిజర్వేషన్, సంక్షేమ పథకాలకు దాదాపుగా రూ.2,878కోట్లను కేటాయించినందుకు ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ఈ విషయంలో ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని తప్పకుండా అభినందిస్తారని నేను భావిస్తున్నాను. మన గిరిజనులకు పూజ్యుడైన సేవాలాల్ మహారాజ్ గారి జయంతి ఉత్సవాలకు ఒక్కొక్క జిల్లాకు రూ.10లక్షలు కేటాయించారు. అంటే రాష్ట్రానికి కోటి రూపాయల బడ్జెట్‌ను కేటాయించి వారికి మంచి గౌరవాన్ని ఇచ్చినట్లుగా నేను భావిస్తున్నాను. దళిత వర్గ కుటుంబాలను ప్రోత్సహించాలని, వ్యవసాయాధారిత దళిత కుటుంబాలకు 3ఎకరాల భూమి ఇచ్చే కార్యక్రమాన్ని ఆగస్టు 15వ తేదిన ప్రారంభించారు. వ్యవసాయాధారిత దళిత కుటుంబాలకు 3ఎకరాల భూమి యొక్క పట్టాలు ఇచ్చేటప్పుడు మా తండ్రి సమానమైనటువంటి ముఖ్యమంత్రి గారు మా మహిళల పేరిట పట్టాలు ఇవ్వాలనే ఒక మంచి నిర్ణయం తీసుకున్నందుకు మహిళా శాసన సభ్యురాలిగా నేను చాలా గర్వపడుతున్నాను. అంతే కాకుండా ఈ ప్రభుత్వంలో మహిళా సభ్యురాలిగా నేను కూడా ఆ పట్టాల కార్యక్రమంలో భాగస్వామిని అయ్యానని చెప్పుకునే అవకాశం మా ముఖ్యమంత్రి గారు ఇచ్చినందుకు కూడా నాకు చాలా సంతోషంగా ఉంది. 2015-16 సంవత్సరానికి మరియు దళిత యువకులకు వృత్తి శిక్షణా, ఉపాధి అవకాశాలు కల్పించడానికి రూ.1,000కోట్లను కేటాయించినందుకు మరియు యువతకు ఉపాధి అవకాశాల కోసం రూ.5,547కోట్లను కేటాయించడం నిజంగా ప్రశంసించదగ్గ విషయం. ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ అన్ని కులాలకు, అన్ని వర్గాలకు సమాన న్యాయం చేయాలని కోరారు. నిజంగా గతంలో ఎస్.సి., ఎస్.టి సబ్ ప్లాన్ నిధులన్నీ ఇతర కార్యక్రమాలకు మళ్లించబడేవి. కానీ, ఈ ప్రభుత్వం నూటికి నూరు శాతం పైసా, పైసా తప్పకుండా ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించిన నిధులు వారికే కేటాయించే విధంగా మంచి నిర్ణయం తీసుకోవడం అభినందించదగ్గ విషయం. అదే విధంగా బి.సి.ల సంక్షేమానికి ఎంతో చేయాల్సి ఉందనే విషయాన్ని నేను కూడా కాదనడం లేదు. ప్రస్తుత జనాభాలో 70శాతం మంది బీ.సీ లు ఉన్నారు. అంచల వారీగా బీ.సీల

సంక్షేమం కోసం పాటు పడుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, యాదవులకు యాదవ సంఘ భవనాన్ని, దొడ్డి కొమురయ్య భవనాన్ని ఇవ్వడమే కాకుండా చదువుకుంటున్న విద్యార్థులందరికి ఫీజు రియింబర్స్‌మెంట్ రూపంలో కూడా ప్రభుత్వం వారికి సహాయ పడుతుంది. ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఎవరిని విమర్శించాలనే ఉద్దేశంతో నేను ఈ విషయాన్ని చెప్పడంలేదు. కానీ, గతంలో ఉన్న పరిస్థితి ఏమిటి, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏమిటి అనేది మనమందరం ఒక్కసారి గమనించాలి. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది నెలలకే ఏ విధంగా ముందుకు పోతున్నామని మనం గమనించుకోవాలి. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ విషయాన్ని ఈ ప్రభుత్వం టేకప్ చేసి మొత్తానికి మొత్తంగా రూ.2,000కోట్లు కేటాయించి స్కాలర్‌షిప్‌ల బకాయిలు చెల్లించినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఇతర పార్టీలకు సంబంధించిన సభ్యులు కూడా తప్పకుండా ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తారని భావిస్తున్నాను. యువకులకు ఆర్థిక సహకారం అందించేందుకు యువ సంఘాలకు ఈ సంవత్సరానికి రూ.2,172కోట్లను కేటాయించిడమనేది చాలా హర్షించదగ్గ విషయం. ఇంతకు ముందు గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడినట్లు కేవలం బీ.సీలకే కాకుండా బ్రాహ్మణులకు సంబంధించి, అర్చకులకు కూడా మంచి చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం బ్రాహ్మణ సోదరులకు "బ్రాహ్మణ పరిషత్" ను ఏర్పాటు చేయడం నిజంగా హర్షించదగ్గ విషయం. మైనారిటీ సోదరులకు కూడా రూ.1,000కోట్ల బడ్జెట్‌ను కేటాయించి తద్వారా వారి పిల్లలకు "షాదీ ముభారఖ్" పథకం ఒక్కటే కాకుండా, సిక్కులకు గురుద్వార్, క్రిష్టియన్‌లకు మహేంద్ర హిల్స్‌లో భవనం నిర్మించడానికి ఈ ప్రభుత్వం సంకల్పించింది. అంతే కాకుండా క్రిష్టియన్ దళిత వ్యవసాయాధారిత కుటుంబాలకు కూడా 3ఎకరాల భూమిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు చాలా సంతోషంగా ఉంది. బీసీ వర్గాలకు సంబంధించిన ఫిషరీస్ పరిశ్రమను వ్యవసాయ శాఖ మంత్రి గారు చాలా ముఖ్యమైనదిగా తీసుకుని వారికి వాహనాలు ఇప్పించి కొంత తోడ్పాటును ఇవ్వాలనే ఉద్దేశంతో మత్స్యకారులకు మరియు ఆటో ట్రాలీ వారికి సబ్సిడీలు ఇవ్వడం మోపెడ్‌లు అందించడం హర్షించదగ్గ విషయం. ఈ విధంగా ప్రభుత్వం అన్ని కులాల, అన్ని వర్గాల వారిని కలుపుకుపోయే విషయంలో ముందుకు వెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. వ్యవసాయం చేసుకోడానికి సరైన వర్షాలు లేక, కాలువలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయదారులు ప్రత్యామ్నాయదారులను వెతుక్కుంటున్నారు. పాడి గేదెలను పెంచి పాల ఉత్పత్తుల ద్వారా కొంత ఉపాధిని పొందే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఒక లీటరు పాలకు నాలుగు రూపాయల ప్రోత్సాహక ధరను ఇచ్చి ప్రభుత్వం వారికి కొంత తోడ్పాటును అందించింది. వ్యవసాయదారులకు ట్రాక్టర్లతోబాటు హార్వెస్టర్స్‌కి, రోటవేటర్స్‌కి టూల్స్‌ని అందించి వ్యవసాయాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహాన్ని అందించింది. పాలి హౌస్‌ల నిర్మాణానికి 75శాతం సబ్సిడీని అందించడం, హార్టి కల్చర్‌కి సంబంధించి పండ్ల తోటలు పెట్టుకునే వారికి, ఫ్లోరి కల్చర్ పెట్టుకునే వారికి మంచి సబ్సిడీని అందించి వ్యవసాయదారులకు ఎంతో ఉత్సాహాన్ని ప్రభుత్వం ఇచ్చింది. ముఖ్యంగా ఎస్.సి. ,ఎస్.టి సోదరులకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 100శాతం సబ్సిడీ ఇవ్వడం అనేది ఎప్పుడు, ఎక్కడ జరగలేదు. అదే విధంగా చిన్నకారు, సన్నకారు రైతులకు 80శాతం, ఇతరులకు 70శాతం సబ్సిడీని ఇవ్వడం నిజంగా హర్షించదగ్గ విషయం.

**2.10 మ.** ఇంకొక ముఖ్యమైన విషయం నిన్న మొన్న కూడా ఈ విషయం చర్చకు వచ్చింది. ఆదర్శ రైతులు ఉన్నారు. వారికి జీత భత్యాలు ఇవ్వడం లేదు, వారి సర్వీసు ఉపయోగించుకోవడం లేదని చెప్పారు. నిజంగా చెప్పాలంటే క్వాలిఫైడ్ అభ్యర్థులను నియమించుకుంటే తప్పకుండా రైతన్నలకు అంతో ఇంతో మేలు జరిగేది. క్వాలిఫికేషన్ ఉన్న వాళ్లను నియమించుకోకుండా, ఏమాత్రం వ్యవసాయ భూమి లేని వాళ్లను నియమించుకున్నారు. అభ్యర్థులుగా నియమించ బడిన వారి వృత్తి వేరే అయినప్పటికీ వారు నియమించబడ్డారు. నా నియోజక వర్గంలో ఒక రజక సోదరునికి అభ్యర్థి పదవి ఇచ్చారు ఆయనకు వ్యవసాయ భూమి లేదు. ఆదర్శ రైతు అన్నప్పుడు వారికి కొంచెమైనా వ్యవసాయ అనుభవం అయినా ఉండాలి లేక విద్యార్హత అయినా ఉండాలి. వ్యవసాయ భూమి, విద్యార్హత లేని వారికి ఆదర్శ రైతు అనే ఒక పదవి ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు గానీ, ఆనాడు ప్రభుత్వంలో ఉన్న కార్యకర్తలకు కొంత ఉపాధి కల్పించే ప్రయత్నం చేశారు. ఇది విమర్శ కాదు, అప్పుడు జరిగిన పొరపాటు అని నేను భావిస్తున్నాను. ఇప్పటి ప్రభుత్వం ఆ పొరపాటు చేయకుండా 5-6 గ్రామలకు ఒక అర్హత ఉన్న క్లస్టర్ కో-ఆర్డినేటర్‌ను నియమించి తద్వారా రైతు సోదరులకు ఎప్పటికప్పుడు కాలానుగుణంగా సలహాలు అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అది ఒక్కటే కాకుండా "స్త్రీ నిధి" ద్వారా పాడి గేదెలను అందించడానికి ఋణాలు, గొర్రెల పెంపకందార్లు వడ్డీ లేని ఋణాలు, పౌల్ట్రీలు ఏర్పాటు చేసుకునే వారికి పవర్ విషయంలో ఒక యూనిట్‌కు రూ.2 చొప్పున సబ్సిడీని

ప్రభుత్వం అందించింది. అభివృద్ధి విషయంలో చూసుకుంటే నేను సర్పంచ్‌గా చేశాను. కాబట్టి, నాకు కొంత అనుభవం ఉంది. అప్పట్లో PMGSY క్రింద వచ్చిన నిధులకు మాత్రము కాంట్రాక్టరుకు 5 సంవత్సరాల అగ్రిమెంట్ ఉండేది. PMGSY క్రింద నిర్మించిన రోడ్ల రిపేర్లపై పూర్తి బాధ్యత కూడా 5 సంవత్సరాల పాటు ఆ కాంట్రాక్టరుకే ఉండేది. కానీ ఈ ప్రభుత్వం ఆర్ – బి మరియు పంచాయతి రాజ్ విభాగాల ద్వారా చేపడుతున్న అన్ని రోడ్లకు ఆ కాంట్రాక్టర్లకు 5 సంవత్సరాల పాటు వారికే మెయింటనెన్సు ఉండే విధంగా మంచి నిర్ణయం తీసుకుంది. ఆ విధంగా ఉన్న వారినే టెండర్లలో పాల్గొనే విధంగా ఈ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. పంచాయతి రాజ్‌మరియు ఆర్ – బి రోడ నిర్మాణం కోసం దాదాపు 15 వేల కోట్ల రూపాయలతో నిర్మాణం చేస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తండాలకు, గూడేలకు రోడ్లు లేని పరిస్థితి ఉండేది ఈ రోజు వాటికి రోడ్లు వేయడమే కాకుండా, మండల హెడ్ క్వార్టర్స్ నుండి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు రెండు రోడ్ల నిర్మాణం, జిల్లా హెడ్ క్వార్టర్ నుండి రాజధాని నగరమైనటువంటి హైదరాబాద్‌కి నాలుగు రోడ్ల నిర్మాణం చేపట్టడం అనేది మంచి నిర్ణయం. సింగపూర్‌లా సిటి చేస్తానని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని చాలా మంది అంటున్నారు. కానీ, నాలుగు లైట్లు వేసేసి, బంగారు తాపడం వేస్తే బంగారు తెలంగాణ అవుతుందని మేము ఎప్పుడు చెప్పడం లేదు. మన పిల్లలకు నువ్వు కూడా అజారుద్దీన్ కావాలి, సచిన్ టెండూల్కర్‌లాగా ఆడాలి, ఫలానా డాక్టరులా పేరు తెచ్చుకోవాలి అని చెప్తాము అదే విధంగా ఈ ప్రభుత్వం కూడా ఏ విషయంలోనైనా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలనే ఆలోచనతోనే అభివృద్ధిలో అగ్రగామిలో ఉన్న ప్రాంతాలను పోల్చుకుంటూ మన ప్రాంతం కూడా ఆ విధంగా కావాలని ఆకాంక్షించడంలో తప్పు లేదని నేను అనుకుంటున్నాను. ఈ విషయంలో ప్రతి పక్షాలు గాని, విపక్షాలు గాని గౌరవ సభ్యులందరూ కూడా పాజిటివ్‌గా ఆలోచించి మనం కూడా ఆ దిశకు చేరుకోవాలనే ముందుకు పోవాలని నేను భావిస్తున్నాను. పోయిన సారి చర్చ జరిగినప్పుడు రెప్పపాటు కూడా కరెంటు పోకుండా చేస్తామని మీరు చెప్పారు ఇది ఎలా సాధ్యమవుతుంది? సాధ్యం కానే కాదని చెప్పి వాదించిన కొందరు గౌరవ సభ్యులను కూడా నేను చూశాను. కానీ ఈ రోజు ఆ కల నెరవేరబోతోంది. దాదాపు 23వేల మెగావాట్ల విద్యుదుత్పత్తిని సాధించే విధంగా ఈ ప్రభుత్వం పవర్ ప్రాజెక్టులను నిర్మిస్తోంది. దీనిని గురించి ప్రతిపక్షాలు కూడా అభినందించాయి. చాలా సంతోషం. అభివృద్ధి కోసం వాళ్లు కూడా ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ ద్వారా 46వేల చెరువులను పునరుద్ధరించాలని ప్రభుత్వం సంకల్పించి కనీసం ప్రతి సంవత్సరం 9 వేల చెరువులను పునరుద్ధరించి తద్వారా ఆయా ప్రాంతాలను సస్యశ్యామలం చేయడం కోసం ప్రయత్నం చేస్తోంది. ఈరోజు ఒక విషయం గమనించాలి నాది నల్గొండ జిల్లా, గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డిది కూడా నల్గొండ జిల్లానే. అన్నా మన కష్టాలేమిటో మనం సభకు చెప్పుకోవాలి. ఫ్లోరిన్‌తో దాదాపు 5–6 మండలాల పరిస్థితి చూస్తే హృదయం దహించాల్సిందే, రక్తం గడ్డ కట్టాల్సిందే. అలాంటి పరిస్థితి అక్కడ ఉంటుంది. కాళ్లు చేతులు వంకర పోయి, పుట్టబోయే బిడ్డ కూడా మాంసం ముద్ద లేకుండా పుట్టడం అంటే బొక్కలే లేకపోవడం, బొక్కలు కూడా నరాల్లా కనిపించడం ఇలాంటి ఇబ్బందికరమైన పరిస్థితిల్లో అక్కడి ప్రజలు ఉన్నారు. వాళ్లు పండించే పంటలో, త్రాగే నీటిలో ఫ్లోరిన్ ఉంది. ఫ్లోరిన్ ఉండడం వలన వారి బ్రతుకులు చాలా దుర్భరంగా ఉన్నాయి. ఆ ప్రాంతానికి పిల్లను కూడా ఎవరూ ఇవ్వరు. 15 సంవత్సరాల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ప్రాంతం ఎడారిగా మారబోతోంది. ఇక్కడ ఉన్న ప్రజలకు ఎముకలు తప్ప ఇంకేమీ మిగలవు. ప్రజలు ఇక్కడి నుండి వెళ్లిపోవాల్సి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త, ఈ ప్రాంతాన్ని వాడుకోవాలంటే సర్ఫేస్ వాటర్ తప్ప ఇంకొక పరిస్థి లేదని ఆరోజే హెచ్చరించినా అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి జాగ్రత్తలు గాని, ఎలాంటి చర్యలు గాని గత సీమాంధ్ర ప్రభుత్వం తీసుకోలేదు. మైనర్ ఇరిగేషన్ ద్వారా ప్రతి వర్షపు చుక్కను కాపాడుకుని, చెరువులు, కుంటలు నింపుకుని కేవలం వ్యవసాయానికే కాకుండా అన్ని కులాల వారికి ఉపాధి కల్పించే విధంగా ఇరిగేషన్ శాఖా మాత్యులు మంచి నిర్ణయం తీసుకున్నారు. గతంలో జల యజ్ఞం పేరిట పెద్ద పెద్ద ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేయడం జరిగింది. మన తెలంగాణ ప్రాంతానికి ఆ పెద్ద ప్రాజెక్టులు రావడం విషయంలో తెలంగాణ ప్రజలు నోచుకోలేదు. ఇది చాలా బాధాకరం. కానీ, ఈరోజు నక్కలగండి ప్రాజెక్టు ద్వారా మా నల్గొండ జిల్లాకు నీళ్లు తెచ్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నందుకు నేను చాలా గర్విస్తున్నాను. ప్రాణహిత చేవెళ్ల నడుస్తున్న క్రమంలో మధ్య మధ్యలో అక్కడక్కడా బ్యాంకింగ్ ద్వారా నీటి వనరులను అభివృద్ధి చేసుకునే ఉద్దేశంతో ప్రభుత్వం తడకపల్లి ప్రాజెక్టు, పాములపర్తి ప్రాజెక్టు ద్వారా అక్కడి ప్రాంతాన్ని కూడా సస్యశ్యామలం చేయాలని అంతే కాకుండా పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు కూడా లిఫ్ట్ ఇరిగేషన్ శాఖ ద్వారా నీరు అందించే నిర్ణయం తీసుకున్నందుకు చాలా గర్విస్తున్నాను. నీటి వాటా తెలంగాణ రాష్ట్రానికి ఖచ్చితంగా అందే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మొన్నటికి మొన్న మహారాష్ట్ర ప్రభుత్వంతో

చర్చలు జరిపి లెండి, ప్రాణహిత, లోయర్ పెనుగంగవంటి ప్రాజెక్టులకు ఖచ్చితంగా న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం నిజంగా హర్షించదగ్గ విషయం. మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా చెరువులు, కుంటలు నింపాలంటే వర్షం కూడా రావాలి, దైవానుగ్రహం కూడా ఉండాలి. హరితహారం ద్వారా అటవీ శాఖా మంత్రులు సభ్యులు రాజేందర్‌గారి సహకారంతో ఈ సంవత్సరం రూ.530 లక్షల బడ్జెట్‌ను ఈ శాఖకు కేటాయింపు చేసుకుని దాదాపు రూ.2,30,00,000 మొక్కలను నాటే విధంగా మంచి నిర్ణయం తీసుకున్నారు. తద్వారా కేవలం ఆరోగ్యమే కాకుండా వర్షాలు కూడా బాగా పడి ఈ ప్రాంతం అభివృద్ధి చెందే విధంగా హరితహారం కార్యక్రమం చేపట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

**2.20 మ.** అధ్యక్షా, ఆరోగ్య విషయానికి వస్తే, మా మంత్రిగారు మంచి నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారందరికీ కూడా ఆరోగ్యాన్ని అందించడం కోసం 6 బెడెడ్ ఆసుపత్రులను, 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడం, నియోజకవర్గ స్థాయిలో 100 పడకుల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం కొరకు మంచి నిర్ణయాలు తీసుకోవడం, తదనుగుణంగా ఆర్థిక శాఖా మంత్రి సహకారంతో బడ్జెట్‌లో కేటాయింపులు చేయించుకోవడం చాలా హర్షణీయం. అదే విధంగా ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో కూడా ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. గతంలో నేను అనేక సభలలో పాల్గొన్నాను. కుయ్ కుయ్ అని బండి వస్తుందని ఎవరు ఆపదలో ఉన్న ఆదుకుంటామని గొప్పగా చెప్పేవారు. దానిని అలాగే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించుకుని, ఇంకా గొప్పగా దానిని చేయడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. కాబట్టి 108 సర్వీసుల కోసం 506 వాహనాలను కేటాయించింది. గతంలో చేసిన మంచి పనిని ప్రోత్సహించే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతున్న విషయం మనందరికీ తెలుసు.

నేను ఎమ్.పి.పి.గా ఉన్నప్పుడు ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని చాలా సార్లు ఉద్యమాలు చేశాను. గతంలో అనేకసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చాము. అయ్యా మేము మండల, జిల్లా అధికారులను కలవాల్సి ఉంటుంది కనుక మా మండలాల యూనిట్‌లను అభివృద్ధి చేసుకోడానికి నిధులు మంజూరు చేయించుకోవలసి ఉంటుంది కనుక మీరిచ్చే నిధులు సరిపోలేదని ఎంతో కొంత వెసులుబాటు చేయండని ఆనాడు అడిగాము. సర్పంచ్‌లుగా, ఎమ్.పి.పిలుగా, ఎమ్.పి.టి.సి.లుగా ప్రభుత్వాలకు ఎన్నిసార్లు వినతి పత్రాలిచ్చినా మమ్మల్ని పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం స్థానిక సంస్థలకు వెసులుబాటు కల్పిస్తూ వెల్ఫేర్ స్కీమ్స్, ఇతరత్రా డెవలప్‌మెంట్ స్కీమ్స్‌లను తప్పకుండా ప్రజలకు అందించే విధంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాగా పని చేయాలని, వారికి ప్రోత్సాహన్ని అందించాలని, వారికి ఫలాన్ని చేకూర్చాలని, కొంత వెసులు బాటు కల్పించారు. సర్పంచ్‌లకు, ఎమ్.పి.టి.సి., జడ్.పి.టి.సిలకు రూ. 5,000 వేతనం ఇస్తున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ డిప్యూటీ మినిస్టర్ హోదాతో సమానమైన వారికి అటెండర్ జీతం ఇస్తున్నారు. ఒక్కొక్క జిల్లాలో 50-60 మండలాలుంటాయి. వాటన్నిటినీ తిరిగేందుకు జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు ఇచ్చే జీతం రూ..7,500 ఉన్న దానిని ప్రస్తుతం ఎక్కువ చేశారు. కానీ ఈ రోజు స్వరాష్ట్రంలో, స్వపరిపాలనలో, ఏ విధంగా బాగుపడుతున్నామో, ఏ విధంగా ముందుకు వెళుతున్నామో అందరూ గమనించాలని కోరుతున్నాను.

ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా తల్లులకు, చిన్న పిల్లల కొరకు అంగన్‌వాడీలు మంచి భోజనం పెడుతున్నారు. ప్రభుత్వం దగ్గర వీరు సాధకబాధకాలు తెలిపినపుడు వారిని ప్రోత్సహించాలనీ, అంగన్ వాడీ టీచర్‌కు వేతనం రూ.7,000, వర్కర్‌కు రూ.4,500 వేతనం ఇచ్చి ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. గతంలో ఇస్తున్న దాని కన్నా ప్రస్తుతం రెండింతలు పెంచుతూ వంట సామాగ్రికి రూ.1,000 ఇస్తున్నారు. గతంలో అయితే వీరు ఇంటి దగ్గర నుంచి వంట సామాగ్రిని తీసుకుని వచ్చి వంట చేసే పరిస్థితి ఉండేది. కనీసం వంట గ్యాస్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్నది. ఈ ప్రభుత్వం దాదాపు వంట సామాగ్రి కొరకు వెయ్యి రూపాయలు ఇవ్వాలని బడ్జెట్‌లో కేటాయించినందుకు ఆర్థిక శాఖామంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

హైదరాబాదులో స్కైవేలు నిర్మిస్తాం, అది చేస్తాం, ఇది చేస్తాం, అని అంటున్నామని ప్రతిపక్షం వారు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఏది కూడా ఒక్క రోజులో అయిపోదు. ఈ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. అందరి సహకారం కోరుకుంటున్నది. అన్ని వర్గాల సహకారం కావాలని అందరి సలహాలు, సూచనలతో ముందుకు కొనసాగుతున్నది. హైదరాబాదులో ఉన్న స్లమ్ ఏరియాలన్నీ పోయి మంచిగా చేసి వారికి పక్కా ఇళ్లను నిర్మించి, వారికి అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వం మంచి సంకల్పం తీసుకున్నది. దీని కొరకు విపక్షాలు, ప్రతిపక్షాల సహకారం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. కనుక మీరందరూ కూడా తోడ్పాటునివ్వాలని నేను కోరుతున్నాను. హైదరాబాదును సింగపూర్‌లా, లేక మరొక పట్టణంలా ప్రపంచ

దేశాలలో ఉన్న వెల్ డెవలప్డ్ దేశాల్లా చేయాలని కోరుతున్నాను. స్కైవే నిర్మాణం ద్వారా ట్రాఫిక్ అడ్డంకులను తొలగించే విధంగా మల్టీలెవల్ గ్రేడ్ సెపరేటర్స్ ద్వారా ఎలివేటెడ్ కారిడార్స్ ద్వారా వెసులుబాటు కల్పించి విదేశీయులను ఆకర్శించే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతున్నది.

పండుగల విషయానికి వస్తే, అందరూ కోరిన విధంగా బతుకమ్మ, బోనాల పండుగలకు ఏ విధంగా నిధులు కేటాయించుకున్నామో, అదే విధంగా మహరాజ్ సేవాలాల్ జయంతి కొరకు నిధులు కేటాయించుకున్న విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు. అలాగే రంజాన్, క్రిస్‌మస్ పండుగలకు అందరం కలసి దైవదర్శనాలు చేసుకుని ఈ ప్రాంతం బాగుండాలని కోరుకుంటున్నాము. ఈ పండుగలకు రెండు రోజులు సెలవు ఇవ్వాలని, అలాగే శివరాత్రికి రెండు రోజులు తప్పకుండా సెలవు ఇవ్వాలని కోరుకుంటున్నాను.

హోమ్ శాఖ మంత్రి గారికి కృతజ్ఞతలు చెబుతున్నాను. ఎందుకంటే ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, గృహ హింస చట్టాలు ఎన్ని చేస్తున్నా కూడా గృహ హింస కేసులు ఇంకా ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయి. రెండు రోజుల ముందు కూడా ఇలాంటి సంఘటన చూశాము. ఇంకా ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. వీటిని నివారించడం కోసం మా హోమ్ శాఖ మంత్రి గారు మంచి నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి బడ్జెట్ కేటాయింపులు చేసుకుని పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేందుకు వారికి వాహనాలు అందించగలిగినట్లయితే ఎప్పటికప్పుడు వారి సర్వీసులను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తారనే ఉద్దేశంతో ప్రతి పోలీస్ స్టేషన్‌కి ఒక కొత్త వాహనాన్ని ఇవ్వడం జరిగింది. అదే విధంగా మహిళల భద్రత కోసం పట్టణాలలో షీటీమ్స్‌ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం.

2.30 మ. మహిళల భద్రత కోసం పట్టణాలలో షీటీమ్స్ ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా వాహనాలను ఏర్పాటు చేయడం కోట్ల రూపాయలు ఖర్చు అయినా లెక్క చేయకుండా లక్ష సిసి కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగింది.

(శ్రీ సంపత్ కుమార్ నుండి అంతరాయం)

యాభై శాతం ఉన్న మహిళల పక్షాన నేను మాట్లాడవద్దా? మహిళల పట్ల ఇంత వివక్షత చూపిస్తే ఎలా? ఆకాశంలో సగం మేమే అంటారు, భూమిలో సగం మేమే అంటారు కాని మాట మాట్లాడే సమయంలో టైమ్ ఇవ్వకపోతే ఎలా? అందరి ఇళ్లలో ఆడవాళ్లున్నారు. వాళ్లు ఇంటిలో చేసి పెడితేనే మీరు ఇక్కడకు రాగలిగారు. మీరు మాట్లాడితే మేము విన్నాము కదా. కొంచెం ఓపిక పట్టాలి.

హోమ్ శాఖామాత్యులు పోలీసులను రిక్రూట్ చేసుకునేటప్పుడు సివిల్ పోలీసులలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడమనేది నిజంగా ఆహ్వానించదగ్గ విషయం . ఆత్మరక్షణ కోసం ఎన్ని విద్యలు నేర్చుకున్నా, మాకు కూడా కొంత గవర్నమెంట్ సపోర్టు కావాలి. అధికారంలో సపోర్టు కావాలి. పోలీసు శాఖలో సివిల్ పోలీసులలో 33 శాతం రిజర్వేషన్ కల్పించినట్లయితే మహిళల పక్షాన హోమ్ శాఖామాత్యులకు అభినందనలు తెలియ చేస్తున్నాను. ఆర్థిక శాఖమంత్రిగారు హోమ్ శాఖకు దాదాపు 4433 ఇన్నోవాలను, 1500 మోటారు సైకిళ్లను, 550 జీపులను అందించినందుకు, ప్రతి రూరల్ పోలీస్ స్టేషన్‌కు రూ.25 వేలు , పట్టణ పోలీస్ స్టేషన్‌కు రూ.50వేలు, హైదరాబాదులోని పోలీస్ స్టేషన్సుకు రూ.75 వేలు ఆ విధంగా ఖర్చులకు కూడా నిధులు కేటాయించారు. మొత్తం రూ.2271 కోట్ల నిధులను కేటాయించినందుకు నేను కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు నిజంగా ఏదైనా పని చేయాలంటే సంకల్పం ఉండాలి. ఆ సంకల్పం ఈ ప్రభుత్వానికి ఉంది. మానవుడు ఎంత గొప్ప సంకల్పాలు పెట్టుకున్నా దైవ అనుగ్రహం కూడా ఉండి తీరాలి. అందుకోసమే తెలంగాణ ప్రాంతంలో అతి పెద్ద పుణ్య క్షేత్రమైన యాదగిరి గుట్ట లక్ష్మీ నర్సింహ స్వామి పుణ్య క్షేత్రం తప్పకుండా దైవానుగ్రహం కూడా ఉండాలనే ఉద్దేశ్యముతో, ఈ మానవ సంకల్పానికి దైవ బలం ఉండాలనే ఉద్దేశ్యముతో, యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రాన్ని గొప్పగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యముతో రాజేందర్‌గారు పోయిన సంవత్సరం బడ్జెట్‌లో రూ.100కోట్లు కేటాయించడమే కాకుండా ఈ బడ్జెట్‌లో కూడా రూ.100 కోట్లు కేటాయించి అక్కడున్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసి అనేక మంది భక్తులు వస్తారని కాబట్టి వారికి వసతులు కల్పించడమే కాకుండా ఆధ్యాత్మిక చింతన పెంపొందించే విధంగా అక్కడ వేద పాఠశాలను, యాగశాలలు, కళ్యాణ మండపాలు నిర్మించి గొప్పగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారు. మొన్న ఒక పెద్ద మనిషి ఒక మాట అన్నారు. చాలా బాధ అనిపించింది. పేరు మారుస్తారా , యాదాద్రి అంటారా? అని అడిగారు. వారు గుట్ట గురించి కొంత చరిత్ర తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఒక చిన్న శ్లోకం చెబుతాను . తప్పు పట్టవద్దు.

మంగళం నర్సింహాయ మంగళ నృసింహాయ

మంగళానామ్ నివాసాయ, యాదాద్రీశాయ మంగళం

అనే శ్లోకం ప్రతి రోజు అక్కడ యాదాద్రిలో వినిపించే శ్లోకం . అయ్యా యాదాద్రిలో ఉన్న ఓ ఈశా ఇక్కడ నివాసముంటున్న ఈశా నీకు మంగళం అని చెప్పి గొప్పగా అక్కడ కీర్తిస్తూ ఉంటారు. ఈ శ్లోకాలలో

యాదాద్రి అనే పదం వినిపిస్తుంటే యాదాద్రి అని పేరు మారుస్తారా, మీ ఇష్టం ఉన్నట్టు చేస్తారా అని అడిగారు. మన దేవుళ్లను మనం కొలవక పోతే మన దేవుళ్లకు ఉన్న గొప్ప తనాన్ని చెప్పుకోకపోతే ఎలా అధ్యక్షా? ఏవిధంగా ఈ ప్రాంతంలో వర్షాలు పడతాయి? ఏ విధంగా ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది. ఏవిధంగా మనం ముందుకు పోతామని అందరూ ఆలోచించాలి. ఏది పడితే అది మాట్లాడి, ఏదో ఒక బాణం వదిలితే సరిపోతుందని అనుకోవడం కాదు. రాక్షస సంహారం కోసం బాణం వదిలితే ఫరవాలేదు. కాని ఈ రోజు మానవాభివృద్ధి కోసం బాణాలు సందిస్తే ఇది సరైంది కాదని నేను ఈ సభ ద్వారా తెలియ చేస్తున్నాను.

ఈరోజు ఈ ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్ధేశ్యముతో ముందుకు వెళుతూ ఉంది. అన్ని జిల్లాలను కూడా సమగ్రంగా అభివృద్ధిపరచాలని ఉద్దేశ్యముతో ముందుకు పోతూ ఉంది. గత 60 ఏళ్లపాలనలో నిజంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నల్గొండ జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా ఎంత వివక్షకు గురైందో మనకు తెలుసు. కాని ఈ రోజు నల్గొండ బిడ్డగా గర్వంగా చెబుతున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొట్టమొదట ప్రభుత్వంలో నేను కూడా భాగస్వామినైనందుకు చాలా గర్వపడుతున్నాను. ఈ రోజు నల్గొండ జిల్లా మాత్రమే ఉదాహరణగా తీసుకుంటే ఈ ప్రభుత్వం ఒక్కొక్క జిల్లాను ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపించాలనుకుంటుందో ఒక ఉదాహరణ ద్వారా చెబుతున్నాను.

ఏ ప్రాజెక్టుకూ నోచుకోని నల్గొండ జిల్లాకు ఈ ప్రభుత్వం దామరచర్లలో 6700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే థర్మల్ పవర్ ప్రాజెక్టును మంజూరు చేయడం చాలా గర్వకారణంగా ఉంది. మూలిగే నక్క పైన తాటి పండు పడ్డట్టు గతంలో నీళ్లకు కరువుండి, అనేక ఉద్యమాల ద్వారా నక్కలగండి ప్రాజెక్టుకు ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్న సోదరులు కొంత కృషి చేశారు. కాని నిజంగా కూడా మిషన్ ఇరికి పోయిందని, అందులో ఉందని, అది బయటకు రాదని, ఆ ప్రాజెక్టును మరచి పోవాలనే సంకేతాలు ఇచ్చి, ఈ ప్రాజెక్టుతోపాటు అనేక ప్రాజెక్టులు మంజూరు చేసుకుని, అక్కడ ప్రాజెక్టులు తీర్మానం చేశారు కాని ఈ ప్రాజెక్టును మూసివేసే ప్రయత్నం చేసినా ఈ రోజు ఈ ప్రభుత్వం ప్రతిపక్షాలను, విపక్షాలను అందరినీ కూర్చో పెట్టి నల్గొండ జిల్లాకు సంబంధించిన అన్ని పార్టీల నాయకులను కూర్చో పెట్టుకొని ఏ విధంగా దీనిని టేకప్ చేద్దామని, ఎలా ముందుకు పోదామని దీనికయ్యే మేలెంత మొదలైనవన్నీ సమగ్రంగా చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకొని, ఎంతో వ్యయప్రయాసలతో నక్కలగండి ప్రాజెక్టును నల్గొండ జిల్లాకు అందిస్తున్నారు. అదొకటే కాదు, ఫ్లోరిన్ రహిత నీరును అందించడానికి ఒక సర్ఫేస్ వాటరే కాకుండా పైలాన్ ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా రక్షిత మంచినీరు అందించాలని మా నల్గొండ జిల్లాలో మునుగోడు ప్రాంతంలో నిర్మించ తలపెట్టినందుకు చాలా సంతోషం . ఆ విధంగా ఈ జిల్లాకు ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు మధ్యలో ఉన్న రాచకొండ గుట్టల్లో కూడా ఫార్మా సిటీని, ఫిల్మ్ సిటీని కూడా అభివృద్ధి చేసి ఆ ప్రాంతానికి ఎంత ప్రాధాన్యతనిచ్చారో మీకందరికీ గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు హైదరాబాదు నుండి వరంగల్ రహదారి ఉందో దానిని ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించి అక్కడ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసే సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. అదే విధంగా అక్కడ (ఆంధ్రలో) రిమ్స్, ఇక్కడ నిమ్స్ , నిమ్స్ మంజూరై ఎన్ని ఏళ్లైంది ఈ రోజు వరకు కూడా ఒక్క సూదిమందుకు కూడా అక్కడ మేము నోచుకోలేదు. కాని ఈ రోజు ఈ ప్రభుత్వం నల్గొండ జిల్లాను ప్రత్యేకంగా అక్కడ ప్రాజెక్టులు ఇవ్వాలనే ఉద్దేశ్యముతో ముందుకు పోతుంది. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎయిమ్స్ హాస్పిటల్‌ను తీసుకువచ్చి మన ఐదు జిల్లాలకు అనుకూలంగా ఉండే ప్రాంతాన్ని సెలెక్ట్ చేసి బీబీనగర్ ప్రాంతం అంటే నల్గొండ జిల్లాకు ఈ ప్రాజెక్టును మంజూరు చేయడం నిజంగా ఒకవెనుకబడ్డ జిల్లాకు ఏ విధంగా ప్రాముఖ్యతను ఇస్తుందో దీని ద్వారా గుర్తించవచ్చు.

**2.40 మ.** అధ్యక్షా, ఎయిమ్స్‌కి సంబంధించి రూ. 850 కోట్లు మంజూరు చేసినందుకు కేంద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రూ.850 కోట్లు సరిపోవు. మా బీజేపి సోదరులు ఇక్కడే ఉన్నారు. రాష్ట్రప్రభుత్వ అభివృద్ధికి కేంద్రప్రభుత్వ సహాయం తప్పనిసరిగా కావాలి. మరో రెండు వేల కోట్ల రూపాయలు అవసరం ఉంది. హెల్త్ హబ్‌గా తయారుచేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉంది. మేము కేటాయించిన బడ్జెట్ తక్కువగా ఉంది కాబట్టి కేంద్రప్రభుత్వ నిధులు ఇప్పించాలని నేను ఇక్కడున్న బీజేపి సభ్యులను కోరుతున్నాను. ఈరోజు అన్ని వర్గాలకు, అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఇంత చక్కటి బడ్జెట్‌ను రూపొందించిన మా రాజేందర్ అన్న గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్‌కు ఈరోజు అన్ని పార్టీల సభ్యులు మద్దతు పలుకుతారని ఆశిస్తున్నాను. దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన ఈ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేందుకు అన్ని పార్టీలు సహకరించాలని తెలియజేస్తూ, ఈ బడ్జెట్‌కు పూర్తి మద్దతు

తెలియజేస్తు, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker sir, I rise to speak on the two Appropriation Bills, 2015, the one relating to the Supplementary Estimates for the current financial year and the other one relates to the budget for the forthcoming financial year.

జి.ఓ.నెం.17 ఇష్యూ చేసింది సెప్టెంబర్ 5వ తారీఖునాడు. తరువాత శాసనసభ సమావేశాలు నవంబర్ 5వ తారీఖు నుంచి నవంబర్ 29వ తారీఖు వరకు జరిగితే ఈ మూడెకరాలు, ఏడున్నర ఎకరాలు అంటే కూడా చాలా మంది అర్హులకు పెన్షన్‌లు రావడం లేదని శాసనసభ సమావేశాలు ప్రారంభమైన తరువాత ప్రతిపక్ష పార్టీల సభ్యులందరం ప్రశ్నిస్తే అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదార స్వభావంతో మళ్లీ ఇంకొక క్లాజ్ యాడ్ చేసి మూడెకరాలు, ఏడున్నర ఎకరాలకంటే ఎక్కువ ఉన్నవారికి కూడా గ్రామీణ ప్రాంతంలో రూ.1,50,000 కంటే వార్షిక ఆదాయం తక్కువ ఉన్న వారికి, అర్బన్‌లో రూ.2,00,000 కంటే తక్కువ ఆదాయం ఉన్న వారికి కూడా పెన్షన్‌లు ఇవ్వాలని మళ్లీ సవరించి మళ్లీ కొంతమందికి లబ్ధి చేకూరే అవకాశం కల్పించారు. ప్రభుత్వం వీళ్లందరికీ కోత విధించే ప్రయత్నం చేస్తే కేవలం ప్రతిపక్ష పార్టీల పాత్ర వల్ల దాదాపు 80 లక్షలకు పైగా ఒక్కొక్కరికి రూ.1000 పెన్షన్ వస్తున్నదని తెలియజేస్తున్నాను.

రైతులకు సంబంధించి క్రైం బ్యూరో రికార్డ్ ప్రకారం ఇప్పటికే 760 మందికన్నా ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జి.ఓ.నెం.420 ద్వారా ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఒక్క రైతు కుటుంబానికి రూ.1,50,000 పరిహారం చెల్లించాలని ఉంటే కూడా కేవలం 96 మందికే చెల్లించడం జరిగింది. నీటి వసతులున్న ఆంధ్రప్రదేశ్‌లో జి.ఓ.నెం. 421 ను సవరించి జి.ఓ.నెం. 62 ను విడుదల చేసి రూ.1,50,000 కు బదులు రూ.5,00,000 పరిహారం ఇస్తుంటే మనం చూస్తూ కూర్చున్నాం. మన తెలంగాణ రాష్ట్రంలో నీటి వనరులు తక్కువ కాబట్టి ఆత్మహత్య చేసుకున్న రైతుకు కనీసం రూ.10 లక్షల పరిహారం ఇవ్వాల్సిన అవసరమున్నది. కరవు మండలాలను ప్రకటించాలని మా పార్టీ సభ్యులు జీవన్‌రెడ్డి గారు ఇదే సభలో అడిగితే ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతూ రూ.1000 పెన్షన్‌తోబాటు కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాము కాబట్టి కరవు మండలాలను ప్రకటించాల్సిన అవసరం లేదన్నట్లుగా చెప్పారు. రైతులు చాలా దయనీయ పరిస్థితులలో ఉన్నారు. గౌరవ ఆర్థిక మంత్రిగారు తన బడ్జెట్ ప్రసంగంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం మాన్‌సూన్‌లో వర్షాలు తగ్గాయని చెబుతూ గత సంవత్సరమే వర్షాలు తక్కువ పడ్డాయి, ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే 42% వర్షపాతం తగ్గిందని చెబుతూ అగ్రికల్చర్ సెక్టార్‌లో మైనస్ 10.3 గ్రోత్‌రేటు నమోదైందనేమాట చెప్పారు కాబట్టి 401 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవలసిందిగా ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

4.00 సా.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతున్న సందర్భంలో రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పెద్దలకు ఒక మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఆత్మహత్యల గురించి సుప్రీం కోర్టుకు ఒక నివేదిక పంపించింది. అనేక కారణాల వలన రైతుల ఆత్మహత్యలు తగ్గాయని కేంద్ర ప్రభుత్వమే సుప్రీం కోర్టుకు పంపించింది. రైతు ఆత్మహత్యలు తగ్గడం చాలా మంచి పరిణామం. ఆత్మహత్యలు పెరగాలని నేను కోరుకోవడం లేదు, ప్రోత్సహించడం లేదు. ఎంత తగ్గించే ప్రయత్నం చేస్తే అంత మంచిది. మా సోదరులు వంశీ చంద్ రెడ్డి గారు మొదటి సారిగా సభకు వచ్చిన సభ్యులైనప్పటికి కూడా మంచి విషయాలు చెప్పారు. అయినప్పటికి కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకువస్తున్నాను. జనవరి మొదటి తేది నుండి డిసెంబర్ 31వ తేది వరకు ఆత్మహత్యల లెక్కలు చూస్తారని, ఆ కాలాన్ని ఒక సంవత్సరంగా భావిస్తారు. 01.01.2014 నుండి 01.06.2014 వరకు ప్రభుత్వ లెక్కల్లో 15 మంది చనిపోయినట్లు చూపించారు. తక్కువ ఆత్మహత్యలున్నాయని మేము క్రిటిసైజ్ చేయడం లేదు. ఆ తరువాత 02.06.2014 నుండి ఇప్పటి వరకు 82 మంది చనిపోయారు. మొత్తం 97 మంది చనిపోయినట్లు లెక్కలు చూపుతున్నాయి. అప్పుడు చనిపోయిన 15 మందిలో 10 మందికి మాత్రమే నష్ట పరిహారం చెల్లించడం జరిగింది. ఇప్పుడు నష్ట పరిహారం రూ.55 వేలు చెల్లించాము. వారు పరిపాలించిన 6 మాసాలైనా, ఇప్పుడైనా రైతుల ఆత్మహత్యలు తగ్గడం శుభ పరిణామం మరియు తగ్గుదల పట్టాలని భగవంతుడిని కోరుకుంటున్నాము. కాబట్టి, అప్పుడు మీరు ఇచ్చిన 6మాసాల లెక్కలను తప్పు పట్టడం లేదు. ప్రభుత్వ పరంగా లెక్కలు ఈ విధంగా ఉన్నందున గౌరవ సభ్యులు దీనిని గమనించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, 2015 -16 సంబంధించి అప్రాప్రియేషన్ బిల్ గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నెల 7వ తేదీన గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు 18 రోజుల పాటు సాగి నేటితో ముగియనున్నాయి. గౌరవ పెద్దలు ఈటల రాజేందర్‌గారు ఈ సంవత్సరం రూ.1,15,689 కోట్లతో ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలకు అనేక సూచనలు, సలహాలు ఇవ్వడానికి అవకాశం కల్పించినప్పటికి ఈ సభలో మరొక ప్రతిపక్ష పార్టీ అయినటువంటి తెలుగు దేశం పార్టీ లేకపోవడం ఒక వెలితిగా కనిపిస్తుంది. దీనిని గమనించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. బడ్జెట్ కేటాయింపుల్లో కేటాయించిన మొత్తాలను

చూసి మురిసిపోవడం తప్ప సాధించిన అభివృద్ధి చాలా తక్కువగా ఉందని మేము భావిస్తున్నాము. గత సంవత్సరం 10 మాసాలకు సంబంధించి లక్షా ఆరు వేల కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టుకుంటే ఈ 10 మాసాల కాలంగా కేవలం60వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయ్యాయని గౌరవ ఆర్థిక మంత్రి గారు తెలియజేసారు. అంటే 40-45 శాతం నిధులు లేకపోయినా అంకెల గారడీతో భారీ బడ్జెట్‌ను చూపించి ఆ నిధులు రాబట్టడంలో గాని, ఖర్చు చేయడంలో గాని వ్యత్యాసం కనపడుతున్నది. ఇది చాలా బాధాకరం. అదే విధంగా ప్రతిపక్ష పార్టీల యొక్క సూచనలు, సవరణలు, సలహాలు అధికార పక్షం పట్టించుకోనట్లుగా భావిస్తున్నాము. ఎందుకంటే వారు చెప్పదలుచుకున్నదే చెప్పారు, చెయ్యాల్సిందే చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాని, వాగ్దానాలు గాని అమలు పరచడానికి కావాల్సినంత సమయం తీసుకున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే కనిపిస్తోందని సి.పి.ఐ పార్టీ తరపున భావిస్తున్నాము. అన్ని హామీలు, వాగ్దానాలు నెరవేర్చుకోడానికి అధికార పక్షం దగ్గర మంత్ర దండం లేకపోవచ్చు గాని, యంత్రాంగం, మంత్రాంగం పూర్తిగా పాలకుల చేతుల్లోనే ఉన్నాయనే విషయాన్ని ఆలోచించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బంగారు తెలంగాణను సాధించే దిశలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. కానీ, ఈ సంవత్సరం విద్యకు సంబంధించిన బడ్జెట్ చూస్తే రూ.9,600కోట్లు. అంటే 9.67 శాతం నిధులు మాత్రమే కేటాయించడమనేది చాలా అన్యాయంగా ఉందని మేము భావిస్తున్నాము. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే "కే.జి. నుండి **పీ.జి.**" పథకం ద్వారా ఉచిత నాణ్యమైన ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధనను అందించి, వారికి ఉద్యోగాలు ఇప్పించేంత వరకు నాణ్యమైన విద్యా బోధనను చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతామని మ్యానిఫెస్టోలో ఉంది. కానీ, నిధులు చూస్తే పోయిన బడ్జెట్‌కి ఈ బడ్జెట్‌కి కొంత వ్యత్యాసం ఉంది మరియు నిధుల కోత విధించడమనేది చాలా బాధకరంగా ఉంది. అదే విధంగా ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విధానంలోని పలు అవకతవకలు, అనుమానాలు నివృత్తి కావాల్సిన అవసరం ఉంది. ఇరు రాష్ట్రాల మధ్య ఎంసెట్ నిర్వహణ విషయంలో సమన్వయ లోపం వల్ల విద్యార్థుల్లోను, తల్లిదండ్రుల్లోను అనేక అనుమానాలకు తావేర్పడుతోంది. విద్యార్థులకు సంబంధించిన వసతి గృహాల్లో అవినీతి అక్రమాలు, విద్యా విధానాన్ని సంపూర్ణంగా సంస్కరించే కామన్ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టాలని సి.పి.ఐ. పార్టీ అనేక సూచనలు చేసినప్పటికి ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అదే విధంగా మేధావులు, విద్యావేత్తలతో చర్చించి విద్యార్థుల ఫీజుల నియంత్రణకై ఒక సమగ్ర చట్టాన్ని ఈ సమావేశాల్లో తీసుకురావాలని కోరినప్పటికి, మా కోరికను కనీసం పరిగణనలోకి కూడా తీసుకోకపోవడం అనేది చాలా అన్యాయం. ప్రైవేటు విద్యా సంస్థలకు సంబంధించిన ఆగడాలను అరికట్టడానికి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావడం కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఆ దిశగా ప్రభుత్వం ఏరకమైన చర్యలు కూడా తీసుకోలేదు.

(బెల్)

గ్రామీణ స్థాయిలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని, వైద్యశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమైన సిబ్బందిని, వైద్యులను నియమించాలని 18 రోజుల చర్చలో మా పార్టీ నుండి పలు సూచనలు చేయడం జరిగింది. అదే విధంగా నగరాల్లో ఉండే వైద్యశాలలు మెరుగైన వైద్య సేవలను అందించే నిమిత్తమై ఆయా ఆసుపత్రులకు నిధులు పెంచాలని ఈ సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అత్యంత ప్రాధాన్యతా క్రమంలో వ్యవసాయం తరువాత పరిశ్రమలను తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఖాయిలా పడ్డ పరిశ్రమలకు చేయూతను అందించి, మూత పడ్డ పరిశ్రమలను తెరిపించాలని కోరుతున్నాను. ప్రధానంగా ప్రభుత్వ సంస్థల ద్వారా నడుపబడే సిర్పూర్ పేపర్ మిల్ మూత పడి వందలాది కార్మికులు రోడ్డు పాలయ్యారు. అదే విధంగా1991 సంవత్సరంలో డి.పి.ఆర్. మిల్స్‌ని మూసివేయడం వలన అందులో పని చేసే 500 మంది కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ పరిశ్రమకు సంబంధించి లోవర్ ట్యాంక్‌బండ్‌లో ఉన్న 25 ఎకరాల భూమిని కాపాడడానికి అక్కడ ఉండే ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పోరాటం చేశారు.

**4.10 సా.** ఆ పరిశ్రమకు సంబంధించిన భూమిని కాపాడడానికి అక్కడ ఉన్న ఉద్యోగస్తులు పోరాటం చేశారు. రూ.15వందల కోట్ల ఆస్తిని కాపాడిన వారికి కనీసం రూ.30 కోట్లతో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలలో అనేక పరిశ్రమలు తీవ్రమైన నష్టాల్లో కూరుకుపోయి మూత పడిన, ఖాయిలా పడిన పరిశ్రమలను తెరిపించడానికి ప్రభుత్వం ఆలోచించాలని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 2,20,000 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ పార్టీ అధికారంలోకి వస్తే వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఎదురు చూస్తున్నారు. వారి సమస్య పై ఆర్థిక మంత్రి గారు చర్చించినప్పుడు 2లక్షల మంది ఉద్యోగులు లేరు, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోష్టర్ పాయింట్

చూసినప్పుడు 20,500 మంది ఉద్యోగులు మాత్రమే వస్తున్నారని అన్నారు. వారిని మేము రెగ్యులరైజ్ చేయడానికి ఆలోచిస్తున్నామని చెప్పడం వలన లక్షలాది మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన మాటను మార్చిన ప్రభుత్వం మీద వారికి మంచి అభిప్రాయం లేదు. వ్యవసాయ శాఖకు సంబంధించిన నిధులు భారీగా తగ్గించడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, రైతులను ఆదుకొనే విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దాదాపు 758 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్టుగా లెక్కలు చెప్తున్నాయి. కానీ, గౌరవ మంత్రి గారు 197 రైతుల ఆత్మహత్యలు మాత్రమే జరిగాయని ప్రకటించడం వలన రైతుల్లో ఒక గందరగోళకరమైన వాతావరణం ఏర్పడింది. కాబట్టి, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడం కోసం కనీసం 5లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాల్సిన అవసరం ఉంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరిశీలించేందుకు వ్యవసాయ అధికారులతోబాటు ఇతర అధికారులను కూడా నియమించుకుని ఒక నిజ నిర్ధారణ కమిటీ వేసి, రైతు సమస్యల పట్ల ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎస్.సి, ఎస్.టి.లకు సబ్ ప్లాన్‌లో పోయిన సంవత్సరం రూ.7,500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. కానీ, కేవలం రూ.2,300 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఎస్.సి, ఎస్.టి. సబ్ ప్లాన్‌లోని నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయలేదు. అదే విధంగా ఎస్.టి లకు సంబంధించిన బడ్జెట్‌లో రూ.4,500కోట్లు బడ్జెట్‌లో పెట్టినా రూ.1,100 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం వలన కేవలం 6శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసినట్లు మేము భావిస్తున్నాము. ఎస్.సి.లకు సంబంధించి దళితుల భూమి కొనుగోలు విషయంలో ప్రచారం చేసుకుంటున్న ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించినప్పటికి కేవలం రూ.56కోట్లు మాత్రమే ఖర్చు చేసి దాదాపు 14 వందల ఎకరాల భూమిని మాత్రం పంపిణీ చేయడం వలన 3,30,000 అసలు భూమి లేని దళిత కుటుంబాలు ఎదురు చూస్తుంటే 10లక్షల ఎకరాల భూమిని పంచాల్సిన ప్రభుత్వం కేవలం 14 ఎకరాలు భూమి మాత్రమే పంపిణీ చేసి ఇంకా అలసత్వం వహిస్తోంది. ప్రతి కుటుంబానికి 3 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఎస్.టి లకు ఇస్తామన్న పథకం ఇంత వరకు ప్రారంభం కాకపోవడం అనేది చాలా దారుణంగా ఉంది. రాష్ట్రంలో 52శాతం మంది జనాబా ఉన్న బి.సి.లకు సంబంధించిన బడ్జెట్ 2వేల కోట్లు. బి.సి.ల బడ్జెట్ పెంచాలని ప్రతిపక్ష పార్టీలు శాసన సభలో ప్రస్తావనకు తెచ్చినప్పటికి రూ.2,176 కోట్లు మాత్రమే ఈ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. దీనివల్ల బి.సి.లకు చాలా పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతుంది. బి.సి.ల్లో ఉప కులాలకు సంబంధించి పంచ వృత్తి దారులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఇంకా చాలా మంది బి.సి. కులాల జనాభాకు సంబంధించిన సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయమని అడిగాము. కల్యాణ లక్ష్మిని బి.సి.లకు వర్తింపజేయమని అడిగినా ప్రభుత్వం స్పందించ లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించిన రెగ్యులరైజేషన్ విషయంలో గాని, రైతుల ఆత్మహత్యల విషయంలో గాని, విద్య, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో గాని ప్రభుత్వం చెప్పేదానికి చేసేదానికి తేడా ఉంది. ఎస్.టి.లకు సంబంధించి రెండు ఉప కులాలను చేర్చి 12శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని చెప్పారు. కానీ, అది ఎప్పుడు జరుగుతుందో తెలియదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2011లో బడుగు, బలహీన వర్గాల 9.38 శాతం ఉంది. 2013-2015 మధ్య వీరు 10 శాతంగా ఉన్నారు. మీరు 12శాతం ఇస్తే, ఇచ్చినప్పుడు ఆలోచిద్దాము గాని, కనీసం 10శాతంమైన గిరిజనులకు సంబంధించిన రిజర్వేషన్లు అమలు చేయాలి. ఎందుకంటే ఈ సంవత్సరంలో 1,07,744 ఉద్యోగాల నియామకాలు చేస్తామని అంటున్నారు. అందులో గిరిజనులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది కాబట్టి, వెంటనే గిరిజన రిజర్వేషన్లు 10శాతం పెంచి గిరిజనులను, ఎస్.సి.లను, బి.సి.లను, కాంట్రాక్ట్ ఉద్యోగులను, వ్యవసాయానికి సంబంధించిన రైతులను, వ్యవసాయ కూలీలను, హమాలీలుగా పని చేస్తున్న వారిని, పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను అందరిని దృష్టిలో పెట్టుకుని 75శాతం ఓ్ౌజుఞట ఒఛ్టిజోౌ గా పిలువబడే ఈ రాష్ట్రంలో పేద ప్రజల సమస్యలను పరిష్కరించి మంచి పరిపాలన చేసే ప్రభుత్వంగా మన్ననలను పొందాలని, ఆ దిశగా ముందుకు పోవాలని ఇ.ఐ పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుకి ఈరోజు ప్రధాన అంశం హైదరాబాద్‌లో జరిగిన ప్రధాన సంఘనను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో IKP లో పని చేస్తున్న 20,000 మంది VAOలు గత కొంత కాలంగా మా వేతనాలు ఇవ్వండి, పెండింగ్ బకాయిలు చెల్లించండి అని ఆందోళనలు చేస్తున్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ధర్నా చౌక్ అయినటువంటి ఇందిరా పార్క్‌కి ప్రశాంతంగా వస్తున్నటువంటి మహిళలను పోలీసులు అత్యంత కర్కషంగా బూట్లతో తొక్కి హింసించారు. ముగ్గురు మహిళలు స్పృహ తప్పితే వైద్యానికి అపోలో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. 1000 మంది మహిళలను గోషామహల్ పోలీసు స్టేషన్‌లో పెట్టారు. ఆ మహిళల వద్ద తుపాకులు లేవు, కర్రలు లేవు ప్రభుత్వమే వారికి అనుమతిని ఇస్తే వారు ప్రశాంతంగా వస్తుంటే పోలీసులు వారిని

మహిళలు అని కూడా చూడకుండా మగపోలీసులు వారిని అడ్డుకుని బూట్లతో తొక్కడం ఎంత దారుణం. 20 నెలల నుండి జీతం ఇవ్వకపోగా, అభం శుభం తెలియని మహిళలను అడ్డుకోవడాన్ని CPM పార్టీ తరపున ఖండిస్తున్నాను. ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన జీతాలను ఇచ్చి వారిని ఆదుకోవాలి. గతంలో లాఠీలతో కొట్టడం, తూటాలు పేల్చడం, గుర్రాలతో తొక్కించడం చేసేవారు. ఆ పరిస్థితి మీకు రావద్దు. కాబట్టి IKP మంత్రి గారు గాని, ఆర్థిక మంత్రిగారు కాని వెంటనే స్పందించి వారికి వెంటనే జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలి. మహిళల న్యాయమైన హక్కును అడగడానికి ఇందిరా పార్క్‌కి వస్తున్నప్పుడు చెల్లా చెదురుగా బూట్లతో తొక్కుతారా? అవసరమైతే మహిళా పోలీసులు తీసుకుని వెళ్లాలి గాని ఈ విధంగా చేయడం చాలా అన్యాయం కాబట్టి, ప్రభుత్వం వెంటనే భరోసా ఇవ్వాలి లేకపోతే చాలా ఇబ్బంది అవుతుంది. మహిళలు వారి జీతం అడిగేందుకు, సభ జరుపుకునేందుకు వారికి స్వేచ్ఛ లేదా అని అడుగుతున్నాను. ప్రజాస్వామ్య దేశం, బంగారు తెలంగాణ రాష్ట్రం అని అంటారు. మరి బంగారు బాటలు వేసే మహిళలను, 24 IKP కేంద్రాల్లో పని చేస్తున్న మహిళలను చెల్లా చదరు చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది చాలా దుర్మార్గం కాబట్టి, పోలీసుల మీద వెంటనే చర్యలు తీసుకోవాలి. 10 నెలల నుండి దరఖాస్తులు పెట్టారు, దండాలు పెట్టారు, మంత్రి గారికి ముఖ్యమంత్రి గారికి దరఖాస్తులు ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు Friendly Government అని అంటున్నారు చాలా సంతోషం. కానీ, 24 IKP కేంద్రాల్లో పని చేస్తున్న మహిళలకు జీతాలు ఐక్క మంత్రి గారు ఇస్తారా, రూరల్ డెవలెప్‌మెంట్ మంత్రి గారు ఇస్తారా లేక వేరే మంత్రి గారు ఇస్తారో మాకు మాట ఇవ్వాల్సిందే, దీని మీద తప్పనిసరిగా చర్య తీసుకోవాల్సిందే.

**4.20 సా.** అధ్యక్షా, చిరు ఉద్యోగులను బూటుతో తొక్కుతారా ? ఇది చాలా అన్యాయం ప్రభుత్వం వెంటనే స్పందించాల్సినటువంటి అవసరం ఉన్నది. ఆర్థిక శాఖ మంత్రి గారు ! పోలీసులు శాంతియుతంగా కంట్రోలు చేస్తే మాకు అభ్యంతరం లేదు. చట్టాలున్నాయి, పోలీసులున్నారు. కానీ ఆడవాళ్లని కూడా చూడకుండా బూటు కాలితో తొక్కడం చాలా అమానుషం. కనుక ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి తగిన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, వారు ఊరేగింపుగా పోతుంటే బూట్లతోటి తొక్కారంటున్నారు. అలా తొక్కే అవకాశం ఉండదు. అక్కడేమైనా 144 సెక్షన్ బ్రేక్ చేసి ముందుకు రావడానికి ప్రయత్నం చేసినప్పుడు ఆ పెనుగులాటలో ఏమైనా జరిగి ఉండవచ్చు. ఈ విషయంపై తప్పకుండా నేను విచారణ చేస్తాను. ఏమైనా తప్పు జరిగి ఉంటే సంబంధిత పోలీసులపై చర్య తీసుకుంటాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, గౌరవ హోమ్ శాఖ మంత్రి గారు విచారిస్తామని చెప్పారు. ప్రభుత్వం ఒక స్పష్టమైనటువంటి రిప్లై ఇచ్చేటప్పుడు బిల్లు మీద ఆమోదం చెప్పేటప్పుడు ఆర్థిక మంత్రిగారు కూడా ఆ హామీ ఇవ్వాలి. ఎందుకంటే ఏ ప్రభుత్వం ఉన్నా కూడా మహిళలకు నమ్మకం కలిగించాలని కోరుకుంటున్నాను. గవర్నర్ ప్రసంగంలో కానీ, బడ్జెట్ ప్రసంగంలో కానీ, పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా, ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెట్‌లోని అనేక అంశాలను ఇప్పటికే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. మొత్తం 30 లక్షల మంది యువత నిరాశ నిస్పృహలతో ఉన్నారు. యువజన విధానంపై ప్రభుత్వం తన వైఖరి ప్రకటించాలని సి.పి.ఎమ్. పార్టీ తరపున నేను కోరుతున్నాను.

చేనేత కార్మికులు అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీరికి పెన్షన్ వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. చేనేత కార్మికులు నేసిన బట్టలు అమ్ముకోటానికి వీలుగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాల్సినటువంటి అవసరం ఉన్నది. ప్రభుత్వ హాస్టల్స్‌లో నివసించే బాల బాలికలకు చేనేత కార్మికులు బట్టలు తయారుచేసి ఇస్తున్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కొరకు ఒక అకాడమీని పెట్టాల్సిన విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసినదిగా కోరుతున్నాను.

తెలంగాణ ప్రభుత్వంలో విద్యా, వైద్యం, సంక్షేమం, ఉపాధి వీటిపై దృష్టి కేంద్రీకరిస్తేనే సామాన్య ప్రజలకు ఉపయోగం ఉంటుంది. కానీ విద్య విషయంలో చూస్తే అక్షరాస్యత చాలా తక్కువగా ఉన్నది. ఏజెన్సీ ప్రాంతంలో అయితే 50శాతం, పట్టణ ప్రాంతాలలో అయితే 60 శాతం ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా అక్షరాస్యతను మెరుగుపరచడంలో అనేక లొసుగులున్నాయి. విద్య ముందుకు సాగాలంటే ఉపాధ్యాయుల నియామకాలు చేస్తేనే మెరుగుపడుతుంది.

వైద్యం విషయంలో చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయి. హైదరాబాదులో ఉన్నటువంటి ఉస్మానియా, గాంధీ, నీలోఫర్, నిమ్స్, వీటన్నిటికీ డబ్బులు కేటాయిస్తున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ఆసుపత్రులలో నిధుల లేమి వలన, వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. వైద్యం విషయంలో గిరిజన ప్రాంతాలకు ఒక

ప్రత్యేకమైనటువంటి ప్రకటన చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ రాష్ట్రం బాగుపడాలంటే విద్యా, వైద్యం, సంక్షేమం, ఉపాధి వీటిపై అవకాశాలు కల్పించకుంటే ఏ మాత్రం అభివృద్ధి కాదు. వీటి కొరకు మీరు ఏమి చేస్తారనేది కూడా స్పష్టంగా చెప్పాల్సినటువంటి అవసరం ఉన్నది. గీత వృత్తి వారికి, చేనేత వృత్తి వారికి, ప్రభుత్వం పెన్షన్ చెల్లిస్తున్నారు. చాలా సంతోషం. కానీ వృత్తి పరమైనటువంటి వారు గొర్రెల, మేకల కాపరులున్నారు. వాళ్లు కొన్ని వందల కిలోమీటర్లు నడిచి వెళుతున్నారు. వారు చేసే పని కష్టంతో కూడుకున్నది. కనుక వారికి కూడా పెన్షన్ ఇవ్వవలసినటువంటి అవసరం ఉన్నది. ఆ పద్ధతిలో ముందుకు సాగవలసినటువంటి అవసరం ఉన్నది.

"కాకతీయ మిషన్"లో 46 వేల చెరువులను రూ.30,000కోట్లు ఖర్చు పెట్టి చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి చిన్న, చిన్న చెరువులను మరమ్మత్తు చేసి గ్రామాలలో నివసించే ప్రజలకు త్రాగు, సాగు నీటిని అందించాలి. కానీ ఈ రోజు అనేక వేల క్యూసెక్కుల గోదావరి నది నీరు వృధాగా సముద్రంలో కలిసే పరిస్థితి ఉన్నది. వీటికి శాశ్వతమైనటువంటి పరిష్కారం చూడవలసినటువంటి అవసరం ఉన్నది. ఖమ్మం జిల్లాలోని 9వేల ఎకరాలు మొత్తం సస్యశ్యామలం కావాలంటే రూ.10లక్షల కోట్లు కావాలి. కనుక పెద్ద పెద్ద వాగులను వంకలను నిలువరిస్తే, చిన్న చిన్న చెరువులు నిండి వ్యవసాయం అభివృద్ధి జరిగి మిషన్ కాకతీయ జయప్రదం కావడానికి, మన ఊరు మన చెరువు జయప్రదం కావడానికి వీలవుతుంది. కనుక ఆ పద్ధతులలో తీసుకోవడానికి మంచి అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రంలో కల్లు గీత కార్మికులు ప్రమాదాలలో చనిపోతున్నారు. వారి కుటుంబాలకు ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.8-9కోట్లు నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఉంది. కావున వారి కొరకు బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించవలసినటువంటి అవసరం ఉన్నది.

గురుకుల పాఠశాలలకు, కళాశాలల్లో పని చేస్తున్నటువంటి ఉద్యోగులు ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌లో 150-200మంది ఉన్నారు. వారందరూ కూడా పి.జీలు చదువుకున్న వారు. గిరిజనులు, గిరిజనేతరులు, బి.సి, ఎస్.సి, ఎస్.టి.లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సి ఉంది. వారికి చాలా తక్కువగా వేతనాలు ఇస్తున్నారు. కావున వారి వేతనాలు పెంచవలసినటువంటి అవసరం ఉన్నది.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద, బడుగు బలహీన వర్గాలు బి.సి.లు, ఎస్.సి, ఎస్.టిలు, మైనారిటీలు గిరిజనులు ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం 2011లో చూస్తే 9.34శాతం ఉన్నారు. 2013-2015 వరకు చూస్తే పదిశాతం ఉంటారు. గిరిజన జనాభాకు ఉద్యోగ అవకాశాలలో, ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ ఉన్నది. అన్నీ రకాల ప్రైవేట్ రంగాలలో కూడా రిజర్వేషన్లు కల్పించాల్సిందిగా సి.పి.ఎమ్. పార్టీ కోరుతున్నది.

డిగ్రీలు, పి.జీలు చదివిన 565 మంది వికలాంగులున్నారు. కేంద్ర ప్రభుత్వం వీరికి 33శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సుప్రీం కోర్టు సూచించింది. కాబట్టి, బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో అర్హులైన వికలాంగులతో భర్తీ చేయాలని కోరుతున్నాను.

ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలు, ఉన్నటువంటి ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ చాలా పోరాటం చేసి సాధించాము. గిరిజన గూడేలకు, గిరిజన వాడలకు, ఈ నిధులను రాబోయే కాలంలో ఎలా వెచ్చించాలనే విషయంలో విధివిధానాలను రూపొందించాలి. ఈ సబ్ ప్లాన్ ను నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు చేస్తే తప్పా వారికి ఈ నిధులు చేరవు.

గత ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టించారు, కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పూర్తి చేయాలి, ఈ ప్రభుత్వం చెబుతున్నటువంటి రెండు బెడ్ రూమ్స్ గల ఇళ్లను నిర్మించి ఇస్తామని చెబుతున్నది. ఏ విధంగా, ఎన్ని రోజులలో ప్రభుత్వం చేపట్టబోతున్న నిర్దిష్ట ప్రణాళిక ఈ రోజు తెలపాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఎంతో ఆశతో చూస్తున్నటువంటి వారున్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులో తప్పు చేసిన వారిని శిక్షించండి, అలాగే వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వ పరంగా ముందుకు రావలసినటువంటి అవసరం ఉన్నదని కోరుతున్నాను. I.K.P. విషయంలో కూడా ప్రభుత్వం యొక్క వైఖరిని తెలపాలని మంత్రి గారిని కోరుతూ చేతులు జోడించి అడుగుతున్నాను.

**4.30 సా.** శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ఈ రోజు పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అప్రాప్రియేషన్ బిల్లు మీద సమాధానం చెప్పే అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు. సభలో అప్రాప్రియేషన్ బిల్లు మీద గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు, కిషన్ రెడ్డిగారు, అక్బరుద్దీన్ ఒవైసీగారు, సున్నం రాజయ్యగారు, రవీంద్ర కుమార్‌గారు, వంశీచంద్ రెడ్డిగారు, సునీత గారు మాట్లాడారు. వారందరికీ నా అభినందనలు.

ఇంతకుముందు గౌరవనీయులు అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతూ పది సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ పద్దుల మీద చర్చ జరిగి, ఇంతమంది సభలో విలువైన సూచనలు ఇచ్చిన సందర్భాలు తక్కువని అన్నారు. ఆ ఘనత తెలంగాణ శాసనసభకు దక్కిందని కూడా అన్నారు. నేను కూడా అదృష్టంగా ఫీల్ అవుతున్నాను. విపక్షాలంటే

అధికార పక్షానికి అనేక విషయాలు ప్రత్యక్షంగా తెలుసుకొనే అవకాశం లేనప్పుడు కొన్ని కొన్ని సమస్యల మీద పరిష్కారం కోసం ప్రతిపక్షాల గొంతుతో వారి సమస్యలు చెప్పే ఆస్కారం ఉంటుంది. కాబట్టి వారి సమస్యలకు పరిష్కారం దొరకుతుందని, ప్రజల పక్షాన వారి బాధ్యతలు నిర్వహించినట్టుగా ఫీలవుతున్నాము. గౌరవ సభ్యులందరు కూడా అప్పుడప్పుడూ ఎక్కడో ఒక చోట చిన్న చిన్న ఇష్యూస్ ఉన్నప్పటికీ మొత్తం మీద ఈ సభ చాలా హుందాగా, చాలా గౌరవంగా సభా సాంప్రదాయాలకు లోబడి బాధ్యతలకు లోబడి అందరు సభ్యులు కూడా వారి వారి బాధ్యతను నిర్వర్తించినట్టుగా మేము ఫీలవుతున్నాము.

ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఈ బడ్జెట్‌ను ఎలా నమ్మాలనే బేసిక్ ప్రశ్నను లేవనెత్తడం జరిగింది. వారి ఉద్దేశ్యము బడ్జెట్‌లో పెట్టిన డబ్బు మంచికి ఖర్చు పెడితే ఫరవాలేదు. కాని ఒకవేళ సంక్షేమ రంగానికి కోత పెడితే చాలా కష్టమవుతుందనే ఆందోళన ప్రజల పక్షాన వ్యక్తం చేస్తున్నానని ఆయన అన్నారు. తప్పకుండా మీరైనా, మేమైనా అందరం కూడా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో భాగస్వాములవ్వాలనే విషయం పదే పదే ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఏ ఒక్క పార్టీ, ఏ ఒక్క వ్యక్తో కాకుండా మూడు తరాలుగా అనేక త్యాగాల తరువాత , అనేక బలిదానాల తరువాత తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము కాబట్టి సాధించుకున్న రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందాలనే కాంక్ష అందరిలో ఉంది. కాబట్టి ఆ కోణంలోనే మీరు ప్రశ్నలు సంధించినట్టుగా మేము భావిస్తున్నాము. కిషన్ రెడ్డిగారు కూడా ముందుగా మౌలిక సమస్యలు పరిష్కారం కావాలి తప్పకుండా మీ ఆశయాలు, మీ ఆలోచనలు గొప్పగా ఉండవచ్చు కాని మౌలిక సమస్యల విషయంలో దృష్టి పెట్టుకొని, ఆ సమస్య పరిష్కారం తరువాత మీరు హైటెక్ దిశగా తీసుకుపోతే సంతోషమని వారు చెప్పారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం కూడా మౌలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సంక్షేమ రాజ్యమే మొట్టమొదటి ప్రాధాన్యతగా మేము పేర్కొనడం జరిగింది. కాకపోతే పద్నాలుగు సంవత్సరాలు ఉద్యమాలు చేసిన నాయకుడుగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనేక సమస్యలు ఎదుర్కొన్నారు, అనేక బాధలు, వేదనలు అనుభవించాము, ఇవన్నీ పరిష్కారం అయితే బాగుండుననే సంకల్పంతో, ఈ రోజు ఎవరూ ఊహించని పద్ధతులలో అనేక పథకాలను ఒకటి మీద ఒకటి అనౌన్స్ చేస్తున్నప్పుడు, అన్నీ పూర్తి అవుతాయా అనే ఆశ్చర్యం వ్యక్తం చేసే ఆస్కారం ఉంటుంది. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు మాతో బాగా ఇంటరాక్ట్ అవుతారు కాబట్టి కలలు కనకుండా మనం ఒక విజన్ విజువలైజ్ చేయకుండా, విజన్ లేకుండా ఏ సమాజాన్ని నిర్మించలేము మనకు తప్పకుండా ఆ విజన్ ఉండాలి దానిని పరిష్కరించే సంకల్పం కూడా ప్రభుత్వానికి ఉండాలి. ప్రభుత్వాలు సాధించకపోతే ఇంకెవరు సాధిస్తారనే భావన వ్యక్తం చేశారు. అనేక సందర్భాలలో కొన్ని ప్రపంచ విషయాలు విశదీకరిస్తూ, సింగపూర్ ప్రధానమంత్రి లీక్వాన్‌యు సింగపూర్‌ను నిర్మించిన ఘనత దక్కింది. అతను మొన్ననే పరమ పదించడం జరిగింది. ఒక గొప్ప విజన్, సంకల్ప బలం ఉంటే అనేక దేశాలు, అనేక రాష్ట్రాలు బాగుపడ్డ సందర్భాలున్నాయి.

ఈ దేశంలో కూడా నరేంద్రమోడీగారు గుజరాత్‌ను గొప్పగా డెవలప్ చేసిన విషయం జగమెరిగిన సత్యం . సింగపూర్, మలేషియా, చైనా మొదలైన దేశాలలో సంకల్ప బలం ఉంటే కొంత ప్రయత్నం చేస్తే ఉన్న దానిలో మెరుగైన పద్ధతులు రావడానికి ఆస్కారం ఉంటుందనేది మన కళ్ల ముందు కనపడుతున్న చరిత్ర అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం కూడా 57 సంవత్సరాలుగా సమైక్య రాష్ట్రంలో ధరఖాస్తు ఇచ్చి దండం పెట్టిన పరిస్థితి ఉంది. అనేక సమస్యలు పరిష్కారం కాకుండా, ఒక సెకండరీ సిటిజన్‌గా బ్రతుకుతున్నామనే భావన ఉంది కాబట్టి దాని నుండి బయట పడాలి. ఈ రోజు తెలంగాణ పేద రాష్ట్రం కాదు, తెలంగాణ పేద రాష్ట్రంగా మార్చబడింది. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, కాబట్టి సకల సమస్యలకు పరిష్కారం ఉంటుందనేటువంటి విశ్వాసాన్ని కల్పించడమే మనందరి కర్తవ్యంగా నేను మొదట్లో చెప్పాను. అదే ఈ రోజు మనందరి బాధ్యత కూడా అయింది. గతంలో జరిగిన చర్చలు పద్నాలుగు సంవత్సరాలుగా ఆ ప్రాంతం, ఈ ప్రాంతం, ఆ పార్టీ, ఈ పార్టీలు ఏమి మాట్లాడాయో అన్నీ తెలుసు అవన్నీ మన గుండెలలో ఉన్నాయి కాబట్టి ఈ రోజు గతంలో నేను కూడా ఎన్నో సభలలో చెప్పి ఉండవచ్చు. మా అందరి కర్తవ్యం ఏమిటంటే ఖచ్చితంగా తెలంగాణ ప్రజలకు విశ్వాసం కల్పించేటువంటి విశ్వాసం పొదుకునే సందర్భం . మనందరి సంకల్పం, మనందరి కర్తవ్యం కూడా తెలంగాణ

తెలంగాణ చాలా గొప్ప రాష్ట్రం . అందరికంటే గొప్పగా పరిపాలించుకునే నైపుణ్యం ఉన్న రాష్ట్రంగా, సకల సంపదలకు నిలయమైన రాష్ట్రంగా, అనేక సహజ వనరులకు నిక్షేపాలకు కేంద్ర బిందువైన రాష్ట్రంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారముందని, ఆ విధంగా మనం ప్రాజెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. ఈ తొమ్మిది నెలల కాలంలో అన్నీ సాధించకపోవచ్చు కాని ఒక్క విషయంలో మాత్రం గొప్ప విజయాన్ని సాధించినట్టుగా భావిస్తున్నాను. మొన్న కూడా చెప్పాము, ఈ రోజు కూడా చెబుతున్నాను. తెలంగాణ బంగారు తెలంగాణగా నిర్మాణం కాబోతుంది. గొప్పగా అభివృద్ధి చెందే ఆస్కారం ఉంది. తెలంగాణ రెవిన్యూ సర్‌ప్లస్‌గా ఉండబోతుంది. గుజరాత్ రాష్ట్రం తరువాత

రాబోయే కాలంలో మరెంతో గొప్పగా ఎదిగే ఆస్కారం ఉంది. గవర్నమెంట్‌కు విజన్ ఉంది. భావనలు మాత్రం ప్రపంచానికి తెలియ చెప్పాము. కిషన్‌రెడ్డిగారు ఒక మాట చెప్పారు. ఉరికురికి పాలు త్రాగేకంటే నిలబడి నీళ్ల త్రాగడం అనే సామెత ఏదైతే ఉందో అది అక్షర సత్యము. ఈ రోజు ఖచ్చితంగా ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా ఒక ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ అభివృద్ధికి మనం బాటలు వేసే క్రమంలో ఒకే సంవత్సరంలో మొత్తం ఫలితాలు వస్తాయని ఏ పార్టీకాని, ఏ ప్రభుత్వం కాని ఆశించదు. తప్పకుండా రెండు సంవత్సరాలా, మూడు సంవత్సరాల, నాలుగు సంవత్సరాలా అనే విజన్ ఉంటుంది. కొన్నిటి విషయంలో ఇప్పటికే తొమ్మిది నెలల పాలనలో తెలంగాణ ప్రభుత్వం కొత్తదే కావచ్చు కాక, ఈ రోజు అనేక జటిలమైన సమస్యలుండవచ్చు కాక అధికారుల విషయంలో కావచ్చు, అనుభవం విషయంలో కావచ్చు, ఇతరత్రా విషయంలో కావచ్చు ఎన్ని రకాలుగా ఉన్నప్పటికీ కూడా సంక్షేమ ఫలాలు అందించే విషయంలో మాత్రం విఫలమైందని కొంతమంది, సఫలమైందని కొంతమంది చెప్పారు. ఏ విషయంలో మళ్లీ మళ్లీ చెబితే ఇంత మంచి కార్యక్రమం చేసి ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకున్న సందర్భాన్ని మేము చూశాము. రాజకీయ లబ్ధి పొందిన సందర్భాన్ని చూశాము. ప్రజల గుండెలలో స్థానం పొందడం చూశాము కాని ఇన్ని కార్యక్రమాలు అమలు చేసి కూడా ఎందుకు మీరు ప్రచారం చేసుకోవడం లేదు, ఎందుకు మీరు గొప్పగా ముందుకు తీసుకుపోవడం లేదనే భావన గౌరవ సభ్యులు చాలా సందర్భాలలో ప్రయివేటు డిస్కషన్సులో చెబుతున్నారు. నిజంగా ఒక్క కార్యక్రమం రూ.75 ల పెన్షన్, రూ.200లు పెన్షన్ అమలు చేసినప్పుడు కూడా ఒకేసారి అమలు జరగలేదు. అది కూడా మూడు విడతలుగా అమలు జరిగింది.

**4.40 సా.** మూడు విడతలుగా ఒక్కొక్క మండలంలో పెన్షన్లు అమలు చేసిన సందర్భాన్ని మీరూ చూశారు. పెన్షన్‌ను రూ.75/- నుంచి రూ.200/- కి పెంచి అమలు చేయడానికి మూడు విడతలుగా ఆ కార్యక్రమాన్ని చేశారు. ఈ రోజు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రూ. 200/- నుంచి రూ.1000/- కి పెన్షన్‌ను పెంచి అమలు చేసిన విషయంలో మా ప్రభుత్వం యొక్క కృతనిశ్చయాన్ని గమనించమని కోరుతున్నాను. 29 లక్షల మందికి పెన్షన్ ఇచ్చేవారు. ఇప్పుడు బీడి కార్మికుల భృతితో కలిపి 33లక్షల 15వేల మందికి ఇచ్చాము. ఇంకా అవసరమైతే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు ఎవ్వరూ దర్నాలు జరగాలని కోరుకోవడంలేదు. మా సున్నం రాజయ్య గారు ఒక విషయాన్ని గుర్తు చేశారు. ఇందిరా పార్కు దగ్గర ఎప్పుడూ 20, 30 టెంట్లు ఉండేవి, దర్నాలు జరుగుతూనే ఉండేవి. సమస్యల పరిష్కారం కోసం ఆ టెంట్లను ఉపయోగించుకునేవాళ్లము. మా సెన్సిబిలిటీని పోగొట్టొద్దు అని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము. మేము ఆ సెన్సిలిటితో ఉన్నాము. తప్ప కుండా సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నాము. కడుపునిండా, గుండెల నిండా ఉన్నటువంటి సత్తాని మరచిపోవద్దని మనవి చేస్తున్నాను. అందులో భాగంగానే ఈ రోజు పెన్షన్ కార్యక్రమాన్ని గొప్పగా మేము అమలు చేశాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చెప్పారు. అభయ హస్తం పెన్షన్లకు సంబంధించి, గతంలో రూ. 500/- ఇచ్చేవారు, అవి గత నాలుగైదు నెలలుగా ఇవ్వడం లేదు, వాటిని రూ.1000/- కి పెంచుతూ జీఓ కూడా ఇచ్చాము. ఎక్కడైనా చిన్న చిన్న గ్యాపులు ఉంటే ఉండొచ్చు. గతంలో విజ్ఞప్తి చేశాను ఇప్పుడు కూడా చేస్తున్నాను. ఈ కార్యక్రమాలు ఇప్పటితో పూర్తి అయిపోలేదు. చివరి లబ్ధిదారుని వరకూ కూడా పెన్షన్లు ఇస్తాము. పేదవాడికి పెన్షను ఇవ్వడానికి వెనుకాడము. అభయ హస్తం ద్వారా ఇస్తాము. బీడీ కార్మికులకు సంబంధించిన భృతి విషయంలో ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ విరమించుకోదు అని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రూ.900 కోట్ల నుంచి రూ.4000 కోట్లు అవుతున్నా కొత్త రాష్ట్రంలో ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని పేదల కోసం తీసుకున్నందుకు హర్షించాలి తప్ప, దానిని చిన్న చూపు చూసే ప్రయత్నం చేయకూడదని తమ ద్వారా గౌరవ పార్టీ సభ్యులందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాదు అధ్యక్షా, మా మేనిఫెస్టో ఒక భగవద్గీతలా, ఒక ఖురాన్‌లా, ఒక బైబిల్‌లా ఉందని చెప్పాము. మేనిఫెస్టో రాసేటప్పుడు అన్నీ ఆలోచించి రాసాము. అనేక అంశాలను మా ప్రభుత్వం అజెండాలో ఈ రోజు పెట్టుకున్నాము. మేనిఫెస్టోలో లేని అనేక అంశాలను కూడా చేస్తున్నాము. షాదీముబారక్ గురించి మేనిఫెస్టోలో లేదు. రూ.51,000/- షాదీ ముబారక్‌కి సంబంధించి ముస్లిమ్ ఆడపిల్లలకు ఇస్తున్నాము. అది మా మాఫెస్టోలో లేదు అధ్యక్షా, అయినప్పటికీ కూడా మేము ఎందుకు పెట్టుకున్నాము. ఆనాడు మా ఉద్యమ నాయకునిగా కెసిఆర్ గారు వరంగల్ జిల్లాలో పర్యటించినప్పుడు కొంతమంది ఇళ్లు కాలిపోయి, పెళ్లిలు ఆగిపోయాయి. నా పెళ్లి పోస్టుపోన్ చేసుకుంటా అని వ్యక్తి మట్లాడినప్పుడు రూ.50,000/- ఇచ్చి ఆ పెళ్లి జరిపించాము. వారికి రూ. 50,000/- లేకపోతే పెళ్లి ఆగిపోతుందనే మానవతా కోణంతో ఆలోచించి, ఆ పథకాన్ని మొత్తం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం పెట్టాము. గౌరవ పెద్దలు లక్ష్మణ్ గారు సభలో చెప్పారు, ఫైనాన్స్ మినిస్టరుగారూ మీరు ఆ వర్గం నుంచి వచ్చారు, మీకు ఆ సమస్యలు కనిపించవా అని మాట్లాడారు అధ్యక్షా. ఈ రోజు సంచార

జాతులు నిజంగా ఎస్సీల కంటే దారుణమైన జీవితాన్ని గుడుపుతున్నారు. ఇప్పటికిప్పుడు లెక్కలు లేవు కాబట్టి ఒక సంవత్సరం గడిస్తే, ఎన్ని పనులు అవుతాయి, ఎంత ఆర్థిక పరమైన బర్డెన్‌ను ఎదుర్కొన్నాము అనే విషయం తెలుస్తుంది. ఇంకా కొన్ని వర్గాలకు ఈ స్కీమ్ విస్తరించే ఆస్కారం ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడే చెప్పారు. ప్రభుత్వం ఎంత మేరకు నిర్ణయం తీసుకోవాలో అంతే తీసుకోవాలి కాబట్టి దానిలో భాగంగానే మిగిలిన వర్గాల కోసం ఇంకా ప్రకటించలేదు. మనసు ఉంది, చేయాలనే సంకల్పం మాత్రం ఉందని తమ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో పేపర్లలో కూడా చాలా వార్తలు వచ్చాయి. ఈ తొమ్మిది నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం, ప్లాన్ అండ్ నాన్ ప్లాన్‌కి సంబంధించి ఖర్చు పెట్టినటువంటి డబ్బు రూ.65000కోట్లు. ఆ విషయాన్ని ప్రింటు చేసి సభ్యులందరికీ పంచాలని కూడా నిర్ణయించుకున్నాము. కాబట్టి గౌరవ సభ్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ గారికి మేము విజ్ఞప్తి చేస్తున్నాను. పూర్తి వివరాలను అందిస్తాము. ఇంకొక విషయం ఏమిటంటే మీరు మసి పూసి మారేడు కాయ చేస్తున్నారు, పక్క దారి పట్టిస్తున్నారు, ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తుంది అనేటువంటి మాటను దయచేసి ఈ సభలో వాడకూడదని మనవి చేస్తున్నాను. మా తపనంతా కూడా, విశ్వాసం కలిగించాలనే లక్ష్యంతో ఉన్నాము. అత్యాశతో ఉండొచ్చు, గొప్పగా చేయాలనే సంకల్పంతో ఉండొచ్చు కానీ మోసగించడం అనే మాటాను ఈ ప్రభుతంలో, ఈ సభలో వర్తించదు అని తమ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పోయినసారి బడ్జెటు కంటే కూడా ఈ సారి బడ్జెట్‌ను తక్కువ పెట్టుకున్నాము. పోయినసారి 10 నెలల కోసం పెట్టుకున్నాము, ఈ సారి 12 నెలల కోసం పెట్టుకున్నాము. 4.2 శాతం బడ్జెటుని పోయిన సారి కంటే మనం కొంచెం తక్కువ పెట్టుకున్నాము. మొన్న మీకు లెక్కలు చూపించాను కాబట్టి మళ్లీ ఆ లెక్కలలోకి పోవాల్సిన అవసరం లేదు అనుకుంటున్నాను. పోయిన సారి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంచనాలను చూసాము. ఈ సారి మనకు క్లారిటీ వచ్చింది కాబట్టి ఆ ప్రయత్నం చేయలేదు అధ్యక్షా. ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ పైన మేము ఆశ పెట్టుకున్నాము. రీఆర్గనైజేషన్ బిల్లులో వెనుకబడిన ప్రాంతాలకు సాయం చేస్తామని చెప్పారు. అందుకు మేము ఒక రూ.5000కోట్లు పెట్టుకున్నాము. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను పెట్టుకున్న తరువాత మనకు అర్థం అయిన అంశం ఏమిటంటే, వాళ్లకు కూడా ఎక్కడో బాధ ఉన్నట్లుగా అర్థం అయ్యింది. కాబట్టి ఆ బాధ ఉండడం వల్ల బడ్జెట్‌ను తగ్గించుకున్నాము. ఫిబ్రవరి చివరిలో ఆ లెక్కలు అన్నీ వచ్చాయి కాబట్టి, వారి పరిస్థితి ఏమిటో మనకు అర్థం అయిన తరువాత మాత్రమే ఈ రోజు మేము బడ్జెట్ పెట్టుకున్నాము అధ్యక్షా. ఈ సారి మాత్రం కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పన్నుల వాటాలలో 99 శాతము వస్తుందేమోనన్న ఆశతో ఉన్నాము. మనకు ల్యాండు రెగ్యులరైజేషన్ ద్వారా, ల్యాండ్ అమ్మకం ద్వారా రూ.13,500 కోట్లు ఆదాయం వస్తుందని ఏదైతే బడ్జెట్‌లో పెట్టుకున్నామో ఆ ఒక్క విషయంలో కొంత అనుమానం ఉన్నటువంటి మాట వాస్తవమే అధ్యక్షా. పోయిన సంవత్సరమే కొంత పునాది పడింది కాబట్టి ఈ సంవత్సరం పెట్టుకున్నటువంటి రూ.1,15,000 కోట్ల బడ్జెట్‌లో ఆ ఒక్క దాంట్లో తప్ప దేంట్లో కూడా పెద్దగా గ్యాపు లేదు. పోయిన సారి మనకు అవగాహన లేదు. మనం తక్కువగానే ఎఫర్టులు పెట్టాము. కమర్షియల్ ట్యాక్సు విషయంలో కొంత ఆదాయం పెంచడానికి ఆస్కారం ఉందని ఆలోచించి, దానికి తగినట్లుగా బడ్జెట్‌లో పెట్టుకున్నాము.

**4.50 సా.** రెండవదేమిటంటే మొన్నటివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అగ్నిగుండం అవుతుందేమో, తెలంగాణ రాష్ట్రం వస్తే వెళ్లగొడతారేమో, తెలంగాణ వస్తే రాష్ట్రం అధోగతిపాలౌతుందేమో, కుక్కలు చింపిన విస్తరాకు అవుతుందేమోననే ప్రచారం జరిగినా ఇప్పుడు అదంతావట్టిదేనని తేలిపోయింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందే రాష్ట్రమని విశ్వాసం వచ్చింది. ఈ విధంగా విశ్వాసం పెరిగిన తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకునే ఆస్కారముస్నది, మిగతా బిజినెస్‌లు కూడా పుంజుకునే ఆస్కారమున్నది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మల్టీ నేషనల్ కంపెనీలు, దేశంలోఉన్న పెట్టుబడుల సంస్థలు హైదరాబాదులో పెట్టుబడులు పెట్టడానికి అనేక మంది వచ్చారు. అందులో భాగంగా ఫార్మా కంపెనీ విషయంలో గానీ ఐటిఐఆర్ విషయాల గురించి గానీ గౌరవ సభ్యులకు తెలియంది కాదు. మేం కొత్తగా పరిపాలన మొదలు పెట్టినప్పటికీ ఉన్నంతలో బాగా పని చేస్తున్నామనే భావన మీ అంతరాత్మలో ఉన్నట్లుగా మేం భావిస్తున్నాం. గౌరవ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కోరేదేమిటంటే ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పాజిటివ్ మ్యానర్‌లోఅర్థం చేసుకొని మద్దతివ్వాలని కోరుతున్నాను.

గతంలో నేనొకసారి ఇక్కడ మాట్లాడుతున్నప్పుడు కరెంటు యుటిలిటీ ఏ రాష్ట్రంలో ఎక్కువ ఉంటుందో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పాను. మన దగ్గర అప్పుడు 53%, 54% మాత్రమే కరెంటు యుటిలిటీ ఉండేది. వాస్తవానికి తెలంగాణ రైతులు బోర్ల మీద ఆధారపడి బ్రతుకుతారు కాబట్టి ఆనాడు 53%, 54% కరెంటు వాడుకున్న మాట వాస్తవం. ఇప్పుడు జరిగే అభివృద్ధి కచ్చితంగా పరిశ్రమల ద్వారా వచ్చే ఆస్కారమున్నది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో

- more than 99% employment generation will be coming from private sector. ఇప్పటికే ముప్పై నుంచి ముప్పై అయిదు లక్షల మంది నిరుద్యోగ బిడ్డలు వివిధ రకాల హయ్యర్ డిగ్రీలు చేసిన వారు ఉన్నారు. కాబట్టి వారికి కొంత స్కిల్ డెవలప్ చేసేందుకు ప్రైవేట్ సెక్టారును అభివృద్ధి చెందాలంటే దానికి ముఖ్యంగా కావలసింది విద్యుత్ అని తెలంగాణ ప్రభుత్వం భావించింది. గతంలో ఇక్కడ ఎండాకాలంలో సమావేశాలు జరుగుతున్న సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు దీపాలు పట్టుకొని, లాంతర్లు పట్టుకొని సభకు వచ్చి నిరసన తెలిపిన సంగతి మనకు తెలుసు. ఎండిన పంటలను పట్టుకొని వచ్చిన సంగతి మనకు తెలుసు. రైతులు ఉరేసుకున్న తాళ్లను పట్టుకొని సభకు వచ్చిన సంగతి కూడా మనకు తెలుసు. కానీ ఇప్పుడు కొత్తగా రాష్ట్రం ఏర్పడినప్పటికి అటువంటి పరిస్థితులు రాష్ట్రంలో లేవని గుర్తు చేస్తున్నాను. గతంలో పరిశ్రమలు మూతపడితే కొన్ని వేల మంది ఉపాధి కోల్పోయి రోడ్ల మీద పడిన సంగతి మనకు తెలుసు. అందువల్ల ఉన్న పరిశ్రమలను కాపాడుకోవడంతోబాటు కొత్తగా మన రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల యాజమాన్యాలకున్న అనుమానాల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే నివృత్తి చేసే ప్రయత్నం చేశారు. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఇప్పటికే రూ.15వేల కోట్లకు ఒప్పంద సంతకాలు అయ్యాయి. అలాగే రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్ రూ.24 వేల కోట్ల మేరకు అంగీకారం కుదిరింది. నాబార్డ్ కూడా రూ.3వేల కోట్లు ఇతరత్రా అభివృద్ధి పనుల గురించి ఇచ్చింది. హడ్‌కో కూడా రూ.10 వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇన్ని వేల కోట్ల రూపాయలు అప్పు తెస్తున్నారని అన్నారు. అప్పు చేసేది పప్పు కూడ తినొద్దు గానీ అప్పు చేసి ఒక మంచి అస్సెట్ క్రియేషన్ కోసమే అని గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు మనం కరెంటు మీద వెచ్చించే ప్రతి పైసా అస్సెట్ క్రియేషన్ అవుతుంది తప్ప ఇందులో నెగెటివ్‌నెస్ ఉండే ఆస్కారం లేదు కాబట్టి కరెంటు వియంలో 23వేల మెగావాట్ల పైచిలుకు 2019 సంవత్సరంలోపు ఉత్పత్తి మొదలు పెడతామని అనుకున్న విధంగా అమలు చేస్తామన్న సంకల్పం మాకు ఉన్నది. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పునాది రాయి వేసినప్పటికీ 2000 మెగావాట్ల కరెంటు వచ్చే ఆస్కారమున్నది. ఇంకొక 2000 మె.వా. ఛత్తీస్‌ఘడ్ నుంచి అంటే వార్ధా టు డిచ్‌పల్లి లైన్ పూర్తయితే వచ్చే ఆస్కారమున్నది కాబట్టి ఇవ్వాళ పరిశ్రమలకు ఒక గొప్ప ఎంకరేజ్‌మెంట్ ఇస్తున్నట్లుగా ఉన్నది.

రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం అనేది ఏ పార్టీకి కూడా మంచిది కాదు. రైతుల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టిందన్న సంగతి అందరికీ తెలుసు. ఇంత కంప్యూటర్ యుగమని మనం చెప్పుకుంటున్నప్పటికీ ఈనాటికి కూడా తెలంగాణ ప్రభుత్వం విశ్వసిస్తున్నదేమిటంటే నూటికి డెబ్బై శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలోనే బ్రతుకుతున్నారు. ఆ డెబ్బై శాతంలో కూడా ఎక్కువ మంది వ్యవసాయం మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు. వ్యవసాయం బాగాలేకపోతే బ్రతుకు లేదని భావిస్తున్నారు కాబట్టి రైతుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచిస్తున్నది. మనది కొత్త రాష్ట్రం కాబట్టి రూ.400 కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ కింద పెట్టుకున్నాం. కానీ మాకు అవసరం పడలేదు. ఎందుకు అవసరం పడలేదంటే వడ్లు కొనుగోలు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ పాలసీ ఉన్నది, నాబార్డ్ నుంచి అప్పు లభించింది కాబట్టి మాకు అవసరం పడలేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల మక్కలు మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది. అంటే కేవలం ఇది తెలంగాణ రాష్ట్రానికే సాధ్యమైంది.

ప్యాడీ విషయంలో కూడా పదేపదే ప్రతిపక్షాలు రూ.400 కోట్లు ఎందుకు తగ్గించారని అడుగుతున్నారు. ప్యాడీ పర్చేజింగ్‌ను భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం గనుక పూర్తిగా ఎత్తివేస్తే ప్యాడీ కొనుగోలు చేసే సత్తా రిజర్వ్ బ్యాంకు ద్వారా మనకు క్రెడిట్ పాలసీ ఉన్నది కాబట్టి డబ్బులకు ఎటువంటి కొదువ ఉండే ఆస్కారం లేదు. అవసరమైతే రూ.10 వేల కోట్లు ప్రొక్యూర్ చేసుకొని ప్యాడీ కొనుగోలు చేసుకునే ఆస్కారమున్నది . కేంద్ర ప్రభుత్వం లెవీ విషయంలో యాభై శాతం తగ్గించుకున్నది. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారిచే మూడు సార్లు లేఖలు రాయించాను. నేను కూడా పర్సనల్‌గా వెళ్లి కలిసినప్పుడు లెవీ పాలసీ మా పాలసీ కాదని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నది. అయినప్పటికీ ఇవ్వాళ ఒక తీర్మానం పెట్టాలని మేం భావించాము. ప్యాడీ పర్చేజింగ్ విషయంలో డబ్బులకు కొదువ లేనందున ప్రభుత్వపరంగా బడ్జెట్‌లో పెట్టాల్సిన అవసరం లేదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మిగతా వాటికి బడ్జెట్ కేటాయింపులు ఎక్కడా తగ్గించలేదు. మనం ఈ సభలో మాట్లాడిన మాటలు కొన్ని కోట్ల మంది ప్రజానీకం వింటారు కాబట్టి వాస్తవాలను మాట్లాడుకుందాం. రైతాంగానికి ఈ సభ ద్వారా ఒక భరోసానివ్వాలి తప్ప వారికి అభద్రతా భావాన్ని కలిగించొద్దని కోరుతున్నాను. గతానికంటే ఎక్కడ కూడా కేటాయింపులు తగ్గించలేదు. ఈ బడ్జెట్‌లో రూ.9,156 కోట్లు ఈసారి మేం పెట్టాం అది బడ్జెట్‌లో 18% అని నేను మనవి చేస్తున్నాను.

**5.00 సా.** డీటేల్డ్‌గా విషయాలను చూడాలని గౌరవ పెద్దలు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కోరుతున్నాను. ఈ దేశంలో ఏ రాష్ట్రమైనా లేదా గతంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రమైనా ఇంత పెద్ద ఎత్తున

సబ్సిడి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయా? తెలంగాణ మెట్ట పంటలకు నిలయం కాబట్టి, డ్రై ఏరియా కాబట్టి డ్రిప్ ఇరిగేషన్ కొరకు 100 శాతం సబ్సిడీ ఇచ్చాము. చిన్న మరియు సన్నకారు రైతులకు మరియు బి.సి.లకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాము. పెద్ద రైతులకైతే 80శాతం సబ్సిడీ ఇస్తున్నాము. గ్రీన్ హౌస్‌లకు సంబంధించి ఒకే ఎకరం ఉంటుంది. దీని గురించి మేము ఎన్నో సార్లు దరఖాస్తు పెట్టినప్పటికి చేయలేదు. కానీ మేము గ్రీన్ హౌస్‌లకు 3 ఎకరాల భూమి కొరకు ఏర్పాటు చేశాము. ఒక ఎకరంలో గ్రీన్ హౌస్ పెట్టాలంటే రూ.35లక్షలు కావాల్సి ఉంటుంది. అంటే ఒక రైతుకు కోటి రూపాయల పెట్టుబడి పెడితే 75శాతం సబ్సిడీ ఇచ్చిన సందర్భం ఉందా అని గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని అడుగుతున్నాను. డైరెక్ట్‌గా రూ.200కోట్లు గ్రీన్ హౌస్ కొరకు ఖర్చు పెడితే దాదాపు రూ.160-170 కోట్లు డైరెక్ట్‌గా సబ్సిడీ ఇచ్చిన చరిత్ర ఏనాడు లేదు. గతంలో ఆఖరులో సబ్సిడి ఇచ్చేవారు. కాని, ఇప్పుడు ప్రారంభంలోనే సబ్సిడి ఇస్తున్నాము. సబ్సిడి ముందు ఇచ్చి తరువాత బ్యాంక్ లోన్ కంట్రిబ్యూషన్ వస్తుంది. అంతే కాకుండా రైతు ఏ షాపులో, ఏ కంపెనీ కొనుక్కుంటారో మీ ఇష్టం అని ప్రభుత్వం చెబుతోంది. అంత పారదర్శకతతో మేము ఆలోచిస్తున్నప్పుడు, వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నామని మాట అనడానికి ముందు ఈ విషయమై ఆలోచించుకోవాలని గౌరవ పెద్దలకు మరొకసారి మనవి చేస్తున్నాను. రైతు ఋణాల విషయంలో వడ్డీ ఎక్కడికి పోయిందని అడిగిన సందర్భంలో పోయిన సంవత్సరం రూ.17,000కోట్లలో ఒక్క వాయిదాలో రూ.4,250కోట్లు ఇచ్చాము. మొన్ననే వ్యవసాయ శాఖ మంత్రి గారు ఈ సారిది కూడా సర్టిఫైడ్ ఇచ్చి మిగిలిన ఋణం ప్రభుత్వం బాధ్యత అని చెప్పారు. రూ.17,000కోట్లు ఋణ మాఫీ చేసిన చరిత్ర గతంలో ఏ రాష్ట్రానికి లేదు. రైతాంగం కోసం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. తమిళనాడులో రూ.7,000కోట్లు ఏ విధంగా ఇచ్చారో అది కూడా చెప్పమంటే చెప్తాను. గతంలో యు.పి.ఏ. సర్కారు కూడా దేశంలో రైతుల ఋణ మాఫీ చేసిన సందర్భంలో ఎక్కువ మొత్తం చెల్లించలేని వారికే ఋణ మాఫీ చేశారు తప్పా కొంత మొత్తం చెల్లించిన వారికి ఋణ మాఫీ చేయలేదు. అప్పుడు వాళ్లు గొడవ చేస్తే రైతుకు రూ.5వేలు చొప్పున ఇచ్చారు. ఆనాడు రూ.3,370కోట్లు ఇస్తే ఆనాడు ప్రభుత్వానికి గొప్పగా కితాబు ఇచ్చిన సందర్భాలు కూడా చూశాము. రూ.17,000కోట్లలో ఒకే వాయిదాలో రూ.4,250కోట్లు ఇస్తే రైతాంగాన్ని విస్మరించామని చెప్పడం ఎంత మేరకు సమంజసం, న్యాయం మరియు ఎంత మేరకు ధర్మం అని అడుగుతున్నాను. రెండవ వాయిదాలో రూ.4,250కోట్లకు తోడుగా రూ.380కోట్ల పైచిలుకు వడ్డీని కూడా కలిపి మొత్తాన్ని నాన్ ప్లాన్‌లో పెట్టినందున అవి అంకెల్లో కనపడవు. రైతు రుణ మాఫీని అంతగొప్పగా చేసుకున్నామని చెబుతున్నాను. సంక్షేమానికి సంబంధించి మిత్రులు వంశీ గారు ఉదయం ఒక ప్రశ్నను మరల ఇప్పుడు మరో ప్రశ్నను కూడా అడుగుతున్నారు. మీరు అప్రిషియేట్ చేసే దానిని అప్రిషియేట్ చేయండి. ప్రతిపక్షం ఉన్నది విమర్శించడానికే అనే పద్ధతి మంచిది కాదు. మంచిని మంచి అంటేనే, చెడును చెడు అంటేనే ప్రజాక్షేత్రంలో గౌరవం ఉంటుంది. మంచిని కూడా చెడే అంటే వీరి పనే ఇది అని అభాసు పాలయ్యే ఆస్కారం ఉంది. కాబట్టి, డెమొక్రటిక్ స్పిరిట్ అది కాదని మనవి చేస్తున్నాను. ఈరోజు బియ్యం విషయంలో మేమేమి తప్పు చేశామని మీరు అడుగుతున్నారు. పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టాలనే సంకల్పంతో 4కిలోలుగా ఉన్న కోటాను 6కిలోల కు పెంచి బియ్యం ఇస్తున్నాము. అది తప్పా. అది తప్పు అంటే చెప్పండి దానిని ఒప్పుకుంటాము. రెండవది గ్రామాల్లో సంవత్సరానికి 60వేల రూపాయల ఆదాయము లోబడి ఉన్న వారికి మాత్రమే 4కిలోల బియ్యం ఇచ్చారు. కానీ, మా ప్రభుత్వం ఆ రూ.60వేలు ఉన్నదానిని రూ.1,50,000లకు పెంచాము. అర్బన్ ఏరియాలో కుటుంబ ఆదాయం రూ.75వేలు ఉంటేనే బియ్యం ఇచ్చేవారు. కానీ, మేము దానిని కూడా రూ.2లక్షలకు పెంచాము. మేము స్వయంగా రూపకల్పన చేసి ఇచ్చిన జీ.ఓ. కాబట్టి, ఆ జీ.ఓ. లో 4గదుల ఇల్లు ఉన్నప్పటికి, 3 బీ ఎకరాల తడి పొలం ఉన్నప్పటికి, 7 బీ ఎకరాల మెట్ట పొలం ఉన్నప్పటికీ, యం.ఆర్.ఓ. సంబంధిత వ్యక్తి పేదావాళ్లు అని అభిప్రాయ పడితే కార్డు ఇచ్చే వెసులుబాటు యం.ఆర్.ఓ.కు కట్టబెట్టిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిది. పొమ్మనలేక పొగబొట్టే సంస్కారం ప్రభుత్వానిది కాదు. కడుపు నిండా అన్నం పెట్టాలనే ప్రభుత్వ మానవీయ కోణాన్ని కూడా తప్పు పట్టే ప్రయత్నాన్ని ఎలా చేస్తారని వారిని అడుగుతున్నాను. ఒకవేళ నిజంగా ఇవ్వొద్దు అని అనుకుంటే రూ.75వేలకే పరిమితం చేసే వాళ్లము. కానీ, ఇంత గొప్పగా ఎందుకు చేస్తాము. అది కూడా జనవరి 1వ తారీకు నాడు స్లిప్‌లు ఇచ్చి నెలాఖరు వరకు బియ్య పంపిణీ చేస్తున్నామంటే దాని అర్థం చివరి మనిషివరకు కూడా బియ్యం ఇవ్వాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉంది. 89.14 లక్షల మంది కుటుంబాలకు ఇప్పటికే కార్డులు ఇచ్చాము. ఇంకా అవసరమైతే మరో 50వేల మందికి లేదా లక్ష కుటుంబాలకు కూడా కార్డులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. కానీ, ఇలాంటి విషయాలను ఎందుకు అప్రిషియేట్ చేయడం లేదని ప్రతిపక్షాలని అడుగుతున్నాను. చాలా మంది సభ్యులు కేంద్రం బియ్యం ఇస్తుందని అంటున్నారు. కేంద్రం ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం మనిషికి

5కిలోల బియ్యం ఇస్తుంది. అది కూడా ఒక కిలో బియ్యానికి మూడు రూపాయలు చొప్పున ఇస్తుంది. పట్టణాల్లో 41శాతం, రూరల్ ఏరియాలో 61శాతం మాత్రమే ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో వారు 1.91కోట్ల మందికి మాత్రమే బియ్యం ఇస్తున్నారు. 2.83 కోట్ల మందిలోని 1.91కోట్ల మందికి మాత్రమే కేంద్రం బియ్యం అందిస్తుంది. మిగతా కోటి మందికి తెలంగాణ ప్రభుత్వం మాత్రమే చెల్లిస్తున్న విషయాన్ని మర్చిపోవద్దని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మేము ఏమి తప్పు చేశామనే విషయాన్ని చెప్పండి. మేము సంక్షేమం విషయంలో దేనిని విస్మరించామో చెప్పాలని ప్రతిపక్షాలను కోరుతున్నాను. సన్న బియ్యం విషయానికి ఈ రోజు 2,614 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేసుకోవడం జరిగింది. కొన్ని అంశాలను డబ్బులతో ముడి పెడితే వాటికి విలువ ఉండదు. కొన్ని అంశాలను మానవీయ కోణంలో చూడాల్సిన అవసరం ఉన్నది. గౌరవ సభ్యులు సంపత్ కుమార్ గారు కూడా హాస్టల్స్‌లో ఉండటం జరిగింది. హాస్టల్‌లో ఉండే ఇబ్బందులు వారికి తెలుసు. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారికి హాస్టల్స్‌లో ఉండే పరిస్థితి తెలుసు. అనుభవించిన వారికే ఆ బాధలు తెలుసు. నరకమంటే కాచిగూడ హాస్టల్‌లో ఉంటుంది. ఆ విషయం కూడా వారికి తెలుసు. ఈ కంప్యూటర్ యుగంలో హైదరాబాద్ నగరంలో ఉన్న కూడా కాచిగూడ హాస్టల్‌లో వెయ్యి మంది విద్యార్థులు ఉన్నప్పటికీ కూడా కనీస సౌకర్యాలైన త్రాగునీరు, టాయిలెట్స్, ఆహారం వంటివి కూడా సరిగ్గా దొరికే పరిస్థితి లేదు. ఈ రోజు అలాంటి హాస్టల్లల్లో ఉండే పిల్లలను గొప్పగా అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో సన్న బిపిటి పాత బియ్యాన్ని అందిస్తే ఇంత అధర్మంగా, దరిద్రంగా మాట్లాడుతారా?

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, కాచిగూడ హాస్టల్‌లోని ఎస్సీ హాస్టల్స్‌కి ప్రస్తుతం సన్న బియ్యం ఇవ్వడం లేదు కావున వారికి సన్న బియ్యం ఇవ్వాలని సీనియర్ విద్యార్థులందరు వచ్చి మెమొరాండమ్ ఇచ్చి వెళ్లారు. కావున, ఆ విధంగా బియ్యం ఇచ్చే ప్రకటనను చేయాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. నేను సంబంధిత కాపీని మీకు ఇస్తాను. ఎస్.సి. ,బి.సి సీనియర్ స్టూడెంట్స్‌కి సన్న బియ్యం ఇవ్వడంలేదు. కాబట్టి, వారికి కూడా సన్న బియ్యం ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఈ హాస్టల్స్‌ని స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్స్ (SMH) అని అంటారు. వారికి సన్న బియ్యం ఇవ్వడం లేదనేది వాస్తవమే. వారికి డబ్బులే ఇస్తారు. ఈ విషయమై సచివాలయంలో మొన్న ఏర్పాటు చేసిన సమావేశానికి ఆ విద్యార్థులందరూ కూడా హాజరు కావడం జరిగింది. నేను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యను మా ముఖ్యమంత్రి గారి దగ్గర అప్‌డేట్ చేశాను. ఆ విద్యార్థులకు కూడా సన్న బియ్యం ఇచ్చే ఏర్పాటు తప్పకుండా చేస్తాము.

రాష్ట్రంలో జనవరి 1వ తేది నుండి సన్న బియ్యం ఇస్తున్నాము. ఇంత పెద్ద రాష్ట్రంలో ఎక్కడైనా సన్న బియ్యం అందరికి చేరలేకపోతే చేరకపోవచ్చు, అక్కడక్కడ చిన్న చిన్న తప్పిదాలు ఉండి ఉండవచ్చు. ఆ తప్పిదాలను ఎక్కడికక్కడ మా గౌరవ శాసన సభ్యులు ఆయా నియోజక వర్గాల్లో రెక్టిఫై చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రాష్ట్రం ప్రభుత్వం అంటే ఒక మంత్రి, ఒక ఆఫీసు అనే భావన కాకుండా ఏ నియోజక వర్గంలో ఆ నియోజక వర్గానికి సంబంధించిన ఎమ్.ఎల్.ఏ.లు తప్పకుండా సన్న బియ్యం కార్యక్రమాన్ని గొప్పగా అమలు చేసే విషయంలో కొంత దృష్టి పెట్టాలనే విషయాన్ని మాత్రమే తమరి ద్వారా విన్నవించుకుంటున్నాను. అంగన్‌వాడి కేంద్రాల్లో కొన్ని అక్రమాలు జరుగుతున్నాయి. వాటిని ఏ విధంగా రెక్టిఫై చేసుకోవాలో ఆ విధంగా రెక్టిఫై చేసుకోవాలి. కానీ, ఎలుకల బాధకి ఇల్లు తగుల పెట్టుకునే ప్రయత్నం చేయకూడదు. ఏ గొప్ప కాన్సెప్ట్‌తో కేంద్ర ప్రభుత్వం ఆ పథకం తీసుకు వచ్చిందో .....

**5.10 సా.** ఈరోజు గుడ్ల మీద రూ.70 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటే రూ.211కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఎన్నడూ లేని విధంగా ప్రతి రోజు ఒక గుడ్డు ఇస్తున్నాము. గతంలో నెలకు 16 గుడ్లు మాత్రమే ఇచ్చేవారు. చిన్న పిల్లలకు కూడా అంతకు ముందు 8 గుడ్లు మాత్రమే ఇచ్చేవారు కానీ ఈరోజు 16 గుడ్లు ఇస్తున్నాము. 3-4 సంవత్సరాల పిల్లలకు 16 గుడ్లు ఇస్తే ఈరోజు 30 గుడ్లు ఇస్తున్నాము. అంతే కాకుండా అంగన్‌వాడి స్కూళ్లను ఎలిమెంటరీ స్కూళ్లగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి గారు సభ సాక్షిగా రూ.4,500 నుండి రూ.7,000లకు, రూ.2,250 నుండి రూ.4,500లకు, వేతనాలను పెంచిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే చెందుతుంది. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం పేదల కోసమే కట్టుబడి ఉందని చెప్పడానికి ఇంతకంటే ఏమి కావాలని గౌరవ సభ్యులు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇలాంటి అప్రాప్రియేషన్ బిల్లును వ్యతిరేకిస్తే ఏ విధంగా సంకేతం పోతుందో పునరాలోచన చేసుకోవడానికి మాత్రమే సభకు తెలియజేస్తున్నానని మనవి చేస్తున్నాను.

ఉద్యోగాల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారి మరియు తెలంగాణ ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటి అన్నది ముఖ్యమంత్రి గారు ఆరోజే చెప్పారు. తెలంగాణ రాష్ట్రసాధనలో ఉద్యోగుల త్యాగం, పోరాటం ఉంది. ఎక్కడికక్కడ ఆఫీసులు ఉద్యమ క్షేత్రాలుగా మార్చి, నెలల తరబడి వేలాది రూపాయలను ఖర్చు పెట్టి తెలంగాణ ఉద్యమం

నడిపించడంలో ఉద్యోగుల పాత్ర మాటల్లో చెప్పలేనిది. అందుకొరకే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వారికి 43శాతం ఫిట్‌మెంట్‌ని ప్రకటించారు. అంతేకాకుండా గతంలో prospective ఇచ్చే సందర్భం ఉంది తప్ప retrospective ఇచ్చే సందర్భం లేదు. ఆ ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. జూన్ 2వ తారీకున తెలంగాణ రాష్ట్రఏర్పడింది కాబట్టి జూన్ 2వ తారీకు నుండే పెంచిన 43శాతం పిట్‌మెంట్ అమలు కావాలనే సాహసం దేశ చరిత్రలో ఎవరూ చేయలేదు. ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే ఆ సంకల్పంతో సాహసం చేసిందని మనవి చేస్తున్నాను. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం ఈ విధంగా ఎందుకు చేసిందో కూడా వివరంగా చెప్తాను. ఎమ్.ఎల్.ఏ. కావచ్చు, మంత్రి కావచ్చు, ఉద్యోగులు కావచ్చు కడుపు నిండా అన్నము ఉంటేనే పని గొప్పగా చేసే ఆస్కారం ఉంటుందని ఈ ప్రభుత్వం ఈ విధంగా చేసింది. కొంత మంది ఉంటే ఉండొచ్చు మొత్తానికి వ్యవస్థనంతటిని మార్చలేము అని అంటారు. కానీ, మొత్తం మార్చలేకపోయినా 50శాతం నుంచి 60శాతం మార్పు వచ్చినా గొప్పే కాబట్టి, తప్పకుండా రాబోయే కాలంలో తెలంగాణ ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉంటుందని మాత్రం ప్రకటిస్తున్నాను. మా ఉద్యోగుల మీద మాకు ఆ విశ్వాసం ఉంది. ఉద్యోగుల విషయంలోనే కాకుండా అడ్వకేట్ల విషయంలో కూడా మొదటి సారి రూ.100కోట్లు ఇచ్చాము వారు సన్మానం కూడా చేశారు. నల్ల కోట్లు వేసుకుని మనం ఎక్కడికి పోలేకపోతామో వారు అక్కడికి పోయారు. ఉస్మానియా క్యాంపస్‌లో మొట్టమొదటి సారి తుపాకి తూటాలను ఎదుర్కొని, గేట్లను బద్దలు గొట్టిన వారెవరైనా ఉన్నారంటే నల్లకోట్లు వేసుకున్న న్యాయవాదులు మాత్రమే. ఢిల్లీకి పోయి తెలంగాణ ప్రతాపాన్ని, తెలంగాణ పోరాట స్ఫూర్తిని రగిల్చిన వారు అడ్వకేట్లు. పార్లమెంటును ముట్టుకుని వస్తామని పార్లమెంట్ గోడను తాకి వచ్చిన చరిత్ర కుడా తెలంగాణ అడ్వకేట్లదే. ఆనాడు వాటర్ కేన్లు పెట్టి కొట్టినప్పటికి బెదరకుండా గొప్ప త్యాగం చేసిన వారు కాబట్టి, వారికి రూ.100 కొట్లు రిలీజ్ చేసిన చరిత్ర కూడా తెలంగాణ ప్రభుత్వానిదే. ఏ ఉద్యమ సంఘాన్ని, ఉద్యమ నాయకుణ్ణి మర్చిపోకుండా ఉద్యమంలో పాల్గొన్న అడ్వకేట్లు కావచ్చు, విద్యార్థులు కావచ్చు అందరికి ఒక్కొక్కటిగా న్యాయం చేసుకుంటూ వస్తున్నాము. స్వయంగా ముఖ్యమంత్రి గారు జర్నలిస్ట్‌ల ఆఫీసుకు పోయి, వారి బాధలన్నీ విని వారి సమస్యను తెలుసుకుని వారి సంక్షేమం కోసం మొదటి విడతగా రూ.10కోట్లు విడుదల చేశాము. చాలా మంది పనులు జరుగుతున్నాయా లేక ఊరకనే మాట్లాడుతున్నారా అనుకుంటే జరిగిన పనుల గురించి మాత్రమే చెబుతున్నాను. చేనేత కార్మికులకు రూ.310కోట్లు ఋణ మాఫీ చేశాము కాని, అప్పుడు పవర్‌లూమ్ కార్మికులకు న్యాయం జరగలేదు కాబట్టి, తెలంగాణ రాష్ట్రంలో మేమేమి పాపం చేశామని పవర్‌లూమ్ కార్మికులు అంటే వారి బకాయిలను కూడా రద్దు చేసి ఋణాలను మాఫీ చేశాము. ఎర్ర జొన్నల విషయంలో ఎప్పటిదో రూ11,05,00,000 లక్షలు రద్దు చేశాము. వ్యవసాయానికి సంబంధించి నీలం తుఫాను, పంటలు ఎండి పోయినప్పుడు, వడగళ్ల వాన వచ్చినప్పుడు రూ.480కోట్లు విడుదల చేశాము. గౌరవ పెద్దలు కిషన్ రెడ్డి గారు హైదరాబాద్‌లో ఉంటారు, వారికి ఆటోల బాధ ఏమిటో వారికి తెలుస్తుంది. డిగ్రీ, పీ.జీ. చదివిన వాడు పొట్ట చేత పట్టుకుని ఆటో నడపడం కొరకు హైదరాబాద్‌కు వస్తాడు. వారికి ఎన్ని వేధింపులు ఉంటాయంటే పోలీసు జీపు కనిపిస్తే అవసరమైన కాగితాలు లేవని ఆటో అటువైపుగా పోదు. అటువంటి వారికి గౌరవంగా ఆటో నడుపుకోవడం గురించి వారి పాత బకాయిలను రద్దు చేయడమే కాకుండా టాక్స్ ఎక్జంప్షన్ ఇచ్చిన ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుంది. ఈరోజు ప్రకటించిన ప్రతి అంశం అమలు అవుతాయని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్లకు కూడా ఇది వర్తిస్తుందని మనవి చేస్తున్నాను. అర్చకసంక్షేమానికి రూ.50కోట్లు, మన యాదగిరి గుట్టకు రూ.100 కోట్లు, అవసరమైతే మరో రూ.100 కోట్లు ఈ విధంగా సంక్షేమానికి మనం పెద్ద పీట వేసుకున్నాము.

గౌరవ సభ్యులందరికి ఈరోజు ఆర్థిక శాఖ తరపున విందు ఉంది కాబట్టి, చెప్పాల్సింది ఇంకా ఉన్నప్పటికి తొందరగానే ముగిస్తాను. ఇరిగేషన్‌కి సంబంధించి మిషన్ కాకతీయ అనే పేరు ఎందుకు పెట్టామో, దాని గొప్పతనం ఏమిటో గతంలో చెప్పాము మరల ఇప్పుడు గుర్తు చేస్తున్నాను. కాకతీయులు చెరువును కన్న తల్లిగా, ఆస్థిగా భావించారు, చెరువును బ్రతుకుగా చిత్రీకరించారు, కాబట్టి మిషన్ కాకతీయ అని పేరు పెట్టాము. దాని గురించి డబ్బుల కొరత ఏమీ లేదు. కానీ, ఎస్టిమేషన్ వేయడానికి, టెండరు వేయడానికి, అగ్రిమెంటుకు ఎంత సమయం పడుతుందనేది తమరికి తెలుసును. ఈ తొమ్మిది నెలల కాలంలో ఇంత గందరగోళ పరిస్థితిల్లో ఏ విధంగా చేస్తున్నారని అభినందించాలి. మొట్టమొదటి సారి ఇంత తక్కువ సమయంలో ఇన్ని చెరువులను ఎస్టిమేట్ వేయించగలిగి టెండర్ స్థాయికి తీసుకు వచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ సంవత్సరం 9వేల చెరువులను బాగు చేసుకునే బాధ్యత తప్పకుండా ఉంది. గౌరవనీయులు జానారెడ్డి గారు ఒక మంచి మాట గుర్తు చేశారు. ఇరిగేషన్‌లో మిగిలిన బాటిల్‌నెక్స్ పనుల్లో సులభమైన పనులు జరిగాయి కష్టమైన పనులు ఆగిపోయాయి. కష్టమైన పనులు

అయినప్పటికి బాటిల్‌నెక్స్ విషయాలకు సంబంధించి మంత్రి హరీష్‌రావు గారు మహబూబ్ నగర్ గురించి చెప్పారు కాబట్టి మొట్ట మొదట మహబూబ్ నగర్ జిల్లాలో పనులు చేపట్టాము. గౌరవ సభ్యులు జానా రెడ్డి గారు చెప్పినట్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితమొచ్చే వాటికి మాత్రమే మొదటి అవకాశం ఇచ్చి పనులు చేస్తామని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. పరిశ్రమల విషయంలో ఒక చట్ట రూపంలో ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా దరాఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో మొత్తం ఇవ్వకపోతే deemed to be sanction క్రింద చట్టం చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కింది.

**5.20 సా.** అధ్యక్షా, దానిలో పెద్ద పెద్ద కార్పోరేషన్స్‌కి అయితే 15 రోజులని పెట్టుకున్నాము. తూ.చ. తప్పకుండా దానిని అమలు చేస్తాము. ఐ.కె.ఆర్. ప్రాజెక్టు కావచ్చు, ఫార్మాసిటీ, సినిమా సిటీ, టెక్స్‌టైల్ పార్క్ కావచ్చు. ఈ కార్యక్రమం 2015-2016 సంవత్సరంకి తప్పకుండా మొదలవుతుందని మనవి చేస్తున్నాను.

త్రాగు నీరు అందించే విషయంలో ప్రభుత్వం చేసిన చట్టాన్ని వ్యతిరేకించే ప్రయత్నం చేశారు. ఏ ప్రభుత్వమైనా పైప్‌లైన్ వేస్తున్నప్పుడు భూమి సేకరించిన చరిత్రైతే నాకు తెలిసి లేదు. మనం పాలకులుగా ఉన్నప్పుడు మనం ఆ పనులను చేశాము. కానీ మరొకరు చేస్తే సహించలేనటువంటి ఔచిత్యం ఏమిటనేది నాకు అర్థం కావడం లేదు. 78వేల కిలోమీటర్ల మేర పైప్‌లైన్ గ్రామాల్లో ఉన్నందున అక్కడ అయితే అక్విజిషన్ అవసరం లేదనీ, కేవలం 4,000 కిలోమీటర్లకు మాత్రమే ఉండే ఆస్కారం ఉందని గౌరవనీయులు కె.టి.ఆర్. పదే పదే చెప్పారు. ఉదాహరణకు మన ఇంటికి కరెంటు రావాలన్నప్పుడు మరొకరి భూమిలో పోల్ త్రవ్వకుంటే మనకు కరెంటు రాదు. సంకల్ప బలాన్ని సపోర్ట్ చేసే ప్రయత్నం చేయాలి తప్ప, ప్రతి విషయాన్ని నెగెటివ్‌గా చూసే పద్ధతి మంచిది కాదని మనవి చేస్తున్నాను. దేశంలో గుజరాత్ ప్రభుత్వం వాటర్ గ్రిడ్‌ను మొదటిసారిగా అమలు చేసింది. అక్కడి విధివిధానాలన్నీ మేము తెలుసుకున్నాము. కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికీ కూడా వాటర్ గ్రిడ్ ప్రోగ్రామ్‌ను తప్పకుండా ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తాము. వర్షాలు వస్తే ఇన్‌టేక్ వెల్స్ నిర్మాణం సాధ్యం కానందున వాటికి మొదట ప్రాధాన్యతను ఇచ్చాం. పైప్‌లైన్స్ ఎండకాలం, వర్షాకాలంలో ఎప్పుడైనా వేసుకోవచ్చు. కానీ ఇన్‌టేక్ వెల్స్ నిర్మాణం చెరువులలో, ప్రాజెక్టులలో నీళ్లు లేనప్పుడు వాటిని భూగర్భంలో కట్టాలి. కాబట్టి, దీనిని మొదటి ఫేజ్ కింద తీసుకున్నాము. ఈ సంవత్సరం దీనిని పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. దీని కోసం బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించుకోవడం జరిగింది.

రహదారుల విషయంలో ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో కూడా ఇంత పేరు రాలేదు. అందరికీ అనుమానాలు ఉండవచ్చు. అడగకుండానే రూ. 50-100 కోట్లు ఇచ్చారు. పనులు పూర్తి అవుతాయా, కావా అని అనుమానాలు ఉండవచ్చు. కానీ మీకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. పనులు తప్పకుండా పూర్తి అవుతాయి. రోడ్లు వేసే కార్యక్రమం వేసవి కాలంలో మొదలు పెడుతున్నాము. ప్రతిపాదిత రోడ్లను కొన్ని ప్రస్తుత సంవత్సరంలోనూ మరి మిగిలినవి వచ్చే సంవత్సరానికి ఆర్ అండ్ బి కింద కానీ, పంచాయతీ రాజ్ కింద కానీ, కొత్త రోడ్లు కానీ, రెన్యూవల్స్ కానీ, బ్రిడ్జెస్ కానీ తప్పకుండా నిర్మాణం చేసుకుంటామని మనవి చేస్తున్నాను.

హెల్త్ విషయంలో రూ. 584కోట్లు హైదరాబాదులోని ఆసుపత్రులకు కేటాయించాము. ఈ రోజు గౌరవ సభ్యులు రవీంద్ర కుమార్ గారు, సున్నం రాజయ్య గారు పదే పదే మూసపోసినట్లు మాట్లాడుతున్నారు. వచ్చే సంవత్సరానికి మీరు చెప్పే విధానములో, మీ ఆలోచనలో కొంత మార్పు చోటు చేసుకునే ఆస్కారం ఉండే విధంగా మా కార్యక్రమాలు ఉండాలని కోరుకుంటున్నాను. ఒకేసారిగా అన్నిటినీ మార్చేందుకు వీలు పడదు. కనుక నెమ్మదిగా ఉన్న అన్ని విషయాలను సరిచేసేందుకు ప్రయత్నం చేస్తామని తెలియచేసుకుంటున్నాను. గతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైనటువంటి ఆసుపత్రులు ఏవైతే ఉన్నాయో వాటిని వందకు వంద శాతం బాగు చేసుకుంటామని తెలియ చేస్తున్నాను. ఆరు పడకల అసుపత్రి కావచ్చు, 30 పడకల ఆసుపత్రి కావచ్చు, ప్రతి నియోజక వర్గంలోని 100 పడకల ఆసుపత్రి కావచ్చు, జిల్లా హెడ్ క్వార్టర్‌లోని మున్సిపల్ ఆసుపత్రి కావచ్చు, మొదలైనవన్ని వచ్చే సంవత్సరం 2015-16కు గ్రౌండై మరల వచ్చే సమావేశాల వరకు కొంత ఫలితం రాబట్టే విధంగా మంత్రి గారు పని చేస్తారని తమరి ద్వారా విన్నవిస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ, విద్య విషయంలో ప్రైవేట్ పద్ధతి మంచిది కాదని, ప్రైవేట్ పద్ధతి పరిష్కారం కాదని భావిస్తున్నది. ప్రభుత్వ పరంగా వీటిని బలోపేతం చేసుకుంటే మాత్రమే రాబోయే కాలంలో ముందుకు వెళ్లగలము. ఇందులో భాగంగానే 316 108 సర్వీసెస్‌కి వాహనాలు ఉండగా వాటిని 464కి పెంచాము. 200 ఉన్నటువంటి 104 వాహనాలను 433కి పెంచాము. వాహనాలను కొన్న తరువాత దానికి కావలసినటువంటి డీజిల్, టెక్నికల్ స్టాఫ్, మరియు డాక్టర్లు మొదలైన వసతులు సమకూర్చుకునేందుకు, వచ్చే సంవత్సరంలో మీరు మరల సమస్యలను

దరఖాస్తుల ద్వారా మా దృష్టికి తీసుకురావల్సిన అవసరం లేకుండా మేమే స్వయంగా కొంత మేరకు వాటి రూపురేఖలను మార్చే విధంగా మా కార్యాచరణ ఉంటుందని మీకు తెలియచేస్తున్నాను.

లా అండ్ ఆర్డర్ విషయంలో ఇన్ని మార్పులు చేసినది ఎప్పుడూ లేదు. First time in the history of Hyderabad ఫోన్ చేసిన ఐదు నిమిషాలలో వెహికల్ సంఘటనా స్థలానికి వచ్చే పద్ధతి గానీ, మొన్న జరిగిన సూసైడ్ కేసును Within 2 days లో ఛేదించిన పద్ధతి కానీ, మన దేశంలోనే తెలంగాణ పోలీసులకు మంచి పోలీస్‌లు అనే పేరు ఉంది. పారదర్శకత ఉండాలని వీటిలో సమూలమైనటువంటి మార్పులు రావాలని గ్రామాలలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కి నెలకు రూ.25,000, ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ స్టేషన్ నెలకు రూ.50,000, హైదరాబాదు సిటీలోని పోలీస్ స్టేషన్‌లకు నెలకు రూ.75,000 లు ఖర్చుల కింద ఇచ్చిన చరిత్ర తెలంగాణదే అని తెలియ చేస్తున్నాను. ఇలాంటి వాటిని మీరు వ్యతి రేకిస్తున్నారా? వాహనాల కొనుగోలు చేసే విషయంలో కూడా మీరు అనుమానం వ్యక్తం చేసే ప్రయత్నం చేశారు. వాహనాల కొనుగోలు విషయంలో ఏమైనా లావాదేవీలు ఉన్నట్లు మాట్లాడారు. అంతటి అధ్వాన్నపు పద్ధతి ప్రభుత్వానికి ఉండదు. తెలంగాణ ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలని జవాబుదారీతనంతో ఉండాలని, సంకుచితంతో ఉండ వద్దని భావిస్తున్నది. అందుకే అత్యంత పారదర్శకంగా ఈ రోజు ఆ వాహనాలను మేము కొన్నామని సభ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా హైదరాబాదు నగర వ్యాప్తంగా సి.సి. కెమెరాలను నెలకొల్పే విషయంలో కావచ్చు, ఇతరత్రా విషయాలలో నిన్ననే నిధులు కేటాయించాము. ఆ విషయాల్లో వచ్చే సంవత్సరానికి ప్రోగ్రెస్ ఉండే అవకాశం ఉంది. విధి నిర్వహణలో ఉండి చనిపోయినటువంటి పోలీసులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ.40 లక్షల నుండి కోటి రూపాయల వరకు స్థాయి, సందర్భాన్ని బట్టి పెంచుకునే ప్రయత్నం చేశాము. "షీటీమ్స్" గురించి మీకు చెప్పనక్కర లేదు. ఇప్పటికే గొప్పగా ఏర్పాటు చేసుకున్నాము. పల్లెలే పట్టుకొమ్మలు అంటున్నాము. పంచాయతీ వ్యవస్థ బలోపేతం చేయాలంటున్నాము. 73,74 రాజ్యాంగ సవరణ చేసినా కూడా ఆచరణలో అవులు కాలేదంటున్నాము. వీటిని బాగు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది కాబట్టి, సర్పంచ్‌లకు మొట్టమొదటిసారిగా రూ.5,000 పెంచుకున్నాము. ఎమ్.పి.టి.సిలకు రూ. 5,000, పెంచుకున్నాము. జడ్.పి ఛైర్మన్‌కు లక్ష రూపాయలు పెంచుకున్నాము. వీటన్నిటినీ కూడా వారు మంచిగా పని చేయాలనే సంకల్పంతో పెంచుకున్నాము. ఇలా చెబుతూ పోతే అనేకం ఉన్నాయి.

గౌరవ సభ్యులు ఈ అప్రాప్రియేషన్ బిల్లును మద్ధతు ఇవ్వలేమని చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని అనుసరించే పద్ధతులలో, ప్రజల కోసం ఉన్నటువంటి ఈ బడ్జెట్‌ను ఖర్చు చేయడానికి ఎందుకు అభ్యంతరం పెడుతున్నారనే విషయాన్ని దయచేసి పునరాలోచన చేసుకోవాలని కోరుతున్నాను. ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా బడ్జెట్‌ను 80-85శాతం వరకు ఎ.వ్ అయితే దానిని గొప్ప బడ్జెట్ అంటాము. కొన్ని సందర్భాల్లో అంతకు మించి కూడా పెరగవచ్చు. గత బడ్జెట్‌లో SOTR, Non tax, రెవెన్యూలో 80-85 శాతం రీచ్ అయ్యాము. ప్రాక్టికల్‌గా బడ్జెట్ పెట్టినందున వచ్చే సంవత్సరానికి కూడా ఈ విధంగా రీచ్ అవుతామని విశ్వాసం ఉంది. ల్యాండ్ రెగ్యులేషన్ మరియు ల్యాండ్ సేల్ విషయాలలో తప్పా, మిగతా అన్ని బడ్జెట్‌లో ప్రాక్టికల్‌గా ఉండే ఆస్కారం ఉన్నందున వచ్చే సంవత్సరం కూడా బడ్జెట్‌ను ఖచ్చితంగా ఎ.వ్ అవుతామనే నమ్మకం ఉన్నందున పాలనను గొప్పగా స్ట్రీమ్‌లైన్ చేసుకుని ముందుకు పోతామనే నమ్మకం ఉంది కాబట్టి, దయచేసి తమరు పునరాలోచించుకుని అప్రాప్రియేషన్ బిల్లుకు మద్ధతియ్యాలని, సమర్ధించాలని నేను కోరుతున్నాను.

**5.30 సా.** శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారికి మా పార్టీ నుండి ఒక విజ్ఞప్తి. ప్రప్రథమంగా మేము చెప్పదలచుకుంది ఏమిటంటే మీ ప్రభుత్వం సక్సెస్ కావాలని, మీ ద్వారా తెలంగాణ ప్రజలకు మేలు జరగాలని కోరుకుంటున్నాము. వేరే ఉద్దేశ్యము ఏమీ లేదు. కాని మీరు వేసే అంచనాలలో మాకున్న అనుమానాలు తెలియ చెప్పాము. అనుమానాలు క్లియర్ చేసే విధంగా మీరు చెప్పేది చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో టోటల్ ఎక్స్‌పెండిచర్ రూ.60 వేల కోట్లని తెలియ చేశారు. లక్షకోట్ల రూపాయల బడ్జెట్ పెట్టుకొని, రూ.60 వేల కోట్లు టోటల్ ఎక్స్‌పెండిచర్‌లో పెట్టినట్లుగా క్లారిఫై చేశారు. అదే విధంగా వచ్చే బడ్జెట్‌కు రూ.1.15 లక్షకోట్ల బడ్జెట్ మీ బడ్జెట్ ఆ ఎస్టిమేట్సు చెబుతారని మీ కాన్ఫిడెన్సు, మరి దాని గురించి పదే పదే మాట్లాడడం బాగుండదని భావిస్తున్నాను.

అదే విధంగా పవర్ ప్రాజెక్టు కోసం లోన్సు తీసుకుంటున్నారు. నార్మల్లీ ఈ దేశంలో పిఎఫ్‌సి, ఆర్ఇసి అన్ని రాష్ట్రాలలోని పవర్ ప్రాజెక్టుకు లోన్ పార్ట్ ఈజీగానే ఇస్తారు. ఈక్విటీ కాంట్రిబ్యూషన్ విషయంలోనే మేము గతంలో డిమాండ్స్‌పై మాట్లాడినప్పుడు మా అనుమానాన్ని వ్యక్తం చేశాము. నాబార్డు రూ.3వేల కోట్లు, హడ్కో లోన్ రూ. 10వేల కోట్లు, వాటర్ గ్రిడ్ కోసం ఉపయోగిస్తారని చెప్పారు. ఇది మీరు స్టేట్ గవర్నమెంట్ గ్యారంటీతో లోన్సు తీసుకుంటున్నారా?

ఎఫ్ఆర్బిఎమ్లో కవర్ అవుతుందా? సెల్ఫ్ సస్టెయినబిలిటీ మీద కార్పోరేషన్సు లోన్స్ తీసుకుంటున్నాయా? ఒక వేళ సెల్ఫ్ సస్టెయినబిలిటీ మీద వాటర్ గ్రిడ్కు లోన్ తీసుకుంటే అది సర్వీసు చేయడానికి, కన్స్యూమర్ మీద ఆ ఛార్జ్ వేయబోతున్నారా? Later the State Government will service the Loans. అదే విధంగా వార్దా డిచ్పల్లి లైనుకి చాలా టైమ్ పడుతుంది. ఇప్పట్లో అది పూర్తి కాదు. డిమాండ్సుపై చర్చలో ఒక ప్రశ్న అడిగాను. దానికి క్లారిటీ రాలేదు. లోకల్ బాడీస్కు వేతనాలు పెంచారు, అది వారి జనరల్ ఫండ్ నుండి తీసుకోవాలా, గవర్నమెంట్ సెపరేట్గా ఇస్తుందా? దానికి సమాధానంగా ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. అంతా గవర్నమెంట్ ఇస్తే ఇంకా సంతోషం . దానిలో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

వ్యవసాయ శాఖా మంత్రివర్యులకు మా సబ్మిషన్, ఫార్మ్ మెకనైజేషన్లో ట్రాక్టర్సు, యంత్రాలు డిస్ట్రిబ్యూట్ చేయబోతున్నారో దానిలో ట్రాన్స్పరెంట్ పాలసీ పెట్టుకొని, ఆ పాలసీ ప్రకారం ఫార్మ్ మెకనైజేషన్ ఇస్తే బాగుంటుందని తెలియ చేస్తున్నాను. అదే విధంగా ఆర్థిక మంత్రిగారు వాటర్ గ్రిడ్ చట్టం గురించి తెలిపారు. జీవన్ రెడ్డిగారు ఒక విషయం రెయిజ్ చేయడం జరిగింది. మీరు ఆ రైట్ ఆఫ్ వే క్రియేట్ చేయడానికి పది శాతం పేమెంట్ చేస్తామన్నారు. కాని ఏ పొలం నుండి అయితే రైట్ ఆఫ్ వే క్రియేట్ చేయడానికి పైపులు వేస్తారో ఆ ప్రాంతంలో చెట్లు వేసుకోవద్దు, బిల్డింగ్సు కట్టుకోవద్దని చాలా రిస్ట్రిక్షన్సు పెడుతూ అక్కడ ఏదైనా పైపులైన్ డ్యామేజి అయితే రైతులకు జైలు శిక్ష పెనాల్టీ ఉంటుందని ఆ చట్టంలో మెన్షన్ చేశారు. దాని మీద జీవన్ రెడ్డిగారు వారి అబ్జక్షన్ తెలిపారు. గతంలో ఈ చట్టం లేకున్నా ఆర్డబ్ల్యుఎస్లో చాలా చేయడం జరిగింది. Any way we leave it to you. కరువు మండలాల విషయంలో మాకున్న సమాచారం ప్రకారం 401 మండలాలలో తక్కువ వర్షం పడింది, అది మీరు కరువు మండలాలుగా ప్రకటిస్తున్నారా? ఈ వర్షపాతం తక్కువ ఉన్న మండలాలలో మంచినీటి కోసం, పశుగ్రాసానికి ప్రభుత్వం నుండి ఏమైనా ఏర్పాట్లు జరుగుతున్నాయా? ఈ విషయం శాసనసభలో సుధీర్ఘంగా చర్చించినప్పటికీ, మరో మారు ఈ సందర్భంగా క్లారిఫై చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఉన్న ఉద్యోగాల విషయంలో కమల్నాథన్ కమిటీకి వర్తించని వేకెన్సీలను ఎప్పటి వరకు నింపబోతున్నారు?

ప్రభుత్వం హౌసింగ్ స్కీమ్లో కట్టుకున్న ఇళ్లకు ఈ సంవత్సరం మీరు బిల్లులు ఇవ్వబోతున్నారా దాని విషయంలో మరింత డిలే జరగబోతుందా అనే విషయాన్ని క్లారిఫై చేయగలరు. మరోసారి ఆర్థిక శాఖామాత్యులకు అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా నా శుభాకాంక్షలు తెలియ చేస్తూ, క్లారిఫికేషన్ ఇచ్చిన తరువాత చివరగా మా పార్టీ రెస్పాన్స్ చెబుతాము. రైతుల ఆత్మహత్యల విషయంలో డిమాండ్సు సందర్భంగా మా పార్టీ తరపున ఎక్స్గ్రేషియా పెంచమని కోరాము. దాని గురించి క్లారిటీ ఇవ్వాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: బిసి సబ్ ప్లాన్ మీద చాలా చర్చ జరిగింది. ప్రభుత్వం ఏ రకమైన దృక్పథంతో ఉందో ప్రభుత్వం క్లారిఫై చేయాలి. పిఆర్సికి సంబంధించి ఫిట్మెంట్ ఏదైతే ఇచ్చామో ఏరియర్స్కు సంబంధించి బాండ్సు రూపంలో ఇవ్వబోతున్నారా లేక దాని విషయమేమిటని ఉద్యోగస్తులలో ఆందోళన ఉంది. ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పాలని కోరుతున్నాను. గతంలో బెల్టు షాపులు తీసి వేయాలని మనందరం అడిగాము. బెల్టు షాపుల విషయంలో కూడా క్లారిఫై చేస్తే బాగుంటుంది. రామగుండంలో ఉన్న ఖాయిలా పడిన ఎఫ్సిఐ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కోట్లతో పునరుద్ధరించడం కోసం పనులు ప్రారంభించింది.

అదే విధంగా అనేక ఖాయిలా పడ్డ పరిశ్రములున్నాయి. ప్రైవేటు, పబ్లిక్ సెక్టార్లలో దానికి రాష్ట్ర ప్రభుత్వం ఖాయిలా పడ్డ పరిశ్రమల పునరుద్ధరణ కోసం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందో చెప్పాలి. ఇప్పుడు మూత పడకుండా ఉండడం కోసం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను. 1969లో తెలంగాణ ఉద్యమంలో పోలీసు కాల్పులలో 369 మంది చనిపోయారు. అది పోలీస్ రికార్డు. మన గవర్నమెంట్ దగ్గర రికార్డు ఉన్నది. చివరి దశ ఉద్యమంలో ఎవరైతే బలిదానమయ్యారో, వారికి కూడా వర్తించే విధంగా గత శాసనసభలో మేము అడిగాము. ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పింది. కాబట్టి ఈ బడ్జెట్ ప్రసంగంలో 480 మందికి మాత్రమే ఇస్తున్నామని ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పారు. చివరి దశలో చని పోయిన 1200 మంది జెఎసి లిస్టు పంపించారు. 1969లో చనిపోయిన 369 మందికి, చివరి దశలో చని పోయిన 1200 మంది గురించి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. రైతాంగం విషయంలో మీరు మొండికి పోకుండా ఆత్మహత్యలు చేసుకున్న వారి విషయంలో వారికి చేస్తున్న సహాయం పెంచడంతోపాటు, ఆ రైతాంగానికి సంబంధించిన ఆత్మహత్య చేసుకున్న కటుంబాలకు ఆర్థిక సహాయం పెంచే విషయంలో ఆలోచన చేయాలని కోరుతున్నాము.

**5.40 సా.** శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే కేజి టు పీజి ఉచిత నిర్బంధ విద్య గురించి గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పినప్పుడు, దీని గురించి అసలు ప్రస్తావించలేదు. గిరిజనులకు సంబంధించి పన్నెండు శాతం

రిజర్వేషన్‌ను అమలు చేస్తామని అన్నారు. రెండు ఉప కులాలను ఎస్.టి జాబితాలో కలిపి రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామన్నారు. దానికి సంబంధించిన వేసిన కమిటీ రిపోర్ట్ రావడానికి ఆలస్యం అవుతుంది. ఇప్పుడు ఎస్.టి జనాభా పది శాతం ఉంది. 2011 సంవత్సరంలో 9.38 శాతం ఉందని బడ్జెట్ పుస్తకంలో రాసుకున్నాము. ఆ పర్సెంటేజ్ ప్రకారం, ఇప్పుడు వెంటనే రిజర్వేషన్‌ని అమలు చేస్తే బాగుంటుంది. పన్నెండు శాతం రిజర్వేషన్‌ని అమలుచేయడానికి ఇంకా కొంత ఆలస్యం అవుతుంది. మూతపడ్డ సిర్‌పూర్ పేపర్‌మిల్ గురించి అడిగాము, దానిని వెంటనే తెరిపించాలని కోరాము. 108,104 అంబులెన్సుల సర్వీసులకు సంబంధించి మంత్రిగారు చెప్పారు. గతంలో మన సత్యం రామలింగరాజు గారి సంస్థతో ఆ సర్వీసులు ప్రారంభమయ్యాయి. అప్పట్లో వారికి అప్పజెప్పారు. వారు జైలుకి వెళ్లిన తరువాత, వాటి నిర్వహణను జీవీకె సంస్థకి అప్పజెప్పారు. అందులో కొన్ని అవినీతి ఆరోపణలు వచ్చాయి. దాని మీద కాగ్ కూడా రిపోర్ట్ ఇచ్చింది. సిబిఐ ఎంక్వైరీ రిపోర్ట్ కూడా వచ్చింది. అలాంటి అవినీతి ఆరోపణలున్న సంస్థ దగ్గర వంద శాతం నిధులు మనవి ఉన్నాయి. ఆ అవినీతి సంస్థ గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఈ 104 సర్వీసులకి సంబంధించిన ఉద్యోగస్తులకు అయిదారు నెలల నుండి జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారు. వారికి సంబంధించిన వారి జీతాలను వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాకి సంబంధించి ఎనిమిది కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చెయ్యాలి. కరవు మండలాలను వెంటనే ప్రకటన చెయ్యాలి. కరవు సహాయక చర్యలు చేపట్టడం లేదు. రైతులకు సంబంధించిన ఆత్మహత్యలపై అనేకసార్లు పదే పదే ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము. మనం ఏమి మాట్లాడినా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడుతున్నాము. అక్కడేమో అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు. అదే డబ్బు మనం ఇస్తే ఆ కుటుంబాలకు భరోసా కల్పించిన వారమవుతాము. రైతులకు సంబంధించి ఎక్స్‌గ్రేషియాను పెంచడానికి ప్రభుత్వం ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ఆ విధంగా పెంచితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. హౌసింగ్‌కి సంబంధించి పెండింగ్ బిల్స్ ఇవ్వాలి. అదే విధంగా రెండు పడకగదుల ఇళ్లను కట్టిస్తామన్నారు, ఆ ప్రాజెక్ట్ ఇంతవరకూ ప్రారంభం కాలేదు. ఈ బడ్జెట్‌లోనైనా ప్రారంభించాలని అడుగుతున్నాను. బీసీల సబ్‌ప్లాన్‌కి సంబంధించి ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి చాలా తక్కువ నిధులు ఖర్చు చేశారు. ఈసారి ఆ బడ్జెట్ పెంచారు. పెంచిన ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను జాగ్రత్తగా ఖర్చు చేస్తారా, ఖర్చుచేయకపోతే ఆ బడ్జెట్‌ను మళ్లీ వచ్చే సంవత్సరానికి క్యారీఫార్వడ్ చేస్తారా అని అడుగుతున్నాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి కొన్ని విధివిధానాలను రూపొందించవలసి ఉంది. నిన్ననే విద్యాశాఖ మంత్రి గారు కూడా దీని గురించి చెప్పారు. జాగ్రత్తగా ఆలోచన చేసి, ఈ నిధులను ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I spoke at length for almost an Hour. I had posed a few questions about Financial Position of the State. However, unfortunately, the Hon'ble Finance Minister has not given answer to any of my questions – not even one. That is the reason why I am forced once again to ask at least one or two questions with a hope and expec tation of getting reply from the Hon'ble Finance Minister.

The Hon'ble Finance Minister has to tell as to how he is mobilizing additional amount of Rs.5349.00 crores to meet Supplementary Expenditure. He has not told anything about that. I would like to ask the Hon'ble Finance Minister to give us details of the Central Receipts, State-owned Receipts, Loans and Borrowing and the Non-Plan and Plan Expenditure booked as on 26th March. The figures are very much available, but we want the correct figures from the Hon'ble Finance Minister. Where will the Hon'ble Finance Minister get additional tax and non-tax revenues and Central Transfers and Loans to finance such an ambitious Budget in the Next Year is a question mark which has not been answered.

I request the Government to extend the date for receipt of on-lone applications from Minority persons for subsidy on bankable schemes for the Financial Year 2014-15 till the end of April making it clear that these applications would be considered for the Financial Year of 2014-15. On this point also, no reply has been given by the Hon'ble Finance Minister.

I have also requested the Government to release subsidy on all pending selected beneficiaries of Minority Communities for the year 2013-14. Nothing has been said about that. I had also requested the Hon'ble Finance Minister giving reference – File No. about Maintenance and Repairs of Mosques. Rs.37.00 crores have to be released. The File has been sent to the Hon'ble Finance Minister. Kindly release the amount without getting it lapsed, otherwise it will be a burden in the next Financial Year.

I had also urged the Government to appoint Vice Chancellors to all the Universities in the State without further delay. It is such an important issue and nothing has been said about that. I had also requested in my Speech to bring in Amendments to all the University Acts restoring powers of the State Government from the Council of Ministers to appoint the Vice Chancellors.

When will the Government hold the elections for GHMC. These questions I have raised and I have also raised about Architectural College which has been there in the 10th Schedule. It is the Asset of Telangana and it is a Telangana Institute. Such an important issue I have raised and not a single reply has been given.

I am happy to run the House nicely, but Sir, I would like to come on record and say that I was expecting to see our Leader of the House in the concluding hours of this Budget Session, because I remember so many Chief Ministers sitting from Morning till Evening when the Appropriation Bills were taken up. I am happy to see the Leader of Opposition in the concluding hours of Budget Session. I would have been very happy if the Leader of House was present in the House. This is a responsible Forum. We are all sitting here without our Leader. I hope this message goes to him and he will be present at least in the next Budget In concluding hours if he is available in the House, it will be good for all of us.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ : అధ్యక్షా, మిషన్ కాకతీయ పనులకి సంబంధించి కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నాము. ఆయా పనులకి సంబందించి ఫారెస్ట్ అధికారులు అబ్‌స్ట్రక్ట్ చేస్తున్నారు. ప్రతి చోటా, రోడ్లను మూసివేయడం, ప్రొక్లెయిన్స్ యూజ్‌చెయ్యడం వంటివి చేసి ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు. దీని గురించి ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్, ఇరిగేషన్ శాఖల వాళ్లు ఫారెస్ట్ అధికారులతో ఒక మీటింగ్ పెట్టి సార్ట్‌అవుట్ చేస్తే బాగుంటుందని నేను రిక్వస్ట్ చేస్తున్నాను. గతంలో ఇచ్చిన వేలాది ఎకరాల భూములకు సంబంధించి, ఆ ల్యాండ్స్ మావి అని ఫారెస్ట్ అధికారులు, గిరిజనులను ఇబ్బందులు పెడుతున్నారు. జాయింట్ సర్వే చేయమని గతంలో చెప్పడం జరిగింది. జాయింట్ సర్వేకి సంబంధించి రెవెన్యూ అధికారులు రెడీగా ఉన్నా, ఫారెస్ట్ అధికారులు ముందుకు రావడం లేదు. ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని మంత్రి గారు జవాబు చెప్పాలని కోరుతున్నాను. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రాక ముందు, మా నిజామబాద్‌లో తెలంగాణ యూనివర్శిటీ వచ్చింది. ఆ యూనివర్శిటీలో చాలా మంది విద్యార్థులు అడ్మిట్ అవుతున్నారు. వారికి హాస్టల్ బిల్డింగ్ లేక చాలా ఇబ్బందులు వస్తున్నాయి.

5.50 సా. హాస్టల్ బిల్డింగు నిర్మాణం చేస్తే చాలా మందికి అడ్మిషన్ దొరికే అవకాశమున్నది కాబట్టి రూ.28 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా జిల్లాలో చాలా మంది ఊహించిన ప్రకారం రూ.100 కోట్లు యూనివర్సిటీకి కేటాయిస్తారని ఆశించారు. కానీ ఆ విధంగా కేటాయించనందుకు చాలామంది నిరుత్సాహానికి గురయ్యారు. అందువల్ల అప్రాప్రియేషన్ బిల్లులో కొంత కేటాయింపులు పెంచాలని నేను ప్రభుత్వాన్ని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గారు ప్రస్తావించిన రెండు అంశాల గురించి తప్పకుండా సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తాం. గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు లోన్స్ FRBM చట్టం కిందికి వస్తాయా అని అడిగారు. కార్పోరేషన్ ద్వారా అది ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు నుంచి తీసుకున్నవి కావచ్చు, ఇతరత్రా తీసుకున్నవి కావచ్చు, ప్రభుత్వ గ్యారంటీతో మాత్రమే వస్తాయి. FRBM లిమిట్‌కు సంబంధం లేదు.

లోకల్ బాడీల ప్రజాప్రతినిధుల జీతభత్యాల గురించి నిన్ననే గౌరవ మంత్రి గారు వివరణ ఇచ్చారనుకుంటున్నాను. పైపులైన్ విషయంలో నిన్ననే చర్చ జరిగింది. కరవు మండలాల గురించి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే చెప్పారు. కరవు నివారణ చర్యలలో భాగంగానే నిన్ననే తాగునీటి కోసం నాన్ సీఆర్‌ఎఫ్ కింద రూ.250 కోట్లు కేటాయించుకున్నాం.

ఉద్యోగుల పరిధి విషయంలో ఇప్పటికే సింగరేణిలో 5వేల మంది ఉద్యోగుల కోసం విజ్ఞప్తిని పంపించాము. RWS కింద 1245 ఉద్యోగాలు, పోలీసు శాఖలో కూడా 3,200 ఉద్యోగాలు ఇప్పటికే వివిధ కేటగిరీలలో నోటిఫికేషన్ ఇచ్చాం. కమల్‌నాథన్ కమిటీ రిపోర్టు కూడా పూర్తి కావస్తున్నది. కాబట్టి దానికి సంబంధించి కూడా త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేస్తున్నాను. సభ్యులు కిషన్‌రెడ్డి గారు ఉద్యోగులకు రావలసిన బకాయిలను బాండ్ల రూపంలో ఇస్తారా అని అడిగారు. ఉద్యోగ సంఘాల నాయకులను పిలిచి వారితో మీటింగ్ ఏర్పాటుచేసి చర్చించి సమస్యకు పరిష్కారం కనుగొంటాము. బెల్టు షాపుల విషయంలో తప్పనిసరిగా పరిశీలన చేస్తాం. FCI రామగుండం విషయం నాకు తెలిసి మేం కూడా లక్ష దీపాలతో ఊరేగింపు మరియు

ఉద్యమం కూడా చేశాం. FCI గానీ సరిసిల్క్ కంపెనీ గానీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ వంటి వాటన్నింటిని మనం కాపాడుకోవలసిన బాధ్యత ఉన్నది. మా సహచర మంత్రి నాయిని నరసింహారెడ్డి గారు దానికి మంత్రిగా ఉన్నారు. సిరిపూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లుకు రూ.70 కోట్ల బ్యాంకు లోన్ ఇవ్వడానికి మేం ఏర్పాటు చేశాం. కరెంటు బకాయిలు తరువాత ఇస్తామని చెప్పాం. ఆ ఫ్యాక్టరీని నిలుపుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేశాము. చివరకు కలపకు కూడా యాభై శాతంతో సబ్సిడీతో ఇవ్వాలని భావించాం. అక్కడున్న పేపర్ మిల్లును అష్టకష్టాలు పడి పునరుద్ధరించాలని, అక్కడ పనిచేస్తున్న కార్మిక వర్గాన్ని కాపాడుకోవాలనే ప్రయత్నం కూడా చేస్తున్నాము. FCI విషయంలో కూడా ప్రభుత్వం తప్పనిసరిగా చొరవ చూపుతుందని తెలియజేస్తున్నాను. 1969 వ సంవత్సరంలో తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన అమరవీరులు గానీ మలి దఫా ఉద్యమంలో చనిపోయిన అమరవీరులు ఎక్కడైనా పొరపాటున మిస్ అయి ఉంటే సభ్యులు మా దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా ఆ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం చేయడం జరుగుతుంది.

రవీంద్ర కుమార్ గారు ఎస్.టి రిజర్వేషన్‌ల గురించి ప్రస్తావించారు. దీని గురించి ఇప్పటికే చెల్లప్ప కమిటీ వేశాం. త్వరలోనే ఆ కమిటీ రిపోర్టు ఇస్తుందని ఆశిస్తున్నాము. అట్లాగే గీత కార్మికుల బకాయిల గురించి మాట్లాడారు. దీనికి సంబంధించి వారం రోజుల క్రితమే జి.ఓ ఇచ్చాము. అయిదు సంవత్సరాల నుంచి తాటిచెట్ల పైనుంచి కిందపడి చనిపోయిన వారికి, వికలాంగులకు సంబంధించిన బకాయిలు వెంటనే విడుదల చేయమని మొన్ననే జి.ఓ విడుదల చేశాం. 104, 108 సర్వీసులలో పనిచేస్తున్న ఉద్యోగుల గురించి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఏ ఒక్క చిన్న ఉద్యోగి కూడా ప్రతి నెలా జీతభత్యాలు అందేటట్లుగా ఆర్థిక శాఖ చర్యలు చేపడుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు సప్లిమెంటరీ బడ్జెట్ గురించి అడిగారు. గతంలో ఉన్న బడ్జెట్ ఏదైనా ఒక డిపార్టుమెంటులో తక్కువ ఖర్చు అయి ఒక డిపార్టుమెంటులో ఎక్కువ ఖర్చు అయినప్పుడు ఒకదాని నుంచి ఇంకొకదానికి మార్చుకునే సప్లిమెంటరీ పద్ధతి తప్ప మరలా కొత్తగా అయిదు వేల కోట్ల పైచిలుకు ఈ బడ్జెట్ నుంచి తీసుకోవడం కాదు. ఫైల్ నెం . 620 మా ఆర్థిక శాఖలోనే ఉన్నది తప్పనిసరిగా అది క్లియర్ చేస్తాం. అట్లాగే సబ్సిడీ పొడిగింపు గురించి అడిగారు ఏప్రిల్ 15వరకు పొడిగిస్తామని తెలియజేస్తున్నాను.

వి.సిల అపాయింట్‌మెంటు గురించి ఇప్పటికే సీరియస్ కన్సిడరేషన్‌లో ఉన్నది. అతి త్వరలో అన్ని విశ్వ విద్యాలయాలను స్ట్రీమ్‌లైన్ చేసుకునే దాంట్లో భాగంగా చేస్తామని మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావుః ప్రొటెస్ట్ చేయాలంటే LOP has to do the protest. LOP is very much available in the House. మీ లీడర్ మీద మీకు గౌరవం లేకపోతే మేం చేసేది ఏం లేదు.

MR.SPEAKER: Please resume your seats.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద కొన్ని విషయాలు మా సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడారు. వారికి కలిగిన సందేహాన్ని నివృత్తి చేయనందుకు నిరసన తెలియజేస్తూ ఆయన ప్రొటెస్ట్ చేయాలా లేదా అన్నది ఆయన నిర్ణయిస్తారు. I am authorizing him.

శ్రీ ఈటెల రాజేందర్ః అధ్యక్షా, నేను ఉన్నంతలో అన్ని విషయాలను చెప్పానని అనుకుంటున్నాను. మీరు పాజిటివ్‌గా స్పందిస్తారని కూడా అనుకుంటున్నాను. ఇంకా ఎక్కడైనా అనుమానాలుంటే వాటిని క్లారిఫై చేయడానికి సిద్ధంగా ఉన్నాను. అప్రాప్రియేషన్ బిల్లు మాత్రం ఏకగ్రీవంగా పాస్ చేసుకోవడానికి సహకరించాలని గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ తరపున కొన్ని విషయాలలో మా నిరసన తెలియజేస్తున్నాం. సుదీర్ఘమైన బడ్జెట్ సెషన్‌లో ప్రభుత్వం తరపు నుంచి సమాధానం చెప్పడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో లేకపోవడం వల్ల మేం బాధపడుతున్నాము. అదే విధంగా 401 మండలాలలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ వాటిని కరవు మండలాలుగా ప్రకటించకపోవడం, రైతుల ఆత్మహత్యల విషయంలో పది సంవత్సరాల క్రితం జారీ చేసిన జి.ఓను సవరించి పరిహారం పెంచకపోవడానికి నిరసనగా

**6.00 సా.** రైతుల ఆత్మహత్యల విషయంలో 10 సంవత్సరాల నాటి జి.ఓ.ని సవరించి కంపెన్సేషన్ పెంచకపోవడం, ఒక నిర్దిష్ట ప్రణాళికతో వేగంగా ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయక పోవడం, ఇప్పుడు కట్టుకుంటున్న ఇళ్ల విషయంలో బకాయిలుగా ఉన్న హౌస్ బిల్స్ క్లియర్ చేయకపోవడం, అదేవిధంగా మేము గతంలో అనుమానం వ్యక్తం చేసిన విధంగా రూ.45వేల కోట్ల ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో కేవలం 24వేల కోట్లు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు పెట్టడం, మొత్తం లక్షకోట్ల బడ్జెట్‌లో రూ.65 వేల కోట్లే ఖర్చు పెట్టడం వంటి మొదలైన

అంశాలపై కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసన తెలియజేస్తూ, ఈ అంశాల ఆధారంగా వచ్చే బడ్జెట్‌లో కూడా అప్రాప్రియేషన్ బిల్ -2015 సందర్భంగా రూ.1,15,000 కోట్ల ఈ బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉన్నదని, ఇవి unrealistic figures అని నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

MR. SPEAKER: Now, the question is: "That the Telangana Appropriation (No. 1) Bill, 2015 be taken into consideration.".

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES, SCHEDULE, ENACTING FORMULA AND LONG TITLE**

MR. SPEAKER: There are no amendments to Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long

Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI ETALA RAJENDER (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.1) Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Appropriation (No. 1) Bill, 2015 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR. SPEAKER: The question is:

"That the Telangana Appropriation (No. 2) Bill, 2015 be taken

Into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES , SCHEDULE, ENACTING FORMULA AND LONG TIELE**

MR. SPEAKER: There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long

Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI ETALA RAJENDER (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the Telangana Appropriation (No. 2) Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Appropriation (No. 2) Bill, 2015 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

మిస్టర్ స్పీకర్: తెలంగాణ అసెంబ్లీ తీర్మానం.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఇంతకు క్రితమే ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. కానీ, ప్రస్తుతం వారు సభలో లేరు.

6.10 సా.

**ప్రభుత్వ తీర్మానం**

**రైస్ మిల్లు లెవీని 25 శాతం కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం గురించి**

తెలంగాణ రాష్ట్రం వరి ధాన్యాన్ని పండించిన రాష్ట్రం అయినందున మిగులు ధాన్యం ఇతర రాష్ట్రాల అవసరాలకు వినియోగించు చున్నందున, బియ్యంపై ప్రస్తుతం ఉన్న 25శాతం లెవీని పూర్తిగా తీసివేయాలనే నిర్ణయం, రాష్ట్ర రైతులకు ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రైస్‌మిల్ లెవీని 25శాతంగా ఇక ముందు కూడా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

MR. SPEAKER: Resolution moved. The question is:

(Pause)

The motion was carried and the Resolution was adopted.

## ప్రకటనలు

## 2015-2016 సం.ని సంబంధించి ప్రభుత్వ లెక్కల సమితికి ఎన్నికైన సభ్యులు

_ Re: Election of Members to the Public Accounts Committees for 2015-16

MR. SPEAKER: I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Public Accounts for the year 2015-16"

1. Sri Gangula Kamalakar
2. Sri HanmanthShine
3. Sri Guvvala Balaraju
4. Sri A. Jeevan Reddy
5. Sri Ramreddy Venkat Reddy
6. Sri Patlolla Kista Reddy
7. Sri Manchireddy Kishan Reddy
8. Sri Akbaruddin Owaisi
9. Dr. K. Laxman

Under Rule 200 (1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I, hereby appoint Sri Patlolla Kista Reddy, as Chairman of the Committee on Public Accounts.

## 2015-2016 సం.ని సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థ ల సమితికి ఎన్నికైన సభ్యులు

Re: Election of Members to the Public Undertakings Committee for 2015-16

MR. SPEAKER: I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Public Undertakings for the year 2015-16:

1. Sri Dasari Manohar Reddy
2. Sri N. Diwakar Rao
3. Sri B. Sanjeeva Rao
4. Sri Bigala Ganesh
5. Sri Chinta Prabhakar
6. Dr. J. Geetha Reddy
7. Sri S.A. Sampath Kumar
8. Sri K.P. Vivekanand
9. Sri Mumtaz Ahmed Khan

Under Rule 200 (1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I, hereby appoint Sri N. Diwakar Rao, as Chairman of the Committee on Public Undertakings.

## 2015-2016 సం.ని సంబంధించి అంచనాల సమితికి ఎన్నికైన సభ్యులు

Re: Election of Members to the Committee on Estimates for 2015-16

MR. SPEAKER: I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Estimates for the year 2015-16:

1. Sri Kusukuntla Prabhakar Reddy
2. Sri Y. Anjaiah
3. Sri Solipeta Ramalnga Reddy
4. Sri Vemula Veerssham
5. Sri Muttireddy Yadagiri Reddy
6. Smt. D.K. Aruna
7. Sri Puvvada Ajay Kumar
8. Sri Madhavaram Krishna Rao
9. Sri Payam Vennkateshwarlu

Under Rule 200 (1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I, hereby appoint Sri Solipeta Ramalinga Reddy as Chairman of the Committee on Estimates.

## 2014-2016 సం.లకు జోనల్/డివిజనల్ రైల్వే విని యోగదారుల సంప్రదింపుల కమిటీకి ఎన్నికైన సభ్యులు

Re: Election of Members to serve on the reconstituted Committees for 2014-16 of South Central Railway, Secunderabad.

MR. SPEAKER: I am to announce to the House that the following Members are duly elected to serve on the reconstituted Committees for the year 2014-2016 of South Central Railway, Secunderabad.

1. Sri Alla Venkateshwar Reddy —— ZRUCC, Secunderabad.
2. Sri Banoth Shanker Naik —— DRUCC, Secunderabad.
3. Sri Banoth Madan Lal —— DRUCC, Nanded

## మొదటి శాసనసభ మూడవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

1. No. of days for which the Assembly sat ... 14
2. No. Hours for which the Assembly worked — 78 hrs. 54 minutes
3. No. of Starred Questions answered orally ... 99
4. No. of Short Notice Questions answered orally ... 1
5. No. of Answers to the Un-starred Questions included In the lists and circulated to the Members (Printed List) ... 30
6. No. of Supplementaries Answered ...147
7. No. of Statements made Under Rule 344 ... 1
8. No. of Answers to Starred Questions Placed on the Table of the House on 26.3.2015 ... 41
9. No. of Answers to Un-starred Questions placed On the Table of the House on 26.3.2015 ... 9
10. No. of Answers to SNQs placed on the Table of The House on 26.3.2015 ... 1
11. No. of Speeches made by the Members ... 88
12. No. of Statements made by the Ministers ... 2
13. No. of Government Resolutions adopted ... 3
14. No. of Bills introduced ... 8
15. No. of Bills Passed ... 7

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 26.03.2015**

1. Telangana Rashtra Samithi ... 65
2. Indian National Congress ... 21
3. Telugu Desam Party ... 15
4. All India Majlies Ittehad-Ul-Muslimeen ... 7
5. Bharatiya Janata Party ... 5
6. YSR Congress Party ... 3
7. Communist Party of India ... 1
8. Communist Party of India (Marxists) ... 1
9. Independent ... 1
10. Nominated ... 1

Total: 120

MR. SPEAKER: I thank all the Members for their co-operation for the smooth running of the House.

Now, with the consent of the House the House is adjourned Sine Die.

(The House then adjourned ***Sine Die*** at 6-10 P.M)

* * *